# SOCIOLOGY OF INDIAN SOCIETY
## B.A. Sociology
## Semester - 2

**Lesson Writers:**


D. Rama Rao M.A.
Lecturer
ASN Degree College ,
Tenali

M.D. Christopher M.A.,
Lecturer
Andhra Christian College
Guntur

Editor
S. SUBRHAMANYAM, M.A.
Lecturer
Monitesar Mahila College
Vijayawada

.

**Academic Advisor**
Dr. V. VENKATESWARLU
Associate Professor
Dept. of Sociology & Social Work
Acharya Nagarjuna University
Nagarjuna Nagar 522 510

**Director**
Dr. BATTU NAGARAJU
M.HHM, M.B.A, M.COM, M.Phil, Ph.D
Centre for Distance Education
Acharya Nagarjuna University
Nagarjuna Nagar 522 510
Ph : 0863-2293299, 2293356, 08645-211023, Cell : 9848477441
0865-211024, 0863- 2346259 ( Study Material )
Website : www.anucde.ac.in or www.anucde.info
e-mail : anucdedirector@gmail.com

# SOCIOLOGY OF INDIAN SOCIETY

First Edition : 2021

**No. of Copies :**

**© Acharya Nagarjuna University**

**This book is exclusively prepared for the use of students of Four-Year B.A. Sociology, Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is meant for limited circulation only.**

**Published by :**

**Dr. NAGARAJU BATTU**
***Director***
**Centre for Distance Education,**
**Acharya Nagarjuna University**

***Printed at :***

# FOREWORD

Since its establishment in 1976, Acharya Nagarjuna University has been forging ahead in the path of progress and dynamism, offering a variety of courses and research contributions. Iam extremely happy that by gaining a 'A' Grade from the NAAC in the year 2014, the Acharya Nagarjuna University is offering educational opportunities at the UG, PG levels apart from research degrees to students from over 285 affiliated colleges spread over the two districts of Guntur and Prakasam.

The University has also started the Centre for Distance Education with the aim to bring higher education within reach of all. The centre will be a great help to those who cannot join in colleges, those who cannot afford the exorbitant feess as regular students, and even housewives desirous of pursuing higher studies. With the goal of bringing education in the doorstep of all such people. Acharya Nagarjuna University has started offering B.A, and B,Com courses at the Degree level and M.A,M.Com., L.L.M., courses at the PG level from the academic year 2021-22 on the basis of Semester system.

To facilitate easier understanding by students studying through the distance mode, these self-instruction materials have been prepared by eminent and experienced teachers. The lessons have been drafted with great care and expertise in the stipulated time by these teachers. Constructive ideas and scholarly suggestions are welcome from students and teachers invited respectively. Such ideas will be incorporated for the greater efficacy of this distance mode of education. For clarification of doubts and feedback , weekly classes and contact classes will be arranged at the UG and PG levels respectively.

It is aim that students getting higher education through the Centre for Distance Education should improve their qualification, have better employment opportunities and in turn facilitate the country's progress. It is my fond desire that in the years to come, the Centre for Distance Education will go from strength to strength in the form of new courses and by catering to larger number of people. My congratulations to all the Directors, Coordinators, Editors and Lesson -writers of the Centre who have helped in these endeavours.

**Prof. P.Rajasekhar**
***Vice –Chancellor, FAC***
***Acharya Nagarjuna University***

**PROGRAMME: THREE-YEAR B.A.**

(With History, Political Science and Sociology Disciplines)

**Course Code:**

**Domain Subject: SOCIOLOGY**

Semester-wise Syllabus under CBCS

I Year B. A. – Semester – II

## Course2 : Sociology of Indian Society

**Learning Outcomes:**

- After Studying the course students will be able to:
- Discuss important concepts and perspectives of Indian society.
- Explain the Indian reality though the lens of sociology
- Discuss the significance of social institutions and practices
- Analyze resistance and movement against deprivation and exclusion which is ingrained in Indian society.

**Syllabus:**

**Unit-** 1. **Structure of Indian Society:** Diversity and Unity; Religious, Linguistic, Cultural and Regional diversities of Indian society – Basic tenets of Islam, Christianity, Sikhism, Buddhism, Jainism, and Zoroastrianism- Hindu Social Organization: Purusharthas, Varnashrama dharma.

**Unit - 2. Social Institutions:** Forms of Marriage, Family and Kinship among Hindus, Muslims and Christians and their changing trends. Decline of Joint family: causes and consequences

**Unit - 3. Stratification:** Varna and Jati - Definition, features and functions of Caste system; Caste and Class: Emergence of Dominant Caste; changing trends in Caste System.

**Unit- 4.Communities:** Tribal Community, Rural community and Urban Community: Distribution of population - Difference between rural and urban communities- Village settlement patterns - Growth of urban centres, types of urban communities.

**Unit- 5. Problems of Indian Society**

**a.** Tribal Society: Exploitation of Tribes, Land alienation and displacement and Problems of Health and Nutrition

**b.** Rural Society: Poverty and Unemployment, Indebtedness and farmers' suicides

**c.** Urban Society: Housing and civic services, Pollution, Corruption and HIV/AIDS.

Books suggested:

1. M.N.Srinivas: 1. India's Social Structure
   2. Caste in Modern India and Other Essays
   3. Social Change in Modern India
2. P.N. Prabhu: Hindu Social Organization
3. K M. Kapadia: Marriage and Family in India

**Suggested Co-Curricular Activities:**

- Debates
- Student seminars
- Viva voce interviews
- Quiz Programmes
- Organize guest lectures
- Examinations (Scheduled and surprise tests)
- Use of audio-visual media should be necessary and important component of instruction.

Content


| | |
|---|---|
| పాఠం - 1 భారతీయ సమాజము - లక్షణములు | 1.1-1.5 |
| పాఠం - 2 భారతదేశములో జాతి, భాషా విభాగాలు | 2.1-2.6 |
| పాఠం - 3 భారతదేశములో సాంస్కృతిక, మత విభాగాలు | 3.1-3.6 |
| పాఠం - 4 హిందూ సామాజిక వ్యవస్థాపన | 4.1-4.5 |
| పాఠం - 5 హిందూ వివాహాలు | 5.1-5.6 |
| పాఠం - 6 హిందూ కుటుంబం | 6.1-6.5 |
| పాఠం - 7 బంధుత్వం | 7.1-7.14 |
| పాఠం - 8 ఉమ్మడి కుటుంబం | 8.1-8.5 |
| పాఠం - 9 వర్ణము - కులము | 9.1-9.7 |
| పాఠం -10 కులము - ప్రాబల్యకులము - రాజ్యతంత్రము | 10.1-10.12 |
| పాఠం - 11 గిరిజన సామాజిక వ్యవస్థ | 11.1-11.6 |
| పాఠం - 12 గిరిజన సామాజిక వ్యవస్థ (గోత్రము - టోటెమ్ - బంధుత్వము) | 12.1-12.6 |
| పాఠం - 13 గిరిజన సామాజిక వ్యవస్థ(ఆదిమ తెగ వివాహ వ్యవస్థ) | 13.1-13.8 |
| పాఠం - 14 గిరిజన సామాజిక వ్యవస్థ (గిరిజన కుటుంబము) | 14.1-14.6 |
| పాఠం -15 గ్రామీణ, నగర సముదాయాల నిర్వచనాలు, లక్షణాలు | 15.1-15.11 |
| పాఠం -16 పేదరికము మరియు నిరుద్యోగము | 16.1-16.13 |
| పాఠం -17 ఆరోగ్యముమరియుగృహవసతి | 17.1-17.9 |
| పాఠం 18 పర్యావరణ క్షీణత | 18.1-18.7 |

పాఠం - 1

# భారతీయ సమాజము - లక్షణములు

## (Characterisitcs of Indian Society)

### విషయసూచిక


1.0 సమాజము - లక్ష్యము - ఉపోద్ఘాతము
1.1 భూభాగం
1.2 భారతీయ సమాజం - నిర్మితి
1.3 భారతీయ సమాజం - లక్షణములు
1.4 భౌగోళిక వైవిధ్యం
1.5 గ్రామీణ సమాజం
1.6 ఉమ్మడి కుటుంబం
1.7 కుల వ్యవస్థ
1.8 భిన్నత్వంలో ఏకత్వం
1.9 జాతి విభాగాలు
1.10 భాషా విభాగాలు
1.11 సాంస్కృతిక విభాగాలు
1.12 మత విభాగాలు
1.13 ముగింపు
1.14 పారిభాషిక పదములు
1.15 సంగ్రహ ప్రశ్నలు
1.16 చదువదగిన గ్రంథములు


### 1.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

సమాజము సర్వ వ్యాపితమైనది. ప్రతి దేశమున సమాజము ఉంటుంది. మానవునికి సమాజానికి విడదీయరాని సంబంధము కలదు. ప్రతి మానవుడు ఏదో ఒక సమాజములో సభ్యుడై యుంటాడు. నిత్యవాడుకలో సమాజము అనగా వ్యక్తుల సముదాయమని అర్థము. అంటే వ్యక్తుల మధ్య సాంఘిక సంబంధాలు, పరస్పర చర్యలు జరుగవలెను. భారతీయ సమాజాన్ని పరిశీలిస్తే ప్రజల జీవన విధానము, నివసించే భౌగోళిక, వాతావరణ పరిస్థితుల పై ఆధారపడి ఉంటుంది. భారతీయ సమాజములో నేడు సుమారు 850 మిలియన్ల ప్రజలు నివసిస్తున్నారు. వీరు అందరూ భారతీయులే అయినప్పటికీ వీరి మధ్య జాతి, కుల, భాష, ప్రాంతీయ తారతమ్యాలు ఉన్నాయి. అదే విధంగా భారతీయ సమాజాన్ని పాశ్చాత్య సమాజాలతో పోల్చి చూస్తే అనేక తేడాలు గోచరిస్తాయి. వీరు తీసుకునే ఆహారము, ధరించే దుస్తులు, నివసించే గృహాలు, మాట్లాడే ప్రాదేశిక భాష, ఆచారాలు, అలవాట్లు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, విలువలు మొదలగునవి వారు నివసించే భౌగోళిక పరిస్థితుల పై ఆధారపడి ఉంటాయి.

### 1.1 భూభాగం:

భారతదేశం ఆసియా ఖండంలో దక్షిణ భాగాన మధ్యగా ఉన్న సువిశాల ద్వీపకల్పం. ప్రపంచ జనాభాలో 16 శాతము జనాభాను

కలిగి ఉంది. రెండవ స్థానాన్ని భారతదేశము ఆక్రమించింది. విస్తీర్ణంలో 3,063,597 చదరపు కిలో మీటర్లు. ఉత్తర దక్షిణాలుగా 3,200 కిలోమీటర్లు, తూర్పు పడమరలుగా 2,900 కిలోమీటర్లు కలిగి ఉన్నది. భారతదేశమునకు ఉత్తరాన హిమాలయ పర్వతాలు, దక్షిణాన హిందూ మహాసముద్రం, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా మహాసముద్రం సరిహద్దులుగా కలవు. భారతదేశంలో అన్ని ప్రాంతాలలోను శీతోష్ణస్థితి, వర్షపాతము, ఋతుపవనాలు ఒకే రకంగా లేవు. ఒక ప్రాంతానికి, వేరొక ప్రాంతానికి ప్రజల జీవన విధానములో వ్యత్యాసాలుంటాయి.

## 1.2 భారతీయ సమాజం - నిర్మితి (Structure of Indian Society):

భారతీయ సమాజములో అనేక సంస్థలు, సమూహాలు, సంఘాలు, సముదాయాలు ఉన్నాయి. వీటి అన్నింటి మొత్తము నిర్మాణాన్ని భారతీయ సామాజిక నిర్మితిగా చెప్పవచ్చును. భౌగోళిక పరిస్థితులను బట్టి భారతదేశాన్ని అనేక మండలాలుగా విభజించవచ్చును. ఉత్తరాన హిమాలయ పర్వత శ్రేణులున్నాయి. వింధ్య, సాత్పుర పర్వతాలు దేశాన్ని ఉత్తర, దక్షిణాలుగా విభజిస్తున్నాయి. దక్కన్ పీఠభూమి సాంస్కృతికంగా ప్రత్యేక విశిష్టతను కలిగి ఉన్నది. భారతదేశము గంగా, సింధూ, బ్రహ్మపుత్ర, గోదావరి, తుంగభద్ర, కృష్ణ మొదలగు జీవ నదులకు పుట్టినిల్లు. గంగా, సింధూ నది మైదానాలు భారతీయ సమాజ సంస్కృతి, నాగరికతకు ప్రధాన కార్యస్థానము. కురు, పాంచాల, మగధ మొదలైన రాజ వంశాలు పరిపాలించాయి. కృష్ణా, తుంగభద్రా నదీ పరివాహక ప్రాంతాలలో విజయనగర సామ్రాజ్యం, కావేరి నదీ ప్రాంతాన చోళ, పల్లవ సామ్రాజ్యాలు అవతరించి సాంస్కృతిక సారస్వత రంగాలలో అభివృద్ధికి దోహదపడినవి.

## 1.3 భారతీయ సమాజం - లక్షణాలు (Characteristics of Indian Society):

భారతీయ సమాజములోని లక్షణాలను పరిశీలిస్తే సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన అంశాలలో వ్యత్యాసాలు కనబడతాయి. భౌగోళిక పరిస్థితులు వ్యక్తుల పై అధిక ప్రభావాన్ని చూపిస్తాయి. భారత సమాజములో విభిన్న జాతులు, కులాలు, ప్రాంతాలు, మతాలు, భాషలు గల ప్రజలు నివసిస్తున్నారు. జీవన విధానములో ఆచారాలు, సాంప్రదాయాలలో భిన్నత్వము గోచరిస్తుంది. అలాగే మనం, మన దేశం, మన ప్రజలు అనే భావనలు ఏకత్వాన్ని తెలియచేస్తాయి. అందువలన భారత సమాజాన్ని " భిన్నత్వములో ఏకత్వము " (unity in diversity) గల దేశంగా గుర్తిస్తారు. అదే కాకుండా, ఉమ్మడి కుటుంబం, గ్రామీణ జీవితము, కుల వ్యవస్థ, జాతి, భాషా విభాగాలు భారతీయ సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుచున్నవి.

## 1.4 భౌగోళిక వైవిధ్యం (Geographical Diversity):

భౌగోళిక వైవిధ్యమును భారతీయ సమాజ లక్షణముగా చెప్పవచ్చును. భౌగోళిక పరిస్థితులను బట్టి శీతోష్ణస్థితి, వర్షపాతము, ఋతుపవనాలు, నదులు, అటవీ సంపద, ప్రజల జీవన విధానము ప్రాంతానికి, ప్రాంతానికి వేరు వేరుగా ఉంటాయి. సామాజిక నిర్మితిలో విభిన్న అంతస్తులు, నిర్ణీత ప్రమాణాలు కలిగి ఉంటాయి. దీనిని బట్టి భారతీయ సమాజ లక్షణాలలో భౌగోళిక వ్యత్యాసాలు కన్పిస్తాయి.

## 1.5 గ్రామీణ సమాజము (Rural Society):

భారతదేశములో అధిక సంఖ్యాకులు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. భారతీయ గ్రామాలు స్వయంసమృద్ధి కలవి. భారతదేశములో నూటికి డెబ్బది మంది గ్రామాలలో నివసిస్తున్నారు. కొన్ని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన మన గ్రామాలు వ్యవసాయము, చేతిపనులు, కుటీర పరిశ్రమలకు ఆలవాలమై ఉన్నాయి. ఆంగ్లేయుల రాకతో ఉత్పత్తి, పంపిణీ, వినియోగము విధానంలో పరివర్తనలు వచ్చినాయి. గ్రామీణ నగర వలస వలన గ్రామీణ జీవన విధానంలో కూడ అనేక మార్పులు సంభవించినాయి. సంస్కృతీకరణం (Sanscritization), పాశ్చాత్యీకరణం (Westernization) విద్యావిధానము, ఆధునికీకరణం (Modernisation) మొదలగు ప్రక్రియల వలన అనేక మార్పులు వచ్చాయి.

## 1.6 ఉమ్మడి కుటుంబము (Combined Family):

భారతీయ సమాజ ప్రధాన లక్షణాలలో ఉమ్మడి కుటుంబమునకు ప్రత్యేకత ఉన్నది. భారతీయ సమాజాన్ని అర్థము చేసుకోడానికి కుటుంబ అవగాహన ఎంతైనా అవసరము. సామాజిక జీవనంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రముఖ పాత్రను నిర్వహిస్తుంది. ఉమ్మడి నివాసం, ఉమ్మడి వంట, ఉమ్మడి పంట, ఉమ్మడి ఆస్థి, ఆదాయాలు, ఆచారాలు, సాంప్రదాయాలు ఉమ్మడి కుటుంబ విశిష్ట లక్షణాలు. అనేక తరాలకు చెందిన బంధువులు కలసి మెలసి ఒకే యింటిలో జీవనాన్ని సాగిస్తారు. ప్రేమ, కరుణ, దయ, మూర్తిమత్వము (Personality), సహజీవనము, సేవ మొదలగు ధార్మిక గుణాలు సభ్యులకు అలవడతాయి. వితంతువులకు, పిల్లలకు, వృద్ధులకు, అనాథలకు ఆదరణ లభిస్తుంది. వ్యవసాయమే ముఖ్య వృత్తిగా గల గ్రామాలలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కొనసాగేది. ఈనాడు పారిశ్రామికీకరణం (Industrilization), నగరీకరణ, ఆధునికీకరణ, వలస, ఆధునిక చట్టాలు, శ్రమ విభజన (Division of labour), విద్యా అవకాశాల వలన ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నమై వ్యష్టి కుటుంబాలు ఏర్పడినాయి.

## 1.7 కుల వ్యవస్థ (Caste System):

భారతీయ సమాజపు ప్రత్యేక లక్షణము కుల వ్యవస్థ. ప్రాచీన భారతదేశములో వర్ణవ్యవస్థ ఉండేది. ఈ వర్ణ వ్యవస్థలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలుండేవి. వర్ణవ్యవస్థ పరిధీకృత వ్యవస్థగా మారి కుల వ్యవస్థగా రూపొందినది. ఈ కుల వ్యవస్థ వలన అనేక కుల వృత్తులు ఏర్పడినాయి. భారతదేశములో కుల వ్యవస్థ ముఖ్యమైన స్తరీకరణ (Stratification)గా కొనసాగుతుంది. నేడు కుల వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నప్పటికి కొన్ని సందర్భాలలో కులతత్వము (Casteism) ప్రధాన పాత్ర వహిస్తున్నది. రవాణా, భావ ప్రసార సాధనాల వలన కుల వ్యవస్థలో అనేక మార్పులు కలిగినవి.

## 1.8 భిన్నత్వంలో ఏకత్వం (Unity in Diversity):

భారతీయ సమాజములో విభిన్న కులాలు, భాషలు, మతాలు, సంస్కృతులు, ప్రాంతాలు గల ప్రజలు నివసిస్తున్నారు. ప్రజల జీవన విధానంలో ఆచారాలు, వ్యవహారాలు, కట్టుబాట్లు, నమ్మకాలు, విలువలలో భిన్నత్వం కనబడుతుంది. దీనిని బట్టి భారతీయ సమాజంలో భిన్నత్వమున్నదని చెప్పవచ్చును. మన దేశము, మన ప్రజలు, మనం అనే భావన ఏకత్వానికి నిదర్శనం. "జాతీయ గీతము", "జాతీయ జెండా"లను రూపొందించి ఏకత్వము గల సమాజముగా నిరూపిస్తున్నాము. కనుక భారత సమాజాన్ని భిన్నత్వంలో ఏకత్వము గల సమాజంగా చెప్పవచ్చును. అంతేకాకుండా ప్రాచీన కాలం నుండి పురాణాలు, వేదాలలో ఏకత్వము గోచరిస్తుందని చెప్పవచ్చును.

## 1.9 జాతి విభాగాలు (Racial Divisions):

భారత సమాజంలో ప్రాచీన కాలం నుండి అనేక జాతులు రావడం వలన జాతి వైవిధ్యము కన్పించుచున్నది. ఉదాహరణకు ఆర్యులు, పారశీకులు, యవనులు, హూణులు, అరబ్బులు, తురుష్కులు మొదలగు జాతుల వారు భారతీయ సంస్కృతిలో కలసి ఉన్నారు. అందువలన డాక్టరు వి. ఏ. స్మిత్ (Dr. V.A. Smith) "భారతీయ సమాజము వివిధ జాతుల ప్రదర్శనశాల" అని వర్ణించెను.

హట్టన్ వారసత్వం మూలంగా వచ్చే కొన్ని ప్రత్యేక జైవిక లక్షణాల ఆధారంగా మానవులను కాకసాయిడ్, మంగోలాయిడ్, నీగ్రోయిడ్ అనే మూడు జాతులుగా విభజించెను. భారతదేశంలో అధిక సంఖ్యాకులు కాకసాయిడ్ జాతికి చెందినవారు. వీరి శరీరం కొద్దిపాటి తేడాలతో తెలుపు నుండి గోధుమ రంగు కలిగి ఉండి మృదువైన వెంట్రుకలు, కంటి పాపలు నీలంగా గాని, గోధుమ వర్ణములో గాని ఉంటాయి. ముక్కు ఎత్తుగా సన్నగా ఉంటుంది. ఉదాహరణకు తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లోని బ్రాహ్మణులు, గుజరాత్‌లోని నాగర బ్రాహ్మణులు, పంజాబ్‌లోని సిక్కులు ఈ జాతికి చెందినవారు. హిమాలయ పర్వత ప్రాంతాలలో నివసించే భారతీయులు మంగోలాయిడ్ జాతికి చెందినవారు. వీరి శరీరం పసుపుపచ్చ రంగు నుండి లేత గోధుమ వర్ణము కలిగి ఉండి, కన్నులు రెండు సన్నని చీలికల వలె

ఉంటూ కనురెప్పల పై ముడుతలుంటాయి. శిరస్సు గుండ్రంగా చెక్కిలి ఎముకలు ఎత్తుగా ముక్కు పొట్టిగా అణగి ఉంటుంది. నీగ్రోయిడ్ జాతి లక్షణాలున్న వారు అండమాన్ దీవులలో, కేరళలోని కాడార్, మధుర ప్రాంతంలోని ఫలియాన్, ఆంధ్రప్రాంతంలోని చెంచు, మహారాష్ట్ర లోని "బిల్" తెగల వారు ఉన్నారు. వీరి శరీరం గోధుమరంగు నుండి నలుపు రంగు వరకు కొద్దిపాటి తేడాలతో, తల వెంట్రుకలు మెలికలు తిరిగి, ముక్కు వెడల్పుగా, నోరు పెద్దదిగానూ, పెదవులు పైకి తిరిగి ఉంటాయి.

## 1.10 భాషా విభాగాలు (Linguistic Divisions):

భారతీయ సమాజంలో సంస్కృత భాష ఉమ్మడి జాతీయ వారసత్వ భాషగా "ఫణికర్" అనే చరిత్రకారుడు వివరించెను. భారతీయ సమాజంలో 1650 భాషలకు పైగా మాట్లాడే ప్రజలు నివసిస్తున్నారు. వీటిలో 18 భాషలను భారత రాజ్యాంగము గుర్తించింది. అవి అస్సామి, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడం, కాశ్మీరీ, మళయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సంస్కృతం, తమిళం, తెలుగు, ఉర్దూ, సింధీ మరియు నేపాలీ, మణిపురి, కొంకణ భాషలు. అందువలన జాతీయ భాషను నిర్ణయించడములో అనేక సమస్యలు ఎదురైనాయి. కాబట్టి హిందీ భాషను జాతీయ భాషగా, ఆంగ్ల భాషను అనుసంధాన భాషగా (Link Language) భాషా పరమైన సమైక్యతను సాధించడం జరిగింది. అంతేగాక భాషాపరంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచిరి. ఈ విధంగా ఏర్పడిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రతి రాష్ట్రం విద్య, పరిపాలన రంగాలలో ప్రాంతీయ భాషలను ఉపయోగించడం వలన భాషా చైతన్యం పెరుగుతుంది.

## 1.11 సాంస్కృతిక విభాగాలు (Cultural Divisions):

భారతీయ సమాజంలో విభిన్న సంస్కృతులు గల ప్రజలు నివసిస్తున్నారు. ప్రాచీన కాలం నుండి ఈ భూభాగం పై ఆదిమవాసులు, హిందువులు, క్రైస్తవులు, మహమ్మదీయులు, జైన, బౌద్ధ, పారశీక, యూదులు మొదలైన మతాలకు నిలయంగా ఉన్నది. విభిన్న ఆచార సాంప్రదాయాలు, అలవాట్లు, కట్టుబాట్లను పాటిస్తున్నారు. హిందూ సమాజంలో అనేక వేల కులాలున్నాయి. ప్రతి కులానికి, ఉపకులానికి ఒక ప్రత్యేక సంస్కృతి ఉంది. హిందువులు తీర్థయాత్రలు, నదీస్నానాలు, విగ్రహారాధన, యజ్ఞాలు, యాగాలు చేస్తారు. హిందువులలో వివాహము మతపరమైన సంస్కారం.

మహమ్మదీయుల సంస్కృతిలో వివాహం ఒక సామాజిక ఒడంబడిక మాత్రమే. బహు భార్యత్వము అనుమతించబడింది. విగ్రహారాధన లేదు. పరదా పద్ధతి వారి ప్రధాన ఆచారముగా చెప్పవచ్చును.

క్రైస్తవులలో భక్తి, వినయం, విశ్వాసాలు అనే అంశాలు ఉంటాయి. బైబిల్ ప్రకారము సంతానము, పరస్పర ప్రేమ అనునవి వివాహ ధర్మాలు. స్త్రీ, పురుషులిరువురు దేవుని బిడ్డలే, సమానులే.

ఆదిమ తెగలలో నేటికి "టోటమ్" (Totem) వస్తువులను పూజించటం, ప్రకృతి ఆరాధన, ప్రత్యేక ఆచారాలుగా కన్పిస్తాయి.

## 1.12 మత విభాగాలు (Religious Divisions):

భారతీయ సమాజం విభిన్న మతాలకు నిలయం అయినప్పటికి అధిక సంఖ్యాకులు హిందువులు. వీరితో పాటు మహమ్మదీయులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పారశీకులు, యూదులు, ఉన్నారు. ప్రతి మతానికి పవిత్రమైన గ్రంథాలు ఉన్నాయి. మహాభారత, రామాయణాలతో పాటు ఖురాన్, బైబిల్, ఆదిగ్రంథ్, అవెస్తా మొదలైన విభిన్న గ్రంథాలు విభిన్న మతాలకున్నాయి. అంతేగాక ఈనాడు మతము సంఘర్షణలకు, మూఢవిశ్వాసాలకు, కారణభూతమగుచున్నది. వ్యక్తులను సంఘటితము చేసే సాధనము మతం అని చెప్పవచ్చును. "మతం ఒక మత్తు పదార్థం వంటిదని" కార్ల్‌మార్క్స్ వివరించెను. భారతదేశము మత ప్రసక్తి లేని మతాతీత (లౌకిక) రాజ్యం అయినప్పటికి ప్రజల జీవన విధానములో ఒక విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నది.

## 1.13 ముగింపు (Conclusion):

భారతీయ సమాజము అనేక లక్షణాలను కలిగి ఉన్నప్పటికి సామాజిక పరివర్తనల వలన శీఘ్రగతిన మార్పులు సంభవించినాయి. ఆధునిక భారతదేశములో సంస్కృతీకరణం, పాశ్చాత్యీకరణం, పారిశ్రామికీకరణం, లౌకికీరణం వంటి సామాజిక ప్రక్రియలు భారతీయ సమాజాన్ని ప్రభావితం చేస్తున్నాయి. పారిశ్రామికీకరణ (Industrilization) వలన కుటీర పరిశ్రమలు, చేతి వృత్తులలో మార్పు వచ్చింది. లౌకికీరణం (Secularization) వలన మత ప్రసక్తి లేని సమ సమాజముగా పరివర్తన చెందింది. సమిష్టి కుటుంబాలు (Combined Families) వ్యష్టి కుటుంబాలుగా మార్పు చెందినాయి. కుల నిబంధనలు సడలించబడినాయి. ఈనాడు పరిపాలన, ఆర్థికవ్యవస్థలో అనేక మార్పులు సంభవించినాయి. ఆధునిక భారతదేశం సామాజిక, ఆర్థిక, రాజకీయ, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించినప్పటికి పేదరికము, నిరుద్యోగం, నేరప్రవృత్తి మొదలగు సమస్యలు నెలకొన్నాయని చెప్పక తప్పదు.

## 1.14 పారిభాషిక పదములు:

1. **జాతి (Race)**: వారసత్వము వలన ఏర్పడే కొన్ని ప్రత్యేకమైన జైనిక లక్షణాల ఆధారంగా ఏర్పడిన పెద్ద మానవ సమూహము.
2. **భిన్నత్వంలో ఏకత్వం (Unity in Diversity)**: సమాజములో వ్యత్యాసాలు ఉన్నప్పటికి మనందరం ఒక్కటే అనే భావన భిన్నత్వంలో ఏకత్వంను తెలియజేస్తుంది.
3. **సంస్కృతీకరణం (Sanscritization)**: సమాజంలో ఉన్నత కులాల లేదా వర్గాల ఆచార, సాంప్రదాయాలను తక్కువ కులాలు వారు ఆచరించటాన్ని సంస్కృతీకరణం అని చెప్పవచ్చు.
4. **సామాజిక పరివర్తన (Social Change)**: సమాజంలోని సామాజిక సంబంధాలలో వచ్చిన మార్పులను సామాజిక పరివర్తన అంటారు.

## 1.15 సంగ్రహ ప్రశ్నలు:

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

1. భారతీయ సమాజము యొక్క లక్షణములను వివరింపుము.
2. భిన్నత్వంలో ఏకత్వం గల భారతీయ సమాజమును పేర్కొనుము.
3. "భారతీయ సమాజము - గ్రామీణ సమాజము" చర్చింపుము.

**II. ఈ క్రింది పదములకు క్లుప్తంగా సమాధానములు వ్రాయుము.**

(ఎ) ఉమ్మడి కుటుంబము (బి) మతము (సి) జాతి

**III. ఖాళీలను పూరింపుము.**

1. మతం ................................ వంటిదని కార్ల్‌మార్క్స్ వర్ణించెను. (మత్తు పదార్థము)
2. పారశీకుల పవిత్ర మత గ్రంథము .......................................... (అవెస్తా)
3. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణాలుగా విడదీస్తున్న పర్వతాలు .............................. (వింధ్య, సాత్పుర)

## 1.16 చదువదగిన గ్రంథములు:

1. **Social Back Ground of Indian Nationalism - A.R. Desai**
2. **Caste in India - J.H. Hutton**
3. భారతీయ సమాజము - తెలుగు అకాడమీ

**రామారావు ధర్మాన**

పాఠం - 2 **భారతదేశములో జాతి, భాషా విభాగాలు**

(Racial, Linguistic divisions in India)

**విషయసూచిక**


2.0 లక్ష్యము - ఉపోద్ఘాతము
2.1 జాతి - వివరణ
2.2 జాతి - నిర్వచనము
2.3 జాతి విభాగాలు
2.4 నిగ్రిటో జాతులు
2.5 ప్రొటో ఆస్ట్రాలాయిడ్స్ జాతులు
2.6 మంగోలాయిడ్స్ జాతులు
2.7 ద్రావిడ జాతులు లేదా మెడిటరేనియన్లు
2.8 వెస్టర్న్ బ్రాచి చెపాల్స్ జాతులు
2.9 నార్డిక్ ఆర్యన్స్ జాతులు
2.10 భాషా విభాగాలు
2.11 నిగ్రోయిడ్ భాషా కుటుంబం
2.12 ఇండో - ఆర్యన్ భాషా కుటుంబం
2.13 ద్రావిడ భాషా కుటుంబం
2.14 ఆస్ట్రో - ఏసియాటిక్ భాషా కుటుంబం
2.15 సైనో - టిబేటియన్ భాషా కుటుంబం
2.16 ముగింపు
2.17 పారిభాషిక పదములు
2.18 సంగ్రహ ప్రశ్నలు
2.19 చదువదగిన గ్రంథములు


## 2.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

మానవ సమాజములో ప్రాచీన కాలము నుండి జాతుల ప్రస్తావన జరుగుతుంది. భారతీయ సమాజములో అనేక జాతుల వారు నివసిస్తున్నారు. దీనికి కారణము భౌగోళిక పరిస్థితులు, వాతావరణము అనుకూలంగా ఉండుట వలన అనేక జాతుల వారు వలస వచ్చారు. అనేక హింసలకు, యుద్ధాలకు, దోపిడీలకు, దురాభిమానాలకు జాతి భావన కారణమైనది. భారతదేశములో ఆర్యులు, అనార్యులు, యవనులు, హూణులు, అరబ్బులు, తురుష్కులు మొదలగు జాతుల వారు సంస్కృతిలో విలీనమై ఉన్నారు. జాతి అనే పదాన్ని అనేక రకాలుగా ఉపయోగిస్తున్నారు. వీటిని గూర్చి సంగ్రహముగా నేర్చుకొందాము.

## 2.1 జాతి - వివరణ:

“జాతి” అనే పదాన్ని భాషా సమూహానికి, మత సమూహానికి, దేశస్తులకు ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు తెలుగు జాతి, క్రైస్తవ

జాతి, అమెరికన్ జాతి మొదలగునవి. కాని జాతి అనేది కొన్ని శారీరక, జైనిక లక్షణాలకు సంబంధించినది. అంటే వారసత్వము కారణంగా వచ్చే కొన్ని ప్రత్యేకమైన జైనిక లక్షణాల ఆధారంగా మానవులను కొన్ని వర్గాలుగా విభజించినారు. ఈ వర్గాలనే జాతులనవచ్చును. జాతి అనే పదాన్ని ఆంగ్లభాషలో "నేషన్" (Nation) అంటారు. నేషన్ అనే పదం 'నేషియా' అనే లాటిన్ పదము నుండి ఉద్భవించింది. నేషియా అనగా సమూహము అని అర్థము. కావున భాషా సమూహంగాను, మత సమూహం గాను పేర్కొనవచ్చును. ఆదిమ సమాజం నుండి ఆధునిక సమాజం వరకు మానవ చరిత్రలో "జాతి" అనే భావనకు అధిక ప్రాముఖ్యత కలదు.

## 2.2 జాతి - నిర్వచనం (Race - Definition):

జాతి అనే పదాన్ని అనేక మంది శాస్త్రవేత్తలు అనేక రకాలుగా నిర్వచించిరి.

1. **రైమాండ్ ఫర్త్** (Rymond Firth) అభిప్రాయము ప్రకారం "వారసత్వము ఆధారంగా వచ్చే కొన్ని ప్రత్యేక శారీరక లక్షణాలను కలిగియున్న మానవ సమూహాలను జాతి" అని చెప్పవచ్చును.
2. **ఎ.డబ్ల్యూ.గ్రీన్** (A.W. Green) అభిప్రాయం ప్రకారం "జాతి అనే పదము కొద్దిపాటి తేడాలతో అనేకమైన ప్రత్యేక జైనిక లక్షణాల ఆధారంగా ఏర్పడిన అతి పెద్దదైన మానవ సమూహం" అని చెప్పవచ్చును.
3. **ఎమ్.ఎన్. శ్రీనివాస్** (M.N. Srinivas) అభిప్రాయంలో "జైనిక లేదా భాషా లేదా మత ప్రాతిపదికగా ప్రజాసమూహాన్ని తెలియజేయునది జాతి" అని చెప్పవచ్చును.

## 2.3 జాతి విభాగాలు (Racial Divisions):

మానవ శాస్త్ర పితామహుడైన బ్లూమెన్ బాచ్ (Bluemen Batch) శరీర రంగును ఆధారంగా చేసుకొని మానవులను ఐదు జాతులుగా విభజించెను. అవి 1. శ్వేత జాతి, 2. గోధుమ రంగు జాతి, 3. ఎరుపు జాతి, 4. పసుపు రంగు జాతి, 5. నలుపు రంగు జాతి.

సమాజశాస్త్ర అధ్యయనంలో కేవలం శరీర రంగు మాత్రమే జాతి వర్గీకరణకు ఉపకరించదు. మనిషి ఎత్తు, ఛాతి వెడల్పు, శిరస్సు ఆకారం, ముఖం, ముక్కు ఆకారం, శరీర రంగు, వెంట్రుకల ఆకారం, కన్నుల అమరిక మొదలైన భౌతిక లక్షణాల ఆధారంగా జాతులను మూడు రకములుగా విభజించిరి.

అవి 1. కాకసాయిడ్ జాతి, 2. మంగోలాయిడ్ జాతి, 3. నిగ్రోయిడ్ జాతి

భారతీయ సమాజంలో ప్రధానంగా ఆరు జాతులు కలవని డాక్టరు బి.యస్.గుహ (Dr. B.S. Guha) అభిప్రాయపడెను. అవి 1. నిగ్రొటోజాతులు, 2. ప్రోటోఆస్ట్రాలాయిడ్స్ జాతులు, 3. మంగోలాయిడ్స్ జాతులు, 4. ద్రావిడ జాతులు లేదా మెడిటరేనియన్లు, 5. వెస్టర్న్ బ్రాచి చెఫాల్స్ జాతులు, 6. నార్థిక్ ఆర్యన్స్ జాతులు.

## 2.4 నిగ్రొటో జాతులు (Negroto Races):

భారతీయ సమాజములో నిగ్రొటోజాతుల వారు పురాతనమైన మానవులు. వీరు ఆఫ్రికా నుండి అరేబియా, ఇరాన్, బెలూచిస్థాన్ మీదుగా భారతదేశానికి వలస వచ్చారు. వీరు భారతీయ సమాజంలో వివిధ ప్రదేశాలలో వివిధ పేర్లతో జీవిస్తున్నారు. అస్సాంలోని అంగొమా, నాగా జాతులు, తూర్పు బీహారులోని రాజ్‌మహల్ కొండ జాతులు, ఆంధ్రప్రదేశ్‌లోని యానాదులు, తమిళనాడులోని ఎరుంబలు, కొచ్చిన్ ప్రాంతములోని పాంయన్‌లు ఈ జాతికి చెందినవారే. దక్షిణ భారతదేశంలోని ఇరులాస్, ఫనియాన్స్ మరియు కురుంబాన్ అనే కొండజాతి వారు ఈ జాతి లక్షణములు కలవారే. వీరు అండమాన్ దీవులలో కూడా నివసిస్తున్నారు.

## 2.5 ప్రోటో అస్ట్రాలాయిడ్స్ జాతులు (Proto Australoid Races):

ఈ జాతి లక్షణాలు కలవారు పశ్చిమ ఆసియా ప్రాంతాల నుండి భారతదేశములోకి ప్రవేశించి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. వీరి శరీరం గోధుమ రంగును కలిగి దట్టమైన వెంట్రుకలతో ఉంటుంది. తల పొడవుగాను, ముక్కు అణగి వెడల్పు గాను, దవడలు ఉబ్బెత్తు గాను, గడ్డము చిన్నది గాను ఉంటాయి. ఈ జాతి లక్షణములు కలవారు భారతదేశములోని అన్ని ప్రాంతాలలో ఉన్నారు. భారతదేశములోని ఆటవిక జాతులలో ఈ జాతి లక్షణాలు కన్పిస్తాయి. మధ్య భారతంలోని సంతాలులు, ముండారీలు ఈ జాతికి చెందినవారు. భారత సమాజంలో మొదటిగా వ్యవసాయం ప్రారంభించిన వారు ఈ జాతి వారే అని చరిత్రకారుల అభిప్రాయం.

## 2.6 మంగోలాయిడ్స్ జాతులు (Mongoloid Races):

భారతదేశానికి వచ్చి స్థిరపడిన జాతులలో మంగోలాయిడ్స్ చివరివారు. వీరు కేవలం ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలకే పరిమితమైనారు. ఈ జాతి వారు పసుపుపచ్చ రంగు నుండి లేత గోధుమ రంగు వరకు వేర్వేరు రంగులు కలిగిన శరీరములతో ఉందురు. వీరి కన్నుల చివర రెండు చీలికలు ఉండి, కనురెప్పల పై ముడుతలుంటాయి. ఈ విధమైన కన్నులను "మంగోలాయిడ్ కన్ను"లని అంటారు. వీరి శిరస్సు గుండ్రంగాను, చెక్కిలి ఎముకలు ఎత్తుగాను ఉంటాయి. ఈ జాతుల వారు అస్సాం, నాగాలాండ్, బెంగాల్, త్రిపుర, సిక్కిం, హిమాలయ పర్వత ప్రాంతాలలో నేటికీ నివసిస్తున్నారు. వీరు అనాగరిక జాతులు.

## 2.7 ద్రావిడ జాతులు లేదా మెడిటరేనియన్లు (Dravidian Races (or) Mediteraneans):

మెడిటరేనియన్లు భారత సమాజంలో ఆర్యులు రాక మునుపే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ద్రావిడులు మెడిటరేనియన్లలో ఒక విభాగం. వీరు మాట్లాడు భాష ద్రావిడ భాష అగుటచే వీరికి ఆ పేరు వచ్చింది. వీరి శారీరక లక్షణాలు నిగ్రిటో, ప్రోటో-అస్ట్రాలాయిడ్స్ జాతులను పోలి ఉంటాయి. దక్షిణ భారతదేశ భాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం ద్రావిడ భాషా విభాగానికి చెందినవి. ఈ జాతి వారు సింధూనదీ పరివాహక ప్రాంతములో నాగరికతను అభివృద్ధి చేసిరి. నేడు భారతదేశములో ఈ జాతి వారు అన్ని ప్రాంతాలలో వ్యాపించి ఉన్నారు.

## 2.8 వెస్టర్న్ బ్రాచి చెఫాల్స్ జాతులు (Western Bracho Chephal Races):

ఈ జాతి వారు దక్షిణ భారతదేశములోను, అండమాన్ దీవులలోను నివసిస్తున్నారు. వీరికి ఒక ప్రత్యేకమైన భాష కూడ కలదు. వీరి తల వెడల్పుగా ఉండి, ఇతర జాతుల లక్షణాలు కొంత వరకు కొన్ని తేడాలతో ఉంటాయి. ఈ జాతి వారు భారతదేశంలో తక్కువ సంఖ్యలో అరుదుగా కనపడతారు.

## 2.9 నార్డిక్ ఆర్యన్ జాతులు (Nordic Aryan Races):

వీరినే ఇండో-ఆర్యన్లు అంటారు. వీరు భారతదేశానికి వలస వచ్చిన ఇండో-ఇరానియన్లు. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారము వీరు క్రీస్తుకు పూర్వము 2000-1500 సంవత్సరాల మధ్య కాలంలో భారత సమాజంలో అడుగుపెట్టి, ఉత్తర పంజాబ్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. వీరి రాకతో భారతీయ సంస్కృతి, నాగరికతలలో అనేక పరివర్తనలు జరిగాయి. వీరు తెల్లని శరీర ఛాయను కలిగి, పొడవుగా, బలిష్టమైన శారీరక నిర్మాణము గల సౌందర్యవంతులు. అందువలన ద్రావిడులను ఓడించి భారతదేశాన్ని జయించగలిగారు.

## 2.10 భాషా విభాగాలు (Linguistic Divisions):

ప్రాచీన కాలం నుండి భారతదేశంలో విభిన్న భాషలు మాట్లాడే ప్రజలున్నారు. అనేక భాషలు మాట్లాడే ప్రజలు అనేక సమూహాలుగా నివసిస్తున్నారు. అందువలన భారత సమాజం విభిన్న భాషలకు నిలయం. కాబట్టి భాషా ప్రాతిపదికన విభజించడం జరిగింది. ఆ

విధంగా ఏర్పడిన మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రము ఆంధ్రప్రదేశ్. తెలుగు మాట్లాడే ప్రజలు ఆంధ్ర రాష్ట్రము లోను, తమిళ భాషను మాట్లాడే వారు తమిళనాడు లోను, మళయాళం మాట్లాడే ప్రజలు కేరళ రాష్ట్రము లోను, కన్నడ భాష మాట్లాడే వారు కర్నాటక లోను నివసిస్తున్నారు. సంస్కృత భాష కారణంగా అనేక భాషలు మాట్లాడే ప్రజలు మధ్య భాషా సమైక్యతను సాధించడం జరిగింది. దీనికి తోడు ప్రాకృత భాష వాడుకలోకి వచ్చింది.

భారతీయ సమాజంలో ప్రాచీన కాలము నుండి విభిన్న భాషా సమూహాల వారు నివసిస్తున్నారు. 1991 జనాభా లెక్కల ప్రకారము 1650కు పైగా మాతృభాషలు కలవారు మన దేశములో ఉన్నారు. మన భారత రాజ్యాంగము 18 భాషలను గుర్తించింది. భారత సమాజములోని భాషా సమూహాలను 5 ప్రధాన భాగాలుగా Encyclopedia of Social Science లో వివరించబడింది. అవి 1. నీగ్రోయిడ్ భాషా కుటుంబము, 2. ఇండో - ఆర్యన్ భాషా కుటుంబము, 3. ద్రావిడ భాషా కుటుంబము, 4. ఆస్ట్రో - ఎసియాటిక్ భాషా కుటుంబము, 5. సైనో - టిబేటియన్ భాషా కుటుంబం. వీటిలో ఇండో - ఆర్యన్, ద్రావిడ భాషా కుటుంబాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యాకులు.

## 2.11 నీగ్రోయిడ్ భాషా కుటుంబం (Negroid Linguistic Family):

భారతీయ సమాజంలోని ఆదిమవాసులు నీగ్రోయిడ్ కుటుంబానికి చెందినవారు. ఈ భాషా కుటుంబాలకు చెందినవారు నేడు అండమాన్, నికోబార్ దీవులలో ఉన్నారు. అందువలన దీనిని అతి ప్రాచీన భాషగా చెప్పవచ్చును. ఈ భాషకు మరియొక పేరు అండమానిష్ భాష అని వ్యవహరిస్తారు.

## 2.12 ఇండో - ఆర్యన్ భాషా కుటుంబం (Indo Aryan Linguistic Family):

ఆర్యుల రాకతో సమాజంలో భాషా విభాగాలలో అనేక మార్పులు సంభవించాయి. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం క్రీ.పూ. 1500 సంవత్సరాలలో ఆర్యులు భారతదేశానికి వచ్చినట్లు వివరించారు. భారతీయ సమాజములో 70 శాతం జనాభా ఈ భాషా కుటుంబానికి చెందినది. ఈ భాషా కుటుంబంలో హిందీ, మరాఠీ, గుజరాతీ, పంజాబీ, అస్సామీ, బీహారీ, బెంగాలీ, ఒరియా, కాశ్మీరి మొదలగు ఉత్తర భారతదేశ భాషలున్నాయి. భారతదేశంలో సాంప్రదాయక భాషగా భావింపబడే సంస్కృత భాష ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందినదే.

## 2.13 ద్రావిడ భాషా కుటుంబం (Dravidian Linguistic Family):

భారతదేశంలో ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం తర్వాత అధిక సంఖ్యాకులు మాట్లాడే భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం. సుమారు 25 శాతం ప్రజలు భారతదేశంలో ఈ భాషా కుటుంబానికి చెందినవారు. కాని ఈ కుటుంబం కేవలం దక్షిణ భారతదేశానికి పరిమితమైనది. తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం మొదలగు ద్రావిడ భాషలు ఈ కుటుంబానికి చెందినవే. భారతదేశములో ఎక్కువ మంది ప్రజలు మాట్లాడే రెండవ భాష తెలుగు భాష. ద్రావిడ భాషలలో ప్రాచీనమైనది తమిళభాష.

## 2.14 ఆస్ట్రో - ఏసియాటిక్ భాషా కుటుంబం (Austro-Asiatic Linguistic Family):

ఈ భాషా కుటుంబానికి చెందినవారు భారతీయ సమాజంలో అతి తక్కువగా నివసిస్తున్నారు. సుమారు 6 మిలియన్ల ప్రజలు ఈ భాషా కుటుంబానికి చెందినవారు. భారతదేశములోని బీహారు, ఒరిస్సా, చోటానాగపూర్‌లలో ముండ అనే భాషను, అండమాన్, నికోబార్ దీవులలో మొఖ్‌నూర్ భాషను మాట్లాడుతున్నారు. ఇవి లిపి లేని వ్యవహారిక భాషలు మాత్రమే అని చెప్పవచ్చును. వీరు ఎక్కువగా ఆదిమతెగకు చెందినవారు. ఈ భాషలకు సాహిత్యపరంగా అంత ప్రాధాన్యత లేదు.

## 2.15 సైనో-టిబేటియన్ భాషా కుటుంబం (Sino-Tibetian Linguistic Family):

భారతీయ సమాజంలో ఈ కుటుంబానికి చెందినవారు అతి స్వల్పంగా ఉన్నారు. కేవలము 3 మిలియన్లు మాత్రమే ఈ భాషను మాట్లాడుతారు. ఈ భాషా కుటుంబానికి చెందిన ప్రధానమైన భాషలు డైనిచ్, టిబిట్, బర్మా మొదలగునవి. ఈ భాషలను చైనా మరియు టిబెట్ దేశాల సరిహద్దు ప్రాంతాలలోను, మణిపూర్‌లోను మాట్లాడుచున్నారు.

## 2.16 ముగింపు (Conclusion):

ప్రాచీన కాలం నుండి భారతీయ సమాజం అనేక జాతులకు, భాషా సమూహాలకు నిలయం. ఈ విధమైన భిన్న జాతులు, సమూహాలు దేశ అనైక్యతకు కారణాలు. కాని మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి ఈ సమూహాలు నిదర్శనాలు.

పురాతన కాలం నుండి భారతదేశం విభిన్న జాతి, భాషా సమూహాలకు ఆశ్రయం కల్పించుచున్నది. ఆంగ్లేయుల కాలంలో ఆంగ్లభాష ప్రాధాన్యత పొందినప్పటికి అది కేవలం ఉన్నత వర్గాల వారికే పరిమితమైనది.

భారత రాజ్యాంగము స్వాతంత్ర్యానంతరము 18 భాషా విభాగాలను గుర్తించినది. జాతీయ భాషగా హిందీని, అనుసంధాన భాషగా ఆంగ్లాన్ని గుర్తించడం జరిగింది. ప్రజలు ప్రాంతీయ స్థాయిలలో ఆయా ప్రాంతీయ భాషలను మాట్లాడుతున్నారు. అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడం, కాశ్మీరి, మళయాళ్, తెలుగు, తమిళం, ఉర్దూ, మరాఠీ, ఒరియా, పంజాబీ, సంస్కృతము, సింధీ, నేపాలీ, మణిపురీ, కొంకణి భాషలు భారత రాజ్యాంగముచే గుర్తించబడ్డాయి. ఈ భాషా విభాగాలు భారతీయ సమాజంలో జాతీయ అనైక్యతకు, ప్రాంతీయ అసమానతలకు, భాషా దురాభిమానాలకు కారణమైనప్పటికి సామాజిక అవగాహనకు, సన్నిహిత సంబంధాలకు దోహదపడుచున్నవి.

## 2.17 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Nation** | : | జాతి |
| **Language** | : | భాష |
| **Race** | : | జాతి |
| **Aryans** | : | ఆర్యులు |
| **Museum** | : | ప్రదర్శనశాల |
| **Culture** | : | సంస్కృతి |
| **Civilization** | : | నాగరికత |
| **Constitution** | : | రాజ్యాంగము |
| **Social Interaction** | : | సాంఘిక పరస్పర చర్యలు |
| **Social Relations** | : | సామాజిక సంబంధాలు |

## 2.18 సంగ్రహ ప్రశ్నలు:

1. భారతీయ సమాజములోని జాతి విభాగాలను వివరింపుము.
2. "భారతీయ సమాజము అనేక భాషలకు నిలయం" చర్చింపుము.
3. భారతదేశములోని వివిధ భాషా విభాగాలను విశదపరుచుము.

**Assignment**

1. భారత రాజ్యాంగముచే గుర్తింపబడిన భాషలను వివరింపుము.
2. ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందిన భాషలను తెల్పుము.

## 2.19 చదువదగిన గ్రంథములు:


1. **Sociology** - **H.M. Johnson**
2. **A Hand Book of Sociology** - **Orburn & Nimkoff**
3. **Social Background of India Nationalism** - **A.R. Desai**
4. భారతీయ సమాజము - తెలుగు అకాడమీ


**రామారావు ధర్మాన**

పాఠం - 3

# భారతదేశములో సాంస్కృతిక, మత విభాగాలు

విషయసూచిక

3.0 లక్ష్యము - ఉపోద్ఘాతము
3.1 సంస్కృతి - నిర్వచనము
3.2 సాంస్కృతిక విభాగాలు
3.3 దక్షిణ ప్రాంతపు సంస్కృతి
3.4 తూర్పు, మధ్య, పశ్చిమ ప్రాంతపు సంస్కృతి
3.5 ఉత్తర ప్రాంతపు సంస్కృతి
3.6 సారాంశం
3.7 మతము - నిర్వచనము
3.8 మత విభాగాలు
3.9 హిందూ మతము
3.10 మహమ్మదీయ మతము
3.11 క్రైస్తవ మతము
3.12 జైన, బౌద్ధ మతములు
3.13 పారశీక, యూదు మతములు
3.14 సిక్కు మతము
3.15 ముగింపు
3.16 పారిభాషిక పదములు
3.17 సంగ్రహ ప్రశ్నలు
3.18 చదువదగిన గ్రంథములు

## 3.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

సమాజశాస్త్ర అధ్యయనములో అత్యంత ముఖ్యమైనది సంస్కృతి. సమాజాన్ని పూర్తిగా అర్థము చేసుకొనుటకు సంస్కృతి అత్యంత అవసరమని చెప్పవచ్చును. మానవుని ప్రవర్తన, జీవనము, వేష భాషలు, ఆచార సాంప్రదాయాలు సంస్కృతి పై ఆధారపడి ఉంటాయి. మనము ఏ సమాజాన్ని పరిశీలించాలన్న ఆ సమాజము యొక్క ఆచార సాంప్రదాయాలను అవగతము చేసుకోవాలి. భారతదేశము ఆర్య, ద్రావిడ, ఆదిమవాసుల సాంస్కృతిక సమ్మిశ్రమము అని చెప్పవచ్చును. అందువలన సంస్కృతిని అధ్యయనం చేయవలెనన్న ఆ సమాజంలోని సహజీవనాన్ని పరిశీలించవచ్చును.

## 3.1 సంస్కృతి - నిర్వచనము (Culture - Definition):

"విజ్ఞానము, నమ్మకాలు, కళలు, నైతిక సూత్రాలు, చట్టాలు, ఆచార సాంప్రదాయాలు ఇంకనూ సమాజంలో సభ్యునిగా వ్యక్తి సముపార్జించుకొనే శక్తి సామార్థ్యలతో కూడిన సంశ్లిష్ట మొత్తాన్ని సంస్కృతి" అని ఎఫ్.డబ్ల్యూ. టేలర్ నిర్వచించెను.

## 3.2 సాంస్కృతిక విభాగాలు (Cultural Divisions):

భారతీయ సమాజంలో సంస్కృత ధోరణులను ప్రభావితము చేసిన ఘనత ఆర్య సంస్కృతికి దక్కుతుంది. విభిన్న సంస్కృతుల సమ్మేళనం భారత సమాజం. ఆర్యులకు పూర్వం భారతదేశంలో ద్రావిడులు, ఆదిమ జాతుల వారు నివసించెడివారు. భారతీయ సమాజంలో అధిక సంఖ్యాకులు హిందువులు అయినప్పటికి వీరిలో అనేక శాఖలు, ఉపశాఖలు, కులాలు, ఉపకులాలు, మతాలు ఉన్నాయి. నేడు భారతదేశంలో రెండు వేలకు పైగా కులాలు, ఇరువది అయిదు వేలకు పైగా ఉపకులాలు ఉన్నాయి.

హిందువులకు స్మృతులు, వేదాలు, కర్మ, పునర్జన్మ, జీవాత్మ, పరమాత్మ మొదలగు వాటిపై నమ్మకము ఎక్కువగా ఉంటుంది. వ్యక్తిని నియంత్రించడానికి ఈ భావాలు దోహదపడుచున్నవి. తీర్థయాత్రలు, పవిత్ర నదీ స్నానాలు, యజ్ఞ యాగాలు, క్రతువులు, అనేక దేవతల ఆరాధన మొదలగు సాంస్కృతికాంశాలు మన సమాజంలో ఉన్నాయి. సామాజిక జీవనములో వివాహం, కుటుంబం, మతము ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తాయి. వధువు మెడలో వరుడు తాళి కట్టడం, సప్తపది, పాణిగ్రహణం మొదలగు సాంస్కృతిక ఆచారాలు ఈనాటికి హిందువులలో గోచరిస్తాయి.

ఇతర అల్ప సంఖ్యాకులుగా ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పారశీకులు, ఆదిమవాసులు ఉన్నారు. క్రైస్తవులలో ప్రత్యేక ఆచారాలు, సంస్కృతులు గోచరిస్తాయి. మహమ్మదీయులలో వివాహం ఒక సామాజిక ఒడంబడిక మాత్రమే అని చెప్పవచ్చును. బహుభార్యత్వం, పరదా పద్ధతి మొదలైన సాంస్కృతిక వ్యత్యాసాలు కనబడతాయి. భారతీయ సమాజములోని సాంస్కృతిక విభాగాలను మూడు ప్రాంతాలుగా విభజించవచ్చును.

## 3.3 దక్షిణ ప్రాంతపు సంస్కృతి:

భారతదేశము అనేక సంస్కృతులకు నిలయం. అందులో ముఖ్యంగా దక్షిణ ప్రాంతపు సంస్కృతి ముఖ్యమైనదిగా చెప్పవచ్చును. పాశ్చాత్య ప్రభావం భారతీయ సమాజం పై అధికంగా ఉన్నప్పటికి దక్షిణ ప్రాంతంలో ప్రాచీన కాలము నాటి సంస్కృతి ప్రస్ఫుటమవుతుంది. కులము, మతము, వివాహం, కట్టుబాట్లు, ఆచార సాంప్రదాయాలు ప్రజల జీవన విధానములో అంతర్భాగాలుగా ఉన్నాయి. కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ ప్రాంతపు 'కొడార్', 'సివియాన్', 'డిరాలి' మొదలైన ఆదిమ తెగల జీవన విధానములో జంతువులను వేటాడటం, దుంపలను, కాయలను సేకరించడం కనపడుతుంది. వీరు ఉపయోగించే వస్తువులు చాలా పురాతనమైనవి. నీలగిరి ప్రాంతపు 'తోడా'లలో బహుభర్తృత్వము ఈనాటికి కొనసాగుతుంది.

దక్షిణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా తెలుగు, తమిళం, కన్నడం, మళయాళ భాషలను మాట్లాడతారు. తమిళనాడులోని అయ్యంగార్‌లు, ఆంధ్రలోని బ్రాహ్మణులు, కేరళలోని నాయర్లు విభిన్నమైన సాంప్రదాయాలను పాటిస్తున్నారు. మైసూరు ప్రాంతములోని కూర్గులు, లింగాయత్‌ల జీవన విధానము పాశ్చాత్యులను పోలి ఉంటుంది. కేరళ రాష్ట్రంలోని నాయర్ కుటుంబాలలో మాతృస్వామిక వ్యవస్థ కొనసాగుతున్నది. ఆంధ్ర దేశములో పితృస్వామిక వ్యవస్థను కొనసాగిస్తున్నారు. ఈవిధముగా దక్షిణ ప్రాంతములో విభిన్న వ్యత్యాసాలతో కూడిన సంస్కృతులున్నాయి.

## 3.4 తూర్పు, మధ్య, పశ్చిమ ప్రాంతాల సంస్కృతి:

సాంస్కృతికంగా భారతీయ సమాజంలో తూర్పు, మధ్య, పశ్చిమ ప్రాంతాలలో అనేక విభిన్నతలు గోచరిస్తాయి. దక్షిణ ప్రాంతముతో పోల్చి చూసినట్లైయితే వ్యత్యాసాలు కలిగిన ఆదిమ జాతులు కన్పిస్తారు. ఈ ప్రాంతాలలో భిల్, లంబాడీ, నాగాలు, గదభా, ముండా, బైగా, కాశీ, గారో మొదలైన ఆదిమ ప్రజలు నివసిస్తున్నారు. ప్రాచీన కాలము నుండి క్రూర స్వభావము కలిగిన వారు 'నాగాలు' అని చెప్పవచ్చును. వీరు శత్రువుల తలను నరికి ఆస్తులుగా సేకరించే వారని ప్రతీతి. భిల్ తెగలలో మాతృస్వామిక వ్యవస్థ కొనసాగుతుంది.

పశ్చిమ ప్రాంతములోని బొంబాయిలో పెద్ద వ్యాపారాలన్ని పారశీకుల యాజమాన్యంలో అభివృద్ధి చెంది ఉన్నాయి. వీరి మతము పారశీక మతము. వీరి మూల పురుషుడు జొరాష్ట్రియన్. వీరు హిందువుల వలె మరణించిన శవాన్ని దహనం చేయరు. క్రైస్తవుల వలె పాతి పెట్టరు. ఎత్తైన స్తంభానికి వ్రేలాడ దీసి రాబందులకు ఆహారంగా ఇస్తారు. మహారాష్ట్రలోని మరాఠీలలో కుంచి అనే శాఖలో ప్రత్యేక ఆచారం కలదు. వీరి ఆరాధ్య దేవత ఈశ్వరుని భార్య ఉమ. వీరిలో ప్రతి తొమ్మిది నుండి పన్నెండు సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే వివాహం జరుగుతుంది. అందువలన కొంతమంది తల్లి గర్భములో ఉన్న పిల్లలకు కూడా వివాహాలు జరుపుతారు. భర్త దొరకని స్త్రీలకు పూల గుత్తులతో వివాహము జరిపి పూలగుత్తులను బావిలో వేసి 'విధవ'గా పునర్వివాహం జరిపిస్తారు.

తూర్పు భారతదేశములోని 'భునియ' తెగలో ప్రత్యేక ఆచారమున్నది. వీరు బాల్య వివాహాలను జరిపిస్తారు. అదే విధముగా నాగాలాండ్, సిక్కిమ్, అస్సామ్, త్రిపుర మొదలైన రాష్ట్రములలోని ఆదిమ తెగలు ప్రత్యేక సంస్కృతిని కలిగి ఉంటారు. ఒరిస్సాలోని కోణార్క్ సూర్యదేవాలయం, పూరీ జగన్నాథాలయం హిందువులకు పుణ్య క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి.

## 3.5 ఉత్తర ప్రాంతపు సంస్కృతి:

ఉత్తర ప్రాంతంలోని సంస్కృతికి, దక్షిణ ప్రాంతంలోని సంస్కృతికి కొన్ని వ్యత్యాసాలు, మరికొన్ని అవినాభావ సంబంధాలు కలవు. ఈ ప్రాంతాలలో అహిర్, రాజపుత్ర, జాట్, సిక్కులు, కాశ్మీర్ లోని మహ్మదీయులు ప్రత్యేక సామాజిక స్థిరీకరణమును కలిగి ప్రాబల్యాన్ని కలిగి ఉన్నాయి. సిక్కులలో ఒక ప్రత్యేకమైన సంస్కృతి కలదు. సిక్కుల సంస్కృతికి, హైందవ సంస్కృతికి అవినాభావ సంబంధమున్నది. వీరు హిందు ఉత్సవాలతో పాటు, సిక్కు మత ఉత్సవాలను జరుపుకుంటారు. ఈ విధముగా ఉత్తర ప్రాంతములో సాంస్కృతిక వ్యత్యాసాలు కనపడతాయి.

## 3.6 సారాంశము:

భారతీయ సమాజాన్ని పూర్తిగా అవగాహన చేసుకొనుటకు సంస్కృతి అత్యంత అవసరము. వ్యక్తుల జీవన విధానము పై సంస్కృతి ప్రభావం ప్రత్యక్షంగానూ లేదా పరోక్షంగానూ ఉంటుంది. అందువలన మానవ సమాజములో సంస్కృతిని అధ్యయనం చేయడం చాలా అవసరం. భారతదేశము అనేక మతాలకు, సాంస్కృతులకు పుట్టినిల్లు అని చెప్పవచ్చు. భారత సమాజంలో సాంస్కృతిక వ్యత్యాసాలు కనిపించినప్పటికి సాంస్కృతిక సమైక్యత ప్రాచీన కాలము నుండి సామాజిక వారసత్వం ద్వారా అందించబడుతున్నది.

## 3.7 మతము - నిర్వచనము:

1. "మతము అనేది క్రోడీకరించబడిన ఆచార అలవాట్లు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు, మానవాతీత శక్తుల పై నమ్మకము" అని ఎమైల్‌దుర్క్‌హైమ్ (Emile Durkheim) నిర్వచించెను.
2. "మతము మానవాతీత శక్తులకు సంబంధించిన భావవృత్తి" అని అగ్బర్న్ మరియు నిమ్‌కాఫ్‌లు నిర్వచించారు.

## 3.8 మత విభాగాలు (Religious Divisions):

పురాతన కాలం నుండి నేటి వరకు అన్ని కాలాలలోను, అన్ని సమాజాలలోను ఉన్న ప్రధానమైన సామాజిక సంస్థ మతం. భారతీయ సమాజములో మతాలతో నాగరికత సంస్కృతులకు సన్నిహిత సంబంధం ఉన్నది. ప్రతి సమాజంలోను మానవుల జీవన విధానాన్ని ప్రభావితం చేసేది మతం అని చెప్పవచ్చును. మానవ సంస్కృతి ప్రారంభం నుండి ఉన్నది. నేడు మానవునితో మతం అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. 2500 సంవత్సరాలకు పూర్వం నివసించిన నియండర్‌తల్ మతానికి మానవునితో సంబంధమున్నట్లు వివరించెను. అందువలన మతం లేని సమాజంలేదని చెప్పవచ్చును. మతం మత్తు పదార్థము వంటిదని కార్ల్‌మార్క్స్ వివరించెను. సమాజ శాస్త్ర అవగాహనకు మతం అత్యంత ప్రధానమైనది. మతం అనగా మానవాతీతమైన శక్తులకు సంబంధించిన భావవృత్తి అని చెప్పవచ్చును.

సమాజములో సామాజిక నియంత్రణకు మతం దోహదము చేస్తుంది. భారతీయ సమాజంలో హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పారశీకులు, యూదులు మొదలగు మతాల వారు నివసిస్తున్నారు.

## 3.9 హిందు మతము (Hindu Religion):

భారతీయ సమాజములో అధిక సంఖ్యాకులు హిందువులు. 1981 జనాభా లెక్కల ప్రకారం భారతీయ సమాజంలో 83 శాతము హిందువులున్నారు. ప్రాచీన కాలం నుండి హిందూమతానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చరిత్ర ఉన్నది. వేదాలు, ఉపనిషత్తులు, స్మృతులు, ఇతిహాసాలు, హిందువుల మొదటి గ్రంథాలు. ధర్మం, అర్థం, కామం, మోక్షం మొదలగు పురుషార్థాలు, వర్ణవ్యవస్థ, కులవ్యవస్థ, ఆశ్రమ ధర్మాలు హిందూమతానికి ప్రధాన లక్షణాలు. వీరి పవిత్ర లక్ష్యము అలౌకికమైన భగవంతునిలో ఐక్యమగుట. కర్మ, పునర్జన్మ, సంస్కారాలు, ఋణాలు మొదలగు వాటి పై అంచలమైన విశ్వాసమున్నది. విగ్రహారాధన ముఖ్యమైనది.

## 3.10 మహమ్మదీయ మతము (Muslim Religion):

ప్రపంచ వివిధ మతాలలో మహమ్మదీయ మతము ఒకటి. అరబ్బుల దండయాత్రల వలన భారతదేశములో ఈ మత వ్యాప్తి జరిగింది. ఇస్లాం అనునది అరబ్బు పదము. అంటే భగవంతుని పట్ల విధేయులై ఉండుట అని అర్థం. ఈ మతానికి మూల పురుషుడు "మహమ్మద్ ప్రవక్త". మహమ్మదీయ మతము ఎడారి దేశంలో పుట్టి అతిశక్తివంతమైన మతంగా ప్రపంచమంతటా వ్యాపించింది. వీరి పవిత్ర గ్రంథము "ఖురాన్". ఈ మతానికి సంబంధించిన నియమాలు దేవుడు ఒక్కడే, మానవులందరూ సమానులు. విగ్రహారాధన పనికిరాదు. అసత్యం ఆడరాదు. చెడు అలవాట్లు ఉండకూడదు. రోజుకు ఐదుసార్లు దేవుని ప్రార్థించవలెను. భారత సమాజంలో 8వ శతాబ్దము నుండి మహమ్మదీయుల రాక ప్రారంభమై క్రీస్తు శకము 12వ శతాబ్దములో ఢిల్లీ సింహాసనాన్ని అందుకోగలిగారు. 1947 సంవత్సరమునకు ముందు భారతదేశములో 24 శాతం మహమ్మదీయులు ఉండేవారు. 1981 జనాభా లెక్కల ప్రకారం భారతదేశములో 11 శాతము మహమ్మదీయులున్నారు. వీరిలో సున్నీలు, షియాలు, ఖవంజ్ మొదలగు శాఖల వారు ఉన్నారు. వీరి వివాహము సామాజిక ఒడంబడిక మాత్రమే. బహు భార్యత్వము, పరదా పద్ధతి మహమ్మదీయుల ముఖ్య లక్షణాలు.

## 3.11 క్రైస్తవ మతము (Christian Religion):

భారతీయ సమాజంలో క్రైస్తవ మతము ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. 1981 జనాభా లెక్కల ప్రకారం సుమారు 3 శాతము క్రైస్తవులు భారత సమాజంలో ఉన్నారు. ఈ మతానికి మూల పురుషుడు "ఏసుక్రీస్తు". వీరి పవిత్ర గ్రంథము "బైబిల్". సర్వమానవ సేవ, సోదర భావం మొదలైనవి ఈ మతం ప్రధాన లక్షణాలు. భారతదేశంలో క్రీస్తు శకం 46వ సంవత్సరంలో కేరళ రాష్ట్రంలోని మలబార్ తీర ప్రాంతంలో "సెంట్ థామస్" క్రైస్తవ చర్చిని స్థాపించెను. క్రైస్తవ మతంలో కేథలిక్‌లు, ప్రొటెస్టెంట్‌లు, లూథరన్‌లు మొదలగు శాఖలకు చెందిన వారు భారతదేశంలో ఉన్నారు. భారతదేశంలో అనేక హరిజన, గిరిజన, నిమ్న వర్గాల వారు క్రైస్తవ మతంలో ప్రవేశిస్తున్నారు.

## 3.1 జైన, బౌద్ధ మతములు (Jainism and Buddism):

భారతీయ సమాజంలో జైన మతాన్ని స్థాపించిన వారు తీర్థంకరులు. ఈ మతం స్థాపకుడు వర్ధమాన మహావీరుడు. హిందూమతంలోని సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ ఈ మతాన్ని స్థాపించారు. ఈ మతములో శ్వేతాంబరులు, దిగంబరులు అనే రెండు శాఖలు ఉన్నాయి. జైన మతంలో అహింసకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.

బౌద్ధ మతాన్ని గౌతమ బుద్ధుడు స్థాపించెను. ఇది భారతదేశంలో ప్రాచీన మతం. ఈ మతం విగ్రహారాధన, కుల వ్యవస్థ, యజ్ఞ యాగాదులను ఖండించెను. దుఃఖానికి ప్రధాన హేతువు కోరికలని, ఆ కోరికలను అదుపులో ఉంచడానికి అష్టాంగ మార్గము, బుద్ధుడు

ప్రతిపాదించెను. ఈ మతాన్ని అశోకుడు, కనిష్కుడు, హర్షుడు మొదలైన చక్రవర్తులు అనుసరించారు. ఈ మతంలో హినాయానం, మహాయానం అనే రెండు శాఖలున్నాయి. వీరు అరుణాచల ప్రదేశ్, మహారాష్ట్రలో ఉన్నారు.

## 3.13 పారశీక, యూదు మతాలు:

భారతదేశంలో బొంబాయి ప్రాంతంలో పారశీకులు పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరు పర్షియా దేశం నుండి మతపరంగా అనేక పీడనలకు, హింసలకు గురి అయి భారతదేశానికి వచ్చారు. వీరి మూల పురుషుడు జొరాస్టర్. పారశీకుల పవిత్ర గ్రంథము "అవెస్తా". వీరు మరణించిన వ్యక్తులను రాబందులకు ఆహారంగా చేస్తారు. యూదులకు కూడా భారతీయ సమాజం ఆశ్రయం కల్పించింది. వీరి మతాన్ని హిబ్రూ అంటారు.

## 3.14 సిక్కు మతము (Sikhism):

1981 జనాభా లెక్కల ప్రకారము 10 మిలియన్ల సిక్కులు భారతదేశంలో ఉన్నారు. పంజాబ్ రాష్ట్రంలో వీరు ఎక్కువగా నివసిస్తున్నారు. సిక్కు మత స్థాపకుడు గురునానక్. వీరి పవిత్ర గ్రంథము "ఆది గ్రంథ్" లేక "గ్రంథసాహెబ్". గురునానక్ విగ్రహారాధన, కులవ్యవస్థను ఖండించెను. సోదర భావం, సర్వమానవ సమానత్వం ఈ మత సిద్ధాంతాలు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం, గురుద్వార్ సిక్కుల ప్రధాన దేవాలయాలు. వీరి వివాహం సూర్యోదయం కాక ముందే జరుపబడుతుంది. సిక్కు మతానికి 10 మంది గురువులు పునాదులు వేసి పటిష్టత చేకూర్చారు.

## 3.15 ముగింపు (Conclusion):

భారతీయ సమాజములో అనేక మత విభాగాలు భిన్నత్వాన్ని కలిగి ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగము మన రాజ్యాన్ని లౌకిక రాజ్యాంగా ప్రకటించింది. దీని ద్వారా వివిధ మతాల మధ్య సామరస్యము, సహజీవనము అలవడింది. ఆధునిక భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక కార్యకలాపాలలో మతానికి ప్రాముఖ్యత లేదని చెప్పవచ్చును. ఈ విధంగా భారత సమాజంలో అనేక మతాలు సోదర భావంతో కొనసాగుతున్నాయి.

## 3.16 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Customs** | : | ఆచారాలు |
| **Traditions** | : | సాంప్రదాయాలు |
| **Literature** | : | సాహిత్యం |
| **Religion** | : | మతము |
| **Social Contract** | : | సామాజిక ఒడంబడిక |
| **Hereditary** | : | వారసత్వము |

## 3.17 సంగ్రహ ప్రశ్నలు:

1. భారతీయ సమాజములోని సాంస్కృతిక విభాగాలను వివరింపుము.
2. భారతీయ సమాజములోని మత విభాగాలను చర్చింపుము.
3. ఇస్లాం మత భావనలను తెలుపుము.

**Assignment**

1. క్రైస్తవ మతమును గూర్చి వివరింపుము.
2. "భారతదేశము వివిధ సంస్కృతులకు నిలయం" చర్చింపుము.
3. సిక్కుమత మూల పురుషుడు ఎవరు?

## 3.18 చదువదగిన గ్రంథములు:

| | | |
|---|---|---|
| 1. | **An Introduction to Sociology** | **: VIDYA Bhushan(s) Sachidev** |
| 2. | **Primitive Culture** | **: Taylor** |
| 3. | **Sociology** | **: Johnson H.M.** |
| 4. | భారతీయ సమాజము | : తెలుగు అకాడమీ |

**రామారావు ధర్మాన**

పాఠం - 4

# హిందూ సామాజిక వ్యవస్థాపన

## (Hindu Social Organisation)

విషయసూచిక


4.0 లక్ష్యము - ఉపోద్ఘాతము
4.1 పురుషార్థాలు
4.2 ధర్మం
4.3 అర్థం
4.4 కామం
4.5 మోక్షం
4.6 వర్ణాశ్రమ ధర్మాలు
4.7 బ్రహ్మచర్యాశ్రమం
4.8 గృహస్థాశ్రమం
4.9 వానప్రస్థాశ్రమం
4.10 సన్యాసాశ్రమం
4.11 ముగింపు
4.12 పారిభాషిక పదములు
4.13 సంగ్రహ ప్రశ్నలు
4.14 చదువదగిన గ్రంథములు


## 4.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

ప్రతి దేశంలోను ఏదో ఒక రకమైన సామాజిక వ్యవస్థ ఉంటుంది. ఆ సామాజిక వ్యవస్థను పరిశీలించడం ద్వారా అక్కడ ప్రజల ఆలోచనా రీతి, వారి సంప్రదాయం, ఆచారాలు అవగతమవుతాయి. హిందూ సామాజిక వ్యవస్థ కొన్ని లక్ష్యాల పై ఆధారపడి ఉంటుంది.

హిందువులు మానవ జీవితం తాత్కాలికమైనదిగా భావిస్తారు. శాశ్వతమైన జనన - మరణరాహిత్యమైన "పరలోకాన్ని" సాధించడమే వీరి ముఖ్యమైన లక్ష్యము. వీరు పురుషార్థాలైన ధర్మం, అర్థం, కామం, మోక్షాలను పాటిస్తారు. పుట్టిన ప్రతి వ్యక్తి తండ్రికి, గురువుకి, దైవానికి ఋణపడి ఉంటాడని హిందువులు నమ్ముతారు. సంస్కారాలను పాటించడము, వర్ణాశ్రమ ధర్మాలను జీవితకాలంలో కొనసాగిస్తాడు. ఈ విధముగా హిందూసామాజిక వ్యవస్థ కొనసాగుతుంది.

## 4.1 పురుషార్థాలు:

హిందువుల యొక్క నీతి సూత్రాలలో "పురుషార్థాలు" ముఖ్యమైనవి. అవి ధర్మ, అర్థ, కామ, మోక్షాలు. హిందూ సమాజంలో వీటిని అతి ముఖ్యమైనవిగా పరిగణిస్తారు. సమాజంలోని వ్యక్తులు వృత్తి ధర్మాలను, ఆచార, సాంప్రదాయక ధర్మాలను, మత ధర్మాలను, వర్ణాశ్రమ ధర్మాలను పాటిస్తారు. "అర్థం" కేవలం సంపద కాదు. భౌతిక అవసరాలు, ప్రాపంచిక సుఖాలు తీర్చుకొనుటకు ఉపయోగపడే

ధనము. కామము కేవలం లైంగిక సంబంధంగా అర్థం చేసుకోకూడదు. శారీరక వాంఛలు, తీరని కోరికలు, అంతర్నోదాలు, ప్రేరకాలు కామములో ఇమిడి ఉన్నాయి. జీవిత పరమార్థం మోక్ష సాధనం అని హిందువులు నమ్ముతారు. పురుషార్థాలు అనేవి వ్యక్తిని ఉత్తేజపరచే మహోన్నత జీవిత లక్ష్యాలు. వీటిని చతుర్వర్గాలు అంటారు. ఈ చతుర్వర్గాలను సాధించుటకు శీలము, సత్ప్రవర్తన, మనోవాక్కాయ అవసరం. శీలం వలన ధర్మం, ధర్మం వలన సత్యం, సత్యము వలన సర్వమూ లభ్యమవుతాయి. వేద వేదంగాలు చదివినవాడైన శీలం లేకపోతే వ్యక్తి విజ్ఞాని కాలేడు. మానవుడు తన అర్థాన్ని, కామాన్ని ధర్మమార్గంలో కొనసాగిస్తే వ్యక్తికి మోక్ష ప్రాప్తి సులభం. జీవితం నిరంతర క్రమశిక్షణతో కూడి ఉంటుంది. ధర్మం కర్మల ద్వారా ప్రకటితమవుతుంది.

## 4.2 ధర్మం:

హిందూ సమాజములో ధర్మం అనే భావానికి అత్యంత ప్రాధాన్యత ఉన్నది. ధర్మం మానవుల ప్రవర్తనను క్రమబద్ధం చేస్తుంది. మహాభారతం ప్రకారము రాజ్యం వలన కాని, ప్రభువుల వలన కాని ప్రజలు రక్షించబడరు. ధర్మం వల్లనే రక్షించబడతారు. ప్రపంచానికి ధర్మం మూలం. సృష్టిలో ప్రతి వస్తువుకు ఏదో ఒక ధర్మమున్నది. అగ్నికి వేడిమి, సూదంటు రాయికి ఆకర్షణ శక్తి, నీటికి దప్పిక తీర్చటం, గ్రహాలు క్రమంలో తిరగటం ధర్మం. హిందూ ధర్మం వ్యక్తికి ఒక అత్యుత్తమైన విలువలను, ఆశయాలను ప్రభోదిస్తుంది.

యజ్ఞవల్క్యుని అభిప్రాయంలో 9 రకాల ధర్మ గుణాలున్నాయి. అవి 1. అహింస, 2. నిర్మలత్వము, 3. నీతి, 4. పరిశుభ్రత, 5. ఇంద్రియ నిగ్రహం, 6. దానం, 7. ఆత్మనిగ్రహం, 8. ప్రేమ, 9. సహనం మొదలగునవి. మహాభారతంలో ధర్మరాజు, రామాయణంలో శ్రీరాముడు ధర్మానికి ప్రతీకలు.

1. ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడుతుంది.
2. ఇతరులకు హాని చేయరాదు అనే భావం అందులో ఉంది.
3. వ్యక్తి నడవడికను, జీవన విధానాన్ని సూచిస్తుంది.
4. ధర్మం కర్తవ్యాన్ని భోదిస్తుంది.
5. ధర్మం ఆనందానికి మూలం.
6. సాంస్కృతిక ప్రమాణాలకు ప్రతీక.

## 4.3 అర్థం:

పురుషార్థాలలో రెండవది అర్థం. అర్థం అంటే సంపద, ఐశ్వర్యం. సంపద వలన శారీరక సుఖం కలుగుతుంది. వ్యక్తికి భద్రత కూడా లభిస్తుంది. సంపద లేకుండా వ్యక్తి ప్రపంచంలో ఏది సాధించజాలడు. కౌటిల్యుని ప్రకారం సుఖానికి మూలం - ధర్మం. ధర్మానికి మూలం అర్థం. అర్థానికి మూలం రాజ్యం. అత్యాశకు పోయి అక్రమ మార్గాల ద్వారా ధనం, అధికారం, భోగభాగ్యాలు సాధించక, ధర్మాన్ని అనుసరించి అవసరమైనంత వరకే అర్థాన్ని పొందటానికి మానవులు ప్రయత్నం చేయాలి. అర్థమే సర్వస్వము కాదు. వ్యక్తి తన కర్తవ్యాన్ని నిర్వహించడానికి, తన పై ఆధారపడిన వారిని పోషించి, వారి అవసరాలను తీర్చడానికి అర్థం కావాలి.

## 4.4 కామం:

కామం అంటే కోరిక. ఇంద్రియ వాంఛలు తృప్తి పరచుకోవడం కామం. వాత్సాయనుడు కామ శాస్త్రంలో 64 కళలు వివరించాడు. నృత్యం, సంగీతం, నటన, శిల్పం మొదలైనవి ఉన్నాయి. కామం శారీరక వాంఛలకు పరిమితంగా భావించడం జరుగుతుంది. అది వాంఛలకు పరిమితమైతే ఉన్నత జీవితానికి ప్రతిబంధకం. కాని అది వివాహానికి, సంతాన ప్రాప్తికి మూలం. ఆశ్రమాలలో గృహస్థాశ్రమానికి ప్రముఖ స్థానముంది. వ్యక్తి తన కామ వాంఛలను తీర్చుకొనే విషయంలో ధర్మాన్ని విడువకూడదని, గృహస్థుడైన, కాకపోయిన వ్యక్తి ధర్మాన్ని ప్రాపంచిక భోగాలను అనుభవిస్తూ మోక్షసాధనకు కృషి చేయాలని కామ శాస్త్రాలు వివరించాయి.

ధర్మం, అర్థం, కామం అనే మూడు పురుషార్థాలను త్రిమార్గాలు అంటారు. మను ప్రకారం మానవత్వం అనేది త్రివర్గములు. ఇవి ఒక దానితో ఒకటి సామరస్యముతో సమన్వయం కావడం పై ఆధారపడి ఉంటుంది. ధర్మం వ్యక్తికి సరియైన మార్గాన్ని, మంచి ప్రవర్తనను కలుగజేస్తుంది. అర్థకామముల మధ్య సమతుల్యతను కాపాడుతూ మధ్యవర్తిగా పని చేస్తుంది.

## 4.5 మోక్షం:

ఇది నాల్గవ పురుషార్థం. ధర్మ, అర్థ, కామాల పరిపూర్ణత ఇందులో ఇమిడి ఉంటుంది. జీవితంలో మోక్షం మానవునికి పరిపూర్ణత ద్వారా లభిస్తుంది. మోక్షం అంటే ముక్తి అని చెప్పవచ్చును. ముక్తి అంటే విడిపోవడం అని అర్థము. భవబంధముల నుండి లేదా జనన మరణ చక్రం నుండి విడిపోవటం వలన సర్వ క్లేశాలు శాశ్వతంగా నివృత్తాలవుతాయి. కర్మలకు మూల హేతువు అజ్ఞానం. అజ్ఞానం నశించిపోయిన తరువాత కర్మల వలన ఏర్పడే బంధనాలు జనన మరణానికి రూపమైన దుఃఖము సమూలంగా నివృత్తి చెందుతాయి. మీమాంసకుల అభిప్రాయం ప్రకారం ఆత్మకు జగత్తుతో సంబంధం నశించి పోవడమే మోక్షము. భగవద్గీతలో మోక్షాన్ని పరాగతిగా వర్ణించినాడు. కర్మము, జ్ఞానము, భక్తి అనే మూడు మార్గాల ద్వారా ముక్తి సిద్ధిస్తుంది.

## 4.6 వర్ణాశ్రమ ధర్మాలు:

'వర్ణం' అంటే రంగని అర్థం. ప్రథమంగా ఆర్యులకు, దస్యులకు శరీర రంగును బట్టి తెలుపు, నలుపు రంగులు ఉండేవి. తరువాత కొంత కాలానికి నాలుగు వర్ణాలు ఏర్పడినవి. అవి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలు. ఆనాడు శ్రమవిభజన ఆధారంగా కూడా వర్ణ వ్యవస్థ ఏర్పడి ఉండవచ్చును.

ఆశ్రమము అనే పదము సంస్కృతములో శ్రమ అన్న పదం నుండి వచ్చినది. సాహిత్య పరంగా ఆశ్రమం అనే పదమునకు విశ్రాంతి స్థలం అని అర్థము. మోక్షసాధన అనే మహత్తర ప్రయాణంలో ఒక చోట ఆగి మిగతా ప్రయాణానికి సిద్ధం కావటానికి తీసుకొనే విశ్రాంతిని ఆశ్రమము అంటారు. ఇవి నాలుగు. 1. బ్రహ్మచర్య ఆశ్రమము, 2. గృహస్థాశ్రమము, 3. వాన ప్రస్థాశ్రమము, 4. సన్యాసాశ్రమము.

వ్యక్తి సన్యాసాశ్రమము చేపట్టే ముందు అంతకు పూర్వమున్న మూడు ఆశ్రమాల బాధ్యతలను నిర్వర్తించవలయును. అంతేకాకుండా మూడు విధాలైన ఋణాలను తీర్చుకొనవచ్చును. అవి 1. తండ్రి ఋణం, 2. గురువు ఋణం, 3. దేవ ఋణం. బ్రహ్మచర్యాశ్రమములో వేదాలను చదివి గురువు ఋణాన్ని, గృహస్థాశ్రమములో ధర్మబద్ధంగా జీవనం గడిపి సంతానాన్ని పొంది తండ్రి ఋణాన్ని, వాన ప్రస్థాశ్రమములో వివిధ దానాలు, త్యాగాలు చేసి దైవ ఋణాన్ని తీర్చుకొనవచ్చును. ఈ విధంగా సన్యాస ఆశ్రమము ద్వారా మోక్షాన్ని పొందుతారు.

## 4.7 బ్రహ్మ చర్యాశ్రమము:

వ్యక్తి తల్లి గర్భం నుండి జన్మించడం మొదటి జన్మ. దీక్షగైకొని సరైన జీవితంలో ప్రవేశించడం, క్రమశిక్షణతో కూడి ఉండటం రెండవ జన్మగా భావిస్తారు. ఉపనయనముతో ద్విజుడు అవుతాడు. బ్రాహ్మణులు 8వ సంవత్సరము, క్షత్రియులు 10వ సంవత్సరం, వైశ్యులు 12వ సంవత్సరములో బ్రహ్మచర్యాశ్రమములో ప్రవేశిస్తారు. విద్యార్థి గురువు గారి ఇంట వేదాధ్యయనం చేసి ధర్మాన్ని ప్రభోదించడం నేర్చుకుంటాడు. ఉపనయనం ద్వారా తన ధర్మాలను, నిర్వహించవలసిన బాధ్యతలను, చేయవలసిన పనులను బ్రహ్మచారికి తెలియజేస్తారు.

అధ్యయన కాలంలో విద్యార్థి కొన్ని విధులను పాటించాలి. సత్యము పలుకుతూ, కామ, క్రోధ, లోభాలకు అతీతంగా ఉండవలయును. గురుకులములో నివసిస్తూ, నేల పై నిద్రిస్తూ, పగలు నిద్ర పోకుండా, సూర్యోదయం కాకపూర్వం నిద్ర లేవవలెను. ఈ దశలో విద్యార్థి కేవలం విద్యాసముపార్జనే కాకుండా మంచి నడవడికను, ఇంద్రియ నిగ్రహము, ఆత్మ సంయమనం పాటించవలెను. అనంతరము గురు దక్షిణ సమర్పించి గురువు గారి అనుమతితో గృహస్థాశ్రమము స్వీకరిస్తాడు.

## 4.8 గృహస్థాశ్రమము:

విద్యార్థి వివాహం చేసుకొని కుటుంబాన్ని ఏర్పరుచుటకు గృహస్థాశ్రమము స్వీకరిస్తాడు. హిందువులకు వివాహం మతపరమైన సంస్కారం. వివాహం ద్వారా స్త్రీ, పురుషుల మధ్య ఏర్పడిన సంబంధాలు పవిత్రమైనవి. ఆ ఇద్దరూ కలిసి ధర్మబద్ధంగా జీవించటానికి అంగీకరిస్తారు. వ్యక్తి ఈ ఆశ్రమములో పంచ మహా యజ్ఞాలను ఆచరిస్తాడు. మను స్మృతి ప్రకారం 1. బ్రహ్మ యజ్ఞం, 2. పితృ యజ్ఞం, 3. దైవ యజ్ఞం, 4. భూత యజ్ఞం, 5. మనుష్య యజ్ఞం అనేవి పంచ మహా యజ్ఞాలు. అధ్యయనం ద్వారా బ్రహ్మ యజ్ఞం జరుగుతుంది. పితృదేవతలకు తర్పణాలు ఇవ్వటం ద్వారా పితృ యజ్ఞము, హోమం, బలి ద్వారా దేవ యజ్ఞం, భూతాలకు బలి ఇవ్వడం ద్వారా భూత యజ్ఞం, అతిథి పూజా సౌకర్యాలు కల్పించడం ద్వారా మనుష్య యజ్ఞం జరుపబడును.

గృహస్థాశ్రమం చాలా ఉన్నతమైనదని శాస్త్రాలు శ్లాఘించాయి. వ్యక్తికి జీవితంలో కావలసిన మానసిక ప్రవృత్తి అలవడుతుంది. గృహస్థాశ్రమంలో వ్యక్తి అర్థకామాలను ధర్మాను బద్ధముగా కొనసాగించాలి. గృహమనేది అర్థకామాలు రెండింటిని పవిత్రతతో ధర్మార్జనకై వినియోగించవలెను. గృహస్థుడుగా ఉంటూ జ్ఞాన పరిపక్వతను పొంది చతుర్విధ పురుషార్థాలను జయించవలెను.

## 4.9 వాన ప్రస్థాశ్రమము:

ఈ దశలో వ్యక్తి సాంఘిక జీవనానికి స్వస్తి పలికి, అడవులలో ఇంద్రియ నిగ్రహంతో జీవించవలెను. కుటుంబ బాధ్యతను కుమారునికి అప్పజెప్పి, సంసార జీవనం విరమించుకొని, ఎక్కువ కాలాన్ని ఏకాగ్రతకు వినియోగించవలెను. నిస్వార్థంగా సమాజ శ్రేయస్సుకు వేద వేదాంగాలు చదవటం, జపతపాదులతో కాలాన్ని గడపాలి. ఈ ఆశ్రమములో అధ్యయనం, అర్పణం అతనికి నిత్య కృత్యాలు. శారీరక సుఖాలను విడిచిపెట్టి ఆత్మ నిగ్రహం, సౌభ్రాతృత్వం, దానం, జీవరాసులన్నింటి పట్ల దయ మొదలైన గుణాలు అలవర్చుకొనవలెను. ఇతరులను దయతో ఆదరిస్తూ ఆదర్శ జీవనం గడుపవలెను.

## 4.10 సన్యాసాశ్రమము:

వ్యక్తి జీవితంలో చివరి నాల్గవ ఆశ్రమము సన్యాసాశ్రమము. కుటుంబంతో పూర్తిగా సంబంధం ఉండరాదు. ప్రతి రోజు ఒకసారి మాత్రమే భిక్షాటన చేసి భుజించాలి. సుఖదుఃఖాలను విడిచి పెట్టి సహనము, దయ కలిగి ఉండవలెను. నిత్యము సత్యాన్ని పలుకుతూ, ధ్యానం ద్వారా ఆత్మ సాక్షాత్కారం కోసం ప్రయత్నించాలి. ఈ సన్యాసాశ్రమము పూర్తిగా వ్యక్తి ఔన్నత్యానికే గాక సమాజానికి మార్గదర్శి కావాలి. ఈ దశలో రాగద్వేషాలకు, చావు బ్రతుకులకు అతీతంగా ఉంటూ మోక్ష సాధనకు కృషి జరపాలి. అపుడే వ్యక్తికి దేహ విముక్తి కలుగుతుంది.

## 4.11 ముగింపు:

భారతీయ సమాజములో హిందూ సామాజిక వ్యవస్థ పటిష్టమైన సాంప్రదాయాలతో కూడి ఉంటుంది. జన్మించిన ప్రతి వ్యక్తి వర్ణాశ్రమ ధర్మాలను పాటించి ధర్మ అర్థ కామ మోక్షాలైన పురుషార్థాలను జయించినవాడు హిందూ మతములో ఉత్తమమైన సుగుణ సంపన్నుడుగా కొనియాడబడతాడు. అంతే కాకుండా పునర్జన్మలేని స్థితిని సాధించాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు. భగవద్గీతలో పేర్కొన్నట్లుగా ఒక వ్యక్తి చిరిగిన వస్త్రాలను విడిచి నూతన వస్త్రాలను ధరించినట్లుగా ఆత్మ శిథిలమైన శరీరాన్ని వదిలి నూతన శరీరములోకి ప్రవేశిస్తుంది. దీనిని "పునర్జన్మ" అంటారు. కర్మ సిద్ధాంతం, ఋణాలు, సంస్కారాలు మొదలైనవి మనిషిని పవిత్రం చేస్తాయి అని "మను" అభిప్రాయపడెను.

## 4.12 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Varna** | : | రంగు |
| **Organisation** | : | వ్యవస్థాపన |
| **Attitudes** | : | వైఖరులు |
| **Motives** | : | ప్రేరణలు |
| **Individual** | : | వైయక్తిక |
| **Coherence** | : | పొందిక |
| **Uniform** | : | సారూప్యము |
| **Balance** | : | సమతుల్యత |
| **Uniqueness** | : | విలక్షణత |
| **Personality** | : | మూర్తిమత్వము |

1. **పునర్జన్మ** : ఆత్మ శిథిలమైన శరీరాన్ని వదలి నూతన శరీరములో ప్రవేశించుటను "పునర్జన్మ" అంటారు.
2. **మోక్షం** : వ్యక్తి జనన మరణ చక్రము నుండి భవబంధముల నుండి విడిపోవుట ద్వారా మోక్ష ప్రాప్తిని సంపాదించును.
3. **త్రివర్గములు** : ధర్మం, అర్థం, కామం ఈ మూడు పురుషార్థాలను త్రివర్గములు అంటారు.

## 4.13 సంగ్రహ ప్రశ్నలు:

1. హిందూ సామాజిక వ్యవస్థాపన పై ఒక వ్యాసము వ్రాయుము.
2. వర్ణాశ్రమ ధర్మాలను వివరింపుము.
3. పురుషార్థాలను చర్చింపుము.
4. "గృహస్థాశ్రమము ఉత్తమోత్తమ ఆశ్రమము" చర్చింపుము.

## 4.14 చదువదగిన గ్రంథములు:

1. **Hindu Social Organisation** - **P.N. Prabhu**
2. **Indian Society** - **A.K.M. Naidu**
3. **Marriage and Family in India** - **K.M. Kapadia**
4. భారతీయ సామాజిక వ్యవస్థ - తెలుగు అకాడమీ
5. భారతీయ సమాజము - తెలుగు అకాడమీ

**రామారావు ధర్మాన**

పాఠం - 5 **హిందూ వివాహాలు**

(Hindu Marriages)

**విషయసూచిక**


5.0 లక్ష్యము - ఉపోద్ఘాతము
5.1 వివాహము నిర్వచనము
5.2 వివాహ లక్ష్యాలు
5.3 వివాహ విధానము
5.4 హిందూ వివాహ ఆదర్శాలు
5.5 హిందూ వివాహ రూపాలు
5.6 బ్రహ్మ వివాహము
5.7 ప్రజాపత్య వివాహము
5.8 ఆర్ష వివాహము
5.9 దైవ వివాహము
5.10 గాంధర్వ వివాహము
5.11 అసుర వివాహము
5.12 రాక్షస వివాహము
5.13 పైశాచిక వివాహము
5.14 ఏక వివాహము - బహు వివాహము
5.15 అంతర్వివాహము - బహిర్వివాహము
5.16 అనులోమ - ప్రతిలోమ వివాహాలు
5.17 భారతదేశంలో వివాహ న్యాయం
5.18 ముగింపు - సారాంశము
5.19 పదకోశము
5.20 సంగ్రహ ప్రశ్నలు
5.21 చదువదగిన గ్రంథములు


## 5.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

మానవ జీవితములో వివాహం ముఖ్యమైన సామాజిక వ్యవస్థ. అందులో హిందూ వివాహవ్యవస్థ విలక్షణమైనది. ఇది మిగిలిన సంస్కృతుల కంటే భిన్నమైనది. వివాహం స్త్రీ, పురుషుల మధ్య మానసిక, భౌతిక, సామాజిక సంబంధాలను ఏర్పరచుటయే కాకుండా రెండు బంధు సమూహాల మధ్య సంబంధాలకు కారణము అవుతుంది. హిందూ సమాజంలో వివాహం ఒక మత సంబంధమైన సంస్కారంగా భావించబడుతుంది. వివాహం అనే పదానికి అర్థం వరుడు, వధువును తన గృహానికి సహధర్మచారిణిగా తీసుకొనిపోవుట.

## 5.1 వివాహం నిర్వచనము:

ఆచారము లేదా సంస్కృతి నిర్ణయించిన ప్రకారం అర్హత ఉన్న స్త్రీ పురుషులు కుటుంబ జీవనాన్ని సాగించడానికి అనుమతి ఇచ్చేందుకు జరిపే సాంప్రదాయక లేదా శాసన సంబంధమైన కార్యక్రమాన్ని వివాహమని నిర్వచించవచ్చును.

## 5.2 వివాహ లక్ష్యాలు:

1. **ధర్మనిర్వహణ:** సృష్టినంతటిని రక్షించి, విశ్వాన్నంతటిని తయారు చేస్తుంది. కె.ఎమ్. కపాడియ (K.M. Kapadia) అభిప్రాయంలో సంతానాభివృద్ధి, లైంగిక సుఖం కోసం కాదు. జీవిత భాగస్వామిని ఎన్నుకొని తన విధులను ధర్మబద్ధంగా ఆచరించుటకు వివాహము అవసరం అని వివరించెను.

2. **సంతానోత్పత్తి:** పుత్రుడు వ్యక్తిని పున్నామ నరకం నుండి కాపాడతాడని భావించిరి. అందువలన సంతానము కలుగజేయడం వ్యక్తి కర్తవ్యంగా చెప్పవచ్చు.

3. **లైంగిక వాంఛలు:** వ్యక్తి వివాహము ద్వారా శాశ్వతమైన లైంగిక సంబంధాలను కలిగి ఉండవచ్చును. కాని కామమునకు తక్కువ స్థానము ఇవ్వబడింది.

4. **ఋణాలు తీర్చుకోవటం:** ప్రతి వ్యక్తి పుట్టుకతో కొన్ని ఋణాలను తీర్చుకొనవలయును. దైవ ఋణం, పితృ ఋణం, గురువు ఋణం తీర్చుకొనవలెను.

## 5.3 వివాహ విధానము:

హిందూ వివాహ సందర్భములో అనేక సంస్కారాలను పాటించడం జరుగుతుంది. పెద్దల సమక్షములో వివాహ కార్యక్రమం శోభాయమానంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలు 1. కన్యాదానం, 2. హోమం, 3. అగ్ని పరిణయం, 4. లాజ హోమం, 5. పాణిగ్రహణం, 6. సప్తపది, 7. అరుంధతీ దర్శనం.

1. **కన్యాదానం:** వధువు తండ్రి గాని అతని తరపున పెద్దలు గాని వరునకు వధువును దానం చేస్తారు. వరుని కాళ్ళు నీరుతో కడిగి కుమార్తెను అప్పగిస్తారు.

2. **హోమం:** అగ్నికి పడమరగా ఒక రుబ్బురాయి ఉంచుతారు. అది ఈ సంస్కారానికి సాక్షి, దైవం. అప్పుడు వధూవరులిద్దరు హోమం చేస్తారు.

3. **అగ్ని పరిణయం:** వధూవరులిద్దరూ అగ్ని హోత్రం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేస్తారు.

4. **లాజ హోమం:** ఇందులో వధువు చేతిలో ఆమె సోదరుడు గాని అతని స్థానాన ఎవరైనా గాని పేలాలు వేస్తారు. అప్పుడామె వాటిని హోమం చేస్తుంది. ఇది ఆమె పాశ విముక్తి కోసం దేవతలను ప్రార్థించినట్లుగా భావించాలి.

5. **పాణిగ్రహణం:** వధువు వరునికి ఎదురుగా నిలబడి ఉంటుంది. వరుడు మంత్రం చదువుతూ ఆమె చేయిపట్టుకుంటాడు.

6. **సప్తపది:** వధూవరులిద్దరు కలసి ఈశాన్యం వైపు ఏడడుగులు నడుస్తారు.

7. **అరుంధతీ దర్శనం:** ఇందులో వరుడు అరుంధతీ నక్షత్రాన్ని వధువుకు చూపుతాడు.

## 5.4 హిందూ వివాహ ఆదర్శాలు:

హిందూ వివాహానికి కొన్ని ప్రమాణాలు, ఆదర్శాలు ఉన్నాయి. ఇవి వారసత్వంగా తరువాత తరాల వారికి సంక్రమిస్తాయి.

1. హిందూ వివాహము ఒక పవిత్ర బంధం మాత్రమే కాదు. అది ధర్మ సమ్మతం, మతపరమైన సంస్కారం.
2. వ్యక్తి బ్రహ్మచర్యాశ్రమంలో ఉండి తరువాత గృహస్థాశ్రమము స్వీకరిస్తాడు. వివాహానికి పూర్వం లైంగిక సంబంధం నిషేధం.
3. వివాహ బంధం దృఢమైనది. అందువలన విడాకులను అంగీకరించలేరు.
4. ఒక భార్య కంటే ఎక్కువ మంది భార్యలు ఉండటానికి అంగీకారం లేదు.
5. దైవకార్యాలు నిర్వహించటానికి వివాహమైన స్త్రీ, పురుషులు అర్హులు.

## 5.5 హిందూ వివాహ రూపాలు:

హిందూ వివాహ రూపాలలో అనేక రకాలైన సాంప్రదాయాలు మనకు కనిపిస్తాయి. ఏక వివాహం, బహువివాహం, అంతర్వివాహం మొదలగు రూపాలు గ్రహించవచ్చును.

## 5.6 బ్రహ్మ వివాహం:

వివేకవంతుడు, గుణవంతుడు, వేదాధ్యయనం చేసిన వరునకు తన కుమార్తెను నగలతోను, నూతన వస్త్రాలతోను కన్యాదానం చేస్తాడు. ఈ పద్ధతి అధిక సంఖ్యాకులు ఆచరిస్తారు.

## 5.7 ప్రజాపత్య వివాహం:

పురుషార్థాలలో మొదటిదైన ధర్మాన్ని పాటించవలసిందిగా కోరుతూ తన కుమార్తెను యోగ్యుడైన వ్యక్తికి ఇచ్చి వివాహం చేయడాన్ని ప్రజాపత్య వివాహమంటారు.

## 5.8 ఆర్ష వివాహం:

పెండ్లి కుమారుని వద్ద నుండి గోవులను స్వీకరించి ధర్మబద్ధంగా వధువును అతనికి దానం చేస్తాడు. దీనిని కన్యను అమ్ముకోవడంగా భావించరాదు. ఆవును యజ్ఞం కొరకు కృతజ్ఞతా భావంతో ఇస్తారు.

## 5.9 దైవ వివాహం:

కన్యాదాత యజ్ఞం చేయుటకు తోడ్పడిన పూజారికి కన్యను దానం చేస్తాడు. ఇది యజ్ఞం జరిగిన రోజులలో ఉండేది. ఈ రోజులలో దైవ వివాహాలు లేవు.

## 5.10 గాంధర్వ వివాహం:

వధూవరులు పరస్పరము ప్రేమించుకొని ఒకరినొకరు అవగాహనతో పాణిగ్రహణం చేసుకోవడం జరుగుతుంది. ఈ పద్ధతి ఉత్తమమైనదని "మను" పేర్కొన్నాడు. విద్యాధికులలో గాంధర్వ వివాహాలు జరుగుతున్నాయి.

## 5.11 అసుర వివాహం:

కొంత ధనము చెల్లించి వరుడు వధువును భార్యగా పొందుటను అసుర వివాహం అంటారు. దీనినే కన్యాశుల్కం అంటారు.

## 5.12 రాక్షస వివాహం:

పెండ్లి కుమారుడు వధువును బలవంతంగా తీసుకొని పోయి వివాహం చేసుకొనుటను రాక్షస వివాహమంటారు. శ్రీకృష్ణుడు రుక్మిణీని రాక్షస వివాహం చేసుకొనెను.

## 5.13 పైశాచిక వివాహం:

ఈ పద్ధతిలో నిద్రిస్తున్న లేదా మత్తులో ఉన్న స్త్రీని బలవంతంగా వివాహం చేసుకోవటాన్ని పైశాచిక వివాహమంటారు. వధువును మోసగించి వివాహం చేసుకోవడం జరుగుతుంది. ఇది నీచమైనది.

## 5.14 ఏక వివాహం - బహు వివాహం (Monogamy - Polygamous Marriage):

హిందూ సాంప్రదాయంలో ఒకే సమయంలో పురుషుడు ఒక భార్యను లేదా స్త్రీ ఒకే భర్తను కలిగి ఉండుటను మాత్రమే అనుమతించే విధానాన్ని ఏక వివాహమంటారు. భార్యను భర్త అర్థాంగి అంటారు. అంటే భర్త శరీరంలో సగభాగం భార్య. భార్యా, భర్తలలో ఎవరో ఒకరు మరణించడం వలన గాని, లేదా విడిచి పెట్టడం వలన గాని మిగిలిన వ్యక్తి మరల వివాహం చేసుకుంటే అది ఏక వివాహమే అవుతుంది.

ఒకే కాలంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది జీవిత భాగస్వాములను కలిగి ఉండటాన్ని బహు వివాహమంటారు. ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలుగా కలిగి ఉంటే బహు భార్యత్వము అంటారు. ఒకరి కంటే ఎక్కువ భర్తలను కలిగి ఉంటే బహు భర్తృత్వం అంటారు.

భారతదేశములో అధిక సంఖ్యాకులైన హిందువులు పూర్వ కాలం నుండి నేటి వరకు ఏక వివాహాన్ని న్యాయంగా పరిగణిస్తున్నారు. మధ్యలో "కన్యాశుల్కం" కారణంగా బహుభార్యత్వము ఏర్పడి మరల సంస్కరణోద్యమాల ద్వారా సరిదిద్దబడింది. భారతదేశములో ఆదిమ తెగలలో బహు వివాహాలు పాటించే నాగాలు, భైగాలు, ఖాసాలు, తోడాలు కూడా మారిన పరిస్థితులకు అనుగుణంగా ఏక వివాహాన్ని పాటిస్తున్నారు.

## 5.15 అంతర్వివాహం - బహిర్వివాహం:

ఒక సమూహానికి చెందినవారు అదే సమూహానికి చెందిన స్త్రీ, పురుషులను మాత్రమే వివాహం చేసుకోవటాన్ని అంతర్వివాహమంటారు. ఒక వ్యక్తి తన జీవిత భాగస్వామిని తన సమూహం నుండి గాక వేరొక సమూహం నుండి మాత్రమే ఎన్నుకొన్న - వివాహాన్ని బహిర్వివాహమంటారు. అయితే ఈనాడు ఏ కులంలో వారు ఆ కులంలోని స్త్రీ, పురుషులను మాత్రమే వివాహం చేసుకుంటారు. అందువలన అంతర్వివాహాలు జరుగుతాయి. కాని సగోత్రీకుల మధ్య అంతర్వివాహాలు నిషేధము. అంటే వేరు వేరు గోత్రముల వారు మాత్రమే బహిర్వివాహం జరుపుకుంటారు.

## 5.16 అనులోమ - ప్రతిలోమ వివాహాలు (Hypergamy - Hypogamy):

సాధారణంగా వివాహంలో స్త్రీ, పురుషులు ఒకే వర్ణానికి చెంది ఉంటారు. కొన్ని సందర్భాలలో వేరు వేరు వర్ణాల మధ్య వివాహాలు జరుగుతూ ఉంటాయి. బ్రాహ్మణ పురుషుడు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర స్త్రీలను వివాహమాడవచ్చును. అలాగే క్షత్రియ పురుషుడు క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాల స్త్రీలను వివాహమాడవచ్చును. అలాగే వైశ్యుడు వైశ్య, శూద్ర స్త్రీలను వివాహమాడవచ్చును. శూద్రుడు శూద్ర స్త్రీనే వివాహమాడాలి. దీనినే అనులోమ వివాహమంటారు. అంటే ఉన్నత వర్ణంలోని పురుషులు తమ కంటే తక్కువ

వర్ణంలోని స్త్రీలను వివాహమాడాలి. ప్రతిలోమ వివాహం ప్రకారం తక్కువ వర్ణంలోని పురుషులు ఉన్నత వర్ణంలోని స్త్రీలను వివాహము చేసుకుంటారు. ప్రతిలోమ వివాహాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

## 5.17 భారతదేశంలో వివాహ న్యాయం:

పురాతన కాలం నుండి భారతదేశంలో ఏక వివాహమే న్యాయంగా ఉన్నట్లు తెలియుచున్నది. అయితే హిందూ పురాణాలలో, రామాయణ, మహాభారతాలలో ద్రౌపది, దశరథుడు మొదలగువారు బహు వివాహాలు చేసుకున్నట్లు చెప్పబడుచున్నది. కాని శ్రీరామ చంద్రున్ని ఏకపత్నీ వ్రతుడని పురాణాల్లో ఎంతగానో ప్రశంసించడం జరిగింది. ముస్లింల ప్రభావం వలన, కన్యాశుల్కం వలన బహు భార్యత్వం ఏర్పడిన, సాంఘిక సంస్కరణోద్యమాల ద్వారా పరిస్థితి చక్క దిద్దబడింది. స్వాతంత్ర్యానంతరం హిందూ వివాహ చట్టం బహు వివాహాన్ని నేరంగా ప్రకటించింది.

## 5.18 ముగింపు - సారాంశము:

ఆచారపరంగా నేడు భారతదేశంలో ముస్లింలలోను, కొన్ని ఆదిమ తెగలలోనూ బహు భార్యత్వం అమలులో ఉన్నది. ముస్లింల కొరకు ప్రభుత్వము ప్రత్యేక చట్టం చేసింది. దీని ప్రకారం ఒక ముస్లిం పురుషుడు ఒకేసారి నలుగురు భార్యలను కలిగి ఉండవచ్చును. అలాగే కొన్ని ఆదిమ తెగలలో బహు భార్యత్వము, బహు భర్తృత్వము ఉన్నది. కాని మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా జన సంబంధ వాహకాలు, రవాణా సౌకర్యాలు, స్త్రీ విద్య, నూతన చట్టాలు మొదలగు కారణముల వలన ఏక వివాహాల పైన ప్రజలు మక్కువ చూపుతున్నారు.

## 5.19 పదకోశము:

1. **సప్తపది:** ఏడు అడుగులు కలిసి నడచి భార్య భర్తలు కావడం.
2. **వివాహం:** స్త్రీ, పురుషులు కుటుంబ జీవనము సాగించడానికి దోహదపడే సంస్కారము.
3. **ఏకపత్నీ వ్రతుడు:** ఒకే భార్యను కలిగి ఉన్నవాడు.
4. **అగ్ని పరిణయం:** అగ్ని దేవుని సాక్షిగా వివాహమాడుట.
5. **కన్యాశుల్కం:** కన్యను వరునకు అమ్మివేయుట.
6. **బహుభర్తృత్వం:** ఒక స్త్రీకి అనేక మంది భర్తలు ఉండటం.

| | | |
|---|---|---|
| **Monogamy** | : | ఏక వివాహం |
| **Polygamy** | : | బహు భార్యత్వం |
| **Endogamy** | : | అంతర్వివివాహం |
| **Virgin** | : | కన్య |
| **Anthropologists** | : | మానవ శాస్త్రజ్ఞులు |
| **Polyandy** | : | బహు భర్తృత్వం |

## 5.20 సంగ్రహ ప్రశ్నలు:

1. వివాహాన్ని నిర్వచించి, వివాహ విధానాన్ని వివరించుము.
2. వివాహ లక్ష్యాలను, రూపాలను పేర్కొనుము.
3. ఏక వివాహాన్ని, బహు వివాహాలను విశదపరుచుము.

4. పైశాచిక వివాహమనగానేమి?
5. భారతదేశములో వివాహ న్యాయం పై ఒక వ్యాసం వ్రాయుము.

## 5.21 చదువదగిన గ్రంథములు:

1. **Marriage and Family in India** - **K.M. Kapadia**
2. **Hindi social Organisation** - **P.N. Prabhu**
3. భారతీయ సమాజము - తెలుగు అకాడమీ
4. భారతీయ సామాజిక వ్యవస్థ - తెలుగు అకాడమీ

**రామారావు ధర్మాన**

పాఠం - 6 **హిందూ కుటుంబం**

(Hindu Family)

**విషయసూచిక**


6.0 లక్ష్యము - ఉపోద్ఘాతము
6.1 కుటుంబము - పుట్టు పూర్వోత్తరాలు
6.2 కుటుంబము - నిర్వచనము
6.3 కుటుంబము - లక్షణాలు
6.4 విశ్వజనీనత
6.5 వివాహ ప్రాతిపదిక
6.6 భార్యాభర్తల మధ్య శాశ్వత సంబంధం
6.7 ఉమ్మడి నివాసం
6.8 వారసత్వ సంక్రమణ
6.9 సభ్యుల నియంత్రణ
6.10 సమాజంలో కీలక స్థానం
6.11 మూర్తిమత్వాభివృద్ధి
6.12 కుటుంబము - ప్రకార్యాలు
6.13 ప్రత్యుత్పత్తి
6.14 సాంఘికీకరణ
6.15 వారసత్వ సంక్రమణ
6.16 నిర్వహణ
7.17 కుటుంబము - రూపాలు
6.18 వ్యష్టి కుటుంబం
6.19 ఉమ్మడి కుటుంబం
6.20 ముగింపు
6.21 పారిభాషిక పదములు
6.22 సంగ్రహ ప్రశ్నలు
6.23 చదువదగిన గ్రంథములు


## 6.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

ఏ సమాజంలోనైనా కుటుంబం కీలకమైన స్థానాన్ని ఆక్రమిస్తుంది. సమాజాన్ని సక్రమంగా నడపాలంటే ముందుగా కుటుంబ సంస్థను పరిశీలించాలి. కుటుంబం సరిగా పని చేయకపోతే సామాజికాభివృద్ధి కుంటుపడుతుంది. భవనానికి పునాది ఎంత ముఖ్యమో

సమాజానికి కుటుంబం అంతే ముఖ్యం. మానవ సమాజ సంస్థలలో కుటుంబ సంస్థ ప్రధానమైనది, ఆవశ్యకమైనది. వివాహము ద్వారా కుటుంబం ఏర్పడుతుంది. కుటుంబాలలో సభ్యుల సంఖ్య సామాజిక పరిస్థితులననుసరించి మార్పు చెందుతూ ఉన్నది.

## 6.1 కుటుంబము - పుట్టుపూర్వోత్తరాలు:

మానవ సమాజంలో పురాతన కాలములో వివాహం గాని, కుటుంబం గాని లేవని మానవ శాస్త్రజ్ఞులైన యల్. హెచ్. మోర్గాన్ (L.H. Morgan), జి.జే. ఫ్రాజర్ (G.J. Frazer) మొదలగు వారు తమ పరిణామ సిద్ధాంతాలలో పేర్కొన్నారు. కాని కొంత మంది పురుష సమూహం వారు కొంత మంది స్త్రీ సమూహాలతో అస్థిరమైన, స్వేచ్ఛాయుతమైన లైంగిక సంబంధాలు కలిగి ఉండేవారు. దీనిని బట్టి కుటుంబమనేది విశ్వజనీయమైనది కాదని, సామాజిక అభివృద్ధి దశలో ఒక సంస్థ అని భావించడం జరిగింది. కాలక్రమేణ మిధున వాంఛలు, సంతానము, ఆర్థికావసరాలు కుటుంబ సంస్థ అభివృద్ధికి దోహదపడ్డాయి. మానవునిలో సంతాన వాంఛ తీవ్రమయింది. తమ ఆస్తిని సంక్రమింపజేయడానికి, పేరు ప్రఖ్యాతలు సంపాదించడానికి, వృద్ధాప్యంలో ఆదుకునేందుకు కుటుంబ సంస్థ శాశ్వత సంబంధాలతో కొనసాగుతుంది.

## 6.2 కుటుంబము - నిర్వచనము:

వివాహ కారణంగా గాని, రక్త సంబంధం లేదా దత్తత కారణంగా గాని, భార్య - భర్త, తల్లి - తండ్రి, కుమారుడు - కుమార్తె, సోదరుడు - సోదరి మొదలగు పాత్రలు కలిసి నిర్వహిస్తూ, పరస్పర సంబంధాలతో ఒకే ఇంటిలో నివసిస్తూ, ఒకే విధమైన సంస్కృతిని పంచుకునే వ్యక్తుల సమూహాన్ని కుటుంబమని ఇ.డబ్ల్యు.బర్జెస్ మరియు హెచ్.జె.లాక్ నిర్వచించారు.

## 6.3 కుటుంబము - లక్షణాలు (Characteristics of Family):

సమాజంలో ఉన్న వివిధ సంస్థల కంటే కుటుంబ సంస్థకు కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. మానవ సమాజంలో కుటుంబం అతి ప్రధానమైన సామాజిక సంస్థ. ప్రాథమిక అవసరాలను తీర్చుటకు, సాంఘికీకరణమునకు దోహదపడుతుంది.

## 6.4 విశ్వజనీనత (Universality):

ఆధునిక మానవ సమాజంలోనే కాకుండా మానవ జాతి క్రమాభివృద్ధిలోను, ప్రతి దశలోను ఉంటుంది. ప్రతి వ్యక్తి ఏదో ఒక కుటుంబానికి చెంది ఉంటాడు. జంతు పక్ష్యాదులలో కూడా కుటుంబమున్నదని చెప్పవచ్చును.

## 6.5 వివాహ ప్రాతిపదిక:

ప్రతి సమాజంలో ఏదో ఒక రూపంలో ఉండే వివాహం కారణంగా కుటుంబం ప్రారంభమౌతుంది. కొన్ని సమాజాలలో ఏక వివాహం న్యాయమయితే మరి కొన్ని సమాజాలలో బహు వివాహ పద్ధతి అమలులో ఉన్నది. అందువలన వివాహము కుటుంబానికి ప్రాతిపదిక అవుతుంది.

## 6.6 భార్యాభర్తల మధ్య శాశ్వత సంబంధం:

భార్యాభర్తలు కలిసి కుటుంబములో శాశ్వత సంబంధాన్ని ఏర్పరచుకుంటారు. అన్ని రకాలైన కష్ట సుఖాలను పంచుకుంటారు. లైంగిక సంబంధాలను క్రమబద్ధం చేసేది కూడా కుటుంబమే.

## 6.7 ఉమ్మడి నివాసం:

ఒక కుటుంబానికి చెందిన సభ్యులందరూ ఉమ్మడిగా నివసిస్తూ ఉంటారు. దాని వలన ప్రేమ, దయ, కరుణ, జాలి మొదలైన గుణాలు ఏర్పడతాయి. సాంఘికీకరణకు, సామాజిక వారసత్వానికి ఉమ్మడి నివాసము దోహదపడుతుంది.

## 6.8 వారసత్వ సంక్రమణ:

కుటుంబానికి చెందిన ఆస్థి, వృత్తి మరియు ఇతర సదుపాయాలు ఒక తరం నుండి మరియొక తరానికి వారసత్వము ద్వారా సంక్రమిస్తాయి. దీని వలన తన కుటుంబము, తన వారు అనే భావము మరింత పటిష్టమవుతుంది.

## 6.9 సభ్యుల నియంత్రణ:

కుటుంబ సభ్యులకు వారసత్వంగా వస్తున్న నియమాలు నిబంధనలుంటాయి. దీనికి కట్టుబడి కుటుంబ సభ్యులు సాంఘిక నియంత్రణను కలిగి ఉంటారు. అదే విధంగా సభ్యులకు రక్షణ, భద్రతను కల్పిస్తుంది.

## 6.10 సమాజంలో కీలక స్థానం:

మానవ సమాజంలో ఉన్న అనేక సంస్థలు వృద్ధి చెందుతూ, మార్పులకు లోనవుతూ ఉంటాయి. ఈ సంస్థలన్నింటిలో కుటుంబ సంస్థ ప్రధానమైందే కాక కీలక స్థానాన్ని ఆక్రమిస్తుంది. సమాజంలో ఏది అభివృద్ధి చెందాలన్నా కుటుంబమే దానికి మూల స్తంభము.

## 6.11 మూర్తిమత్వాభివృద్ధి (Personality Development):

కుటుంబము తన సంతానానికి సాంఘికీకరణం ద్వారా నడవడి, ప్రవర్తన మొదలగు ప్రాధమిక సమూహంగా అందిస్తుంది. దీని ద్వారా వ్యక్తి, కుటుంబ సభ్యులు, మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసుకుంటారు.

## 6.12 కుటుంబం - ప్రకార్యాలు (Functions of the Family):

కుటుంబం సమాజంలో అనేక ప్రకార్యాలు నిర్వహిస్తుంది. కింగ్స్‌లీ డేవిస్ (Kingsley Davis) అభిప్రాయం ప్రకారం కుటుంబ సంస్థ సమాజం పరంగా కొన్ని బాధ్యతలను నిర్వహిస్తుంది. అవి 1. ప్రత్యుత్పత్తి, 2. సాంఘికీకరణ, 3. వారసత్వ సంక్రమణ, 4. నిర్వహణ.

## 6.13 ప్రత్యుత్పత్తి:

కుటుంబము మానవునికి లైంగిక సంబంధాలను తీర్చుకొనడానికి సక్రమమైన అవకాశం కల్పిస్తుంది. దీని ద్వారా ప్రత్యుత్పత్తి జరిగి సమాజ మనుగడకు దోహదపడుతుంది. తల్లిదండ్రులు సహజమైన సంతాన కాంక్షను కుటుంబ సంస్థ తీరుస్తుంది. తద్వారా మానవ జాతి అభివృద్ధికి తోడ్పడుతుంది.

## 6.14 సాంఘికీకరణ (Socialization):

కుటుంబ సంస్థ నిర్వహించే అతి ముఖ్యమైన ప్రకార్యము సాంఘికీకరణము. కుటుంబములో పిల్లలు పెరుగుతూ వారి చుట్టుప్రక్కల ఉండే వాతావరణాన్ని అనుసరించి విషయాలను గ్రహించి అనుకరిస్తారు. సామాజిక వాతావరణాన్ని, సంస్కృతిని సాంఘికీకరణ ద్వారా సభ్యులు పొందవచ్చును. పిల్లల భావి జీవితం సాంఘికీకరణ మీద ఆధారపడి ఉంటుంది. మూర్తిమత్వాభివృద్ధికి దోహదపడుతుంది.

## 6.15 వారసత్వ సంక్రమణ:

కుటుంబము వారి పిల్లలకు ఆర్థిక, సామాజిక వారసత్వాన్ని సంక్రమింపజేస్తుంది. దీని ద్వారా వ్యక్తి తన సంతానాన్ని పెంచి పెద్ద చేస్తాడు. అదే విధంగా కుటుంబ మనుగడకు వారసత్వ సంక్రమణ దోహదపడుతుంది.

## 6.16 నిర్వహణ:

ప్రతి కుటుంబము ఆర్థిక ప్రతిపత్తితో కూడి ఉంటుంది. కుటుంబ సభ్యులను పోషించడానికి భార్య భర్తలు కృషి చేస్తారు. అదే విధంగా తమ కుటుంబ స్థాయిని బట్టి సౌకర్యాలను కల్పించి కుటుంబాన్ని సాంఘిక నియంత్రణతో, రక్షణ, భద్రతతో నిర్వహిస్తారు.

## 6.17 కుటుంబము - రూపాలు (Forms of Hindu Family):

భారతదేశములో కుటుంబ రూపాలను పరిశీలిస్తే మాతృస్వామిక, పితృస్వామిక కుటుంబాలు ఈనాడు కొనసాగుతున్నాయి. అలాగే ఒకప్పుడు ఎక్కువ మంది సభ్యులకు ఆలవాలంగా ఉన్న ఉమ్మడి కుటుంబాలు క్రమేపి అనేక మార్పులకు గురై కేంద్రక కుటుంబాలుగా కొనసాగుతున్నాయి. నేటి సమకాలీన సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై వ్యష్టి కుటుంబాలు ఏర్పడినాయి.

## 6.18 వ్యష్టి కుటుంబం (Nuclear Family):

సభ్యుల ప్రాతిపదిక పై కుటుంబాలను వర్గీకరిస్తే రెండు మూడు తరాలకు చెందిన ఎక్కువ మంది సభ్యులు గల కుటుంబాలను ఉమ్మడి కుటుంబాలు అంటారు. భార్యా, భర్త, పిల్లలు కలిసి ఉన్న తక్కువ మంది సభ్యులు గల కుటుంబాన్ని వ్యష్టి కుటుంబము లేదా కేంద్రక కుటుంబమంటారు. నేడు ఎక్కువగా కేంద్రక కుటుంబాలే. ఈనాటి పరిస్థితులు వ్యష్టి కుటుంబానికి అనుకూలంగా ఉన్నాయి.

## 6.19 ఉమ్మడి కుటుంబం (Combined Family):

ఉమ్మడి కుటుంబాలలో రెండు మూడు తరాలకు చెందిన సభ్యులు నివసిస్తారు. అంటే అన్నదమ్ములు, వారి సంతానం, అనాథలైన మేనత్తలు, అక్క చెల్లెళ్ళు, అవకాశాలు లేని దగ్గర బంధువులు ఒకే ఇంటిలో నివసిస్తారు. సభ్యులందరూ ఉమ్మడిగా ఆహారాన్ని భుజిస్తారు. ఆస్తి, ఆదాయాలు ఉమ్మడిగా ఉండేవి. ఈనాడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉమ్మడి కుటుంబాలు, వ్యష్టి కుటుంబాలుగా మారుతున్నాయి.

నివాస ప్రాతిపదికపై కుటుంబాలను 3 రకములుగా విభజించారు. 1. పితృస్వామిక నివాస కుటుంబం, 2. మాతృస్వామిక నివాస కుటుంబం, 3. నూతన స్థానిక నివాస కుటుంబం. వివాహానంతరము భార్య, భర్తతో పాటు అతని ఇంటికి పోయి నివసించడాన్ని పితృస్వామిక కుటుంబమంటారు. భారతదేశములో అధిక సంఖ్యాకుల పితృస్వామిక కుటుంబాలుగానే నివసిస్తున్నారు. అలా కాకుండా వివాహానంతరం భర్త, భార్య ఇంటికే పోయి నివసించడాన్ని మాతృస్వామిక కుటుంబమంటారు. ఇది కేరళ రాష్ట్రంలో నాయర్లులో ఉంది. పై రెండు విధానాలు కాకుండా వివాహమైన భార్యాభర్తలు ప్రత్యేక నివాసమేర్పరచుకోవడాన్ని నూతన స్థానిక నివాస కుటుంబమంటారు. నేడు నగరాలలో నూతన స్థానిక నివాస కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి.

## 6.20 ముగింపు:

కుటుంబాలు అనేవి ప్రతి మానవ సమాజంలో ఉంటాయి. ఆ కుటుంబాల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు ఆయా కుటుంబాలున్న సమాజపు సంస్కృతి పై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా పితృస్వామిక కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. ఆదిలో మాతృస్వామిక వ్యవస్థ ఉండేదని అటు తరువాత పితృస్వామిక వ్యవస్థ అభివృద్ధి చెందిందని చెప్పవచ్చును. మానవ అవసరాల దృష్ట్యా ప్రేమాభిమానాలు,

ఆస్థి, ఆర్థిక రక్షణ, వృద్ధాప్యంలో సహకార, సుఖదుఃఖాలను పంచుకొనుటకు శాశ్వతమైన కుటుంబాలు వివాహం ద్వారా ఏర్పడినవని చెప్పవచ్చును.

## 6.21 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Family** | : | కుటుంబం |
| **Nuclear Family** | : | కేంద్రక కుటుంబం |
| **Combined Family** | : | ఉమ్మడి కుటుంబం |
| **Permanent Relations** | : | శాశ్వత సంబంధాలు |
| **Universality** | : | విశ్వజనీనత |
| **Common Habitation** | : | ఉమ్మడి నివాసం |
| **Mating Relations** | : | లైంగిక సంబంధాలు |

## 6.22 సంగ్రహ ప్రశ్నలు:

1. కుటుంబమును నిర్వచించి, దాని పుట్టు పూర్వోత్తరములను వివరింపుము.
2. కుటుంబ లక్షణములను తెల్పుము.
3. కుటుంబ ప్రకార్యాలను వివరింపుము.
4. కుటుంబ రూపాలను తెల్పుము.

## 6.23 చదువదగిన గ్రంథములు:


1. **Marriage and Family in India** - **K.M. Kapadia**
2. **Fundamentals of Sociology** - **Gisbert**
3. భారతీయ సామాజిక వ్యవస్థ - తెలుగు అకాడమీ


**రామారావు ధర్మాన**

## పాఠం - 7

# బంధుత్వం

విషయక్రమం :

7.0 ఉద్దేశ్యములు

7.1 పరిచయం

7.2 నిర్వచనము - రకములు

7.3 బందుత్వ స్థానము

7.4 వంశ బంధాలు

7.5 బందుత్వ సిద్ధాంతములు

7.6 బందుత్వ వ్యవస్థ

7.7 ముఖ్య పదములు

7.8 ప్రశ్నలు

7.9 చదవదగిన పుస్తకములు

### 7.0 ఉద్దేశ్యములు :

బంధుత్వములోని రకములను, బంధుత్వ సిద్ధాంతములను, బంధుత్వ వ్యవస్థను వివరించుట

### 7.1 పరిచయం :

మానవుడు సమాజంలో ఒంటరిగా జీవించలేడు. పుట్టిన దగ్గరినుండి చనిపోయేవరకూ అనేకమంది వ్యక్తులు వ్యక్తి చుట్టూ ఉంటారు. ఆ వ్యక్తులతో అనేక బంధాలతో బంధింపబడి యుంటాడు. ఈ బంధాలన్నింటిలోని బంధుత్వ వ్యవస్థ అతి ముఖ్యమైనది.

### 7.2 నిర్వచనము - రకములు

అన్ని సమాజాలలో మానవులు వేర్వేరు బంధాల ద్వారా సమూహాలతో కలసి ఉంటారు. ప్రత్యుత్పత్తిపై బంధుత్వ వ్యవస్థ ఆధారపడి ఉంటుంది.

ప్రత్యుత్పత్తి రెండు విధాలైన బంధాలను ఏర్పరుస్తుంది. మొదటిది భార్యా భర్త లిరువురికి ఉన్న బంధంతో పాటు వారి సంతానానికి మధ్య ఉన్న బంధంతో పాటు వారి పిల్లల మధ్య ఉండే పరస్పర బంధం. మొదటిదాన్ని "వైవాహిక బంధుత్వ" మంటారు. ఆ విధంగా

బంధువులైన వారిని వైవాహిక బంధువులంటారు. రక్తసంబంధం ద్వారా బంధువులైన వారి బంధాన్ని ఏక రక్త బంధుత్వ మంటారు. ఏ రక్త బంధుత్వంలోనైనా జైవిక కారణాల కన్నా సాంఘిక గుర్తింపు ముఖ్యం అందువల్లనే దత్తత మన సంస్కృతిలో ఒక ఆచారమయింది.

## 7.3 బంధుత్వ స్థానము :

ఒక వ్యక్తి ప్రత్యక్ష బంధువైతే అతన్ని ప్రాథమిక బంధువంటారు. ఉదాహరణకు తండ్రి మనకు ప్రాథమిక బంధువవుతాడు. అలాగే భార్య, భర్త కూడా.

ప్రాథమిక బంధువుల ద్వారా బంధువైతే అతన్ని గౌణ బంధువంటారు. ఉదా :- తండ్రి, సోదరుడు, భార్యతండ్రి గౌణ బంధువులు.

ప్రాథమిక బంధువుల గౌణబంధువులను తృతీయ బంధువులంటారు. ఉదా :- సోదరుడి భార్య సోదరుడు, తండ్రి సోదరుడి భార్య, భర్త చెల్లెలు భర్త మొదలయిన వారు.

వంశాను క్రమం :- ఒక వైపునుంచి మగవారి ద్వారాగాని ఆడవారి ద్వారా గాని వంశాను క్రమం గుర్తిస్తే దాన్ని 'ఏక పక్షబంధు' సమూహమంటారు. రెండు వైపుల నుంచి అట్లా చేస్తే "ద్వంద్వ వంశాను క్రమం" అంటారు.

వంశాను క్రమం ద్వారా ప్రత్యక్షంగా బంధువులైన వారిని వంశాను గత బంధువులంటారు. అట్లా కాకుండా పరోక్షంగా అంటే పెద్దనాన్న, చిన్నాన్న దాయాదులు మొదలయిన వారిని జాతి బంధువులంటారు.

బంధుత్వ ఆచరణలు :- బంధుత్వ ఆచరణలంటే దాదాపు శాశ్వతమైన ఒక క్రమం. తప్పనిసరి నిర్మితి ఉన్న ప్రవర్తనా పద్ధతులు ఈ ఆచరణలలో కొన్ని

(1) గౌరవ దూరం :- అన్ని సంఘాల్లోను కొంతమంది బంధువులలో గౌరవం పాటించే పద్ధతి బంధుత్వాలలో ఉన్నది. ఉదా :- మామ-కోడలు, అల్లుడు-అత్త బంధుత్వాలలో కొన్ని నిషిద్ధాలున్నాయి. అల్లుడు-అత్త బంధుత్వంలో నిషిద్ధాలు

(2) పరిహాస సంబంధాలు :- గౌరవ దూర బంధువులకు భిన్నమైనవి పరిహాస సంబంధాలు. వీటిలో వ్యక్తుల మధ్య చనువు ఎక్కువగా ఉన్నట్లు గోచరమవుతుంది. ఈ సంబంధాలలో బంధువులు పరస్పరం నిందించుకోవడం, మాటల్లో తిట్లు ఉపయోగించడం ఒకరినొకరు ఎగతాళి చేసుకుంటూ శృంగార విషయాలు మాట్లాడటం లాంటివి చేస్తూ ఉంటారు.

పరిహాస సంబంధాలలో సమానత్వం పరస్పర చనువు సంచితమై ఉంది. ఇద్దరు వ్యక్తుల మధ్య శృంగార సంబంధ సూచనను కూడా తెలియజేస్తుంది. ఉదా :- మరదలు, బావ మధ్య ఉన్న సంబంధం.

రాడ్ క్లిఫ్ బ్రౌన్ పరిహాస సంబంధాలకు ఒక ప్రతీకాత్మక అర్థం ఉందంటాడు. వ్యక్తుల మధ్య స్నేహాన్ని వినోదం ద్వారా బయలు పరచటమని కూడా ఆయన పరిహాస సంబంధం గురించి తెలియజేశాడు.

సంకేత సంబోధన : ఒక బంధువును ఆ బంధుత్వ వరుస పేరుతో కాక దాన్ని వివరిస్తూ చెప్పడాన్ని సంకేత సంబోధన అంటారు. ఉదా : భర్తను కొన్నిచోట్ల తమ బిడ్డల తండ్రిగాని వరిస్తుంటారు. అట్లాగే తనకన్నా చిన్నవారైన తండ్రి సోదరులు లేదా తల్లి సోదరీలకు ఏ బంధుత్వ పేరు లేదు. అందువల్ల ఆ బంధుత్వాన్నివి వరించవలసి వస్తుంది. అల్లుడిని కూతురి భర్తగా కొన్నిచోట్లవి వరించడం గతంలోని స్త్రీ ఆధిక్యతకు సూచన అని టైలర్ వివరించాడు.

మాతులాధికారం : మేనమామకు అన్ని బంధుత్వాలలోనూ ప్రాధాన్యతనిస్తే, దాన్ని మాతులాధికారం అంటారు. అక్క చెల్లెళ్ల పిల్లలు, మేనమామ దగ్గర పెరిగితే దాన్ని మాతృస్థానిక నివాస మంటారు. మాతృ వంశీ సమూహాల్లో సంఘాల్లో ఇది సాధారణం.

(5) పితృష్యాధికారం :- పై బంధుత్వాచరణలో మేనమామకు ప్రాధాన్యమివ్వడం జరిగింది. ఈ పితృష్యాధికారంలో మేనత్తకు ప్రాధాన్యమివ్వడం జరుగుతుంది. చాపెల్, కూన్ వివరించిన దాన్ని బట్టి ముందుగా ఒకే సమూహంలో ఉండి ఆ తరువాత వేరు వేరు సమూహాల సభ్యులుగా ఉన్న వారి మధ్య సత్సంబంధాలను కొనసాగించడమే ఇట్లాంటి ఆచరణ ముఖ్య ఉద్దేశం అయి ఉండవచ్చు.

(6) "కవేడ్" :- భార్య ప్రసవించిన తరువాత భర్త ఒక అశక్తుడి జీవితం గడిపే పద్ధతినే "కవేడ్" అంటారు. అట్లాంటి పరిస్థితిలో అతడు మామూలు జీవితం గడపకూడదు. ఒక రోగి తినే ఆహారం తినాలి. కొన్ని నిషేధాలు పాటించాలి. ఇది మాతృ వంశీయ, పితృ వంశీయ కలయిక నుంచి జనించిన ఆచారమని కొందరి ఉద్దేశం. దీనిలో నివాసం పత్నీ (స్థానిక) నివాసంగానూ, అస్తి పితృ వంశాను క్రమంగాను ఉంటాయి. మాలినోస్కి ఉద్దేశం ప్రకారం ఇట్లాంటి ఆచారం వైవాహిక జీవితాన్ని స్థిరపరచడంలోనూ, పితృ ప్రేమకు అనుకూలంగాను ఉన్నది.

బంధుత్వ పరిభాష :- బంధువులను సంబోధించే వరసలనే ' బంధుత్వ పరిభాష' అంటారు. మోర్గాన్ అనే శాస్త్రజ్ఞుడు ప్రపంచంలోని చాలా సంఘాలలోని బంధుత్వ పరిభాషలను అధ్యయనం చేసి అవి ముఖ్యంగా రెండు విధాలుగా ఉన్నాయని పేర్కొన్నాడు. అవి వర్గాత్మక పదాలు, వివరణాత్మక పదాలు.

వర్గాత్మక పద్ధతిలో చాలా మంది బంధువులను ఒకే పరిభాషా పదంతో పిలుస్తారు. ఉదా: అన్న, అక్క, అత్త అనే పదాలు, రక్త బంధువై తనకన్నా పెద్ద వానిని అన్న అంటారు. అంతేకాక చిన్నాన్న, పెద్దనాన్న, చిన్నమ్మ పెద్దమ్మ కొడుకులై తనకన్నా పెద్దవారైనప్పుడు కూడా అన్న అంటారు.

వివరణాత్మక పదాలు అట్లాకాకుండా ఒక ప్రత్యేక సంబంధాన్ని తెలియజేస్తాయి. ఉదా :- తండ్రి, తల్లి, ఈ పదాలలో ఆయా సంబంధాలు తప్ప వేరే బంధుత్వాలను సూచించరు.

రివేర్స్ అనే వ్యక్తి కుటుంబ పద్ధతిలో పరిభాషా పదాలను సూచించాడు. ఈ పద్ధతి ఒక్కోజైవిక కుటుంబ సభ్యుడికి వేర్వేరు పదాలుంటాయి. రివేర్స్, బంధుత్వ పరిభాష ప్రాముఖ్యాన్ని కూడా వివరించాడు. ఈ పరిభాషా పదాలు గతంలో ఉన్నటువంటి సాంఘిక ఆచరణలను సూచిస్తాయి. మరి కొందరు వర్గాత్మక పదాలు సామ్యమున్న బంధుత్వాలను సూచిస్తాయని, వివరణాత్మక పదాలు ప్రత్యేక బంధాలను సూచిస్తాయని వివరించారు.

బంధుత్వ వ్యవస్థలో అంశకాలు :- కుటుంబం తర్వాత వ్యక్తికి ముఖ్యమైన వారు ఇతర దగ్గర బంధువులు. అతని దినచర్యలో కొంతవరకు బంధువులతో కలిసి గడుపుతాడు. అది వారిని సహాయం అడగటం కోసమైనా కావచ్చు, సహాయమందిచడం కోసమైనా కావచ్చు లేదా తన గృహంలో జరిగే సంస్కారాలలోనైనా కావచ్చు. ఏదైనా కుటుంబం ఆపద పరిస్థితిలో ఉన్నప్పుడు దగ్గర బంధువులు మొట్ట మొదటిగా వారికి సహాయం చేయడం కోసం వస్తారు. ఇట్లా పరస్పర అవసరాలకు, సహాయాలకు దగ్గర బంధువులలోనే సంబంధాలు ఎక్కువ.

ఒక వ్యక్తికి బంధువులందరి కన్నా పితృ వంశీయులతో అతి సామాన్యమైన సంబంధముంటుంది. పితృ వంశీయ సంబంధముండి ఒకే గ్రామంలో లేదా ఒకే ప్రాంతంలో నివసించే వారిని 'ప్రాంతీయ వంశం అంటారు.' దీనికన్నా పెద్దది గోత్రం. ఈ గోత్రం బహిర్వివాహ సమూహాలలో అతి పెద్దది. గోత్రం కన్నా పెద్దది "ఉపకులం" లేదా"జాతి"

వంశం :- ఒక వ్యక్తికి చెందిన వంశీయులకు ఆ వ్యక్తితో అతి దగ్గర సంబంధం ఉంటుంది. ఎందుకంటే వారు విడిపోయిన సోదరుల కుటుంబీకులు కాబట్టి ఒకే వంశీయుల మధ్యనున్న ఇంత దగ్గర బంధం కొన్ని తరాల తరువాత బలహీన పడుతుంది. వారందరూ ఒకే ప్రాంతంలో నివసిస్తారు. కాబట్టి ఆర్థిక పరంగా పరస్పర సహాయం అందజేసుకుంటూ ఉంటారు. ఇది పొయ్యి వెలిగించడానికి అగ్గి అవసరమైనా కావచ్చు. వ్యవసాయ పనులకు మనిషి సహాయమైనా కావచ్చు. కుటుంబ కలహాలకు మొట్ట మొదటి న్యాయవేదిక వంశానికి చెందిన పెద్దలు. ఒక వంశానికి చెందిన వ్యక్తి ఇతర వంశీయులతో కానీ, ఇతర ఉపకులాల వారితో గానీ కొట్లాడితే తన వంశీయుల నుంచి సత్వర సహకారం పొందగలడు. ఒకే వంశీయులంతా ఒకే ప్రాంత నివాసులై ఉంటారు. కాబట్టి ఇట్లాంటి. పరస్పర సహకారం ఎప్పటికీ ఉంటుంది.

వంశస్థుల మధ్య బంధం రక్త సంబంధమే అయినా వారికి సంబంధితమైన ఇతర దగ్గర బంధువుల సహకారం కూడా వారి కుంటుంది. వంశస్థుల భార్యలు, పెంపుడు సంతానం, భార్య తరపు బంధువులు మొదలయినది వారు ఈ కోవలోకి వస్తారు.

## 7.4 వంశబంధాలు (Lineage ties) సంస్కార విధులు :

ఒక వంశానికి చెందిన కుటుంబాల మధ్య ముఖ్యమైన బంధం సంస్కార విధులు కలిసి నిర్వర్తించడం ద్వారా వ్యక్తమవుతుంది. వారు మలిన కాలాన్ని కలసి పాటిస్తారు. ఒకరికొకరు జీవిత సంస్కారాలలో పాల్గొంటారు. చాలా వంశస్థులందరూ ఒకే దైవాన్ని ప్రార్థిస్తున్నారు. ఒకే వంశీయులందరూ తామంతా ఒకే పూర్వీకుడి సంతానమని భావిస్తారు. తమ కుటుంబ దైవాన్ని ఎక్కువగా ఆరాధిస్తారు.

వంశంలోని స్త్రీలు వివాహం తరువాత తాము జన్మించిన వంశమర్యాదలు, సంస్కారాలు పాటించరు. తమ భర్త వంశానికి చెందిన మర్యాదలు, సంస్కారాలు పాటించాలి.

ఇతర విధులు :- వంశీయులందరూ ఆర్థికంగా, న్యాయపరంగా కూడా పరస్పరం సహకరించుకొంటారు. వంశాలు ఒక్కోసారి రాజకీయ వర్గాలుగా కూడా పని చేస్తుంటాయి. ఉపకులంలో హక్కులు, అధికారాలు, కుటుంబంలో కాక వంశంలోనే ఉంటాయి. ఉదా:- జాతి (ఉపకులం) పెద్ద ఎప్పుడూ ఒక వంశంలోని వాడే అయి ఉంటాడు.

గోత్రం :- కొన్ని వంశాలన్నీ కలిపి గోత్రంగా పిలుస్తారు. ఒక గోత్రానికి చెందిన వారందరూ ఒకే అలౌకిక శక్తినుంచి ఉద్భవించినట్లుగా హిందువులు నమ్ముతారు. గోత్రం బహిర్వివాహ విభాగాలలో అతి పెద్దది. దీనిని ఎట్లాంటి పరిస్థితులలోను అతిక్రమించరు. వంశానుగత సంబంధాలు కాలం విషయంలోనూ, ప్రాంతం విషయంలోనూ పరిమితం కాగ, గోత్ర సంబంధాలు పరిమితం కావు.

కొన్ని ప్రాంతాలలో బహిర్వివాహ నిషేధం ఒక గోత్రానికే కాక, కొన్ని గోత్రాలకు సంబంధించి ఉంటుంది. ఉదా:- ఉత్తర భారత దేశంలో కొన్ని జాతులలో ఈ నిషేధం నాలుగు గోత్రాలకు కలసి ఉంటుంది. జన్మించిన గోత్రం, తల్లి గోత్రం, తండ్రి తల్లి గోత్రం, తల్లి తల్లి గోత్రం దీన్నే నాలుగు గోత్రాల నియమమంటారు. ఇట్లాంటి నిషేధం వల్ల ఒక అమ్మాయి, అబ్బాయి పెళ్ళి సంబంధం విషయంలో రెండు వైపులా కలిపి ఎనిమిది గోత్రాల బంధుత్వాలను పరిశీలించ వలసి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో ఇట్లాంటి నిషేధం, తల్లి గోత్రం, తండ్రి గోత్రం వరకు మాత్రమే పరిమితమై ఉంటుంది.

కొన్ని ప్రాంతాల్లో కొన్ని గోత్రాలను కలిపి ఒక పేరుతో పిలుస్తారు. మరాఠాల్లో ఇట్లాంటి సంప్రదాయం ఉంది. అట్లాంటి విభాగాన్ని " గోత్రకూటమి " అంటారు. ఇది కూడా బహిర్వివాహ విభాగమవుతుంది. మరికొన్ని ప్రాంతాల్లో ఒకే పేరున్న గోత్రాల మధ్య వివాహ సంబంధాలుండవు.

స్త్రీల తరపు బంధువులు :- గ్రామాల్లో వ్యక్తులకు వారి తల్లి సోదరిలు, భార్య వివాహితులైన కుమార్తెలు మొదలయిన వారిద్వారా ఏర్పడే నూతన బంధుత్వాలకు ఒక ప్రత్యేక ప్రాముఖ్యముంది. వీరిమధ్య పరస్పర చర్యలు కొనసాగుతుంటాయి. ఆ కుటుంబాల్లో శుభకార్యాలు జరిగినా పరస్పరం కలుసుకుంటూ ఉంటారు. ఆపద పరిస్థితులలో పరస్పర సహాయమంద జేసుకుంటారు.

ఇట్లాంటి సంబంధం వ్యక్తులనే కాక గ్రామాలను కూడా ఒక కూటమిగా కలుపుతుంది. గ్రామస్థుల అంతస్తు, వారి ఆర్థిక హోదా వీటివల్ల ప్రచారమవుతాయి.

**బంధుత్వ కల్పనలు :-** కొన్ని ప్రాంతాల్లో ప్రజలు బంధుత్వాలు కల్పించుకొంటారు. వీరు తమ గ్రామస్తులను ఒక బంధుత్వ పరిభాషా పదంతో పిలుస్తారు. ఇట్లాంటి బంధాలకు కులాలతో పొత్తులేదు. వీటిని, మామూలు బంధుత్వాలను విడివిడిగా గ్రామస్థులు గుర్తిస్తారు. ఉదా:- వేరే కులానికి చెందిన ఒక వ్యక్తిని చిన్నాన్న అని పిలిచినా అతడు తన సొంత చిన్నాన్న లాంటివాడు కాదని అంతటి గౌరవ మర్యాదలు ఇయ్యవలసిన అవసరం లేదని పిలిచే వ్యక్తికి తెలుసు.

వేర్వేరు కులాలు లేదా జాతుల మధ్య ఇట్లాంటి కల్పించుకొన్న బంధుత్వాలు వాటిలోని ప్రముఖ వ్యక్తుల ద్వారా ఏర్పడతాయి. ఆ ప్రముఖ వ్యక్తులు అవసరాను ప్రాతిపదికగా తీసుకొని తమకు కావలసిన వారితో బంధుత్వాలు కలుపుకుంటారు. తమ కుటుంబంద్వారా జాతి పెద్దతో ఉన్న సంబంధం గమనించి అవతలి జాతి వ్యక్తులతో బంధుత్వాలేర్పరుచుకోవచ్చు.

బంధుత్వాల వల్ల ప్రయోజనాలు :- బంధుత్వ సంబంధాలతో వ్యక్తికి, అతని కుటుంబానికి చాలా పరిస్థితులలో అవసరముంటుంది. అవసర సమయాల్లో వ్యక్తికి చాలా గట్టిగా మద్దతు ఇచ్చే వారిలో అతని బంధువులే ఉంటారు. తన కుటుంబహోదా, గౌరవం కాపాడటం కోసం వ్యక్తి తన బంధుత్వాలను స్థిర పరచుకోవాలి. వారి అవసర సమయంలో వారిని ఆదుకోవాలి.

బంధుత్వ పరిధి ఎక్కువగా ఉన్న కొద్దీ అతనికి మద్దతు ఇచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అతని హోదా, అంతస్తు కూడా పెరుగుతుంది. కాబట్టి బంధువులు ఎక్కువగా ఉన్న వ్యక్తికి పలుకుబడి ఎక్కువగా ఉంటుంది. వ్యక్తి తన కుటుంబాలలో జరిగే సంస్కారాలకు అతను ఆహ్వానించే బంధువుల సంఖ్యను బట్టి, వాటిలో పాల్గొనే బంధువుల సంఖ్యను బట్టి అతని ప్రాముఖ్యంతో పాటు బంధుత్వాలకు అతనిచ్చే విలువమీద ఆధారపడి ఉంటుంది. పరస్పర చర్యలు లేకపోతే బంధుత్వాలు బలహీనమయి కొన్ని తరాల తరువాత అంతరించిపోతాయి. అందువలన వ్యక్తి తన బంధువులతో అవకాశమున్నప్పుడల్లా కలుస్తుండాలి.

## 7.5 బంధుత్వ సిద్ధాంతములు :

బంధుత్వము ఒక ప్రత్యేక తరహా సంబంధము. అందుచేత దాని నిర్మితి కూడా ప్రత్యేకముగా ఉంటుంది. బంధుత్వ నిర్మితిలోని ప్రత్యేకతను రెండు సిద్ధాంతములు వివరిస్తాయి. అవి :

1) వంశాను క్రమణ సిద్ధాంతము

2) వివాహ సంబంధ సిద్ధాంతము

**వంశాను క్రమణ సిద్ధాంతము:** ఈ సిద్ధాంతము సంబంధాన్ని రక్తసంబంధముగా పరిగణిస్తుంది. ఇది రక్త సంబంధాన్ని ఒక పూర్వీకుని దగ్గరినుంచి వచ్చే వంశపారంపర్యంగా భావిస్తుంది. ఈ సిద్ధాంతము ప్రకారం వంశాను క్రమం ద్వారా తప్పితే బయట సంబంధాలు ఉండవు. వంశాను క్రమమే బంధుత్వానికి మూలంగా తీసుకున్నపుడు ఒకే పూర్వీకుని నుండి గుర్తింపబడిన వారిని మాత్రమే బంధుత్వము కలవారిగా భావించడం జరుగుతుంది.

ఈ బంధుత్వమనే ప్రమాణము ఒక వైపునుండి మాత్రమే పరిమితము చేయడం జరుగుతుంది, పురుషులకు కానీ, స్త్రీలకు గానీ పరిమితం చేయటం జరుగుతుంది, వంశాను క్రమణము పురుషులకు మాత్రమే పరిమితం చేసినపుడు అతనినుంచి మూలపురుషుని లెక్కించడం జరుగుతుంది. అందరికీ ఉమ్మడిగా ఉండే మూలపురుషుడి దగ్గరినుండి లెక్కచూచి పురుషుని వైపు నుంచి మాత్రమే వరుస క్రమంలో వచ్చిన వారిని బంధువులుగా పరిగణిస్తారు అంటే పితృస్వామిక పద్ధతిలో తండ్రివైపు వారు మాత్రమే బంధువులుగా

ఉంటారు. ఇదే విధంగా మాతృస్వామిక పద్ధతిలో తల్లివైపు వంశాను క్రమణము చూసి తల్లి వైపు వారిని మాత్రమే బంధువులుగా పరిగణిస్తారు.

వంశాను క్రమము తండ్రివైపునుంచిగానీ, తల్లివైపునుంచిగానీ ఏదో ఒకవైపునుంచి మాత్రమే గుర్తింపబడుతుందిగానీ రెండువైపులనుంచి గుర్తించరు. బంధుత్వము తండ్రి వరుస క్రమంలోగానీ, తల్లి వరుస క్రమంలోగానీ ఉంటుంది. ఒకవైపు నుంచి వరుసక్రమంలో వచ్చే పద్ధతిలో రెండువైపుల బంధుత్వాన్ని లెక్కించడానికి వీలుపడదు.

ఈ వంశాను క్రమణ సరళిలోకి వచ్చినవారు లెఖ్ఖచూసే వ్యక్తికి (ego) బంధువు అవుతాడు. వంశాను క్రమంలో వరుసలో లేనివాళ్ళు బంధువులు కారు. ఎవరైతే వంశానుక్రమ పరిధిలో బంధువు, బంధువు కానివారుగా గుర్తింపబడి, విడదీయబడతారో, ఆ విభేదీకరణ బంధువులను, బంధువులు కాని వారిని విడదీస్తుంది.

వంశానుక్రమపద్ధతి రక్తసంబంధాన్ని బంధుత్వానికి ప్రామాణికంగా గుర్తించింది ఎవరైతే ఒకే పూర్వీకుని నుండి ఉద్భవించారని భావిస్తారో వారిని ఏ మాత్రం సందేహం లేకుండా సోదర సోదరీమణులవలె ఒకరితో ఒకరు సంబంధాన్ని కలిగి యుంటారు. ఒక వ్యక్తికి ఒకవైపు నుండి పూర్వీకులు ఉండరు. తల్లివైపు, తండ్రివైపు కూడా ఉంటారు. తల్లి దగ్గరినుంచి గాని, తండ్రి దగ్గరినుంచి గాని వంశానుక్రమంలో పూర్వీకుని దగ్గరినుంచి బంధుత్వం గుణించి ఆ వరుస క్రమంలో లేని వారిని బంధువులు కాని వారిగా పరిగణిస్తారు. కానీ ఏక వంశాను క్రమ సిద్ధాంతము ఒక పూర్వీకుని మాత్రమే గుర్తిస్తుంది. (తల్లి లేక తండ్రివైపు) ఒకవైపు పూర్వీకులును మాత్రమే గుర్తించినపుడు, రెండవవైపు వారిని విస్మరించుట జరుగుతుంది. తల్లి ద్వారా లేక తండ్రి ద్వారా బంధుత్వాన్ని గుర్తించినపుడు ఈ వరుసలో లేనివారిని బంధువులు కానివారుగా గుర్తిస్తారు.

బంధువులు, బంధువులు కానివారు అను రెండు రకముల వర్గీకరణ వంశాను క్రమపద్ధతిలో వివాహవ్యవస్థను క్రమబద్ధీకరించుటకు నిర్దేశించబడినది. ఈ రెండురకాల వర్గీకరణ ఎవరికి ఎవరితో వివాహంచేయవచ్చు, చేయకూడదు అనునది నిర్దేశించును. ఎవరైతే ఒకే పూర్వీకుని నుంచి ఉద్భవించి, బంధువులుగా పరిగణింపబడతారో వారి మధ్య వివాహాలు నిషేదము ఎందువలన అనగా వారి వంశాను క్రమమును బట్టి వారు రక్త సంబంధం గల అన్నా చెల్లెళ్ళ వలె పరిగణింపబడతారు. ఆ రక్త సంబంధీకుల మధ్య వివాహము చేసినట్లయితే అది నిషేద లైంగిక సంబంధాలతో సమానము (incest taboo) వంశ పూర్వీకులు వేరై, రక్త సంబంధీకులు కాని వారితో వివాహము నిషేదము కాదు వివాహము చేసుకొనవచ్చును

వంశాను క్రమ సిద్ధాంతము ప్రకారము, ఒక వ్యక్తి ఎవరిని వివాహము చేసుకోవచ్చును లేదా చేసుకోకూడదు అనేది ఒక వ్యక్తి యొక్క వంశాను క్రమముపై ఆధారపడి యుంటుంది. వంశాను క్రమ సభ్యత్వము మీద ఆధారపడి ఆ వ్యక్తి బంధువు అయినదీ కానిదీ నిర్ణయింపబడుతుంది.

వంశాను క్రమ సభ్యత్వము ఏవిధంగా నిర్ణయింపబడుతుందనేది చర్చనీయాంశము. ఏవిధంగా వంశాను క్రమము నిర్ణయింపబడుతుందనే అంశముపై వంశాను క్రమ సిద్ధాంతములో రెండు అభిప్రాయాలు గలవు. ఒక అభిప్రాయం ప్రకారం పుట్టుకను దృష్టిలో తీసుకుని నిర్ణయిస్తారు దీని ప్రకారం వంశాను క్రమ సమూహ సభ్యత్వం పుట్టుకచే నిర్ణయింపబడుతుంది. తల్లి లేక తండ్రి వంశాను క్రమంలో పుట్టుటవలన ఒక వ్యక్తి యొక్క వంశాను క్రమ సభ్యత్వాన్ని నిర్ణయించుట జరుగుతుంది. ఇద్దరు వ్యక్తులు వారి యొక్క తల్లి లేక తండ్రి యొక్క వంశాను క్రమంలో జన్మించినపుడు వారు ఒకరికొకరు బంధువులౌతారు.

ఈ వంశాను క్రమ సముదాయానికి పుట్టుకను ప్రామాణికంగా తీసుకున్నపుడు కొందరు శాస్త్రవేత్తలు పుట్టుక ప్రామాణికతను ప్రశ్నిస్తున్నారు. వంశాను క్రమ సముదాయంలో సభ్యత్వము పుట్టుక కాక బంధుత్వము నిర్ణయిస్తుందని వారి అభిప్రాయము. వంశాను క్రమ సముదాయ సభ్యత్వానికి పుట్టుక కారణం లేదని ఈ క్రింది అంశాలు తెలియజేస్తాయి.

1) ఒక బిడ్డ వంశానుక్రమ సముదాయంలో రెండు విభిన్న వంశాను క్రమ సముదాయాలకు చెందిన భార్యాభర్తలకు జన్మిస్తాడు. అందుచేత సిద్ధాంతపరంగా ఆ బిడ్డ పుట్టుకతోనే రెండు వంశాను క్రమ సముదాయాలకు సంబంధించిన వాడౌతాడు. అయితే సమాజంలో ఉన్న వంశాను క్రమపద్ధతి ఒక వంశాను క్రమ వరుసనే గుర్తిస్తుంది గాబట్టి, ఆ సంతానము తల్లి లేక తండ్రి వంశాను క్రమ సమాదాయానికి సంబంధించినదై యుంటుంది. పితృవంశ వంశాను క్రమమైతే సంతానం పితృవంశ వంశానుక్రమ సముదాయానికి సంబంధించిన బంధువు అవుతుంది. అదే విధంగా మాతృవంశ వంశాను క్రమమైతే సంతానం మాతృ వంశ వంశాను క్రమ సముదాయానికి సంబంధించిన బంధువు అవుతుంది.

2) అదే కనుక దత్తత కొడుకు అయినట్లైతే ఈ పుట్టుక అనే ప్రమాణం వర్తించదని స్పష్టమౌతున్నది. దత్తత స్వీకరించగానే దత్తత తీసుకోబడిన కొడుకు, దత్తత తీసుకున్న తండ్రి వంశాను క్రమ సముదాయానికి సభ్యుడౌతాడు. ఇది పుట్టుకతో కాక బంధుత్వంతో సాధ్యపడుతుంది. ఆ విధంగా దత్తత తండ్రి యొక్క వంశానుక్రమ సముదాయాన్ని బట్టి నిర్ణయిస్తారు.

పై రెండు అభిప్రాయాలలో రెండవ అభిప్రాయం మొదటి అభిప్రాయాన్ని రద్దుచేస్తుంది (superseds). ఏమైనప్పటికీ, వంశాను క్రమ సిద్ధాంత సారాంశము మార్పు చెందదు. వంశాను క్రమ సముదాయము వారు వ్యక్తికి బంధువులౌతారు, అందులో సభ్యులు కానివారు బంధువులు కారు. వివాహానికి ఏక రక్త బంధుత్వము నిషేధము.

వివాహబంధ సిద్ధాంతము (Alliance theory) : వివాహబంధ సిద్ధాంతము వివాహాలద్వారా ఏర్పడిన బంధుత్వాల పై దృష్టి కేంద్రీకరిస్తుంది. ఇది వివాహ బంధుత్వాల పాత్రకు అధిక ప్రాధాన్యతనిస్తుంది.

వంశాను క్రమ సిద్ధాంతము (Descent Theory) బంధువులు, బధువులు కానివారికి తేడా తెలియజేస్తుంది. మొదట వంశానుక్రమ సమూహాన్ని నిర్వచించి, మిగిలిన వాటినుంచి వేరుచేస్తుంది. అలా విడదీసిన తర్వాత బంధువర్గాన్ని, బంధువర్గం కాని వారి సముదాయాలను వేరువేరుగా గుర్తిస్తుంది. వంశానుక్రమ సముదాయంలో లేనివారిని అందులో భిన్న సముదాయంగా పేర్కొంటుంది.

వివాహసంబంధ సిద్ధాంతము వంశానుక్రమ సిద్ధాంతానికి భిన్నమైనది. ఈ సిద్ధాంతము బంధువులు, బంధువులు కానివారు అను రెండు సమూహాలను గూర్చి చర్చించింది. వివాహం ద్వారా ఏర్పడిన బంధుత్వాన్ని కాని బంధుత్వాన్ని చర్చిస్తుంది. వివాహం ద్వారా బంధుత్వం వచ్చే పద్ధతిని, వివాహపరిధిని గుర్తించి నిర్దేశించడమేకాక, ఆ పరిధిలోనే వివాహం చేసుకోవాలనే నియమాన్ని నిర్దేశించింది.

వివాహం ద్వారా ఏర్పడిన బంధువులలో వివాహములను గూర్చి Louis Dumont (లూయిస్ డ్యూమాంట్) భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినాడు. వివాహంద్వారా ఏర్పడిన బంధాలలో వివాహము చేసుకొనుట సమాజనిర్దేశ సూత్రంగా కాకుండా, ఒక వంశపారం పర్యపు హక్కు అని డ్యూమాంట్ (Dumont) అభిప్రాయము. వివాహం ద్వారా ఏర్పడిన బంధుత్వాలలో వివాహం చేసుకునే హక్కు రాగానే నిర్దేశింపబడిన సంబంధపు సముదాయాలలోనే వ్యక్తి వివాహం చేసుకుంటాడు.

రెండు కుటుంబాల మధ్య వివాహపరమైన బంధుత్వాలు భార్యనిచ్చేవారు. భార్యను తీసుకునేవారుగా ఏర్పడినపుడు, ఆ ఇద్దరి మధ్య వివాహబంధాలు తర్వాతకాలంలో నిరంతరం స్థిరంగా కొనసాగుతాయని Dumont అభిప్రాయపడినాడు.

ఒకవ్యక్తి ఒక కుటుంబంలోనుంచి స్త్రీని భార్యగా పొందినపుడు, అతని కుమారుడు అదే కుటుంబంలోని స్త్రీని వివాహమాడే హక్కును పొందుతాడు. Dumont అభిప్రాయంలో ఇది వంశపారంపర్యపు హక్కు. ఈ విధమైన వివాహసంబంధాల వలన తరతరాలు వివాహబంధుత్వం వారిమధ్య ఏర్పడుతుంది. ఈ నిరంతర బంధుత్వాన్నే వివాహబంధుత్వంగా Dumont పేర్కొనినాడు.

వంశానుక్రమ సిద్ధాంతం (Descent Theory) రక్త సంబంధానికి ప్రాధాన్యత నిచ్చింది. ఈ వివాహబంధుత్వ సిద్ధాంతము వివాహానికి ప్రాధాన్యత నిచ్చింది. మొదటి సిద్ధాంతము రక్తసంబంధం ఏ విధంగా ఏర్పడినదో వివరిస్తుంది. రెండవది వివాహబంధం నిరంతరంగా ఏ విధంగా కొనసాగుతుందో వివరించింది. ఈ సిద్ధాంతాలు బంధుత్వాలు ఏర్పడు పద్ధతులను వివరించినాయి.

## 7.6 బంధుత్వ వ్యవస్థ :

ప్రతి బంధుత్వ పద్ధతిలో బంధువులను సముదాయాలుగా విభజించి, వర్గీకరించుట జరుగుతుంది. రెడ్‌క్లిఫ్ బ్రౌన్ (Redcliff Brown) అభిప్రాయంలో ఈ వర్గీకరణ బంధుత్వపద్ధతి యొక్క ముఖ్యలక్షణము, బంధుత్వ పద్ధతిలోని సామాన్య లక్షణము ఒకవ్యక్తి యొక్క బంధువులను అనేక రకాలుగా వర్గీకరించి వాటిని గుర్తించుట.

భారతీయ బంధుత్వ పద్ధతికి ఒకే ప్రత్యేకమైన, విశిష్టమైన పద్ధతి కలదు. అయితే భారతదేశంలో బంధుత్వ వ్యవస్థ అన్ని ప్రాంతాలలో ఒకే విధముగా లేదు. విభిన్న ప్రాంతాలలో, విభిన్న వర్గాలుగా బంధువులను రెండు స్థూల సముదాయాలుగా వర్గీకరించుట జరుగుచున్నది. ఒక వర్గీకరణ ఉత్తర భారతదేశంలోను, మరొకటి దక్షిణభారత దేశంలోను కన్పిస్తుంది.

**ఉత్తర భారత దేశంలో బంధుత్వ వ్యవస్థ :** ఉత్తరాన హిమాలయ పర్వతాలు, దక్షిణాన వింధ్య పర్వతాలు మధ్యగల ప్రదేశాన్ని ఉత్తరభారతదేశంగా పిలుస్తారు. ఈ విశాల భూభాగంలో హిందీ, పంజాబీ, కాశ్మీరీ, బీహారీ, బెంగాలీ, అస్సామీ, నేపాలీ, సింధీ మొదలైన అనేక భాషలను మాట్లాడతారు. ఈ భాషలన్నీ సంస్కృత భాష ఆధారంగా ఉన్న ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి చెందిన భాషలు. ఈ భాషా కుటుంబం నుంచే ఉత్తర భారతదేశం దాని యొక్క గుర్తింపును పొందింది. దీని ఆధారంగానే ఆ ప్రాంతపు ప్రజల బంధుత్వాన్ని ఇండో ఆర్యన్ బంధుత్వ పద్ధతిగా పేర్కొనడం జరిగింది.

ఇండో ఆర్యను బంధుత్వ పద్ధతి యొక్క విశిష్ట లక్షణాలు బంధుత్వము రెండువిధములుగా వర్గీకరింపబడుట. రక్త బంధుత్వము, వివాహ బంధుత్వము. ఈ రెండు బంధుత్వ వర్గీకరణాలు ప్రత్యేక బంధుత్వ రకాలను, ఆ బంధుత్వ రకాలు ప్రత్యేక పారిభాషిక పద జాలాల గుర్తింపును కలిగియున్నవి. రక్త సంబంధంలోని వారిని గుర్తించడానికి ఉపయోగించే పదజాలాలను వైవాహిక సంబంధంలోని వారికి వినియోగించడానికి వీలుపడదు. అదే విధంగా వైవాహిక సంబంధంలోని వారిని గుర్తించడానికి ఉపయోగించే పదజాలాలు రక్తసంబంధంలోని వారికి వినియోగించడానికి వీలుపడదు.

పారిభాషిక పదజాలాల ద్వారా ఈ రెండు వర్గాల బంధుత్వ పద్ధతులు ఒకదాని కొకటి దూరంగా ఉంటాయి. ఇది ఈ క్రింది Table ద్వారా అర్థం చేసుకొనవచ్చును.

**ఇండో - ఆర్యన్ బంధుత్వ పదములు (హిందీ)**

పదములు

తాతల తరములు

| | |
|---|---|
| బాబా (baba) | తండ్రి యొక్క తండ్రి (FF) (Father's Father) |
| డాడీ (dadi) | తండ్రి యొక్క తల్లి (F M) |
| నానా (nana) | తల్లి యొక్క తల్లి (M F) |
| నానీ (nani) | తల్లి యొక్క తల్లి (M M) |
| దాద్ సార్ (dadsara) | భర్త తండ్రి యొక్క తండ్రి (H F F) |
| | భార్య తండ్రి యొక్క తండ్రి (W F F) |
| దాదాలు (dadas) | భర్త తల్లి యొక్క తండ్రి (H M F) |
| | భార్య తల్లి యొక్క తండ్రి (W M F) |

| | |
|---|---|
| నానాలు (nanas) | భర్త తల్లి యొక్క తల్లి (H M M) |
| | భార్య తల్లి యొక్క తల్లి (W M M) |
| తల్లితల్లిండ్రుల తరము | |
| బాప్, పితా (జీ) | తండ్రి (P) |
| మా, అమ్మ, మాతా(జీ) | తల్లి (M) |
| తా (tau) | తండ్రి యొక్క పెద్దఅన్న (F E B) |
| కాకా (caca) | తండ్రి యొక్క చిన్నతమ్ముడు (F Y B) |
| తాయ్ (tai) | తండ్రి యొక్క పెద్ద అన్న భార్య (F E B W) |
| (caci) | తల్లి యొక్క చిన్న తమ్ముడి భార్య (F Y B W) |
| మామ (Mama) | తల్లి యొక్క సోదరుడు (M B) |
| మామి (Mami) | తల్లి యొక్క సోదరుని భార్య (M B W) |
| (bua) | తండ్రి యొక్క సోదరి (F Z) |
| పూపా (Phupha) | తండ్రి యొక్క సోదరి భర్త (F Z H) |
| మౌసి (Mausi) | తల్లి యొక్క సోదరి (M Z) |
| మౌసా (Mausa) | తల్లి యొక్క సోదరి భర్త (M Z H) |
| ససూర్ (Sasur) | భర్త తండ్రి (H F) |
| సాస్ (Sas) | భార్య తండ్రి (W F) |
| | భర్త యొక్క తల్లి (H M) |
| | భార్య యొక్క తల్లి (W M) |

వ్యక్తి యొక్క తరము.

| | |
|---|---|
| భాయి (bhai) | సోదరుడు (B) |
| బెహన్ (bahen) | సోదరి (Z) |
| భాభి, భాబహు (bhabhi, bhabahu) | సోదరుని భార్య (B W) |
| జిజ, బెహనోయ్ (jija bahenoi) | సోదరి భర్త (Z H) |
| సాల (sala) | భార్య సోదరుడు (W B) |
| సల్హాజ్ (salhaj) | భార్య సోదరుని భార్య (W B W) |
| సాలి (sali) | భార్య సోదరి. (W Z) |
| సార్హు (sarhu) | భార్య సోదరి యొక్క భర్త (W Z H) |
| జెత్ (Jeth) | భర్త యొక్క పెద్ద సోదరుడు (H E B) |
| దేవర్ (Devar) | భర్త యొక్క చిన్న సోదరుడు (H Y B) |
| జెతాని (Jethani) | భర్త యొక్క పెద్ద సోదరుని భార్య (H E B W) |
| దౌరాని (Daurani) | భర్త యొక్క చిన్న సోదరుని భార్య (H Y BW) |

| | |
|---|---|
| నానాద్ (nanad) | భర్త యొక్క సోదరి |
| నాన్‌దోయ్ | భర్త యొక్క సోదరి భర్త |
| సామ్‌ధి (Samdhi) | కుమారుని భార్య యొక్క తండ్రి (S W F) |
| | కుమార్తె యొక్క భర్త తండ్రి (D H F) |
| | కుమారుని భార్య యొక్క తల్లి (S W M) |
| సామ్‌ధిన్ | కుమార్తె యొక్క భర్త యొక్క తల్లి (D H M) |

పిల్లల యొక్క తరములు (G-I)

| | |
|---|---|
| బేట | కుమారుడు (S) |
| బేటి | కుమార్తె (D) |
| భాటిజ (bhatija) | సోదరుని కుమారుడు (B S) |
| భాటిజి (bhatiji) | సోదరుని కుమార్తె (B D) |
| భాన్‌జా (banja) | సోదరి కుమారుడు (Z S) |
| భాన్‌జి (bhanji) | సోదరి కుమార్తె (Z D) |
| జామార్ | కుమార్తె భర్త (D H) |
| బహు | కుమారుని భార్య (S W) |

మనవల తరము (G-2)

| | |
|---|---|
| పొత (Pota) | కుమారుని కుమారుడు (S S) |
| పొతి (Poti) | కుమారుని కుమార్తెలు (S D) |
| ధేవ్‌త (dhevta) | కుమార్తె కుమారుడు (D S) |
| ధేవ్‌తి (dhevti) | కుమార్తె యొక్క కుమార్తె (D D) |

వివాహం ద్వారా ఏర్పడిన బంధుత్వము రక్త సంబంధం ద్వారా వచ్చిన బంధుత్వం కంటే ఏ విధంగా భిన్నంగా ఉందో పై table వలన అవగతమైతుంది. ఇండో ఆర్యన్ బంధుత్వ పద్ధతి రక్త సంబంధీకులతో వివాహాన్ని ఎట్టి పరిస్థితులలో అంగీకరించవు. రక్త సంబంధీకులు కాని వారిలో మాత్రమే వివాహాలు సమ్మతించబడతాయి. ప్రతి తరంలోను రక్త సంబంధీకులకు, వైవాహిక సంబంధీకులకు మధ్య బేధము ఎప్పుడూ స్పష్టంగా కన్పిస్తుంది. తాతల తరములో HFF / WFF, HFM / WFM, HMF / WMF మరియు HMM / WMM మొదలైనవి తాతలకు అమ్మమ్మలకు నాయనమ్మలకు వర్తించే సమాన స్థాయి పదములు. కానీ వారు రక్తసంబంధీకులైన తండ్రి వైపువారు, తల్లివైపు వారు తాతలు, అమ్మమ్మలు, బామ్మల నుంచి విభేదింపబడతారు.

ఇదే విధంగా తండ్రుల తరములో రక్త సంబంధ బంధుత్వము, వివాహ సంబంధ బంధుత్వములకు తేడా స్పష్టం చేయబడుతుంది. తల్లి తండ్రులకు, అత్త మామలకు విభేదీకరణ స్పష్టంగా తెలుస్తుంది. దీనిననుసరించే పినతండ్రి మామనుండి, పిన్ని మేనత్త నుండి విభేదీకరింపబడతారు. ఇటువంటి పరిస్థితులలో పినతండ్రి, పిన్ని భర్తతో సమానము. కానీ రక్త సంబంధీకుడైన పిన తండ్రులను, పినతల్లులకు భిన్న పదజాలంలో వేరుగా చూపించుట జరుగుచున్నది. పినతండ్రి పినతల్లి భర్తతో సమానమైనప్పటికీ వారు వేరే నిర్దిష్టమైన పదజాలంతో విభేధింపబడతారు. మేనత్తలు, మేనమామ భార్యలనుంచి విడగొట్టబడినారు, మేత్తలు పినతండ్రి భార్యలనుంచి భిన్నంగా విడదీయబడినారు.

వ్యక్తి యొక్క పిల్లల యొక్క తరాలలో కూడా రక్తసంబంధము, వైవాహిక సంబంధము మధ్యగల తేడా నిర్దుష్టంగా చూపించబడుతోంది. వ్యక్తి తరంలో ఒకే పూర్వికుని వలన ఉండు బంధుత్వము, చట్ట పూర్వకంగా వచ్చు బంధుత్వము మరియు పిల్లల తరములో సంతానము, సంతాన సమానులు (అల్లుడు, కోడలు) విభిన్న పదజాలాలు ఉపయోగించుట ద్వారా వారిలో విభిన్నతను తెలియజేస్తాయి.

ఉత్తర భారతదేశంలోని ఇండో ఆర్యన్ బంధుత్వ వ్యవస్థ రక్త సంబంధీకులను వివాహ సంబంధీకులను వేరుచేయడమే కాక, ఆ తేడా స్పష్టంగా తెలిసేటట్లు చేస్తుంది. ఇది రక్త సంబంధీకుల మధ్య వివాహాన్ని పూర్తిగా నిషేధిస్తుంది. దూరపు బంధువులను కూడా వివాహానికి అంగీకరించదు. వాళ్ళు రక్త సంబంధీకులను నమ్మకం ఉంటే అది వాళ్ల వివాహాన్ని సమ్మతించదు.

స్త్రీ పురుషులలో వివాహాన్ని నిషేధించుటకు దగ్గరి రక్త సంబంధమె ఉండనక్కరలేదు. రక్త బంధువులను వైవాహిక బంధువులను కలియకుండా విడిగా ఉంచుటయే ఈ నిషేధము యొక్క ఉద్దేశ్యము ఈ రక్త సంబంధీకుల వైవాహిక బంధువుల మధ్య తేడాను స్పష్టంగా తెలియజేసి, తరతరాలుగా వారిని విడదీయుటకు చేసే ప్రయత్నమే సగోత్ర వివాహ నిషేదము.

ఒక గోత్ర సభ్యులందరూ ఒకే మూలపురుషుని నుంచి ఉద్భవించారనే భావనకలదు కనుక ఒకే గోత్రంలోని వారందరూ రక్త బంధువులుగా పరిగణింపబడతారు. కనుక ఆ గోత్ర సభ్యుల మధ్య వివాహాలు నిషేదము ఈ కారణంవలననే గోత్రము బహిర్వివాహ సమూహంగా పరిగణింపబడుచున్నది. అనగా వ్యక్తులు తమ గోత్రంలోని వారిని మాత్రమే వివాహం చేసుకోవాలి.

ఇండో ఆర్యన్ బంధుత్వ వ్యవస్థ సపిండ్ వివాహాలను నిషేధించింది. దగ్గరివారి కన్యా అన్యులను వివాహమాడవలెనని సంపిడవివాహాలను నిషేధించారు.

ఉత్తర భారతదేశంలోని కొన్ని కులాలల తల్లిదండ్రుల గోత్రాలెకాక, తాత, నాయనమ్మ అమ్మమ్మల గోత్రాలు ఉపగోత్రాలు కూడా పరిగణలోనికి తీసుకుంటారు. ఉదా : దక్షిణ పంజాబు, ఢిల్లీ, పశ్చిమ ఉత్తర ప్రదేశ్, ఉత్తరాంచల్, ఉత్తర రాజస్థాన్‌లలోని జాట్ కులస్థులు ఈ క్రింది వారితో వివాహాలను నిషేధిస్తారు.

1. తండ్రి గోత్రికులతో (స్వగోత్రం)
2. తల్లి గోత్రీకులతో
3. నాయనమ్మ గోత్రీకులతో
4. అమ్మమ్మ గోత్రీకులతో

ఒక వ్యక్తి తన తండ్రి యొక్క సోదరి కూతురిని వివాహమాడరాదు. నాలుగు గోత్రాల వివాహ నిషేద పద్ధతిలో ఆమెను వివాహమాడరాదు. ఒక వ్యక్తి తల్లి సోదరుని కూతురిని కూడా వివాహమాడరాదు. ఆమె తల్లి గోత్రానికి చెందిన స్త్రీ, ఇదే విధంగా అక్క చెల్లెల్ల పిల్లలు వాళ్ళ తల్లులు ఒక గోత్రానికి చెందిన వారు గనుక వివాహమాడరాదు.

ఉత్తర ప్రదేశ్‌లోని గంగా తీరమైదానంలో ప్రజలు ఒక నిర్దిష్టమైన బహిర్వివాహ పద్ధతిని అనుసరిస్తారు. వారు ఒకే గ్రామానికి చెందిన వ్యక్తులను వివాహమాడరు. వారు వేరొక గ్రామానికి చెందినవారిని మాత్రమే వివాహమాడతారు. రక్త సంబంధ బంధుత్వమును ఈ ఆచారానికి మూలకారణముగా భావిస్తారు. పూర్వము రక్త సంబంధీకులందరూ ఒక సమూహముగా ఏర్పడి ఒక గ్రామంలో నివసించేవారు. కనుక ఒక గ్రామంలోని వారంతా ఒక మూలపురుషుని వారసులుగా భావింపబడేవారు. కనుక వారు రక్త సంబంధీకులుగా పరిగణింపబడేవారు. రక్త సంబంధీకుల మధ్య వివాహ సంబంధాలు నిషేదము చేయబడినవి. గ్రామాంతర వివాహాలలో కూడా అంతకు పూర్వం వివాహ సంబంధాలు కలుపుకున్న కుటుంబాలతోనే తిరిగి వివాహ సంబంధాలు ఏర్పరచుకుంటారు. పొరపాటున కూడా రక్త సంబంధీకుల మధ్య వివాహ బంధాలు ఏర్పడకుండా నిషేధించడానికి ఈ పద్ధతి తోడ్పడుతుంది.

ఈ బహిర్వివాహ నియమాలన్నీ రక్త సంబంధీకులను, వివాహ సంబంధీకులను వేరుచేయడానికి ఇండో ఆర్యను జాగ్రత్తలను తెలియజేస్తాయి. రెండు బంధుత్వ వర్గాలమధ్య సంబంధాలు నెలకొనకుండా ఉండడానికి సాధ్యమైన పద్ధతులను అనుసరిస్తాయి.

మానవుడు సంఘజీవి. మానవుడు ఒంటరిగా సమాజంలో జీవించలేడు. పుట్టినదగ్గరి నుండి మరణించేవరకూ అనేక మంది వ్యక్తుల మధ్య నివసిస్తాడు. వారితో కొన్ని బంధాలతో కట్టుబడి ఉంటాడు. ఈ బంధాలలో అన్నిటికంటే ముఖ్యమైనది బంధుత్వము. ఈ బంధుత్వము వ్యక్తుల సాంఘిక జీవనాన్ని సుగమము చేస్తుంది.

**దక్షిణ భారతదేశంలో బంధుత్వ సంస్థం :** దక్షిణ భారతదేశంలోని బంధుత్వ సంస్థ గురించి ప్రత్యేకంగా చర్చించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే దీనికి మిగతా ప్రాంతాల్లోని బంధుత్వ సంస్థలకు చాలా తేడాలున్నాయి.

దక్షిణ భారతదేశంలోని బంధుత్వ సంస్థ చాలా క్లిష్టమైన బంధుత్వ సంస్థగా 'ఐరావతి కార్వే' గుర్తించారు. ఇక్కడ పితృ వంశీయ పద్ధతి, ప్రధానంగా కనబడుతున్నది. కొన్ని చోట్ల మాతృ వంశీయ పద్ధతి కూడా ఉన్నది. బహుభార్యత్వం, బహు భర్తృత్వం కొన్ని కులాలలో ఉన్నది.

మాతృ వంశీయ కుటుంబం నాయర్, టిమా, మహమ్మదీయ, మోప్లా మొదలైన వారిలో ఉండేవి. నాయర్‌లలో ఈ పద్ధతిని 'తార్వాడ్' అనే వారు. ఆ తార్వాడ్‌లో స్త్రీ, ఆమె సోదరులు, సోదరీలు, తన పిల్లలు, తన సోదరీల పిల్లలు ఉండేవారు. ఈ కుటుంబంలో ప్రత్యేక ఏమిటంటే వివాహం ద్వారా బంధువులైన వారు ఎవ్వరూ దీనిలో సభ్యులు కారు. అందులోనే మగ సభ్యుల భార్యలు వారి, వారి తార్విడ్‌లో సభ్యులు. భర్త భార్య వేర్వేరు తార్వాడ్‌లలో నివసించే వారు కాబట్టి భర్త ఎప్పుడో ఒక సారి భార్యను దర్శించేవాడు.

దక్షిణ భారతదేశంలో అన్ని ప్రాంతాల్లోనూ గోత్ర బహిర్వివాహ పద్ధతిని అవలంబిస్తున్నారు. ఈ గోత్రాలను పితృ వంశీయులలో పితృ గోత్రాలుగా, మాతృ వంశీయులలో మాతృ గోత్రాలుగా వ్యవహరిస్తార్లు. దక్షిణాదిన, ఉత్తరాదిలో మాదిరిగా గ్రామ బహిర్వివాహ పద్ధతిలేదు. ఉత్తర భారతదేశ గ్రామస్థులందరూ తాము ఒకే పితృ గోత్ర సంతానమని భావిస్తారు.

భారతదేశంలో ఎక్కడా కూడా ఒక కులంగాని, ఉపకులంగానీ రెండు బహిర్వివాహ విభాగాలుగా విభజితం కాలేదని కార్వే స్పష్టంచేశారు. ఒక కులం వేర్వేరు గోత్రాలుగా విభజితమై అవి జంతువులు, చెట్లు లేదా వస్తువుల పేర్లతో చెలామణి అవుతున్నాయి. గోత్రాల మధ్య వివాహ సంబంధాలు పరస్పరం, తప్పని సరిగా ఉంటాయి. ఉదాహరణకు 'అ' అనే గోత్రంలోని ఒక కుటుంబానికి 'ఆ' అనే వేరే గోత్రంలోని ఒక కుటుంబం నుంచి కోడల్ని తెచ్చుకుంటే, ఆ తరువాత తరంలో తమనుంచి ఒక అమ్మాయిని 'ఆ' అనే గోత్రానికి చెందిన కుటుంబానికి వివాహం ద్వారా ఇవ్వాలి. ఒక వేళ ఒక తరంలో ఈ సంప్రదాయం తప్పిపోయినా, తరువాతి తరంలో అయినా ఇది జరగాలి. ఈ విధంగా గోత్రాల మధ్య ఉన్న పరస్పర బాధ్యతల వల్ల, కుటుంబాలకు, అందులోను సభ్యులకు పరస్పర బంధుత్వాలు కూడా ఎక్కువగానూ గట్టిగానూ ఉంటాయి.

వివాహ సంబంధాలు ఏర్పరచుకోవడానికి మగవారి దృష్ట్యా ఈ క్రింద ఉన్న బంధుత్వాలకు ప్రాధాన్యమివ్వడం జరుగుతంది.

1. మొట్టమొదటిగా పెద్దక్క కూతురికి ప్రాధాన్యమివ్వాలి.

2. తరువాత మేనత్త కూతురికివ్వాలి.

3. తరువాత మేనమామ కూతురికి ప్రాధాన్యమివ్వాలి.

ఈ దగ్గరి బంధుత్వాలలో సరయిన సంబంధం లేకపోతే అప్పుడు మిగతా బంధువులలో ప్రయత్నించాలి.

కొన్ని బంధుత్వాలను వివాహ సంబంధాలకు పూర్తిగా నిషేధించారు. అవి :

1. ఒక వ్యక్తి చెల్లెలి కుమార్తె
2. మరణించిన అన్న భార్య లేదా తమ్ముడి భార్య పునర్వివాహం ఆచరిస్తున్న కులాలలో కూడా ఈ నిషిద్ధం ఉంది.
3. తల్లి సోదరి కుమార్తె ఈమె వేరే గోత్రానికి చెందినా సరే వివాహం చేసుకోకూడదు.

## 7.7 ముఖ్యపదములు :

1. వైవాహిక బంధుత్వము : వివాహం ద్వారా ఏర్పడిన బంధుత్వము
2. ఏకరక్త బంధుత్వము : రక్త సంబంధము.
3. మాతృవంశానుక్రమము : తల్లిని మూలజననిగా పరిగణించి, తన సంతానికి తల్లి బంధువులతో పొత్తు పెట్టుకుని, ప్రతివ్యక్తీ తన తల్లినే వంశకర్తగా గ్రహిస్తే దానిని మాతృవంశాను క్రమము అంటారు.
4. పితృవంశానుక్రమము : తండ్రిని మూలజనకునిగా పరిగణించి తన సంతానానికి తండ్రి బంధువులతో పొత్తు పెట్టుకుని, ప్రతి వ్యక్తి తన తండ్రినే వంశకర్తగా గ్రహిస్తే అది పితృవంశీయ కుటుంబము.
5. ప్రాధమిక బంధుత్వము : ప్రత్యక్ష బంధుత్వము ఉదా : తల్లి కొడుకు, తండ్రి కూతురు అన్నా-చెల్లి, భార్యా-భర్త మొ॥నవి
6. ద్వితీయ బంధుత్వము : ప్రాధమిక బంధువు యొక్క ప్రాధమిక బంధువు. ఉదా : చెల్లి భర్త, అన్న భార్య
7. తృతీయ బంధుత్వము : ప్రాధమిక బంధువు యొక్క ద్వితీయ బంధువు లేక ద్వితీయ బంధువు యొక్క ప్రాధమిక బంధువు

ఉదా : అన్నకు ప్రాధమిక బంధువు చెల్లి - చెల్లికి ఆమె ఆడబడుచు ద్వితీయ బంధువు. కనుక అన్నకు చెల్లెలి ఆడపడుచు తృతీయ బంధువు.

## 7.8 ప్రశ్నలు :

1. వివిధ రకములైన బంధుత్వములను ఉదాహరణ పూర్వముగా వివరింపుము
2. రక్త సంబంధమును, వైవాహిక బంధమును విభేదీకరింపుము.
3. బంధుత్వ స్థానములను వివరింపుము
4. వంశానుక్రమ సిద్ధాంతమును, వివాహబంధ సిద్ధాంతమును వివరింపుము
5. ఉత్తర భారతదేశ బంధుత్వ వ్యవస్థను వివరింపుము
6. ద్రావిడ బంధుత్వ వ్యవస్థ యొక్క లక్షణములను తెలుపుము
7. ఉత్తర భారతదేశ బంధుత్వ వ్యవస్థ దక్షిణ భారతదేశ బంధుత్వ వ్యవస్థ కంటే ఏ విధముగా భిన్నమైనది.

## 7.9 చదవదగిన పుస్తకములు :


1. కార్వే, ఐరావతి : కిన్‌షిప్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియా, బొంబాయి ఆసియా పబ్లిషింగ్ హౌస్, 1965.

   Karve, Iravati : Kinship organisation in India. Bombay, Asia Publishing house 1965

2. డ్యూమాంట్ లూయీస్ : మ్యారేజ్ ఇన్ ఇండియా

   Dumont Louis : Marriage in India

3. ఫాక్స్ రోబిన్ : కిన్‌షిప్ అండ్ మ్యారేజ్

   Fax, Robin : Kinship and Marriage

4. మూర్డక్, జార్జ్ పీటర్ : సోషల్ స్ట్రక్చర్

   Murdock, George Peter, : Social Structure.

పాఠం - 8

# ఉమ్మడి కుటుంబం

(Combined Family)

**విషయసూచిక**


8.0 లక్ష్యము - ఉపోద్ఘాతము

8.1 ఉమ్మడి కుటుంబం - వివరణ

8.2 ఉమ్మడి కుటుంబం - నిర్వచనము

8.3 ఉమ్మడి కుటుంబం - లక్షణాలు

8.4 సమిష్టి కుటుంబం - ప్రయోజనాలు

8.5 సమిష్టి కుటుంబం - లోపాలు

8.6 సమిష్టి కుటుంబం విచ్ఛిన్నతకు కారణాలు

8.7 ఆధునిక భారతదేశంలో కుటుంబం

8.8 ముగింపు

8.9 పదకోశము

8.10 సంగ్రహ ప్రశ్నలు

8.11 చదువదగిన గ్రంథములు


## 8.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబము ఒక విశిష్టమైన సామాజిక సంస్థగా ఉద్భవించింది. ఉమ్మడి కుటుంబాన్ని సమిష్టి కుటుంబమని కూడా అంటారు. మన దేశములో సమిష్టి కుటుంబాల సంఖ్య గ్రామాలలో అధికంగా ఉండేది. భారతదేశములో ప్రాచీన కాలములో వ్యవసాయ, గ్రామీణ వృత్తుల మీద ఆధారపడి ఉమ్మడి కుటుంబాలు నివసిస్తుండేవి. వ్యవసాయం చేయాలంటే కుటుంబంలో ఎక్కువ మంది సభ్యులు అవసరం. ఉమ్మడి కుటుంబాలు మాత్రమే వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేవారు. ఈ విధంగా ముఖ్యమైన వ్యవస్థాపనగా ఉమ్మడి కుటుంబం కొనసాగేది.

## 8.1 ఉమ్మడి కుటుంబం - వివరణ:

భారతీయ సమాజాన్ని సమగ్రంగా అర్థం చేసుకొనవలెనంటే సమిష్టి కుటుంబాన్ని గురించి అవగాహన చేసుకొనవలెను. మన సామాజిక వ్యవస్థలో సమిష్టి కుటుంబము ఎంతో గణనీయమైన పాత్ర వహించింది. మానవ చరిత్రలో సమిష్టి కుటుంబ వ్యవస్థ అభివృద్ధికి, వ్యవసాయానికి సన్నిహితత్వం ఉన్నది. ప్రకృతిని జయించిన కొద్దీ, ఉత్పత్తి విధానాలు మారిన కొద్దీ సామాజిక సంబంధాలు మారతాయి. ఆనాటి పరిస్థితులలో వ్యవసాయం చేయటానికి సమాజపరంగా కుటుంబాలు అవసరమైనాయి. ఆ విధంగా రెండు మూడు తరాలకు చెందిన వ్యక్తులు ఒక చోట కలిసి పరస్పర ఆప్యాయత, అనురాగాలతో నివసించెడివారు.

## 8.2 ఉమ్మడి కుటుంబము - నిర్వచనము:

వ్యక్తుల సముదాయం ఒకరితో ఒకరు సంబంధ బాంధవ్యము కలిగి ఉండి, ఒకే యింటిలో కలిసి సహజీవనము చేస్తూ, ఒకే పొయ్యి

పై వంట చేసుకుంటూ, ఆస్తి, ఆదాయాలు ఉమ్మడిగా చూసుకొంటూ, సమిష్టి మతపరమైన, సాంస్కృతికపరమైన కార్యక్రమాలలో పాల్గొంటే దానిని ఉమ్మడి కుటుంబం అంటారు.

## 8.3 ఉమ్మడి కుటుంబం - లక్షణాలు (Characteristics of Joint Family):

సమిష్టి కుటుంబాలలో భార్యాభర్తలే కాక వారి దగ్గర బంధువులు కూడ సభ్యులుగా ఉంటారు. అన్నదమ్ములు, వారి పిల్లలు, మేనమామలు, మేనత్తలు, వారి సంతానము, మనుమలు, మనుమరాళ్ళు మొదలైన వారందరూ సమిష్టి కుటుంబంలో ఉంటారు. హిందూ సమాజంలోని సమిష్టి కుటుంబం ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నది. అదే విధంగా కొన్ని ప్రత్యేకతలను కలిగి ఉన్నది.

1. **ఉమ్మడి ఇల్లు:** ఉమ్మడి కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఇంటిలో నివసిస్తూ ఉంటారు. ఆ కుటుంబంలో పెద్దలకు వేరు వేరు గదులుంటాయి. అందరూ ఒకే చోట కలిసి నివసించే విధానాన్ని సమిష్టి కుటుంబమంటారు.

2. **ఉమ్మడి వంట:** ఒకే చోట వంట చేసుకొని ఉమ్మడి కుటుంబ సభ్యులందరూ భుజిస్తారు. అలాగే ఉమ్మడి వంటశాల ఉంటుంది. ఉమ్మడి వంట లేకపోతే కుటుంబం విడిపోయినట్లు భావిస్తారు.

3. **ఉమ్మడి ఆస్తి - ఆదాయం:** ఉమ్మడి కుటుంబంలోని సభ్యులకు ఆస్తిపాస్తులు ఉమ్మడిగా ఉంటాయి. అందువలన ఉమ్మడి కుటుంబాన్ని జాయింట్ స్టాక్ కంపెనీగా వర్ణిస్తారు. అదే విధంగా ఒక సహకార సంస్థగా పేర్కొంటారు. ఆస్తి, ఆదాయాలు కుటుంబం పెద్ద యాజమాన్యంలో సమిష్టిగా ఉంటాయి.

4. **ఉమ్మడి ఆరాధన:** సమిష్టి కుటుంబంలోని సభ్యులు వారి దైవాన్ని ఉమ్మడిగా ఆరాధిస్తారు. మహాశివరాత్రి, వినాయక చవితి, శ్రీరామనవమి మొదలగు పర్వదినాలలో కుటుంబ సభ్యులందరూ ప్రాముఖ్యతను బట్టి పూజాపునస్కారాలు చేస్తూ ఉంటారు.

5. **కుటుంబ పెద్దకు అధికారం:** కుటుంబానికి సంబంధించిన ఆర్థిక, రాజకీయ, సామాజిక నిర్ణయాలు కుటుంబ పెద్ద చేస్తాడు. కుటుంబంలో వ్యాపార, వ్యవసాయక విషయాలలో నిర్ణయాలు కుటుంబ పెద్ద అనుమతితో జరుగుతుంది.

## 8.4 సమిష్టి కుటుంబం - ప్రయోజనాలు:

1. **ఆర్థిక ఉపయోగాలు:** ఉమ్మడి జీవనం కారణంగా భూమిని గాని, వ్యాపారాన్ని గాని విభజించడం జరుగదు. ఈ కారణంగా ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. అంతే కాకుండా కుటుంబ సభ్యులు ఎవరికి వారు తమ శక్తి, సామర్థ్యాలతో పని చేసి ఆర్థికంగా ఉత్పత్తులు పెంచుతారు. గ్రామాలలో వడ్రంగులు, కుమ్మరిలు మొదలగు చేతి పనులలో స్త్రీలు, పిల్లలు ఎంతగానో సహాయపడతారు.

2. **సభ్యుల రక్షణ:** సమిష్టి కుటుంబం కుటుంబ సభ్యులను ఆదరిస్తుంది. శారీరక బలహీనతల వలన కుటుంబ సభ్యులు పనిచేయకపోయిన సమిష్టి కుటుంబం వారిని ఆదరిస్తుంది. అనాథలైన బంధువులకు, వృద్ధులకు సమిష్టి కుటుంబంలో రక్షణ, భద్రత ఉంటాయి. అందువలన నెహ్రూ గారు "డిస్కవరీ ఆఫ్ ఇండియా" (Discovery of India) అనే తన గ్రంథములో ఉమ్మడి కుటుంబాన్ని జీవిత భీమా సంస్థతో పోల్చెను.

3. **మూర్తిమత్వాభివృద్ధి:** సభ్యులకు ఆదర్శవంతమైన లక్షణాలు ఏర్పడడానికి సమిష్టి కుటుంబం తోడ్పడుతుంది. దాతృత్వం, ప్రేమ, కరుణ, దయ, సహనము, సహకారం, వినయం, ఆత్మనిగ్రహం మొదలగు గుణాలు పిల్లలకు అలవడుతాయి. అదే విధంగా మూర్తిమత్వాభివృద్ధి సరియైన రీతిలో జరుగుతుంది.

4. **వినోద సౌకర్యాలు:** ఉమ్మడి కుటుంబాలలో వృద్ధులకు పిల్లలతో మంచి కాలక్షేపం జరుగుతుంది. కొంత మంది పనులలో నిమగ్నమైనప్పటికి మిగిలిన వారు వినోద, వికాస కార్యక్రమాలను తిలకించవచ్చును.

5. **సామ్యవాద భావన:** సమిష్టి కుటుంబము అతను చేసే పనిని బట్టి కాక అవసరాన్ని బట్టి అనేక సౌకర్యాలు కల్పిస్తుంది. అలాగే అతడు సంపాదించిన ఆదాయం పై కాకుండా వ్యక్తికి అన్ని అవసరాలను తీరుస్తుంది. ప్రతి సభ్యుడు తనకు సాధ్యపడే పని చేస్తాడు. అందువలన ప్రముఖ కార్మిక నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి జార్జి ఫెర్నాండజ్ సమిష్టి కుటుంబాన్ని ఒక సామ్యవాద వ్యవస్థగా పేర్కొనెను.

## 8.5 సమిష్టి కుటుంబము - లోపాలు:

1. **వ్యక్తిత్వాభివృద్ధి కుంటుపడుతుంది:** సమిష్టి కుటుంబంలో పెద్ద అన్ని నిర్వహణ కార్యక్రమాలను చూస్తాడు. ఇతడు మిగిలిన కుటుంబ సభ్యులను నియంత్రిస్తూ ఉంటాడు. ఇందువలన సభ్యులకు స్వేచ్ఛ లేక, వ్యక్తిత్వాభివృద్ధికి ప్రతిష్టంభన కలుగుతుంది.

2. **సోమరితనం:** సమిష్టి కుటుంబములో కొందరు పని లేకుండా సోమరిగా తిరుగుతారు. మిగిలిన వారు కష్టపడి సంపాదిస్తే వారు తింటూ తిరుగుతారు. మరి కొందరు మనస్ఫూర్తిగా కష్టపడరు. కొద్ది మంది మాత్రమే శ్రమపడవలసి వస్తుంది.

3. **కుటుంబ తగాదాలు:** కుటుంబ సభ్యుల మధ్య లేని పోని అపార్థాలు పెరిగి కుటుంబ తగాదాలు ఏర్పడతాయి. తోడికోడళ్ళు మరియు అన్నదమ్ముల మధ్య కలహాలు ఏర్పడి కుటుంబ ఆర్థిక పరిస్థితి కుంటుపడుతుంది.

4. **పేదరికానికి లోను కావటం:** కుటుంబ తగాదాలు వలన, సోమరితనం వలన కుటుంబము పేదరికానికి లోనవుతుంది.

5. **స్త్రీల అంతస్తు తక్కువగా ఉంటుంది:** సమిష్టి కుటుంబంలోని స్త్రీలు తన పిల్లలకు, భర్తకు సేవ చేయడమే కాక ఇతర పిల్లలకు, కుటుంబ పెద్దలకు సేవలు చేయాలి. అందువలన స్త్రీలకు తక్కువ స్థానము ఉమ్మడి కుటుంబంలో ఉంటుంది.

## 8.6 సమిష్టి కుటుంబం విచ్ఛిన్నతకు కారణాలు:

1. **పారిశ్రామిక విప్లవము:** పారిశ్రామిక విప్లవము వలన గ్రామీణ ప్రాంతాల నుండి నగర ప్రాంతాలకు వలస పోయేవారు ఎక్కువగుట వలన రానురాను ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై వ్యష్టి కుటుంబాలు ఏర్పడినాయి.

2. **నగరీకరణము:** నగరాలు గ్రామీణ ప్రజలను ఆకర్షించడము వలన గ్రామీణ ప్రజలు ఉమ్మడి కుటుంబాలను విడిచిపెట్టి వ్యష్టి కుటుంబాలుగా నగరాలకు ఉపాధి అవకాశాల కొరకు వలస పోతున్నారు.

3. **వ్యవసాయేతర వృత్తుల పై మోజు:** ఉమ్మడి కుటుంబాలకు ఆలవాలమైన గ్రామాలు వ్యవసాయేతర వృత్తుల పై మోజు పెరిగి గ్రామాలను విడిచిపెట్టి నగరాలకు వస్తున్నారు. ఈ విధంగా వ్యష్టి కుటుంబాలు ఏర్పడుతున్నాయి.

4. **నూతన భావాలు:** వ్యక్తులలో వచ్చిన మార్పుల వలన సమాజంలో నూతన భావాలు ప్రజలలో ఏర్పడి వ్యష్టి కుటుంబాలు ఏర్పడుతున్నాయి.

5. **స్త్రీలకు ఉపాధి అవకాశాలు లభించటం:** వ్యవసాయ రంగంలో పురుషునితో పాటు పని చేసే స్త్రీలకు విద్యా, ఉద్యోగ అవకాశాలు లభించడం వలన భార్యాభర్తలు కలసి ప్రత్యేకంగా విడిపోవటం జరుగుతుంది.

6. **ఉమ్మడి కుటుంబములోని లోపాలు:** ఉమ్మడి కుటుంబములోని లోపాల వలన వ్యక్తులు కేంద్రక కుటుంబాలుగా నివసించడానికి ఉత్సాహము చూపుటవలన వ్యష్టి కుటుంబాలు ఏర్పడినాయి.

7. **నూతన శాసనాలు:** ప్రభుత్వము 1946లో రూపొందించిన "హిందూ వివాహిత స్త్రీలు వేరుగా నివసించడానికి, భరణము పొందడానికి హక్కులు కల్పించబడ్డాయి. 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం విడాకులకు అవకాశము కల్పించబడింది. 1956 హిందూ వారసత్వ చట్టం ప్రకారం తండ్రి ఆస్తిలో కుమారునికి, కుమార్తెకు సమాన హక్కులు లభించాయి". ఇటువంటి చట్టాల వలన ఉమ్మడి కుటుంబ మనుగడకు అవకాశాలు తగ్గినవి.

## 8.7 ఆధునిక భారతదేశంలో కుటుంబము:

నేడు భారతదేశములో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై వ్యష్టి కుటుంబాలు ఏర్పడినాయి. పారిశ్రామికీకరణ, భావప్రసార సాధనాలు అభివృద్ధి, శాస్త్రీయ - సాంకేతిక విజ్ఞానాభివృద్ధి మొదలగు కారణాల వలన భారతీయ కుటుంబములో అనేక పరివర్తనలు ఏర్పడినాయి. పారిశ్రామికీకరణ వలన కుటుంబ వ్యవస్థాపన జరిగింది. తద్వారా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు దెబ్బతిన్నాయి. దీని వలన వ్యక్తి యాంత్రిక జీవనానికి అలవాటుపడి, అసంతృప్తికి, ఉద్రేకాలకు గురి అవుతున్నాడు. కొందరు త్రాగుడు, పడుపు వృత్తి, నేరం మొదలగు సమస్యలకు గురి అవుతున్నారు. అదే విధంగా నేటి కుటుంబాలు అనేక సమస్యలకు చేరువుగా ఉన్నాయి. పాశ్చాత్య వ్యామోహాలు పెరిగిపోతున్నాయి. విడాకులు ఎక్కువగుచున్నవి. ప్రేమానురాగాలకు విలువ లేకుండా లైంగిక సంబంధాలకు, లైంగికానందానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధంగా కుటుంబ నిర్మితి ప్రకార్యాలలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

## 8.8 ముగింపు:

ఈనాడు దాదాపు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్షీణించిందని చెప్పవచ్చును. ఒకనాటి భారతావనిలో వ్యవసాయ, గ్రామీణ రంగములో ఉమ్మడి కుటుంబాలు ప్రేమానురాగాలకు నిలయాలుగా ఉండేవి. ఉత్పత్తి విధానాలు మారుతున్నప్పుడు దాని ప్రభావము సమాజములో ఇతర సంస్థల మీద ఉంటుంది. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉండి ప్రయాణ సౌకర్యాలు లేకుండా, పరిశ్రమలు అభివృద్ధి కానపుడు సమిష్టి కుటుంబ వ్యవస్థ చక్కగా పని చేసింది. కాని సమాజ స్థితిగతులు మారడము వలన సమిష్టి కుటుంబము క్షీణిస్తుంది. దాని స్థానములో వ్యష్టి కుటుంబాలు రూపొందుతున్నాయి. నగరాలకు పోయిన వారు పూర్తిగా గ్రామీణ సమిష్టి కుటుంబముతో పూర్తిగా సంబంధాలు వదులుకోవడం లేదు. కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాలలో ఉంటున్నప్పటికి శుభకార్యాల సందర్భాలలో అందరూ కలుస్తారు. మరికొన్ని గ్రామాలలో అవిభక్తంగా ఆస్తి ఉంటుంది. ఏమైనప్పటికి కుటుంబ విధానాలలో మార్పులు అనివార్యం.

## 8.9 పదకోశము:

1. **కేంద్రక కుటుంబం:** భార్య, భర్త, పిల్లలు కలిసి ఉన్న చిన్న కుటుంబాన్ని కేంద్రక కుటుంబము అంటారు. దీనినే వ్యష్టి కుటుంబము అని కూడా పిలుస్తారు.

2. **ఉమ్మడి కుటుంబం:** రెండు, మూడు తరాలకు చెందిన కుటుంబీకులు, దగ్గర బంధువులు, వారి పిల్లలు, అనాధలైన మేనత్తలు, మేనమామలు, వారి పిల్లలు కలిసి ఉమ్మడిగా నివసించడాన్ని ఉమ్మడి కుటుంబమంటారు. దీనినే సమిష్టి కుటుంబమని కూడా వ్యవహరిస్తారు.

| | | |
|---|---|---|
| **Industrialization** | : | పారిశ్రామికీకరణ |
| **Urbanization** | : | నగరీకరణ |
| **Migration** | : | వలస |
| **Westernization** | : | పాశ్చాత్యీకరణ |
| **Laziness** | : | సోమరితనము |

| | | |
|---|---|---|
| **Nuclear Family** | : | వ్యష్టి కుటుంబం |
| **Rural Area** | : | గ్రామీణ ప్రాంతము |
| **Mobility** | : | గతిశీలత |
| **Specialisation** | : | విశిష్టీకరణము |
| **Secularism** | : | లౌకికతత్వము |
| **Divorce** | : | విడాకులు |
| **Organisation** | : | వ్యవస్థాపన |
| **Structure** | : | నిర్మితి |
| **Grandsons** | : | మనుమలు |

## 8.10 సంగ్రహ ప్రశ్నలు:

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.**

1. సమిష్టి కుటుంబమును నిర్వచింపుము.
2. సమిష్టి కుటుంబము యొక్క లక్షణములను వివరించుము.
3. ఉమ్మడి కుటుంబ ప్రయోజనాలను, లోపాలను పరిశీలింపుము.
4. ఉమ్మడి కుటుంబము విచ్ఛిన్నమగుటకు గల కారణములను వివరింపుము.

**II.** ఆధునిక భారతదేశములో కుటుంబము పై వ్యాసము వ్రాయుము.

## 8.11 చదువదగిన గ్రంథములు:

1. **Hindu Social Organisation** - **P.N. Prabhu**
2. **Marriage and Family in India** - **K.M. Kapadia**
3. భారతీయ సమాజం - తెలుగు అకాడమీ
4. భారతీయ సామాజిక వ్యవస్థ - తెలుగు అకాడమీ

**రామారావు ధర్మాన**

పాఠం - 9

# వర్ణము - కులము

## (Varna - Caste)

**విషయసూచిక**


**9.0** లక్ష్యము - ఉపోద్ఘాతము
**9.1** వర్ణం - పుట్టుక
**9.2** వర్ణం - సామాజిక అంతస్తు
**9.3** వర్ణం - జాతి - కులం
**9.4** కులం - లక్షణాలు
**9.5** వారసత్వము
**5.6** అంతర్వివాహము
**9.7** కులవృత్తి
**9.8** కుల పంచాయితీలు
**9.9** హెచ్చు తగ్గుల అంతస్తు
**9.10** ఆహార, పానీయాల నిబంధనలు
**9.11** పవిత్రం, అపవిత్రం
**9.12** కులం - ప్రకార్యాలు లేదా విధులు
**9.13** వృత్తిని నిర్ణయిస్తుంది
**9.14** సామాజిక భద్రత - నియంత్రణ
**9.15** శ్రమ విభజన
**9.16** మత పరిరక్షణ
**9.17** సంస్కృతి పరిరక్షణ
**9.18** సమకాలీన భారతదేశంలో కుల వ్యవస్థ
**9.19** కుల వ్యవస్థలో మార్పులు
**9.20** వర్ణం - కులం - భేదాలు
**9.21** ముగింపు
**9.22** పారిభాషిక పదములు
**9.23** సంగ్రహ ప్రశ్నలు
**9.24** చదువదగిన గ్రంథములు


## 9.0 లక్ష్యము - ఉపోద్ఘాతము:

వర్ణం అంటే రంగు అని అర్థము. శరీర రంగును బట్టి వర్ణాలు ఏర్పడినవని గ్రహించవచ్చును. తెలుపు వర్ణం గల వారిని బ్రాహ్మణులని, ఎరుపు వర్ణం గల వారిని క్షత్రియులని, పసుపు వర్ణం గల వారిని వైశ్యులని, నలుపు వర్ణం గల వారిని శూద్రులని

వర్గీకరించిరి. మొట్టమొదటి హిందూ సమాజములో ఆర్యులు, వైశ్యులకు మధ్య శరీర ఛాయలో గల వ్యత్యాసమును బట్టి వర్ణములు ఏర్పడినాయని పి.యస్. ప్రభు వివరించెను. మొదటి మూడు వర్ణములను ద్విజులు అంటారు. వీరికి ఉపనయనం ఉంటుంది. శూద్రులకు అటువంటి అవకాశాలు లేవు. బ్రాహ్మణులకు గాయిత్రీ మంత్రం, విద్యా సంబంధమైన విషయాలు, క్షత్రియులకు పరిపాలన - రక్షణ, వైశ్యులకు వ్యాపారం, వ్యవసాయం మొదలగు విషయాలను యివ్వబడినవి. శూద్రులు పై మూడు వర్ణాల వారికి సేవ చేయడం జరుగుతుండేది.

## 9.1 వర్ణం - పుట్టుక:

హిందూ సమాజంలో మొదటిగా ఆర్యులు, అనార్యులకు మధ్య గల శరీర రంగు ఆధారంగా రెండు వర్ణాలు ఏర్పడినట్లు ఆచార్య పి.యస్. ప్రభు అభిప్రాయం. కొంత కాలం అయిన తరువాత శతపథ బ్రాహ్మణులలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలు గురించి చర్చించడము జరిగింది.

ఋగ్వేదంలో పురుష సూక్తంలో బ్రహ్మ నోటి నుండి బ్రాహ్మణులు, బాహువుల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శూద్రులు పుట్టినట్లు వర్ణించడం జరిగింది. దీని ఆధారంగా వారి వృత్తులు బ్రాహ్మణులు పూజారులుగా, క్షత్రియులు పరిపాలకులుగా, వైశ్యులు వ్యాపారస్తులుగా, శూద్రులు పై వర్ణాల వారికి సేవకులుగా కొనసాగినారు.

భగవద్గీత ప్రకారము వర్ణము గుణ, కర్మలను బట్టి ఏర్పడినట్లు వివరించబడింది.

సత్వ గుణము కలవారు బ్రాహ్మణులని; సత్వ, రజో గుణం కలవారు క్షత్రియులని; రజో, తామస గుణం కలవారు వైశ్యులని; తామస గుణం కలవారు శూద్రులని భావించడం జరిగింది.

అధర్వణ వేదం వర్ణం వ్యక్తి గుణాలను బట్టి గాని, పుట్టుకను బట్టి కాదని వివరించింది. ఒక బ్రాహ్మణ ఋషి నేను కవిని, నా తండ్రి వైశ్యుడు, నా తల్లి కూలి చేసుకుంటూ ఉండేదని, మేమందరం పశువులను కాచుకుంటూ ఉంటామని వివరించెను. అలాగే భృగు మహర్షి సంతతి వారు రథాలు తయారు చేసే వారని ఋగ్వేదం నుంచి తెలుస్తుంది. దీనిని బట్టి గుణాలతో పాటు వ్యక్తి నిర్వహించే సంస్కారాల లేదా కర్మలు ప్రధానమైనవిగా భావించారు. ఉదాహరణకు విశ్వామిత్రుడు క్షత్రియుడుగా జన్మించి, తపోనిష్ఠల వల్ల బ్రాహ్మణునిగా (మహర్షి) అయ్యాడు.

## 9.2 వర్ణం - సామాజిక అంతస్తు:

వర్ణ సిద్ధాంతం ప్రకారము ఉన్నత అంతుస్తులో ఉన్న బ్రాహ్మణులకు మొదటి స్థానము, క్షత్రియులకు రెండవ స్థానము, వైశ్యులకు మూడవ స్థానము, శూద్రులకు నాల్గవ స్థానము ఇవ్వబడింది. ఈ విధంగా వారు చేసే పనులను బట్టి వారి అంతస్తులను నిర్ణయించారు. దీని వలన వివాహ, ఆహార సంబంధమైన విషయాలలో వర్ణాల మధ్య ఆంక్షలుండేవి.

బ్రాహ్మణ యువకుడు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర యువతులను వివాహమాడవచ్చు. శూద్ర యువకుడు శూద్ర యువతిని మాత్రమే వివాహమాడాలి. అంటే పురుషుడు తనకంటే తక్కువ వర్ణంలోని స్త్రీని మాత్రమే వివాహమాడాలి. స్త్రీ మాత్రం తనకంటే ఎక్కువ అంతస్తులో ఉన్న పురుషున్ని వివాహమాడాలి. అలాగే బ్రాహ్మణులు వండిన వంటను అన్ని వర్ణాల వారు తినవచ్చును. శూద్రులు వండిన వంటను శూద్రులు మాత్రమే తినాలి. బ్రాహ్మణులు, వైశ్యులు శాఖాహారాన్ని, క్షత్రియులు, శూద్రులు మాంసాహారాన్ని, శాఖాహారాన్ని భుజించవచ్చును.

## 9.3 వర్ణం - జాతి - కులం (Varna - Race - Caste):

భారతదేశంలోని వర్ణానికి, కులానికి గల సంబంధంను విమర్శనాత్మకంగా పరిశీలించడం చాలా అవసరం. వర్ణాన్ని, కులాన్ని

పర్యాయపదాలుగా వాడడం జరుగుతుంది. వర్ణ వ్యవస్థ యొక్క నిర్మితి, ఆచరణ, వివరణ అంతా సమాజంలో సామరస్యము సాధించటానికి అనే విషయం విదితమే. కాలక్రమేణా వర్ణాలలో మార్పులు సంభవించినాయి. అంతర్వర్ణ వివాహాలు అంగీకరించడం జరిగిన తరువాత అనులోమ, ప్రతిలోమ వివాహాలు జరుపబడి వారి సంతానంలో కొంత భేదము కన్పించింది. దీని వలన వర్ణ సంకరణ జరిగి అనేక జాతులు ఏర్పడినాయి. వర్ణ వ్యవస్థ పరివర్తన చెంది, విస్తృతమవడం వలన జాతులు కలిగినవి. క్రమేపి ఇవి కులాలుగా ఏర్పడినాయి.

ఆధునాతన భారత దేశంలో కుల వ్యవస్థ ఒక ప్రత్యేకమైన సామాజిక స్తరీకరణ పద్ధతి. కులం భారతీయుల యొక్క ఆర్థిక, రాజకీయ, సామాజిక జీవితంలో కీలక పాత్రను నిర్వహిస్తున్నది. కులం అనే పదము "కాస్ట్" అనే స్పానిష్ పదము నుండి ఉద్భవించింది. "కాస్ట్" అంటే వారసత్వము, వంశపారంపర్య లక్షణాలు కలిగేది అని అర్థం.

**నిర్వచనం:** ఒకే మూల పురుషుణ్ణి కలిగి ఉండి ఒకే వారసత్వ వృత్తిని పాటిస్తూ అంతర్వివాహాన్ని మాత్రమే జరుపుకుంటూ ఒకే పేరుతో చలామణి అయ్యే కొన్ని కుటుంబాలు లేదా బంధు సమూహాల సాధర్మ సమూహాన్ని కులమని రిస్లే (Risely) నిర్వచించెను.

## 5.4 కులం - లక్షణాలు (Characteristics Caste):

కులం లక్షణాలను హట్టన్ (Hutton) శ్రీనివాస్ (Srinivas) మొదలగు శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి వివరించారు. ఎ.యల్. క్రోబర్ (A.L. Krober) అనే మానవ శాస్త్రజ్ఞుడు అంతర్వివాహము చేసుకొన్న వారు ఒకే ప్రత్యేక వర్గానికి చెంది, ఒకే రకమైన గౌరవ ప్రతిష్టలను కలిగి ఉంటారు అని వివరించెను.

## 5.5 వారసత్వము (Heredity):

పుట్టుకను బట్టి, వారసత్వాన్ని బట్టి కులం నిర్ణయం అవుతుంది. ఒక వ్యక్తి జీవితాంతము పుట్టిన కులంలోనే కొనసాగుతారు. కులం అనేది తల్లిదండ్రుల నుండి వారసత్వము ద్వారా సంక్రమిస్తుంది. ప్రతి కులం తన ఆధిక్యతను, ఔన్నత్యాన్ని ప్రకటితం చేస్తుంది. ఆహార, నియమ, నిబంధనలను వారసత్వము ద్వారా పాటిస్తుంది. అదే విధంగా వారసత్వాన్ని బట్టి అంతస్తు కూడా నిర్ణయింపబడుతుంది.

## 5.6 అంతర్వివాహం (Endogamy):

సాధారణంగా ఒక కులం వారు వివాహ విషయంలో తమ కులం వారితో వివాహ బంధుత్వాన్ని జరుపుకుంటారు. అంతర్వివాహం అనేది కుల వ్యవస్థ యొక్క విశిష్ట లక్షణమని "వెస్టర్ మార్క్" వివరించెను. ఈ కట్టుబాట్లు వలన కులం ప్రత్యేక ప్రతిపత్తి కలిగి ఉంటుంది.

## 5.7 కులవృత్తి (Occupation of Caste):

కుల వ్యవస్థ వ్యక్తులకు వివిధ అంతస్తులను ఇవ్వడంతో పాటు వివిధ రకాలైన వృత్తులను ఆపాదిస్తుంది. సాంప్రదాయకంగా వస్తున్న కుల వృత్తిని ఆ కులం వారందరూ అంగీకరించి చేపడతారు. వృత్తి భేదము వలన కులాలను గుర్తించవచ్చును. కులాలు ప్రత్యేక వృత్తులను అనుసరించి ఉంటాయి.

ఉదాహరణకు బ్రాహ్మణులు ఉపాధ్యాయులుగా, క్షత్రియులు పరిపాలన దక్షులుగా, వైశ్యులు వ్యాపారస్తులుగా కుల వృత్తిని కలిగి ఉంటారు.

## 5.8 కుల పంచాయితీలు (Caste Panchayats):

కులాలను బట్టి కొన్ని సంఘాలు ఏర్పడి వారి విధులను నిర్ణయించటం జరిగింది. నియమాలు, ప్రమాణాలు, వారి నడవడి

విధానాలు కుల పంచాయితీ ద్వారా ఏర్పాటు చేసుకుంటారు. కొన్ని నిషేధాలను కూడా నిర్ణయించుకుంటారు. కుల పంచాయితీ సభ్యులు ఆ కులం యొక్క యోగ క్షేమం, శ్రేయస్సు కోసం పాటుపడుతూ ఉంటారు. వారి నిర్ణయాన్ని కులం వారందరూ శిరసావహిస్తారు. వ్యక్తుల మధ్య భేదాభిప్రాయాలను సామరస్యంగా పరిష్కరిస్తారు.

## 5.9 హెచ్చు తగ్గుల అంతస్తు:

కులాలలో హెచ్చు తగ్గుల అంతస్తులుంటాయి. ఒక్కొక్క ప్రదేశములో సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను బట్టి ఒక్కొక్క కులం ఉన్నత అంతస్తును కలిగి ఉంటుంది. మన ఆంధ్రరాష్ట్రములో కోస్తా ఆంధ్రాలో, రాయలసీమ, తెలంగాణాలో ఒక్కొక్క కులము ఒక్కొక్క ఉన్నత అంతస్తును కలిగి ఉంటుంది. ఈనాడు వెనుకబడిన కులాల వారు కూడా ఉన్నత అంతస్తులను కలిగి ఉన్నారు.

## 5.10 ఆహార, పానీయాల నిబంధనలు:

వ్యక్తి తీసుకునే ఆహారాన్ని బట్టి అతని లక్షణాలు, ప్రవర్తన, నడవడిక ఉంటుంది. మాంసాహారం కంటే శాఖాహారం మంచిదని భావించడం జరిగింది. మత్తు పానీయాలు ఉన్నత కులాల వారు సేవించే వారు కాదు. తక్కువ కులం వారు వండిన పదార్థాలను తీసుకొని భుజించేవారు కాదు. అలాగే కుల పంచాయితీలు కొన్ని నిబంధనలను నియమాలను అనుసరించేవారు.

## 5.11 పవిత్రం - అపవిత్రం:

వివిధ కులాల వారు వివిధ రీతులలో ప్రవర్తిస్తూ ఉంటారు. ఉన్నత కులాల వారు నిమ్న కులాల వారి దగ్గరకు వెళ్ళడం కాని, వారిని అంటుకోవడం కాని చేసే వారు కాదు. దాని వలన పవిత్రతకు భంగము కలుగుతుందని అనుకుంటారు. దక్షిణ భారతదేశంలో ఆచారం పేరుతో సహపంక్తి భోజనాలు నిషేదించారు. తక్కువ కులం వారుతో కలిసి జీవించడం, భుజించడం వలన అపవిత్రత వస్తుందని నమ్ముతారు.

## 5.12 కులం - ప్రకార్యాలు లేదా విధులు (Functions of Caste):

భారతీయ సమాజంలోని కుల వ్యవస్థ కొన్ని ప్రకార్యాలను కలిగి ఉంటుంది. కులం లక్షణాలు ఆధారంగా కొన్ని విధులను నిర్వర్తిస్తుంది.

## 5.13 వృత్తిని నిర్ణయిస్తుంది:

కుల వ్యవస్థ ప్రకార్యాలలో ఏ కులంలో పుట్టిన వ్యక్తి ఆ కుల వృత్తిని చేపట్టాలి. దీని వలన ఆ వృత్తిలో నైపుణ్యత సంపాదించడానికి అవకాశమున్నది. ఆ విధంగా కులం వ్యక్తికి వృత్తిని అందిస్తుంది. దీని వలన శ్రమ విభజన (Division of Labour) జరుగుతుంది.

## 5.14 సామాజిక భద్రత - నియంత్రణ:

కుల వ్యవస్థ వలన ఆ కులానికి చెందిన వ్యక్తులు సంఘటితంగా ఉంటారు. ఎవరికైనా అవసరం వచ్చినపుడు ఆ కులం ఆదుకుంటుంది. ఈ విధంగా వారికి కులంనుంచి భద్రత లభిస్తుంది. ప్రతి కులానికి కొన్ని ఆచారాలు, ప్రవర్తనా రీతులు, నమ్మకాలు ఉంటాయి. వాటిని ఆ కులం వారందరు పాటించాలి. కులం ఆ విధంగా వ్యక్తులను నియంత్రిస్తుంది. కుల వ్యవస్థ సభ్యులకు రక్షణను, భద్రతను కల్పిస్తుంది. ఏ వ్యక్తికైన అన్యాయం జరిగితే నిస్సహాయుడిగా ఉన్న అతనిని కులం ఆదరిస్తుంది.

## 5.15 శ్రమ విభజన (Division of Labour):

కుల వ్యవస్థ యొక్క ముఖ్యమైన విధి సమాజంలో శ్రమ విభజన ప్రవేశ పెట్టటం, వివిధ కులాలకు వివిధ రకాలైన వృత్తులను విధించుట వలన కుల వ్యవస్థ శ్రమ విభజన యంత్రాంగంగా పని చేస్తుంది. కుల విధుల నిర్వహణలో ఒక కులం వారు వేరొక కులం వారితో సన్నిహిత సామరస్య సంబంధాలతో సహకరించుకుంటారు.

## 5.16 మత పరిరక్షణ:

కుల వ్యవస్థ హిందూ మతంలో ఒక భాగం. మత విధులను నిర్వహించుటలోను, మతాచారాలను కాపాడుటలోను కుల వ్యవస్థ ప్రధాన పాత్ర వహిస్తుంది. మత ఆదర్శాలను కాపాడటంతో పాటు హిందూ మత పవిత్రతను కుల వ్యవస్థ పరిరక్షిస్తుంది.

## 5.17 సంస్కృతి పరిరక్షణ:

కులం భారతీయ సంస్కృతిలోని అలవాట్లు, ఆచారాలు, కట్టుబాట్లు, ప్రతిబింబిస్తుంది. అదే విధంగా ఒక తరం నుండి మరొక తరానికి సంస్కృతిని అందిస్తుంది. సామాజిక వారసత్వము ద్వారా సంస్కృతీకరణము చెంది ఉన్నత విలువలతో పరిరక్షించబడుతుంది.

## 5.18 సమకాలీన భారతదేశంలో కుల వ్యవస్థ (Caste System in Contemporary India):

కుల వ్యవస్థలో కలిగిన అనర్థాలలో అంటరానితనం ఒకటి. దీనికి వ్యతిరేకంగా గాంధీ, అంబేద్కర్ మొదలగు సంఘ సంస్కర్తలు కృషి చేసిరి. కులంలో సాంస్కృతిక పునరుజ్జీవన కాలం నుండి అనేక మార్పులు సంభవించినాయి. వృత్తులలో మార్పు, పారిశ్రామికీకరణ, నగరీకరణ, రవాణా సదుపాయాలు మొదలగు వాటి వలన కుల భేదము తగ్గిపోయినది.

1. కులాంతర వివాహాలు న్యాయ సమ్మత, చట్టబద్ధం కాబడ్డాయి.
2. ఆధునిక విద్యా విధానం వలన కుల వృత్తులు మార్పు చెందినాయి.
3. పారిశ్రామికీకరణం వలన గ్రామీణ కుల వృత్తులు విడిచి నగరాలకు వలస పోయారు.
4. ఎన్నికలలో ఈనాడు కుల ప్రాతిపదిక పై అభ్యర్థులను నిలబెడుతున్నారు.
5. వెనుకబడిన కులాల వారికి రాజ్యాంగములో కొన్ని సదుపాయాలు కల్పించారు.

ఈ విధంగా కుల వ్యవస్థ అంతరించే అవకాశమున్నదని ఆచార్య యమ్. యన్ .శ్రీనివాస్ (Prof. M.N. Srinivas), జి.యస్. ఘుర్యే (G.S. Ghurve), శ్రీమతి ఐరావతి కార్వే (Smt. Iravathi Carvey), పి.యన్. ప్రభు (P.N. Prabhu) మొదలైన వారు వివరించారు. పంచవర్ష ప్రణాళికలు, వయోజన ఓటు హక్కు, ఉచిత విద్య, సాంస్కృతిక, ఆర్థిక సమానత్వము సాధించుట మొదలగు సంక్షేమ కార్యక్రమముల వలన కుల వ్యవస్థ నిర్మూలించబడుతుందని వివరించారు. ఏ.ఆర్. దేశాయ్ భారతీయ కుల వ్యవస్థను "హిందూ మత ఉక్కు కవచంగా" వర్ణించెను.

## 5.19 కుల వ్యవస్థలో మార్పులు (Changes in Caste System):

అధునాతన కాలములో కుల వ్యవస్థలో అనేక మార్పులు సంభవించినాయి. వెనుకబడిన తరగతుల జీవన విధానములో కూడా అనేక మార్పులు సంభవించినాయి. సంస్కృతీకరణం, పాశ్చాత్యీకరణం ద్వారా అనేక రంగాలలో వ్యక్తులకు ప్రవేశము లభించింది. కుల వృత్తులలో మార్పులు సంభవించినాయి. శ్రమ విభజన, విశిష్టీకరణ మొదలగు వాటికి ప్రాధాన్యత లభించింది. భూస్వామ్య వ్యవస్థలో కూడా మార్పులు జరిగినాయి. ఉన్నత కులాలకు ఆలవాలమైన భూమి మీద హక్కులు అందరికీ లభించినాయి. నేడు రాజకీయాలలో కూడా వెనుకబడిన కులాలకు ప్రవేశము కల్పించారు. కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. ఈనాడు బ్రిటీష్ వారు విభజించి పాలించు విధానం వలన కులాల మధ్య సంఘర్షణలు బయలుదేరినాయి.

## 5.20 వర్ణం - కులం - భేదాలు:

వర్ణానికి కులానికి మధ్య కొన్ని వ్యత్యాసాలున్నాయి.

| వర్ణం | కులం |
|---|---|
| 1. వర్ణాలు పరిమితం. అవి నాలుగు: బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు. | 1. కులాలు చాలా సంఖ్యలో ఏర్పడ్డాయి. కులాలు ఉప కులాలుగా ఏర్పడి కొన్ని వేల కులాలు కలిగాయి. |
| 2. ప్రథమంగా వర్ణ విభజనలో ఎక్కువ, తక్కువ భావాలు లేవు. క్రమేణా ఒక వరుస క్రమం ఏర్పడినట్లు కనబడుతుంది. | 2. కులాలు దేశ, కాల పరిస్థితుల వల్ల కలిగాయి. అంతస్తు భేదం ఉంటుంది. ఆర్థిక, రాజకీయ ప్రాబల్యం గలవారు ప్రత్యేక హోదా పొందారు. |
| 3. వర్ణ విభజన శరీర ఛాయను బట్టి ఏర్పడింది. గుణ, కర్మ బట్టి మారుతూ ఉండేది. ఒక వర్ణం నుంచి వేరొక వర్ణానికి మారడానికి అవకాశం ఉండేది. | 3. కులం పుట్టుకతో ఆపాదించబడటం వల్ల జన్మించిన కులం నుంచి మారడానికి అవకాశం లేదు. కులంలో ధృడవైఖరి ఉంది. |
| 4. వర్ణం - కులం పర్యాయ పదాలుగా వాడుతున్నారు. అవి రెండూ ఒకటి కాదు. | 4. కులం అనే భావానికి చాలా ప్రత్యేకత ఉంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితుల పై కుల ప్రభావం అధికంగా ఏర్పడింది. |

## 5.21 ముగింపు:

ప్రాచీన కాలంలో వర్ణ వ్యవస్థ భారతదేశములో కొనసాగుతూ ఉండేది. తరువాత కొంత కాలానికి అనులోమ, ప్రతిలోమ వివాహాలు జరిగి, వర్ణ సంకరణ ఏర్పడి అనేక వేల కులాలు ఉద్భవించాయి. సామాజిక స్తరీకరణతో శ్రమ విభజన ఏర్పాటు చేసి కులం ఒక ప్రత్యేకతను, ప్రాముఖ్యతను కలిగి ఉన్నది. ఈనాడు ప్రజల జీవన విధానంలోను ఆహార నియమ నిబంధనలలో ప్రత్యేకతను కలిగి ఉన్నది. ప్రస్తుతం భారతదేశంలో కులం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రముఖ భూమికను నిర్వహిస్తుంది.

## 5.22 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Sub-Castes** | : | ఉపకులాలు |
| **Stratification** | : | స్తరీకరణ |
| **Hierarchy** | : | క్రమశ్రేణి |
| **Cultural Renaissance** | : | సాంస్కృతిక పునరుజ్జీవనము |
| **Urbanization** | : | నగరీకరణం |
| **Sanscritization** | : | సంస్కృతీకరణం |
| **Status** | : | అంతస్తు |
| **Ascribed Status** | : | ఆరోపించిన అంతస్తు |

## 5.23 సంగ్రహ ప్రశ్నలు:

1. వర్ణము యొక్క ముఖ్యమైన లక్షణాలను చర్చింపుము.
2. కులమును నిర్వచించి, కుల వ్యవస్థ లక్షణాలను, ప్రకార్యాలను వివరింపుము.

3. అధునాతన భారతదేశములో కుల వ్యవస్థలో మార్పులను పరిశీలింపుము.
4. భారతదేశంలో కుల వ్యవస్థ "హిందూ మత ఉక్కు కవచము" చర్చింపుము.
5. కులానికి, వర్ణానికి గల వ్యత్యాసాలను వివరింపుము.

## 5.24 చదువదగిన గ్రంథములు:

1. **Hindu Social Organisation** - **P.N. Prabhu**
2. **Caste in India** - **J.H. Hutton**
3. **Caste in Modern India** - **Srinivas M.N.**
4. భారతీయ సామాజిక వ్యవస్థ - తెలుగు అకాడమీ
5. భారతీయ సమాజము - తెలుగు అకాడమీ

**రామారావు ధర్మాన**

# కులము - ప్రాబల్యకులము - రాజ్యతంత్రము

**(Caste - Dominant Caste - Polity)**

**ఉద్దేశాలు (objectives)**

ఈ పాఠ్యాంశ శిక్షాలు ఏమంటే ప్రాబల్యకాలం అనే భావనను వివరించి, దానికి రాజ్యతంత్రానికి, కులానికి, రాజ్యతంత్రానికి గల సంబంధాలను తెలియచేయడం.

**పరిచయము (Introduction)**

భారతదేశ సామాజిక నిర్మితిలో, ముఖ్యంగా గ్రామీణ భారత దేశంలో కులము అంటే ఒక విధమైన స్తరీకరణ వ్యవస్థ. అన్నిస్థాయిలలోనూ మూలంగా ఉంటుంది. సామాజిక నిర్మితి అంటే ఒక సమూహంలోను, సమూహాల మధ్య సామాజిక సంబంధాల నిరంతర నమునాలు (persistent patterns). ఈ నిరంతర నమూనాలు సమాజపు కట్టుబాట్ల వ్యవస్థకు లోబడి ఉంటాయి.

కుల నిర్మితి అంటే ఒక నమూనా సామాజిక ప్రవర్తన. వీటికి సమూహంలోని వ్యక్తులు, కట్టుబాట్లు, విలువలు, అనుజ్ఞలు ఎట్ల నడచుకోవలెనో దారి చూపిస్తాయి. సమూహాలు, వ్యక్తులు అంతరంగాను, సరస్పరంగాను ప్రత్యేకమైన అంతస్తులు కలిగి ఉంటారు.

కులము అనే గ్రామీణ నిజాన్ని (Rural reality) మనం వివిధ నమూనాల కుల వరస క్రమం, ఆచారాలు, ప్రవర్తనలోను, వివాహ నియమాలలోను, కులప్రాబల్యంలోను భారతదేశ వివిధ ప్రాంతాలలోను గమనించవచ్చు.

కుల వ్యవస్థ కేంద్రము - నాయకత్వము, కుల పంచాయితి. ఈ అధికార నిర్మితులు కొన్నికులాలలో నియతగా (formalised), కొన్నికులాలతో అనియతగాను (informal) ఉంటాయి.

ప్రాంతీయ కుల నిర్మితులు, తద్వారా ఏర్పడే అధికార నిర్మితలు వైవిధ్యతను తెలుపుతాయి. అందువల్ల ప్రాంతీయ ప్రాబల్యానికి ఏది ముఖ్యమో తెలుసుకోవాలి. ఆధునిక భారతదేశంలో ఇవి ప్రయోజనం గల సమూహాలుగాను, సమితులుగాను (interest groups and associations) ఏర్పడి ప్రాతినిధ్య పార్లమెంటరీ రాజకీయంలో

(Representative parliamentary politics) ప్రాచుర్యాన్ని సంతరించుకొన్నాయి.

## ప్రాబల్య కులం అనే భావన (The concept of dominant caste)

ప్రాబల్యకులం అనే భావనను మొదటగా ఆచార్య యమ్. ఎన్. శ్రీనివాస్ తన రచన 'ఒక మైసూర్ గ్రామం - రామ్‌పూర్' లోని సామాజిక వ్యవస్థ విశ్లేషణలో ప్రవేశ పెట్టినాడు. ఈ భావనను 'రామ్‌పూర్‌లో ప్రాబల్య కులము' (The Dominant Caste in Ramapura) అనే పేపర్ లో విపులీకరించినాడు. గ్రామీణ భారతదేశ సామాజిక, రాజకీయ జీవనం అవగాహనకు ప్రాబల్యకులం అనే భావన చాలా ప్రముఖమైనదని తెలిపినాడు. ఈ ప్రాబల్య కులం ప్రభావం అన్నింటిలోను కానవస్తుంది. ఈ భావన అనువంశికత (descent) ను, బంధుత్వాన్ని, జీవన విధానాన్ని ప్రభావితం చేస్తుంది. శ్రీనివాస్ ఈ ప్రాబల్య కులం గ్రామీణ ప్రజల జీవన విధానానికి, అక్కడక్కడ బ్రాహ్మణులకు కూడ ఒక నమూనాగా ఉంటుందని భావించినాడు.

శ్రీనివాస్ తెలిపినట్లుగా 'ఒక కులాన్ని సంఖ్యాపరంగా ఇతర కులాల మీద అధికంగా ఉండి, ఆర్థికంగాను, రాజకీయ అధికారపరం గాను ప్రాబల్యత కల్గివుంటే అప్పుడు ప్రాబల్యకులం"గా గుర్తింపవచ్చు. అటువంటి కులం స్థానిక శ్రేణిబద్ధతలో (Local hierarchy) మరింత దిగువ స్థాయిలో లేకుంటే ప్రాబల్యకులంగా రూపు దిద్దుకొంటుంది.

పై అధ్యయనాల తరువాత ఆధునిక విద్య, ఆధునిక వృత్తి కూడ ప్రాబల్యానికి దోహదం చేస్తాయని శ్రీనివాస్ తెలిపాడు. భౌతిక బలము (Physical force), బహిష్కరణ (Boycott) అనే రెండు అనుజ్ఞలు ప్రాబల్యాన్ని నిలదొక్కుకోవడానికి ఉపయోగిస్తాయి. ఒక కులం ఎక్కువ మంది ధారుడ్యం గల మనుష్యులను వారి ఆధిక్యాన్ని, కీర్తిని చాటుకోవడానికి ఉపయోగించటం కూడ ప్రాబల్య లక్షణము.

## ప్రాబల్య సూచికలు (Attributes of Dominance)

పైన వివరించిన దాన్ని బట్టి 7 రకాల ప్రాబల్యాలను గుర్తించవచ్చు

1. సంఖ్యా బల ఆధిక్యత (Numerical Superiority)
2. ఆర్థిక అంతస్తు (Economic Status)
3. రాజకీయ అధికారము (Political Power)
4. మత అంతస్తు (Religious status)
5. సాంప్రదాయ బద్ధతకాని విద్య (ఆధునిక విద్య) (Non-traditional Education, Modern Education)
6. ఆధునిక వృత్తి (Modern Occupation)

7. భౌతిక బలం (Physical Force)

శ్రీనివాస్ ప్రతిపాదించిన ఈ సూచికలను 3 వర్గాలుగా వివరించవచ్చు. (1) ఆరోపిత (Ascriptive), (2) సాధించిన (Achievement oriented), (3) జనాభా సంబంధితమైనవి (Demographic). మత అంతస్తు, భూయజమాన్యం ద్వారా లభిస్తున్న ఆర్థిక అంతస్తు ఆరోపిత వర్గంలో చేర్చవచ్చు. ఆధునిక విద్య, ఆధునిక వృత్తి సాధించిన వర్గానికి, సంఖ్యాబలం, ఆధిక్యత, కీర్తి, భౌతిక బలం మొదలైనవి జనాభా సంబంధిత వర్గానికి చెందినట్లుగా భావించవచ్చు. ఈ లక్షణాలు ఒక కులంలో ఉంటే దాన్ని ప్రాబల్యకులంగా గుర్తించవచ్చు. ఎక్కడ ప్రాబల్యం ఉందో, అక్కడ సమాజానికి, సమూహానికి మధ్య సంబంధాలు కూడ పరిగణలోనికి తీసుకోవాలి.

**ప్రాబల్య సందర్భం (The context of Dominance)**

ఒక గ్రామంలో నిర్ణయాలు తీసుకొనే (decision - making) సమయంలో కులం యొక్క ప్రాబల్యం బహిర్గత మవుతుంది. తగాదాలు పరిష్కారం చేసే సందర్భంలో ఒక గ్రామంలో ప్రాబల్య కులం పాత్ర, దానిపై ఇతర కులాల ఆధారం కనబడుతుంది అని శ్రీనివాస్ తెలిపాడు.

సమస్యలను పరిష్కరించి, తీర్పును అమలు చేయడంలో ప్రాబల్య కులం ఎట్లా సఫలీకృతమవుతోందో తెలుసుకోవడం ముఖ్యం. ప్రాబల్య కులం యొక్క ప్రాబల్యం లౌకిక వ్యవహారాలలో ఎక్కువ కానవస్తుంది. ఈ లౌకిక అంశాలు వివిధ కోణాలలో అంటే ఆర్థిక, వృత్తిపర, రాజకీయ, విద్య, యితర విషయాలలో చూడవచ్చు. శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రాబల్యం గ్రామంలోని నియత, అనియత రంగాలలో, రాజకీయ అధికారము ఉపయోగించడంలో కానవస్తుందని తెలిపాడు. దాని పరిపాలనలోను, తగవుల పరిష్కారంలోను ఇంకా ఇతర పరిస్థితిలోనైన చూడవచ్చు.

సాంప్రదాయ గ్రామీణ వాతావరణములో ఎక్కడైతే గ్రామస్థులు సమస్యల పరిష్కారానికి సాంప్రదాయ బద్ధమైన పరిష్కార మార్గాలను ఎంచుకొంటారో అక్కడ ప్రాబల్య కులం ఉనికి స్పష్టమవుతుంది. గ్రామం రాజకీయంగా స్వయంప్రతిపత్తి కలిగి వున్నప్పుడు ప్రాబల్యకులం పని సులభమవుతుంది. ఒక మాటలో చెప్పాలంటే, ప్రాబల్యకులం సన్నిహిత సమాజ వ్యవస్థలో (Closed social system) ఉపకరిస్తుంది.

ముఠాలు, వలసలు, ఇతర కులాలకు భూవిక్రయం మొదలైనవి ప్రాబల్యతను బలహీన పరుస్తాయి. చాలా సందర్భాలలో రాష్ట్రస్థాయి వ్యవస్థలు, గ్రామానికి చేరువకావడానికి తగిన రవాణాసౌకర్యాలు లేకపోవడంతో ప్రబల కులాల అధికారం గ్రామాలలో కొనసాగుతోంది.

ప్రాబల్యం అనేది గ్రామీణ భారతంలో ఒక స్థానికతమీదే ఆధారపడదు. ఒక కుల సమూహానికి ఒక గ్రామంలో సంఖ్యాబలం లేకపోయినా, ఆ ప్రాంతంలో ప్రాబల్యంగా ఉండి, వారితో సామాజికి సంబంధాలు గూడా (Net work) కలిగి ఉంటే కూడా ప్రాబల్యత సంతరించు కొంటుంది. ఎందుకంటే ఈ సామాజిక విస్తృతం గురించి అక్కడి వారికి బాగా అర్థమవుతుంది.

ఈ సందర్భంలో ప్రాంతీయ అసమానతలను కూడ మనం గుర్తుంచుకోవాలి. కుల వ్యవస్థ భారతదేశం మొత్తానికి సంబంధించినది. కాని దీనిలో ప్రాంతీయ దోరణులు అవగాహన చేసుకోవాలి. కులం ముఖ్యంగా ఒక ప్రాంతీయ వ్యవస్థగా ఉంటుంది. సగటు భారతీయునికి, కులాల స్థాయి, భాషాపరమైన విషయాలు, వర్ణవ్యవస్థతో అవగాహన ఉంటుంది.

### ప్రాబల్య స్వభావము (Nature of Dominance)

ప్రబల కులపు నాయకులు, ప్రముఖనాయకులు (chieftains) ను పోలిఉంటారు. వారిలాగా వీరు సామాన్య ప్రజలను భయభ్రాంతులను చేయడం, వారి దగ్గరనుండి మర్యాద పొందటం జరుగుతుంది. ప్రతి నాయకుడు ఒక ముఠాకు ప్రాతినిధ్యం వహిస్తాడు. ఆ ముఠాలో బంధువర్గం వారు, ఒకే కులంలోని వారు, కార్యార్థులు, ఇతర కులాలు వారు సభ్యులుగా ఉంటారు. వీరికి, ఇతర ముఠాలవారికి మధ్య సఖ్యత లేకుండా, ఒకరిపై ఒకరు ప్రాబల్యం కొరకు ప్రాకులాడుతూ ఉంటారు. వారి సభ్యులమధ్య ఐక్యత ప్రాబల్యానికి బలం తీసుకొస్తుంది. ప్రాబల్య కులంలోని వారంతా, ఇతర ఇతరకులాల వారికంటే అధిక ప్రాబల్యం కలిగి ఉంటారు. గ్రామాలలోని ప్రాబల్యకులం లోనివారు నిర్ణయాధికారాన్ని కలిగి ఉంటారు.

ప్రాబల్యానికి భూయాజమాన్యం ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఒక గ్రామంలో భూమి ఎక్కువగా వీరి అధీనంలో ఉంటుంది. ఈ భూయజమాన్యులు అధికారాన్ని కలిగి ఉంటారు. బీద ప్రజలకు వీరు పోషకులుగా ఉంటూరు. కౌలుదార్లు, కార్మికులు, కర్మకారులు, సేవాకులాలవారు, వీరిని ప్రముఖులుగా భావించి వారికి వీరికి మధ్య పోషకాలు, కార్యాది సంబంధాలతో ఉంటారు. ఈ సంబంధాలు సాధారణంగా నిలకడగాను, వంశపారం పర్యంగాను ఉండి, భారతదేశ గ్రామీణానికి ఒక విధమైన అద్వితీయతతో ఉంటాయి.

భూయాజమాన్యం ద్వారా గౌరవము, అధికారము, ప్రాబల్యం వస్తుంది.

భూయాజమాన్య కులం వారికి ఉన్న అధికారం, గౌరవం, ఇతర కులాలతోను, మతపరంగా ఉన్నతమైన వారితోనూ వున్న సంబంధాలను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు పంజాబులోని భూయజమాన్య కులం వారైన జాట్‌లు బ్రాహ్మణులను సేవకులుగా చూస్తారు. బిడిల్ మన్ సేనాపూర్, రామాపూర్ గ్రామాలలో బ్రాహ్మణులు అధికారికంగాగాని, ఆర్థికంగాగాని జాట్‌ల కన్న, ఠాకూర్‌ల కన్నా క్రిందిస్థాయి లోనే ఉంటారు. అంటే మతపరమైన ఆధిక్యతకు, అధికారపరమైన ఆధిక్యతకు వేర్వేరు మనుగడలు ఉన్నాయి. పైన తెలిపిన గ్రామాలలోని ప్రజలు బ్రాహ్మణులకు మతపరమైన ఆధిపత్యాన్ని ఆపాదించి గౌర విస్తారు.

**ప్రాబల్య కుల పాత్ర (Role of Dominant Caste)**

గ్రామంలో బహుళ సంస్కృతిని, విలువలను కాపాడటానికి ప్రాబల్యకుల పెద్దలు ప్రముఖ పాత్ర వహిస్తారు. ఒక కులం వారు వారి వృత్తి కాకుండా, వేరొక కులపు వృత్తిని చేపట్టకుండా కాపాడుతారు. తక్కువ కులాల వారు వారి మత ఆచారాలలోను, వ్యవహారాలోను చిన్న చిన్న మార్పులు చేసుకోవడానికి అడ్డురారు. కాని మిగతా కులాలకు వీరు కుల వృత్తిపరమైన, సాంప్రదాయ బద్ధమైన పనులను నిరాకరించకుండా కాపాడుతూ, ఏదైనా వ్యతిరేకత చూపితే శిక్ష విధిస్తూఉంటారు.

ప్రాబల్యకులం ఇతర కులాలతో వారి పరిధిలో నిర్మితిలో దూరాన్ని పాటిస్తూ ఉంటారు. వీరు స్థానిక నియమాలను పాటిస్తూ, పరిరక్షిస్తూ ఉంటారు. ఉన్నత సంస్కృతి వారు పాటించే సాంప్రదాయాలను (ఉదా॥ యజ్ఞోపవీత ధారణ మొదలైనవి) నిమ్నకులాలవారు పాటించకుండా చూస్తారు. ఉన్నత సంస్కృతి వారిలో బ్రాహ్మణ కులం వారికి ఆ సంస్కృతి గురించి అవగాహన ఉంటుంది. బ్రాహ్మణులు పై కులాలవారికే ఎక్కువగా సేవలు చేసేటట్లు చూస్తారు. పూజారికి ప్రాధాన్యత, గౌరవము ఉంటుంది.

ప్రాబల్య కులం యొక్క ప్రభావం అన్ని సామాజిక రంగాలకు విస్తరించి ఉంటుంది. ఆనువంశికతకు, బంధువర్గ చేర్పుకు (affiliation). ఇందుకు దృష్టాంతంగా యం. యన్. శ్రీనివాస్ రెండు తమిళ వ్యాపార కులాలు టారకన్, మన్నాడియార్ లు గురించి తెలిపినారు. వీరు కేరళలోని నాయర్‌ల ప్రభావంతో పితృవంశాను క్రమంనుండి, మాతృవంశాను క్రమానికి మారినారు.

ప్రాబల్యకులాల వారు బహు సంస్కృతి పరిరక్షణకే పరిమితమవ్వరు. వీరు నిమ్నకులాల వారిని ప్రాబల్య కులంవారి ముఖ్యమైన జీవన శైలిని అలవరచు కోవడానికి ప్రోత్సాహమిస్తారు. ఈ విధంగా ప్రాబల్య కులంవారు ఆ ప్రాంతంలో ఒక నమూనాగా నిలుస్తారు. ఒక్కొక్క సారి బ్రాహ్మణులను కూడా నమూనాగా తీసుకోవడం జరుగుతుంది.

సంస్కృతి బదలాయింపులో వివిధ సంస్కృతీకరణ నమూనాలు, ఆయా ప్రాంత ప్రాబల్య కులాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఒక ప్రాంతంలో ప్రాబల్య కులం రాజపుట్ కాని బనియా కాని అయితే, అది క్షత్రియ, లేదా వైశ్య సాంస్కృతిక బదలాయింపు నమూనాలుగా గుర్తించవచ్చు. ప్రతి ప్రాబల్యకులం, బ్రాహ్మణులను, క్షత్రియులను, వైశ్యులను ఆ ప్రాంతీయతను బట్టి చూడటం జరుగుతుంది.

ప్రాబల్య కులాల జీవన శైలిలో మార్పువస్తే, సంస్కృతీకరణ ప్రక్రియలో ఆ ప్రాంత సంస్కృతిలో కూడ క్రమమైన మార్పు వస్తుంది. దీనికి ఉదాహరణగా శ్రీనివాస్ మైసూర్ లోని లింగాయత్‌లను ఉదాహరణగా తెలిపినారు. అతని అభిప్రాయం ప్రకారం మైసూర్ రాష్ట్రంలో లింగాయత్ లు సాంస్కృతిక, సామాజిక మార్పులకు మూలంగా వున్నారు. వీరు సంస్కృత భాషను కాకుండా, కన్నడ భాషను ఉపయోగిస్తున్నందు వల్లనూ, సంపన్నులైన మఠాధి పతుల ద్వారానూ యితరులను ప్రభావితం చేయగలుగుతున్నారు.

ప్రాబల్యకులం ఒక ప్రాంతంలో సంస్కృతీకరణకు దోహదకారి కావచ్చు, కొన్ని సందర్భాలలో దాన్ని నిరోధించడానికి తోడ్పడుతుంది. ప్రాంతీయ సాంస్కృతిక వ్యత్యాసాల అధ్యయనానికి ప్రాంతీయ ప్రాబల్యకులాన్ని అవగాహన చేసుకోవడం ముఖ్యం. గౌరవము, అధికారము ఎట్లా ప్రభావితం చేస్తాయో సామాజిక శాస్త్రజ్ఞులకు దీనిద్వారా తెలుసుకోవడానికి వీలుబడుతుంది.

### ప్రాబల్య కులం, రాజ్యతంత్రము (Dominant Caste and Polity)

ప్రాబల్యకులానికి సంబంధించిన సిద్ధాంతపర స్వీకరణలు ఏమంటే :

ఎ. అధికారం ముఖ్యంగా ఆరోపితమైనది.

బి. అధికారం ఒక కులంలోగాని, మరొక కులంలోగాని కేంద్రీకృతం అవుతుంది.

సి. ప్రాబల్య కులం ఒక ఐక్య సమూహము.

డి. ఒక గ్రామంలోని అధికార నిర్మితి తర్వాతి కాలంలో నిలకడగా ఉంటుంది.

పైన తెలిపిన స్వీకరణలు గ్రామీణ భారతంలోని రాజ్యతంత్రం, ప్రాబల్య కులాల ద్వారా నియంత్రించబడి, అది వారికి స్వంతమై, ఇతర కులాలకు వీలుకాని విధంగా

ుంటుంది. గ్రామీణ రాజ్య తంత్ర గతిశీలత ప్రాబల్య కులాల అవగాహన ద్వారానే సాధ్యమవుతుంది. ఇది నిజం కాని పై పైనే కనబడుతుంది. భారతదేశ స్వాతంత్ర్యానంతరం, మారుతున్న పరిస్థితులలో గ్రామీణ భారతదేశ సామాజిక నిజాలు ప్రాబల్య కుల ప్రాబల్యత తగ్గుదలను ముఖ్యంగా రాజ్యతంత్రదృష్ట్యా గమనించవచ్చు. ఈ దిగువన గ్రామీణ భారతదేశంలో ప్రాబల్య కులానికి - రాజ్యతంత్రానికి గల సంబంధాన్ని, తదితర విషయాలను వివరించటం జరిగింది.

ప్రాబల్య కులం అనే భావనలో అధికారము ఆరోపితమైనది అనే నిగూఢభావం కానవస్తుంది. ఇందులో వ్యక్తి సాధించిన వాటికి మూర్తిమత్వతకు గుర్తింపులేదు. కాని మనం ఒక్కటి తెలుసుకోవాలి. అదేమిటంటే ప్రాబల్య కులానికి చెందని వ్యక్తి కూడా నాయకత్వాన్ని సాధించవచ్చు. లేదా అతనిలోనే ఆ ప్రతిభ ఉండవచ్చు. అంతేకాదు అధికారం ఉత్పాదక ప్రకార్యత కలిగి ఉంటుంది. ఎవరైతే అధికారాన్ని సముదాయక కార్యకలాపాలలో వినియోగించుకో గలుగుతారో వారికి అధికారం దక్కుతుంది. కొంతమంది ఈ విధంగా గ్రామాలలో కొన్ని కొన్ని సందర్భాలలో కానవస్తారు. ఒక ఆదర్శమైన నాయకుడు గ్రామీణ భారతదేశంలో నైతిక ప్రమాణాలు కలిగి ఉంటాడు. తద్వారా అతనికి అంతస్తు దక్కుతుంది. ఈ విధంగా ఆదర్శనాయకత్వం ద్వారా అంతస్తు పొందడం, ప్రాబల్యత ఆరోపితమైనది అనడానికి విరుద్ధమవుతుంది. ప్రాబల్య కులం భావనలో అధికారము ఒకరిలోనే కేంద్రీకృతమయి ఉంటుంది. వాస్తవానికి భారతదేశకుల వ్యవస్థలో సెగ్మెంటరీ లక్షణం ఉంటుంది. బహుకులాలు ఉండే ఒక ప్రాంతంలో, లేదా గ్రామంలో బహుళ అధికార నిర్మితి (Multiple power structure) కానవస్తుంది. అంటే అధికారము విస్తరింపబడి ఉంటుంది. సామాజిక వైధర్మత, సెగ్మెంటెడ్ వ్యవస్థ, అధికార విస్తరణకు దోహదం చేస్తాయి. వాస్తవానికి భారతదేశ గ్రామంలో వివిధ పొరలు, వివిధ నాయకత్వాలు ఉన్నాయి.

ప్రబల కులం అంటే ఐక్యసమూహ కులం అని వ్యవహరించవచ్చు. మనందరికీ తెలిసినట్లుగా, భారతదేశ గ్రామాలలో ముఠాలున్నాయి. సంఖ్య బలం, ఆర్థికబలం ఉన్న కులాలే వివిధ ముఠాలుగా ఏర్పడి అధికారం కోసం ఘర్షణ పడుతుంటారు.

ప్రాబల్య కులం అనే భావనలో ఇంకొక స్వీకరణ ఏమంటే అధికార నిర్మితి నిలకడగా ఉంటుందన్న విషయం. శ్రీనివాస్ గ్రామంలో నిలకడ స్వభావానికి ప్రాబల్య కులం పాత్రను వివరించినాడు. కాని ఈ వాదనకు అంత బలం లేదు. ఎందువల్లనంటే ఇది ఆయా పరిస్థితులలో నిర్ణయాలు తీసుకోవడంలో, వ్యక్తి - వ్యక్తి సంబంధాలు, సంధర్భాలు ప్రభావితం చేస్తూ ఉంటాయి కనుక.

భారతదేశ స్వతంత్రానికి పూర్వము ప్రాబల్య కులానికి ఆర్థిక బలం ముఖ్యమైన లక్షణము. కుల వ్యవస్థ, ఆర్థిక సంబంధాలు జజ్‌మానీ వ్యవస్థ పై ఆధారపడి ఉన్నాయి. జజ్‌మానీ వ్యవస్థకు మూలం ప్రాబల్య కులం. ఇతర కులాలవారు వారిపై ఆర్థికంగా ఆధారపడి ఉండడంతో ఇది రాజ్యతంత్రాన్ని ప్రభావితం చేస్తుంది. కాని భారతదేశ స్వాతంత్ర్యానంతరం ఈ విషయంలో చాలా మార్పులు చోటు చేసుకొంటున్నాయి. జజ్‌మానీ సంబంధాలు క్షీణించడం, భూసంస్కరణలు, పారిశ్రామికీకరణ, నగరీకరణ అనే పోకడలు తద్వారా వృత్తి బదలీకరణ పోషకుల, ప్రాబల్య కులంవారి ప్రాముఖ్యతను బలహీన పరుస్తున్నాయి తద్వారా గ్రామీణ భారతదేశంలో వీరి పాత్రలో క్షీణత ఏర్పడుతోంది.

భారతదేశ స్వాతంత్ర్యానంతరం, గ్రామీణ భారతదేశంలో కొత్త రాజ్యతంత్రం ప్రారంభించబడింది. ఇది ప్రజాస్వామ్యం, బహుళ పార్టీ పార్లమెంటరీ రాజకీయ ప్రక్రియ ఆధారిత మార్పు. అందరికీ విద్య, కొన్ని కులాల, వర్ణాల వారికి రాజ్యాంగ రక్షణలు ఈ ప్రక్రియలో భాగాలే. సంఖ్యాబలానికి సంప్రదాయబద్ధమైన భూయాజమాన్య ఆర్థిక ఆధిక్యతపై పటుత్వం ఏర్పడుతోంది. తద్వారా మారుతున్న సామాజిక నిజాలు, అనుభవాలు, కొత్త కలయికలు, చేర్పులు వల్ల ఇంతవరకు ప్రాబల్యం లేని కులాలు, ప్రాబల్య మున్న కులాలతో పోటీకి వస్తున్నాయి. ఇవి క్రమంగా గ్రామీణ భారతదేశంలో పట్టు బిగిస్తున్నాయి.

గ్రామీణ భారతదేశంలో తద్వారా సంప్రదాయ ప్రాబల్యతలో మార్పులు చేసుకోవడం గమనించవలసిన విషయము. కొత్త విధమైన లౌకిక, ప్రజాస్వామ్య అంశాలు పటిష్ట పడుతున్నాయి. ఇటువంటి ప్రక్రియ భారతదేశంలో గ్రామాల సమీకరణకు, తద్వారా జాతీయ రాజకీయ ప్రక్రియకు అను సంధానంగా వ్యవహరించడం కనబడుతోంది.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలోని గ్రామాలు పృథఃకరణలో, రాజకీయ స్వయంప్రతిపత్తితో వ్యవహరిస్తూ ఉండేవి. ఇట్టువంటి సామాజిక స్వభావంలో భారతదేశ స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా మార్పులు వస్తున్నాయి. ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియ జాతీయ స్థాయిలోను, ప్రజాస్వామ్యాల వికేంద్రీకరణ, జిల్లా స్థాయిలలోను, పంచాయితీల, జిల్లా పరిషత్‌ల ద్వారాను గ్రామాలు విస్తుత రాజకీయ వ్యవస్థతో సంబంధిత మయినాయి. అందువల్ల భారతదేశ గ్రామాలు ఎంతమాత్రము పృథఃకరణ చెందక, రాజకీయ స్వయంప్రతిపత్తిని కోల్పోయి కనబడుతున్నాయి. కొత్త కలయికలతో, కూటములతో అధికార సమూహాలు ఏర్పడుతున్నాయి. తద్వారా విస్తృత వ్యవస్థతో సంబంధిత మవుతున్నాయి, బయటి ప్రపంచంతో సంబంధాలు పెంచుకొంటున్నాయి. అందువల్ల ప్రాబల్య కుల పెద్దల

పాత్ర తగ్గింది.

వివిధ గ్రామీణ వికాస పథకాల ద్వారా గ్రామాలలో అధికార నిర్మితిలో మార్పులు వస్తున్నాయి. ఈ పథకాలు గ్రామాలలో వివిధ నాయకత్వాలకు, అధికార హోదాలకు దారిచూపుతున్నాయి. వీటిలో కొన్ని లౌకికమైనవి, ప్రత్యేకమైనవి. వీటికి కొన్ని అర్హతలు కలిగి ఉండవసి ఉంటుంది. అందుకని ఇవి సాధించిన అంతస్తువైపుకు దారితీస్తున్నాయి. సాంప్రదాయ ప్రాబల్య కులం వారికి ఇవి అన్ని అందుబాటులో ఉండక వారి పటుత్వం గ్రామీణ భారతదేశంలో తగ్గుముఖం పడుతోంది.

**కులము - రాజ్యతంత్రము (Caste and Polity)**

భారతదేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం సహజమైన ఆదర్శాలు, విలువలు ఆధారంగా అభివృద్ధి చెందలేదు. జాతీయ నాయకులు ఇది భారతదేశానికి బాగుంటుందని అమలులోనికి తెచ్చారు. ఈ రాజకీయ క్రమము విశ్వజనీనమైనది. ఇది కులాల కోరికలకు విరుద్ధ భావన. కాని వాస్తవానకి కులంతో పాటు అనేక అంశాలను సర్దుబాటు చేసుకొంది. క్రమేణా కులం ప్రజాస్వామ్య పార్లమెంటరీ రాజకీయ ప్రక్రియలో చోటుచేసుకొంది.

అందరికీ ఉచిత విద్య, అందరు యువకులకు ఓటు హక్కు, కులాలకు, వర్గాలకు రాజ్యాంగ రక్షణలు, భూసంస్కరణలు, ఆధునిక ప్రయాణ సాధనాలు, భావప్రసారాలు, నగరీకరణ, పారిశ్రామీకరణ ఇవన్నీ కుల వ్యవస్థలోనికి చొచ్చుకొని పోయాయి. కులాలలో దోపిడీల ప్రభావంతో ముఠాలు, చేరికలు, కూటములు ఆవిర్భవించాయి. ఈ విధంగా ఆధునిక రాజకీయంలో విషమస్తరీయం (Vertical)గా ఏర్పడి, తద్వారా కులం ఒక రాజకీయ వాహనం (Structure of caste, a political vehicle) గా రూపుదిద్దుకొంది. కుల వ్యవస్థాగత పార్టీ రాజకీయం గాను, రాజకీయ మద్దతుకు దారితీసింది.

కులం ఒక వ్యవస్థాగత గూడుగా ఏర్పడి ప్రజల అవసరాలకు తోడుగా ఏర్పడింది. ఈ విధంగా వ్యవస్థాగత గూడుల ద్వారా కూలాలు, బంధుత్వ సమూహాలు వారి గుర్తింపును (Identify), పదవులు పొందడానికి ఉపయోగించుకోవడం జరుగుతోంది. రాజకీయ ఉద్దేశాలమేరకు, వివిధ పార్టీలు, ఉద్యమాలు వాటిని సమీకరించి రాజకియ లబ్ధిపొందుతున్నాయి. ఇప్పుడు ఎన్నికలలో పార్టీలు అభ్యర్థులకు, వారివారి సమర్థతను, బలసమీకరణ, కుల, బంధుత్వ ప్రాతి పదికపై ఎన్నుకోవడం జరుగుతోంది. ముఠాలు కూడా ఈ విధంగానే రూపుదిద్దు కుంటున్నాయి. దీనికి అనుసంధానంగా కులాల మధ్య సమీకరణ ద్వారా, కొన్ని కోరికలను తీర్చుకోవడానికి ఒక సమాఖ్య గా ఏర్పడుతున్నాయి.

ఉదాహరణకు వెనుక బడిన కులాల సమాఖ్య, షెడ్యూల్డ్ కులాల సమాఖ్య మొదలైనవి.

రుడోల్ఫ్ మరియు రుడోల్ఫ్ భారతదేశంలో వివిధ రకాల రాజకీయ అభివృద్ధిని గురించి అధ్యయనం చేసి వాటిని మూడు రకాలుగా వర్గీకరించినారు. విషమస్తరీయ సమీకరణ (vertical mobilization), సమస్తరీయ సమీకరణ (Horizontal mobilization), అవకలన సమీకరణ (differencial mobilization). కులానికి, రాజ్యతంత్రానికి సంబంధాన్ని వీటి ద్వారా వివరించవచ్చు.

**విషమస్తరీయ సమీకరణ**

ఈ ప్రక్రియలో రాజకీయ మద్ధతు సంప్రదాయ నమునా ద్వారా అంటే స్థానికంగా ప్రాబల్యంగా ఉండే కులంలోని శిష్టజనాలు, భూస్వాముల ద్వారా తీసుకొంటారు. సాంప్రదాయత ఉండి, సమాజంలో కులాల ప్రాతిపదికపై ఏర్పడిన సందర్భాలలో ఇది వీలు అవుతుంది. ఆ గ్రామంలో గాని, ప్రాంతంలోగాని తరతరాలుగా పలుకుబడి గలవారు, హోదాగల వారు, ఆర్థికంగాను, రాజకీయంగాను బల సంపన్నులుగా, తక్కువ కులాల వారిని నియంత్రిస్తూ ఉంటారు. కాబట్టి వారిని ప్రభావితం చేయటం వీలవుతుంది. ఇటువంటి విషమస్తరీయ సమీకరణ నిమ్నకులాలవారు, ఇతర కులాలవారు రాజకీయ చైతన్యం పొందనంతవరకే సాధ్యమవుతుంది.

**సమస్తరియ సమీకరణ**

ఈ ప్రక్రియలో రాజకీయ మద్ధతు సముదాయం ద్వారాగాని, కులము ద్వారాగాని, వర్గంద్వారా గాని ప్రత్యేక వ్యవస్థ ద్వారా రాబడుతుంది. సమస్తరీయత అంటే ఒక స్థాయి సమూహంలోని వారి మద్ధతు కూడగట్టుకోవడం. ఇది కులాల సమాఖ్య ద్వారా కూడ పొందవచ్చు. రాజకీయ పార్టీకి ఇటువంటి సమీకరణ చాలా బలాన్ని సమకూర్చుతుంది. రాజకీయ పార్టీ సముదాయ, కులాల, వర్గం వారి భావవృత్తి ని ఉపయోగించు కొంటుంది.

**అవకలన సమీకరణ**

ఈ ప్రక్రియ మార్పు చెందుతూ, సంప్రదాయ ఆరోపిత లక్షణం నుండి బయటపడిన కులంలో చూడవచ్చు. కులంలో అంతర్గత విభేదీకరణ, వివిధ కులాల ఏకీకరణ, కులాల సమాఖ్య మొదలైన వాటిలో ఈ మార్పులు గోచరిస్తాయి. ఈ ప్రక్రియ కులాలను గ్రామ సామాజిక నిర్మితి నుండి బయటకు తీసుకొనివస్తుంది.

ముఖ్యంగా మనం గమనించవలసినది ఏమంటే కులం సాంప్రదాయకంగాను,

ఆధునిక పరిస్థితులలోను రాజ్యతంత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తోందని గమనించడం. ప్రాతినిధ్య ప్రజస్వామ్యంలో కులం ముఖ్యపాత్రను నిర్వహిస్తోంది. ఈ విషయంలో భారతీయుల మధ్య తక్కువ వైవిధ్యత, తక్కువ పోలిక కనబడుతుంది. ఎన్నికలు వివిధ కులాలు సమాఖ్యలుగా ఏర్పడి రాజకీయ లబ్ది పొందడానికి ఉపకరిస్తున్నాయి.

ముగింపు

ప్రాబల్యకులం అనే భావనను ఎమ్. యన్. శ్రీనివాస్ ప్రవేశపెట్టినాడు. గ్రామీణ రాజ్యతంత్రంలో కులం పాత్రను అర్థంచేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. కులవ్యవస్థలో ఉన్నత స్థానం, సామాజిక స్థాయి, ఆర్థిక బలము ద్వారా ప్రాబల్యత సమకూరుతుంది. ఇది రాజ్యతంత్రంలోనే కాకుండా వివిధ స్థాయిల్లో సంస్కృతీకరణకు, బహుళ సంస్కృతి రక్షణకు తోడ్పడుతుంది. యువజన ఓటుహక్కు, ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియ, భూసంస్కరణల ప్రభావం ద్వారా ప్రాబల్య కులం యొక్క ప్రాముఖ్యత తగ్గుతూ వస్తోంది. ఆధునిక రాజ్యతంత్రానికి అనుగుణంగా కాలవ్యవస్థ మార్పులు చేసుకొంటూ కొనసాగుతోంది. కులం రాజకీయ వాహనంగా మార్పుచెందింది. అంతేకాకుండా ఐక్యతకు, సమానత్వానికి అనుగుణంగా మారుతోంది. ఈ సందర్భంలో విషమస్తరీయ సమీకరణ, సమస్తరీయ సమీకరణ, అవకలన సమీకరణ అనే ప్రక్రియల పాత్రను గుర్తుంచుకోవాలి.

**ముఖ్యపదాలు**

ప్రాబల్య కులం (Dominant Caste)

ఒక గ్రామంలో గాని, ప్రాంతంలో గాని సంఖ్యాపరంగా, ఇతర కులాల కన్నా అధికంగా ఉండి, ఆర్థికంగాను, రాజకీయంగాను, అధికారంలోనూ ప్రాబల్యతకలిగి ఉంటే దాన్ని ప్రాబల్య కాలంగా అనవచ్చు.

సమీకరణ (Mobilization)

రాజకీయ ప్రయోజనాలతో సమూహాల, కులాల మద్దతు కూడగట్టుకోవడం.

ఆరోపిత (Ascription)

వంశపారంపర్యంగా వచ్చే అంతస్తును, స్థానము, హోదామొదలైన వాటిని సూచించునది.

సమస్తరీయ సమీకరణ (Horizontal mobilization)

ఒక స్థాయి సమూహంలోని / కులంలోని వారి మద్దతు రాబట్టుకోవడం.

సాధించుట (Achievement)

ఒక అంతస్తు, స్థానము, హోదాను పోటీద్వారా సంపాదించుటను సూచిస్తుంది.

**విషమస్తరీయ సమీకరణ (Vertical mobilization)**

వివిధ శ్రేణులకు చెందిన కులాల, సమూహాల మధ్య మద్దతు రాబట్టు కోవడం.

ప్రబలత (Dominance)

ఆర్థిక, రాజకీయ, సంఖ్యాబలంతో, అధికార ప్రాబల్యాన్ని పొందడం.

వయోజన గ్రాన్యులైజ్ సమానత్వ సంబంధం (Adult granulise equalitrian relationship):

వయోజన ద్వారా ఏర్పడే గ్యాన్యులైజ్ సమానత్వ సంబంధము.

స్వయం అధ్యయన అభ్యాసము

1. ప్రాబల్య కులం యొక్క ముఖ్య లక్షణాలను వివరించునది.

2. సాంప్రదాయ భారతదేశంలో ప్రాబల్యకుల పాత్రను చర్చించునది.

3. భారత రాజ్యతంత్రంలో ప్రాబల్య కుల పాత్రను చర్చించునది.

4. భారత రాజ్యతంత్రంలో మారుతున్న కుల సంబంధాల స్వభావాన్ని వివరించుము.

పాఠం - 11

# గిరిజన సామాజిక వ్యవస్థ

## విషయసూచిక


11.0 లక్ష్యము
11.1 ఆదిమ తెగ - భౌగోళిక వివరణ
11.2 ఆదిమ తెగ - నిర్వచనములు
11.3 ఆదిమ తెగ - లక్షణములు
11.4 ఆదిమ తెగ - హోర్డ్
11.5 ఆదిమ తెగ - డార్మిటరి
11.6 ముగింపు
11.7 పారిభాషిక పదములు
11.8 సంగ్రహ ప్రశ్నలు
11.9 చదువదగిన గ్రంథములు


## 11.0 లక్ష్యము:

పై పాఠములలో ముస్లింలు మరియు క్రైస్తవుల సామాజిక వ్యవస్థలను గూర్చి చర్చించాము. భారత సమాజములో ఆదిమ తెగ ప్రజలు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. వీరి సామాజిక వ్యవస్థ హిందూ, ముస్లిం మరియు క్రైస్తవ సామాజిక వ్యవస్థలకు భిన్నముగా ఉన్నప్పటికిని భారత సమాజములో వీరు ఒక ముఖ్యమైన భాగముగా ఉన్నారు. ఆదిమ తెగ ప్రజలను గిరిజనులుగా వ్యవహరిస్తారు. ఈ పాఠములో గిరిజన సామాజిక వ్యవస్థను విశదీకరించటం లక్ష్యం.

## 11.1 ఆదిమ తెగ - భౌగోళిక వివరణ:

భారత సమాజములో నివసించుచున్న గిరిజనులను భౌగోళిక ఆధారముగా ఈ క్రింది మూడు రకములుగా చెప్పవచ్చును. అవి:

1. **పశ్చిమ తూర్పు ప్రాంతములో నివసించెడి గిరిజనులు:** ఈ రకమైన తెగలు అస్సాం, త్రిపుర, మణిపూర్ ప్రాంతాలలో నివసించుచున్నవి. 1986 - 1987 కాలము నాటి లెక్కల ప్రకారము వీరి జనాభా 21 లక్షలు. వీరు మంగోళ్ జాతికి చెందిన వారు. వీరి భాష ఆష్టిక్ కుటుంబ భాష. ఇక్కడ నివసించుచున్న కొన్ని ముఖ్యమైన తెగలు "కుక్కి", "హగ" మరియు "మిక్కిర్".

2. **మధ్య ప్రాంతములో నివసించెడి గిరిజనులు:** ఈ రకమైన ఆదిమ తెగలు వింధ్యాచల్, సత్పురా, కేకల్ మరియు ఆరావళి పర్వత ప్రాంతాలలో నివసించుచున్నవి. 1986 - 1987 నాటికి ఈ ప్రాంతములో నివసిస్తున్న ఒక్క సంతాల్ తెగ వారి జనాభా 25 లక్షలు. ఈ ప్రాంతములో నివసిస్తున్న ముఖ్యమైన తెగలలో మధ్యప్రదేశ్‌లోని "గోండ్ తెగ", రాజస్థాన్‌లోని "భిల్" తెగవారు, చోటా నాగపూర్‌లోని "సంతాల్" తెగవారు, సింగ్ భూమిలో నివసించెడి "హొ" తెగవారు, ఒరిస్సాకు చెందిన "ఖోండ్" మరియు "భారియా" తెగవారు, గంజామ్ ప్రాంతములో నివసించెడి "సవారా" మరియు "ముండా" తెగల వారు భారత సమాజములోని అధిక శాతము గిరిజనులు ఈ ప్రాంతములో నివాసము చేయుచున్నారు. వీరు చాలా దట్టమైన

అడవులలో, పర్వత శ్రేణులలో నివసిస్తూ సభ్యత, నాగరిక ప్రపంచముతో సంబంధాలు లేకుండా ఈ నాటికి ప్రాచీన దశ జీవిత విధానమును కలిగియున్నారు.

3. **దక్షిణ భూ భాగ ప్రాంతము:** ఈ రకమైన ఆదిమ తెగలు దక్షిణ భారతదేశములో నివసించుచున్నటు వంటివి భారత సమాజములోని అతి ప్రాచీనమైన ఆదిమ తెగ "కాదిర్" అను తెగ కేరళ ప్రాంతములో నివసించుచున్నది. ఇతర ముఖ్యమైన ఆదిమ తెగలు నీలగిరిలోని "తోడా", ఆంధ్రప్రదేశ్‌లోని "చెంచు", "కోయ", "కొచ్చిన్" లోని "కురోవన్" కర్నాటకలోని "కూర్గ్" మొదలగు తెగలు.

పై చెప్పుకున్న వివిధ భౌగోళిక ప్రాంత తెగలతో పాటుగా అండమాన్ నికోబార్ దీవులలో నివసించెడి ఆదిమ తెగలు, పశ్చిమ హిమాలయా ప్రాంతాలలో నివసించెడి ఆదిమ తెగలు. చెంబా మరియు మహస్సు మరియు డెహ్రాడూన్, డార్జిలింగ్‌లలో నివసించెడి ఆదిమ తెగలు, వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదిమ తెగలలో సంస్కృతిపరమైనటువంటి విభిన్నతలు ఉన్నవని కొన్ని పరిశోధనల ద్వారా అర్థమగుచున్నది. ఈనాటికి కొన్ని ఆదిమ తెగలు నాగరికత సమాజముతో ఏ మాత్రము సంబంధము పెట్టుకోకుండా మారుమూల ప్రాంతాలలో ప్రాచీన జీవిత విధానమును కలిగి యున్నవి. వీటిలో ముఖ్యమైనవి "నాగా" తెగ మరియు "సంతాల్" తెగ. ఆదిమ తెగను అవగాహన చేసుకొనుటకు ఈ క్రింది నిర్వచనములను పరిశీలింపుము.

## 11.2 ఆదిమ తెగ - నిర్వచనములు:

Dr. River అభిప్రాయం ప్రకారము ఆదిమ తెగ అనగా సాధారణమైనటువంటి ఒక సామాజిక సమూహం, ఈ సమూహంలోని సభ్యులందరు ఒకే భాషను కలిగి యుండి ఒకేరకమైన పనులను చేస్తూ కలిసి మెలసి జీవిస్తూ ఉంటారు.

Lewis Gillin మరియు Philip Gillin అభిప్రాయము ప్రకారము ఆదిమ తెగ అనగా ఒక భౌగోళిక ప్రాంతములో ఒకే భాష సంస్కృతిని కలిగియుండి కలిసిమెలసి జీవించెడి స్థానిక సముదాయములతో కూడిన ఒక సమూహము.

Dr. D.N. Majumdar అభిప్రాయములో ఒకే నామధేయమును కలిగి యుండి, ఖచ్చితమైన భౌగోళిక ప్రాంతమును ఆక్రమించుకొని ఒకే భాషను కలిగి యుండి వివాహము, వృత్తి మొదలగు వాటి పరముగా ఒకే విధమైన నిషేధాలను పాటిస్తూ, ఒకరికి ఒకరు సహకారమును అందించుకుంటూ ఐక్యతతో జీవించెడి కొన్ని కుటుంబాల సమూహమును ఆదిమ తెగగా అర్థము చేసుకొనవచ్చును.

George Peter Murdock "Dictionary of Sociology" ప్రకారము ఆదిమ తెగ అనగా కొన్ని గోత్రములు, సంచారక బృందములు లేక కొన్ని కలయిక వలన నిర్మాణమైనటువంటి ఒక సామాజిక సమూహము. ఈ రకమైన సమూహము ఒక నిర్థిష్టమైన భౌగోళిక ప్రాంతములో నివసిస్తూ ఒక ప్రత్యేకమైన భాషను, సంస్కృతిని, రాజకీయ వ్యవస్థాపనను కలిగి ఉంటుంది.

పై చెప్పుకున్న నిర్వచనములే కాకుండా Bogardus మరియు Perry మొదలగు వారు కూడా ఆదిమ తెగకు నిర్వచనాలను చెప్పినారు. పై చెప్పుకున్న నిర్వచనాలను ఆధారము చేసుకుని ఆదిమ తెగ లక్షణములను ఈ క్రింది విధముగా అర్థము చేసుకొనవచ్చును.

## 11.3 ఆదిమ తెగ - లక్షణములు:

ఆదిమ తెగ ఈ క్రింది లక్షణములను కలిగియున్నది. అవి:

1. **స్థిరమైన భౌగోళిక ప్రాంతము:** ఆదిమ తెగ యొక్క మొదటి లక్షణము స్థిరమైన భౌగోళిక ప్రాంతమును ఆక్రమించుకుని నివసించుట. ఆదిమ తెగ ఈ లక్షణమును కోల్పోయినట్లయితే ఇతర కొన్ని లక్షణములను కూడా కోల్పోవు ప్రమాదము కలదు. ఈ విధముగా స్థిరమైన భౌగోళిక ప్రాంతములో నివసించుట దీని యొక్క మొదటి లక్షణము.

2. **ఐక్యమత్య భావన:** పై చెప్పుకున్న స్థిర భౌగోళిక ప్రాంత లక్షణమును ఆదిమ తెగ కలిగియున్నప్పటికిని తెగలో నివసిస్తున్న సభ్యుల మధ్య ఐక్య భావన లేకపోయినట్లయితే ఆ సమూహమును ఆదిమ తెగగా పిలుచుటకు వీలు లేదు. ఈ విధముగా సభ్యులు స్థిర నివాసము పేరిట అక్కడే పుట్టుట, పెరుగుట, మరణించుట జరుగుతుంది. కనుక తప్పనిసరిగా ఒకరినొకరు సహకరించుకుంటూ ఐక్య భావనతో జీవించవలసి యున్నది. ఈ లక్షణము ఆదిమ తెగకు అతి ముఖ్యమైనది.

3. **ఒకే భాష:** ఆదిమ తెగ ప్రజలందరు ఒకే భాషను మాట్లాడతారు. ఈ లక్షణము వీరిలో సాముదాయిక ఐక్యత భావన వృద్ధి చెందుటకు సహకరిస్తుంది.

4. **అంతర్వివాహ సమూహము:** ఆదిమ తెగ సమూహము అంతర్వివాహ సమూహము, అనగా ఏ తెగవారు ఆ తెగలోని వారినే వివాహమాడతారు. అనగా ఒక తెగ వారు మరియొక తెగ వారితో వివాహ సంబంధములు కలిగి యుండరు.

5. **రక్త సంబంధ బాంధవ్యాలు:** ఆదిమ తెగ ప్రజలు తామంతా ఒకే పితరుని నుండి జన్మించామని విశ్వసిస్తారు. ఈ పితరుడు పురాణ పురుషుడై కూడా ఉండవచ్చును. ఈ భావన కలిగియుండుట వలన తామంతా రక్త సంబంధీకులము అన్న భావనను కలిగి యుండి ఐక్యతతో జీవిస్తూ ఉంటారు. ఈ విధముగా రక్త సంబంధ బాంధవ్యాలు ఆదిమ తెగ యొక్క మరియొక లక్షణముగా చెప్పవచ్చును.

6. **రక్షణపరమైన వ్యవస్థాపన:** ఆదిమ తెగ ప్రజలకు నిరంతరము రక్షణ భద్రత పరమైన సమస్యలు ఉంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఆదిమ తెగ తనకంటు ఒక ప్రత్యేకమైన రాజకీయ పరిపాలనా వ్యవస్థను కలిగి ఉంటుంది. పరిపాలనా బాధ్యతలు ఒక వ్యక్తికి అప్పగించబడతాయి. ఇతడు ఆదిమ తెగ అధిపతిగా గుర్తించబడతాడు. ఇతడు తన సామర్థ్యము, ప్రజ్ఞ ద్వారా తెగను పరిపాలిస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ ఉంటాడు. సౌలభ్యకరమైన పరిపాలన కొనసాగుటకు ప్రతి ఆదిమ తెగ కొన్ని భాగములుగా విభజింపబడి యుండి ఒక్కొక్క భాగమునకు ఒక అధిపతి నియమింపబడి ఉంటాడు. ఈ వివిధ భాగములు అధిపతులు ఆదిమ తెగ అధిపతి ఆధ్వర్యములో పరిపాలన కొనసాగిస్తూ ఉంటారు.

7. **మత ప్రాముఖ్యత:** ఆదిమ తెగ లక్షణములలో మరియొక ముఖ్యమైనది మత ప్రాముఖ్యత. ఆదిమ తెగలో మతమునకు ఎనలేని విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది. ఆదిమ తెగ రాజకీయ, సామాజిక వ్యవస్థలు మత ప్రకారము మతము పై ఆధారపడి నిర్వహించబడుతుంటాయి. మతము యొక్క అంగీకారము, గుర్తింపు లేకపోయినట్లయితే ఏ అంశమునకు కూడా విలువ ఉండదు. అవి పాటించబడవు. ఈ విధముగా మత ప్రాముఖ్యత ఆదిమ తెగలో స్పష్టముగా కనిపిస్తుంది. ఈ విధముగా మత ప్రాముఖ్యత ఆదిమ తెగ యొక్క ఒక ముఖ్యమైన లక్షణముగా చెప్పవచ్చు.

8. **ఒకే సంస్కృతి మరియు నామధేయము:** ఒకే భాష, మతము, రాజకీయ వ్యవస్థాపన, ఐక్యమత్య భావన మొదలగు అంశాలు ఆదిమ తెగ ఒకే సంస్కృతిని కలిగి ఉండేటట్లుగా చేయుచున్నది. అదే విధముగా ప్రతి ఆదిమ తెగకు సహజముగా ఒక ప్రత్యేకమైన నామధేయము ఉంటుంది. ఆ పేరు ద్వారానే ఆ తెగ ప్రజలు వ్యవహరింపబడుతుంటారు.

9. **గోత్రముల వ్యవస్థాపన:** ఆదిమ తెగలో కొన్ని గోత్రములు ఉండును. ప్రతీ గోత్రమునకు కొన్ని నిర్దిష్టమైన ప్రకార్యాలు, లక్షణాలు ఉంటాయి. ప్రతీ గోత్రమునకు ఒక అధిపతి ఉంటాడు. ఇతనిని గోత్ర అధిపతి అని పిలుస్తారు. ఈ వివిధ గోత్రముల వ్యవస్థాపన కూడా ఆదిమ తెగ ఆధ్వర్యంలో జరుగుతూ ఉంటుంది.

## 11.4 ఆదిమ తెగ - హెూర్డ్:

హెూర్డ్ అనగా సంచారక సమూహము వంటిది. నిర్దిష్టమైన ఒక ప్రాంతము, స్థిర నివాసము లేకుండగా సంచరిస్తూ ఉండెడి ఒక చిన్న సమూహము. ఈ రకమైన చిన్న సమూహము కాల క్రమేణా తన పరిమాణమును పెంచుకుని ఆదిమ తెగగా మారుతుంది. హెూర్డ్‌లోను

ఆదిమ తెగలోను రక్త సంబంధ భావన, సాముదాయక భావన ఉండును. కాని ఆ రెండింటికి ఈ క్రింది వ్యత్యాసములు ఉన్నవని బొగార్డెస్ (Bogardus) అభిప్రాయపడినాడు. అవి:

1. ఆదిమ తెగ పరిమాణము హార్డ్ కన్నా పెద్దది.
2. ఆదిమ తెగలో హార్డ్ కన్నా మత ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది.
3. హార్డ్ కన్నా ఆదిమ తెగలో రక్షణకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది.
4. పెద్ద పరిమాణము కలిగి ఉండుట వలన హార్డ్‌తో పోల్చినపుడు ఆదిమ తెగలో ఐక్యత తక్కువగా ఉండును.
5. ఆదిమ తెగ కొన్ని భాగములుగా విభజింపబడి యుండగా హార్డ్‌లో అటువంటి భాగములు ఉండవు.
6. వ్యవసాయము సహజముగా ఆదిమ తెగ వృత్తియై ఉండగా, హార్డ్ సంచారక జీవనము కలిగి యుండుట వలన వ్యవసాయ వృత్తికి ప్రాధాన్యత లేదు.
7. ఆదిమ తెగ స్థిర నివాసమును కలిగి యుండి నిర్దిష్టమైన భౌగోళిక ప్రాంతములో జీవిస్తుండగా, హార్డ్ స్థిర నివాసము లేకుండగా సంచార జీవనము జీవిస్తూ ఉంటుంది.

## 11.5 ఆదిమ తెగ - డార్మిటరి (Dormitory):

ఆదిమ తెగలో ఒక ముఖ్యమైన సామాజిక సంస్థ యువజన వ్యవస్థాపన సాయంకాలము కాగానే యువతీ, యువకులను ఈ డార్మిటరిలో రాత్రి సమయము గడుపునట్లుగా చేస్తారు. గిరిజనులు సామాజిక జీవనమునకు ఈ డార్మిటరిలు చాలా ముఖ్యము. వీటికి వివిధ తెగలలో రకరకాల పేర్లు ఉన్నవి. అస్సాంలోని నాగా తెగలో మగవారు నివసించెడి పడక ఇల్లును "మొరంగ్" అనియు, ఆడువారు ఉండు పడక ఇల్లును "యొ" అని అందురు. నాగా తెగలో దీని పేరు "కుంచికి", ఉత్తరప్రదేశ్‌లోని ఆదిమ తెగలో దీని పేరు "రంగ్‌భంగ్", ముండా తెగలో దీని పేరు "గితియార".

ఈ పడక ఇల్లు తాటాకులు మరియు గడ్డితో విశాలముగా నిర్మింపబడి ఉంటాయి. ఆడవారికి, మగవారికి ఇవి వేరువేరుగా ఉండును. 15 లేక 16 సంవత్సరములు వయస్సు కలిగియున్న బాల బాలికలు రాత్రి సమయాలలో వీటి యందే నిద్రించవలెను. అస్సాంలోని "మియామి" తెగలో ఆడ మరియు మగ పిల్లలు ఒకే డార్మిటరిలో నిద్రిస్తారు. ఎంతో అనారోగ్యము ఉంటేనే కాని వీరికి వారి గృహములలో నిద్రించుటకు అనుమతి ఇవ్వరు. అవివాహిత యువతీ, యువకులు రాత్రి సమయములో పాటలు పాడుచూ, నృత్యములు చేయుచూ, ఇతర సామాజిక చర్యలను జరుపుచూ రాత్రి కాలమును దీనిలోనే గడుపవలెను.

కొన్ని ఆదిమ తెగలలో డార్మిటరీలు గ్రామము వెలుపల, కొన్ని తెగలలో గ్రామమునకు దగ్గరగా, మరికొన్ని తెగలలో గ్రామమునకు మధ్యలో ఇవి నిర్మాణమై ఉంటాయి. దీనిలో నివసించుటకు వయో పరిమితి తెగకు తెగకు వేరుగా ఉంటుంది. సహజముగా నాలుగు లేక ఐదు సంవత్సరములు పైబడినవారు వీటిలో నివసించుటకు అర్హులు. వీరికి వివాహనంతరము వీటిలో నివసించు సభ్యత్వము ఉండదు. విధవగా మారిన స్త్రీ మళ్ళీ దీనిలో సభ్యత్వము పొందుతుంది. దీనిలోని సభ్యులందరు కొన్ని సాంప్రదాయబద్ధమైన నిబంధనలను అనుసరింపవలెను.

సాయంకాలం కాగానే వీరు తమ గృహములలో భోజనము ముగించుకొని డార్మిటరి వద్దకు చేరతారు. చలి మంట వేసుకొని దాని చుట్టూ చేరి పాటలు, నృత్యములు, కథలు చెప్పుకొని తరువాత నిద్రిస్తారు. ఈ సభ్యులలో వయస్సును బట్టి సీనియర్లు, జూనియర్లు అని రెండు తరగతులుగా విభజింపబడతారు. సీనియర్ విభాగము లోని వారు ఒకరు నాయకునిగా వ్యవహరిస్తారు. ఇతను క్రమశిక్షణను, ప్రకార్యాలను కలిగి ఉంటారు. గృహ నిర్మాణము, వివాహము, పొలము పనులు మొదలగు వాటి పరముగా వీరు తమ సహాయమును అందిస్తుంటారు.

సహజముగా ఈ డార్మిటరిలకు ద్వారములు, కిటికీలు ఉండవు. లోనికి ప్రవేశించుటకు మనిషి పట్టునటువంటి రంధ్రము మాత్రము ఉండును. గోండ్ తెగలోని "గోతుల్" డార్మిటరిలో డార్మిటరి అధిపతిని "చల్లన్" అని అందురు. ఇతని క్రింద "దివాన్", "తహసిల్‌దార్", "సుబేదార్" మరియు "కొత్వాల్" ఉంటారు. వీరు విష మరియు క్రూర జంతువుల దాడి నుండి తమ తెగను రాత్రి సమయాలలో కాపలా కాస్తు కాపాడుతుంటారు.

పై చెప్పుకున్న విధముగా డార్మిటరిలు S.C. Roy అభిప్రాయములో ఈ క్రింది ప్రకార్యములను కలిగియున్నది. అవి:

1. ఆర్థికపరమైన ప్రకార్యములకు తోడ్పడుట
2. ఆడ, మగ మరియు మగ పిల్లలకు సామాజిక పరమైన విధులను తెలియచేయుట, లైంగిక పరమైన విద్యను భోదించుట
3. యువతీ, యువకుల ప్రవర్తనలను క్రమబద్ధము చేయుట

కాని ఈనాడు సభ్యత నాగరికత ప్రపంచముతో గిరిజనులు సంబంధములు పెంచుకొనుట వలన వీరి వివిధ సామాజిక సంస్థలతో పాటు డార్మిటరీలు కూడా అంతరించి పోవుచున్నవి.

## 11.6 ముగింపు:

పై చెప్పుకొన్న విధముగా ఆదిమ తెగ సామాజిక వ్యవస్థాపన హిందూ సామాజిక వ్యవస్థాపనకు భిన్నముగా నిర్మితమై యుండి ఈనాటికి భారత సమాజములో కొనసాగుతూనే ఉన్నది. ఈనాటికి అనేక ఆదిమ తెగలు సభ్యత, నాగరిక ప్రపంచముతో సంబంధము పెట్టుకోకుండా మారుమూల అడవులలో, కొండలలో వారి సంస్కృతిని ఏ మాత్రము మార్చుకొనకుండా జీవిస్తూ ఉండగా, మరికొన్ని ఆదిమ తెగలు ప్రభుత్వము అందించుచున్న సంక్షేమ కార్యక్రమాల వలన కాని, క్రైస్తవ, మరికొన్ని స్వచ్ఛంద సంస్థల సేవల వలన కాని సభ్యత, నాగరిక ప్రపంచముతో సంబంధములు పెట్టుకుంటూ తమ సామాజిక జీవన వ్యవస్థాపనలో పరివర్తనలు తీసుకువస్తున్నాయి. ఈ పరివర్తన కొన్ని ఆదిమ తెగల వారికి వరముగాను మరికొన్ని ఆదిమ తెగల వారికి శాపముగాను భావించబడుచున్నవి.

## 11.7 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Tribe** | : | ఆదిమ తెగ |
| **North-Eastern Aboriginals** | : | పశ్చిమ తూర్పు |
| **Central Aboriginals** | : | మధ్య భూ భాగము |
| **The Southern Aboriginals** | : | దక్షిణ భూ భాగము |
| **Definite Common Topography** | : | నిర్దిష్టమైన భౌగోళిక ప్రాంతము |
| **Sense of Unity** | : | ఐక్యత భావన |
| **Endogamous Group** | : | అంతర్వివాహ సమూహము |
| **Common Culture** | : | ఒకే సంస్కృతి |
| **Common Name** | : | ఒకే పేరు |
| **Importance of Religions** | : | మత ప్రాముఖ్యత |
| **Ties of Blood Relationship** | : | రక్త సంబంధ బాంధవ్యము |
| **Nomadic HORDE** | : | సంచారక సమూహము హెూర్డ్ |
| **Dormitory** | : | పడక ఇల్లు |
| **Civilised Society** | : | సభ్య నాగరిక సమాజము |

## 11.8 సంగ్రహ ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము**

1. ఆదిమ తెగను నిర్వచించి, దాని లక్షణములను వివరింపుము.
2. ఆదిమ తెగ సామాజిక వ్యవస్థాపనలో డార్మిటరిల ప్రాముఖ్యతను తెలుపుము.
3. ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములు వ్రాయుము.
   1. ఆదిమ తెగ - నిర్వచనాలు
   2. ఆదిమ తెగ - హెూర్డ్
   3. ఆదిమ తెగ - రెండు ప్రధానమైన లక్షణములు

## 11.9 చదువదగిన గ్రంథములు:


1. **Races and Culture of India - Dr. D.N. Majumdar**
2. **An Introduction to Social Anthropology - Dr. D.N. Majumdar and Madan**
3. **The Munia and Their Gotul - Veniew Elvin**
4. **The Gondvana and The Gonds - Inderjit Singh**


**M.D. CHRISTOPHER**

పాఠం - 12

# గిరిజన సామాజిక వ్యవస్థ

## (గోత్రము - టోటెమ్ - బంధుత్వము)

### విషయసూచిక

12.0 లక్ష్యము
12.1 గోత్రము - రకములు - పేర్లు - ప్రకార్యాలు - లక్షణములు
12.2 టోటెమ్ వివరణ - నిషేధాలు
12.3 బంధుత్వము - వివరణ
12.4 బంధుత్వము - రకములు - బంధుత్వ సంబంధాలు
12.5 ముగింపు
12.6 పారిభాషిక పదములు
12.7 సంగ్రహ ప్రశ్నలు
12.8 చదువదగిన గ్రంథములు

## 12.0 లక్ష్యము:

ఆదిమ తెగ సామాజిక వ్యవస్థాపనలో గోత్రము, బంధుత్వము మరియు టోటెమ్ ప్రాముఖ్యతను కలిగి ఉన్నవి. ఆదిమ తెగ కొన్ని గోత్రములుగా విభజింపబడి ఉంటుంది. ప్రతి గోత్రమునకు ఒక అధిపతి ఉండును. వివిధ గోత్ర అధిపతులు ఆదిమ తెగ అధిపతి ఆధ్వర్యములో పరిపాలన కొనసాగిస్తుంటారు. వివాహపరమైన నిషేధాలకు గోత్రము ఆధారము. ఆదిమ తెగలో మతమునకు విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది. టోటెమ్ భావన మతపరమైనది. ఆదిమ తెగ ప్రజలు కలిసి మెలసి ఐక్యమత్యముతో జీవించుటకు బంధుత్వ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుచున్నది. ఈ మూడు అంశములను ఈ పాఠములో చర్చించుట లక్ష్యము.

## 12.1 గోత్రము - రకములు - పేర్లు - ప్రకార్యాలు - లక్షణము:

గోత్రము ఆదిమ తెగ వ్యవస్థాపనలో చాలా ముఖ్యమైన భాగము. గోత్రము అనగా రక్త సంబంధములతో నిర్మితమైన కొన్ని వంశానుక్రమముల సమూహము.

మజుంధార్ మరియు మదన్ అభిప్రాయముల ప్రకారము ఒకే పితరుని నుండి జన్మించామని విశ్వసిస్తూ కలిసి మెలిసి జీవించెడి కొన్ని వంశాను క్రమాన సమూహామును గోత్రము అని చెప్పవచ్చును. విశ్వసించిన పితరుడు మానవుడై ఉండవచ్చును లేక పురాణ పురుషుడై ఉండవచ్చును.

**గోత్రము రకాలు:** గోత్రము ఏక పక్ష నిర్మాణము అయితే పూర్తిగా తల్లి తరుపున గాని లేక పూర్తిగా తండ్రి పక్షమున గాని నిర్మాణమై ఉంటుంది. ఇది రెండు రకములు. అవి:

1. **మాతృస్వామిక గోత్రము:** ఈ రకమైన గోత్రములో తల్లి యొక్క సంతానము ఆమె సోదరీలు, వారి కుటుంబ సభ్యులు, సహోదరులు ఉంటారు. సహోదరుల పిల్లలు మాత్రము ఉండరు.

2. **పితృస్వామిక గోత్రము:** ఈ రకమైన గోత్రములో తండ్రి, అతని సంతానము, సోదరులు వారి సంతానము, సహోదరీలు ఉంటారు. సోదరీల సంతానము ఉండదు.

**గోత్రము - పేర్లు:** గోత్రము యొక్క పేర్లు వివిధ అంశముల యొక్క ఆధారముగా వివిధ రకాలుగా ఉండును. అవి:

1. సత్పురుషుల పేర్ల ఆధారముగా, ఉదాహరణకు శాండిల్య, భరద్వాజ మొదలగున్నవి.
2. టోటెమ్ పేర్లు ఆధారముగా, ఉదాహరణకు కుంజమ్, నాగసోరి మొదలగున్నవి.
3. భౌగోళిక ప్రాంత ఆధారముగా, ఉదాహరణకు మహానదియా, జన్‌పురియా మొదలగున్నవి.
4. ఇతర రకములైన పేర్లు ఉదాహరణకు కమ్మార్, జగత్ మొదలగునవి.

**గోత్రము - ప్రకార్యాలు:** గోత్రము ఈ క్రింది ప్రకార్యములను కలిగి ఉన్నది. అవి:

1. **ఒకరికొకరు సహాయము, భద్రత కల్పించుకొనుట:** గోత్రములోని సభ్యులు తామంతా ఒకే పితరుని నుండి జన్మించామని విశ్వసిస్తారు. ఆ విధముగా వారిలో రక్త సంబంధ భావన "మేము", "మాది" అన్న భావనలు కలిగి ఉంటారు. ఒకరి కొరకు ఒకరు ప్రాణ త్యాగమునకైననూ వెనుకాడరు. నా గోత్ర రక్తమే నా రక్తము, ఎవరైనా నా గోత్రమునకు హానిచేస్తే అది నాకు చేసినట్లే అన్న భావన వారిలో అధికముగా ఉంటుంది.

2. **మతప్రకార్యాలు:** గోత్ర సభ్యులందరూ కలిసి మతపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఒక్కొక్క గోత్రమునకు ఒక రకమైన మతాచారము ఉంటుంది. గోండు తెగలో ఒక గోత్రము వారు ఉత్సవాలను సమిష్టిగా చేస్తారు.

3. **రాజకీయ ప్రకార్యము:** ప్రతి గోత్రమునకు సహజముగా పెద్ద వయస్కుడు గోత్రాధిపతిగా వ్యవహరిస్తాడు. ప్రతి ఆదిమ తెగలో ఇటువంటి గోత్రములు కొన్ని ఉంటాయి. గోత్ర అధిపతి గోత్ర సభ్యుల పై సంపూర్ణ అధికారమును కలిగి ఉంటాడు. వివిధ గోత్ర అధిపతులు ఆదిమ తెగ అధిపతి ఆధ్వర్యములో తెగ రాజకీయ పరిపాలనను నిర్వహిస్తూ ఉంటారు.

4. **ఆస్తి ప్రకార్యాలు:** వ్యవసాయము ముఖ్యవృత్తిగా కల్గిన గ్రామాలలో గోత్రము వ్యవసాయ భూమి పై హక్కును కలిగి ఉంటుంది. గోత్ర అధిపతి ఈ భూమిని గోత్ర సభ్యులకు పంచి పెడతాడు. సభ్యులకు ఈ భూమి పై అధికారము ఉండదు. సాధారణముగా పురుషులకు బల్లెములు, బాణాలు ఆస్తిగా పరిగణించగా, స్త్రీలకు గాజులు, పూసలు ఆస్తిగా పరిగణింపబడతాయి.

5. **బాహ్య వివాహము:** గోత్రము గోత్ర సభ్యులకు మధ్య వివాహము జరగకుండా నిషేధాలు విధించి బయట వారితో వివాహములు నిశ్చయిస్తుంది. ఈ విధముగా ఇతర గోత్రముల వారితో సంబంధాలు ఏర్పరుస్తుంది.

6. **గోత్రము - లక్షణాలు:** గోత్రము ఈ క్రింది లక్షణములను కలిగి ఉన్నది. అవి:
   1. **బాహ్య వివాహ సమూహము:** గోత్రము అంతర్వివాహ సమూహము కాదు అనగా ఒకే గోత్రమునకు చెందిన స్త్రీ, పురుషుల మధ్య వివాహము నిషేధము. గోత్రము వెలుపలనే వివాహము జరుగవలయును.
   2. **ఒకే పితరుడు:** గోత్రములోని సభ్యులందరూ తామంతా ఒకే పితరుని నుండి జన్మించామని విశ్వసిస్తారు. ఆ భావనలో రక్త సంబంధీకులమన్న విశ్వాసముతో కలసి మెలసి జీవిస్తారు.
   3. **ఏక పక్ష నిర్మాణము:** గోత్ర వ్యవస్థ ఏక పక్షంగా నిర్మాణమవుతుంది. అనగా పూర్తిగా తల్లి తరుపున గాని లేక తండ్రి తరుపున గాని గోత్ర వ్యవస్థ ఏర్పడుతుంది. తల్లిదండ్రి కలిసి గోత్ర నిర్మాణము జరుగదు.

   గోత్రము పై చెప్పుకొన్న లక్షణములే కాకుండా ఈ క్రింది లక్షణములను కూడా కలిగి ఉండును. అవి టోటెమ్‌కు దగ్గర సంబంధము కలిగి ఉండటము, బంధుత్వము అనే లక్షణము, ప్రతి గోత్రానికి ఒక పేరు కలిగి ఉంటుంది.

భారత సమాజములో ఉన్న అన్ని ఆదిమ తెగలలో గోత్ర సమూహములు ఉన్నవి. భిల్ తెగలో 24 గోత్రాలు, సంతాల్ తెగలో 100 గోత్రాలు, ముండా తెగలో 50 గోత్రాలు ఉన్నట్లు తెలియుచున్నవి.

**గోత్ర కూటమి:** రెండు లేక అంతకు మించిన గోత్రాల కలయికను గోత్రకూటమి అంటారు.

**దిశాఖ గోత్ర కూటమి:** ఆదిమ తెగలోని సభ్యులు రెండు బంధు సమూహాలుగా ఏర్పడి ఉంటే ఆసమూహాలను ద్విశాఖ సమూహాలు అని అంటారు. ఈ రకమైన ద్విశాఖ గోత్రము కూటమి తోడా తెగలో ఉన్నవి.

**సిబ్:** ఒకే గోత్రానికి చెందిన వారు వేరు వేరు ప్రాంతాలలో నివసిస్తున్నపుడు ఆ సమూహాన్ని సిబ్ అంటారు. ఒక్క నివాసములో తప్పించి మిగిలిన లక్షణాలలో గోత్రానికి సిబ్‌కు భేదము లేదు.

## 12.2 టోటెమ్ - వివరణ - నిషేధాలు:

ఆదిమ మానవుడు ప్రకృతిలో పుట్టి, ప్రకృతిలో పెరిగి, ప్రకృతిలోనే మరణించాడు. తన చుట్టూ ఆవహించి ఉన్న ప్రకృతి మర్మాలను ఏ మాత్రం అవగాహన చేసుకోలేకపోయాడు. తన పై కురియుచున్న వర్షమును, అడవిని దహించివేయుచున్న అగ్నిని, ప్రకృతిలో ఉన్న పర్వతాలను, సముద్రాలను చూసి ఈనాడు మనము వాటిని అవగాహన చేసుకొంటున్నట్లుగా ఆదిమ మానవుడు అవగాహన చేసుకోలేక పోయాడు. ఈ విధముగా ప్రకృతి శక్తులకు భయపడి వాటికి సాగిలపడి పూజించడం మొదలు పెట్టాడు. ప్రకృతిలోని ప్రతి వస్తువు వెనుక ప్రకృతి అతీతమైన శక్తులు దాగి ఉన్నవని విశ్వసించారు. E.A. Hoebel అభిప్రాయములో టోటెమ్ అనగా ఒక జంతువై ఉండవచ్చును, వృక్షమై ఉండవచ్చును. ప్రకృతిలోని ఏ వస్తువైనా అయి ఉండవచ్చును, దాని వెనుక ఉన్న ప్రకృతి అతీతమైన శక్తి తనను కాపాడుతుందని విశ్వసించి పూజించెడి వస్తువు "టోటెమ్". తాను విశ్వసించిన టోటెమ్‌కు తనను లేక తమకు మధ్య భావోద్రేకమైన సంబంధము ఉన్నదని విశ్వసిస్తారు.

**టోటెమ్ - లక్షణాలు:** టోటెమ్ ఈ క్రింది లక్షణాలను కలిగి ఉన్నది. అవి:

1. టోటెమ్ నుండి తమ సమూహము ఉద్భవించిందనెడి విశ్వాసము. టోటెమ్ సమూహ సభ్యులలో ఉంటుంది.
2. ఒకే టోటెమ్‌కు చెందిన సభ్యుల మధ్య ప్రకృతి అతీతమైన సంబంధములు ఉన్నవని విశ్వసిస్తారు.
3. కష్ట మరియు ప్రమాద సమయములలో వారు విశ్వసిస్తున్న టోటెమ్ సమూహాలను రక్షిస్తుందని విశ్వసిస్తారు. అంతే కాకుండా జరుగబోవు సంఘటనలను కూడా ముందుగానే తెలియ చేస్తుందని వారు విశ్వసిస్తారు.
4. టోటెమ్‌గా భావింపబడే జంతువు యొక్క చర్మమును పవిత్రముగా భావించి ప్రత్యేక సందర్భాలలో వాటిని ధరిస్తారు. టోటెమ్ యొక్క చిహ్నములను శరీరాల పై పచ్చబొట్లుగా పొడిపించుకుంటారు. టోటెమ్‌గా భావింపబడే జంతువు మరణించినపుడు శ్రద్ధాంజలి ఘటించి సకల ఖర్మ కాండలతో మరణ సంస్కారాలను ఆచరిస్తారు.
5. ఒకే టోటెమ్‌కి చెందిన సభ్యులందరూ తమ మధ్య రక్త సంబంధ బాంధవ్యాలు ఉన్నవని విశ్వసించి అంతర్వివాహములు చేసుకొనక బాహ్య వివాహ పద్ధతిని ఖచ్చితముగా అమలు చేస్తారు. అనగా ఒకే టోటెమ్‌కి చెందిన స్త్రీ, పురుషుల మధ్య వివాహము నిషేధము.
6. టోటెమ్‌గా భావించబడే జంతువును వేటాడుట గాని, గాయపరుచుట గాని, కాల్చుట గాని, భుజించుట గాని నిషేధము.
7. టోటెమ్‌కు చెందిన సమూహాన్ని ఆ టోటెమ్ పేరుతోనే వ్యవహరిస్తారు.

టోటెమ్ వాదము ఆదిమ తెగ మత వ్యవస్థాపనలో ఒక ముఖ్యమైన అంశము. టోటెమ్ వాదము ఆదిమ తెగ ప్రజలలో సౌభ్రాతృత్వమును పెంచి వారు ఐక్యముగా జీవించుటకు సహాయపడుతుంది.

Thurston అభిప్రాయము ప్రకారము భారత సమాజములోని ఆదిమ తెగల టోటెమ్ పట్టికలో దాదాపుగా భారత సమాజములోని

అన్ని జంతువులు, వృక్షములు ఉన్నవి. ప్రతి ఆదిమ తెగల టోటెమ్ ఆధారముగా అనేక భాగములుగా విభజింపబడి ఉంటుంది. టోటెమ్ యొక్క పుట్టుపూర్వోత్తరాలు ఏ విధముగా ఉన్నప్పటికిని ఒక్క భారతదేశములోను కాకుండగా ప్రపంచములో అన్ని దేశాల ఆదిమ తెగలలో మత వ్యవస్థలో టోటెమ్ ప్రముఖమైన భాగముగా ఉన్నది.

## 12.3 బంధుత్వము - వివరణ:

ప్రతి సమాజ సంస్కృతిలో బంధువులను బంధుత్వమును గుర్తుంచుటకు నిర్దిష్టమైన పదములను వాడుతుంటారు. హిందూ సమాజములో భార్య యొక్క చెల్లిని మరదలు అని, భర్త యొక్క తండ్రిని మావ అనియు వ్యవహరిస్తుంటారు.

W.R.H. Rivers మరియు Kroeber అభిప్రాయం ప్రకారం సామాజికపరమైన ప్రకార్యములను నిర్వహించుటను బట్టి ఒకరి నుండి మరియొకరిని వేరుగా అర్థము చేసుకొనుటకు బంధుత్వము, బంధుత్వ నామాలు ఉపయోగపడతాయి.

Dictionary of Anthropology ప్రకారము బంధుత్వము అనగా సామాజికముగా వివిధ వ్యక్తుల మధ్య ఏర్పడిన సంబంధములను గుర్తించుట ద్వారా నిర్మాణమగునటు వంటి ఒక వ్యవస్థ.

Dr. D.N. Majumdar అభిప్రాయం ప్రకారం సమాజములోని ప్రజలు కొన్ని బంధముల ఆధారముగా ఒకరినొకరు సంబంధాలు పెట్టుకొంటారు. ఈ రకమైన బంధాలు ప్రత్యుత్పత్తి ద్వారా గాని, దగ్గర మానవ సంబంధాల ద్వారా గాని ఏర్పడి ఉంటే దానిని బంధుత్వము అని అనవచ్చును. పిల్లలు కావాలనెడి కోర్కె రెండు బంధములను ఏర్పరుస్తుంది. భర్త, భార్య అనుబంధము, రెండవది తండ్రి తల్లి సంతానము అనెడి బంధము.

## 12.4 బంధుత్వము - రకములు - బంధుత్వ సంబంధాలు:

బంధుత్వము ప్రధానముగా రెండు విధములుగా ఏర్పడుతుంది. అవి:

1. **రక్త సంబంధ బంధుత్వము:** ఈ రకమైన బంధుత్వము రక్త సంబంధము ద్వారా ఏర్పడుతుంది. ఈ రకమైన బంధుత్వము పటిష్టముగా ఉండి బంధుత్వ సమూహ సభ్యుల మధ్య సహకారము, ప్రేమ, అనురాగము మొదలగు అంశములను కలిగి ఉంటుంది. ఉదాహరణకు తండ్రి కుమారులు, తల్లి కుమార్తెలు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు.
2. **వైవాహిక బంధుత్వము:** ఈ రకమైన బంధుత్వము వివాహపరముగా ఏర్పడుతుంది. స్త్రీ, పురుషుల మధ్య వివాహము జరుగుట ద్వారా స్త్రీ తరుపున వారికి పురుషుని తరుపున బంధుత్వము ఏర్పడుతుంది.

పై చెప్పిన బంధుత్వము రకములతో పాటు ఈ క్రింది బంధుత్వము కూడా కలవు. అవి:

1. **ప్రాథమిక బంధుత్వము:** ఈ రకమైన బంధుత్వములో భర్త, భార్య తల్లిదండ్రులు, బిడ్డలు మొదలగు బంధుత్వములు ఉండును.
2. **గౌణ బంధుత్వము:** ఈ రకమైన బంధుత్వములో ప్రాథమిక బంధువుతో బంధుత్వము కలిగి ఉన్నవారు ఉదాహరణకు బావ, మరిది, వదిన మొదలైన వారు.
3. **తృతీయ తరహా బంధుత్వము:** ఈ రకమైన బందుత్వములో ప్రాథమిక మరియు గౌణ సంబంధ బంధుత్వాల ద్వారా ఏర్పడుతున్నవి.
4. **మాతృస్వామిక బంధుత్వము:** ఈ రకమైన బంధుత్వములో తల్లి తరుపు వారందరూ లెక్కించబడతారు. తల్లి సోదరీలు వారి కుటుంబ సభ్యులు మరియు వారి బంధువులు, సోదరు కుటుంబ సభ్యులు ఈ బంధుత్వములోనికి రారు.

5. **పితృస్వామిక బంధుత్వము:** ఈ రకమైన బంధుత్వము పూర్తిగా తండ్రి తరుపున ఏర్పడుతుంది. తండ్రి అతని సహోదరులు వారి కుటుంబ సభ్యులు ఇందులో లెక్కించబడతారు. తండ్రి సోదరీల కుటుంబాలు లెక్కించబడరు.

పైన చెప్పుకొన్న వివిధ బంధుత్వపు రకాలను బట్టి వాటి ఆచరణలు ఉంటాయి.

1. **పరిహాస సంబంధాలు:** కొన్ని రకాలైన బంధుత్వ సమూహాలు వ్యక్తుల మధ్య ఛలోక్తులు, అవహేళన, పరిహాసించుకోవటం వంటి సంబంధాలు ఉంటాయి. ఈ అవహేళన వలన వ్యక్తులు చిన్నబుచ్చుకోవడము గాని, ఇతరులు వాటిని ఆక్షేపించుట గాని జరగదు. ఉదాహరణకు బావా మరదళ్ళు, వదిన మరదళ్ళు మధ్య ఉండెడి సంబంధము. ఈ సంబంధములో సమాన హోదాలో ఉన్న ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగే పరిహాసమును సౌష్టవ పరిహాసము అని అంటారు. ఉదాహరణకు బావా మరిది వారిరువురు ఒకరినొకరు పరిహాసించుకొనవచ్చును. కాని మరియొక పరిహాస సంబంధములో ఒక బంధువుకి మాత్రమే పరిహాసించు స్వేచ్ఛ ఉంటుంది. రెండవ బంధువునికి ఆ స్వేచ్ఛ ఉండదు. దీనినే అసౌష్టవ పరిహాసము అని అంటారు. ఉదాహరణకు తాతా మనవడు.

2. **వైదొలగునడవడి - సంబంధము:** ఈ రకమైన బంధుత్వము సంబంధములో ఒకరినొకరు తప్పించుకొన ప్రయత్నిస్తారు. ఈ బంధుత్వము కల్గిన వారు ఒకరికొకరు ఎదురుగా కూర్చొనుట గాని, ముఖా ముఖి మాట్లాడుకొనుట గాని జరుగదు. ఉదాహరణకు మామా కోడలు, అత్తా అల్లుడు ఈ రకమైన బంధువుల మధ్య చనువుతో కూడిన సంబంధమేర్పడితే అది వివిధ అనర్థాలకు దారితీస్తుందని కొందరు అభిప్రాయపడినారు.

3. **సాంకేతిక సంభోదన సంబంధము:** కొన్ని రకములైన బంధుత్వ సంబంధాలలో వ్యక్తుల పేర్లను వాడరు. అనగా ఆ బంధుత్వము పేరుతోనే ఆ బంధువుని ప్రస్తావన తెస్తారు. ఉదాహరణకు భార్యలు, భర్తల గురించి ప్రస్తావించదలచినపుడు మావారు అనియో, బాబుగాడి నాన్న గారనియో, మీ అబ్బాయి అనియో ప్రస్తావిస్తారు. అదే విధముగా అత్త తన కుమార్తె భర్త ప్రస్తావన అల్లుడు గారు అని ప్రస్తావిస్తుంది.

4. **కుహన ప్రశూతి:** ఈ రకమైన బంధుత్వ సంబంధ ఆచరణలో దగ్గర బంధువులు అనుభవిస్తున్న బాధను కష్టమును వారు పంచుకొనుట. ఉదాహరణకు తోడా తెగలో భార్య గర్భవతిగా ఉన్నపుడు ఆమెపడుచున్న వేదనను భర్త తాను కూడా పడుతున్నట్లు నటిస్తాడు. ఆమె వాంతి చేసుకొంటే భర్త వాంతి చేసుకుంటున్నట్లుగా నటిస్తాడు. భార్య నేల పై పడుకున్నట్లయితే భర్త కూడా నేల పై పడుకుంటాడు. భార్య బాధతో మెలికలు తిరుగుతూంటే , భర్త కూడా బాధపడుతున్నట్లు మెలికలు తిరుగుతాడు. ఈ విధముగా దగ్గర బంధువులు పడుతున్న బాధలను తాము పడుతూ తమ బంధుత్వ దగ్గరి తనమును చూపించుటనే కుహన ప్రశూతి అని అంటారు.

## 12.5 ముగింపు:

పైన చెప్పుకొన్న విధముగా గోత్ర వ్యవస్థ టోటెమ్ వాదము బంధుత్వము, గిరిజన సామాజిక వ్యవస్థాపనలో ముఖ్యమైన భాగములుగా ఉంటూ సామాజిక వ్యవస్థాపన సజావుగా సాగుటకు తోడ్పడుతున్నవి. గోత్ర వ్యవస్థ ఆదిమ తెగ పరిపాలనకు సహకరిస్తుండగా టోటెమ్ వాదము ఆదిమ మత వ్యవస్థకు పట్టుకొమ్మగా ఉన్నవి. ఆదిమ తెగ ప్రజలలో ఐక్య భావన, ఐక్యతను పెంపొందించుటకు బంధుత్వ వ్యవస్థ దోహదము చేయుచున్నది.

## 12.6 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Clan** | : | గోత్రము |
| **Unilateral** | : | ఏకపక్ష నిర్మాణము |

| | | |
|---|---|---|
| **Matrilineal Clan** | : | మాతృస్వామిక గోత్రము |
| **Patrilineal Clan** | : | పితృస్వామిక గోత్రము |
| **Saints** | : | సత్పురుషులు |
| **Political Functions** | : | రాజకీయ ప్రకార్యాలు |
| **Exo Gamy** | : | బాహ్య వివాహము |
| **Exogamous Group** | : | బాహ్య వివాహ సమూహము |
| **Supernatural Power** | : | ప్రకృతి అతీతమైన శక్తి |
| **Tatooed** | : | పచ్చబొట్టు |
| **Blood Relationships** | : | రక్త సంబంధాలు |
| **Kinship** | : | బంధుత్వము |
| **Consanguineous Kinship** | : | రక్త సంబంధ బంధుత్వము |
| **Affinial Kinship** | : | వైవాహిక బంధుత్వము |
| **Primary Kinship** | : | ప్రాథమిక బంధుత్వము |
| **Secondary Kinship** | : | గౌణ బంధుత్వము |
| **Tertiary Kinship** | : | తృతియ తరహా బంధుత్వము |
| **Matrilineal Kinship** | : | మాతృస్వామిక బంధుత్వము |
| **Patrilineal Kinship** | : | పితృస్వామిక బంధుత్వము |
| **Joking Relations** | : | పరిహాస సంబంధాలు |
| **Avoidence Relations** | : | వైతొలగు నడవడి సంబంధము |
| **Technonamy** | : | సాంకేతిక సంభోదనా బంధము |

## 12.7 సంగ్రహ ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము - 20 మార్కులు**

1. గోత్రమును నిర్వచించి, గోత్ర లక్షణములను, ప్రకార్యములను వివరింపుము.
2. బంధుత్వమును, బంధుత్వ రకములను, బంధుత్వ సంబంధ ఆచరణలను వివరింపుము.
3. **ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములు వ్రాయుము. - 10 మార్కులు**

   1. టోటెమ్ 2. బంధుత్వము - రకాలు 3. గోత్రము - లక్షణములు

## 12.8 చదువదగిన గ్రంథములు:


1. **"Races and Cultures of India" - Dr. D.N. Majumdar**
2. **"An Introduction to Social Anthropology" - Dr. D.N. Majumdar & Madan**
3. **"The Muria and Their Gotul" - Verrier Elvin**
4. **"The Gondavana and The Gonds" - J. Singh**
5. **"Marriage and Family" - Kapadia**


**M.D. CHRISTOPHER**

పాఠం - 13

# గిరిజన సామాజిక వ్యవస్థ

## (ఆదిమ తెగ వివాహ వ్యవస్థ)

### విషయసూచిక


13.0 లక్ష్యము

13.1 ఆదిమ తెగ - వివాహము వివరణ

13.2 ఆదిమ తెగ - వివాహ పద్ధతులు

13.3 ఆదిమ తెగ - బహుభార్యత్వము - బహు భర్తృత్వము

13.4 ఆదిమ తెగ వివాహము - విడాకులు

13.5 ముగింపు

13.6 పారిభాషిక పదములు

13.7 సంగ్రహ ప్రశ్నలు

13.8 చదువదగిన గ్రంథములు


## 13.0 లక్ష్యము:

వివాహము అన్ని మానవ సమాజాలలో అతి ప్రాచీన కాలము నుండి ఉన్నటువంటి ఒక సామాజిక సంస్థ. వివాహము ద్వారా స్త్రీ, పురుషులు లైంగిక సంభోగ హక్కును పొంది తద్వారా ప్రత్యుత్పత్తి ప్రకార్యమును జరిపి సమాజమునకు జనాభా కొరత లేకుండగా చేసి, సమాజము సజావుగా సాగిపోవుటకు తోడ్పడునటువంటి ఒక ప్రక్రియ. ఆదిమ తెగ వ్యవస్థాపనలో వివాహ సంస్థ ఒక ముఖ్యమైన భాగమై యున్నది. హిందూ వివాహ వ్యవస్థకు ఆదిమ తెగ వివాహ వ్యవస్థకు ఎంతో వ్యత్యాసము ఉన్నది. ఈ పాఠములో గిరిజనుల వివాహ వ్యవస్థను విపులముగా చర్చించుట లక్ష్యము.

## 13.1 ఆదిమ తెగ - వివాహము వివరణ:

ఆదిమ తెగలో వివాహము మతపరమైన పవిత్ర భావనతో కూడుకున్నది కాదు. లైంగిక సంతృప్తిని, సంతానమును పొందుటకు, స్త్రీ, పురుషులు కలసి జీవించుటకు జరిగెడి సామాజిక ఒప్పందము వంటిది. వీరి వివాహపరమైనటువంటి సాంప్రదాయాలు పద్ధతులు, నిషేధాలు, నాగరికత సమాజములోని వివాహ వ్యవస్థకు భిన్నముగా ఉన్నవి. సహజముగా గిరిజన పురుషుడు ఒక స్త్రీని మాత్రమే వివాహమాడతాడు. ఎందుకనగా ఎక్కువ మంది భార్యలను పోషించగల ఆర్థిక స్థోమత వీరికి ఉండదు కనుక.

ఆదిమ తెగలో వివాహము జరిగే విధానము కూడా సభ్యత్వ సమాజములోని వివాహము జరిగే విధానమునకు భిన్నముగా ఉండును. ముఖ్యముగా ఆదిమ తెగ వివాహ కార్యక్రమము ఈ క్రింది రెండు విధములుగా జరుగును. వరుడు వధువు నుదుట తిలకము దిద్దుట ద్వారా వివాహతంతు ముగియును.

కొన్ని ఆదిమ తెగలలో వధూవరులు సంఘమునకు గుర్తుగా వధూవరుల రక్తమును మిశ్రమము చేస్తారు. వధూవరులకు చిన్న గాయము చేసి వారి రక్తమును కలుపుట ద్వారా వివాహతంతు ముగియును.

సహజముగా వివాహ ఊరేగింపు వరుడి గృహము నుండి బయలుదేరును కాని గోండు తెగలో వివాహ ఊరేగింపు వధువు గృహము నుండి ప్రారంభమగును. వివాహ కార్యక్రమాలలో మతపరమైన సాంప్రదాయాలు ఏవియునూ అమలు చేయబడవు. ఆదిమ తెగలో వివాహము సామాజిక సంబరము వంటిది. వివాహ సందర్భముగా మధ్యము సేవించుట, నృత్యములు చేయుట, విందు ఆరగించుట మొదలగు అంశములు ఉండును. వీరి వివాహ పద్ధతులు ఈ క్రింది విధముగా ఉన్నవి.

## 13.2 ఆదిమ తెగ - వివాహ పద్ధతులు:

1. **సేవా వివాహము:** ఇది అతి ప్రాచీనమైనటువంటి వివాహ పద్ధతి. ఈ రకమైన వివాహ పద్ధతి ఆదిమ సమాజాలలో ఎక్కువగా అమలులో ఉండేది. ఈ వివాహ పద్ధతిని హిందూ వివాహ అష్ట పద్ధతులలోని అసుర వివాహ పద్ధతితో పోల్చవచ్చును. కన్యాశుల్కము చెల్లించి స్త్రీని పరిణయమాడే ఆర్థిక స్థోమత లేని పురుషుడు కాబోయే మామగారి ఇంటిలో కన్యాశుల్కమునకు సరిపడు మేరకు పరిహారముగా తన సేవలను అందించి వారికి చాకిరి చేస్తాడు. ఈ విధముగా తన సేవలను అందించి స్త్రీని పరిణయమాడుట వలన దీనికి సేవ వివాహమని పేరు వచ్చింది. ఈ విధముగా వివాహము చేసుకొను పురుషుని లమ్‌నాయ్ అని లమ్‌సేనా అని వ్యవహరిస్తారు. తన సేవలను పురుషుడు అందించుటయే కాకుండా కాబోయే మామగారి యొక్క మన్నన పొందవలెను. లేకుంటే ఈ అవకాశము మరియొక పురుషునికి ఇచ్చి ఇతనిని పంపివేయుట జరుగుతుంది. సేవలను అందించు కాలములో పురుషుడు తాను వివాహమాడబోయే స్త్రీతో మాడలాడ వచ్చును గాని, లైంగిక సంబంధము పెట్టుకోరాదు.

2. **పరిగ్రహణ వివాహము:** ఈ రకమైన వివాహ పద్ధతిలో వరుడు వధువును బలాత్కారముగా తీసుకొనిపోయి వివాహమాడిన తరువాత సమాజ గుర్తింపును పొందుతాడు. వధువు తరుపు వారిని హింసించి గాని, గాయపరచి గాని బలాత్కారముగా స్త్రీని కొనిపోవచ్చును. ఈ ప్రక్రియలో కొన్ని సందర్భములలో స్త్రీ తనకు తానుగా సహకరించవచ్చును లేదా స్త్రీ యొక్క ఆడపడుచులు దీనికి సహకరించవచ్చును. కొన్ని సందర్భాలలో తాను కోరుకున్న స్త్రీ వచ్చు దారిలో అడ్డముగా ఉండి అకస్మాత్తుగా ఆమె నుదుట తిలకము దిద్దుట ద్వారా కూడా ఈ రకమైన వివాహములు జరుగుతూ ఉంటాయి. ఈ రకమైన వివాహ పద్ధతి సంతాల్, ముండా, గోండ్ మరియు నాగా తెగలలో ఎక్కువగా అమలులో ఉన్నది.

3. **పరస్పర అవగాహనతో సహపలాయన వివాహము:** గోండ్, సవర, కొండదొర మొదలగు తెగలలో ఈ వివాహ పద్ధతి అమలులో ఉన్నది. ఈ వివాహ పద్ధతిని హిందూ అష్ట వివాహ పద్ధతులలోని గాంధర్వ వివాహ పద్ధతితో పోల్చి చెప్పవచ్చును. యువతీ, యువకులు పరస్పర అవగాహనతో ఒకరినొకరు అర్థము చేసుకొని వివాహమునకు సిద్ధపడినప్పుడు ఆ వివాహమునకు పెద్దలు అంగీకారము తెలపనిచో వీరు పలాయనము చేసి వివాహము చేసుకొంటారు. వారి తల్లిదండ్రులు ఈ వివాహమునకు సమ్మతి తెలుపునంత వరకు వారు తిరిగి రారు. బీహారులోని హెూ తెగ వారు ఈ రకమైన వివాహమును "రాజ్‌కుషి" వివాహముగా పిలుస్తారు. ఈ రకమైన వివాహములో కన్యాశుల్క సమస్య ఉండదు.

4. **వినిమయ వివాహము:** ఈ రకమైన వివాహమును కుండమార్పిడి వివాహమని అందురు. ఈ వివాహములో వరుడు తన సోదరిని వేరే గృహములోని వరునికి వధువుగా సమర్పించి అతని సోదరిని ఇతడు భార్యగా స్వీకరిస్తాడు. ఇటువంటి వివాహముల ద్వారా రెండు కుటుంబాల మధ్య సంబంధాలు పటిష్టముగా ఏర్పడతాయి. యురాలి, ఖోటియా తెగలలో ఈ వివాహము ఎక్కువగా అమలులో ఉన్నది. ఈ రకమైన వివాహ పద్ధతిలో కూడా కన్యాశుల్క ప్రస్థావన ఉండదు.

5. **పరీక్షావతిధి వివాహము:** ఈ రకమైన వివాహ పద్ధతిలో పురుషుడు తను కోరుకున్న యువతి గృహములో కొంత కాలముపాటు నివసిస్తాడు. అతడు ఆ విధముగా నివసిస్తున్న కాలములో కన్యా గృహస్తులు అతని ప్రవర్తనను, అలవాట్లను, పద్ధతులను గమనిస్తూ ఉంటారు. ఒక వేళ ఆ కుటుంబీకులకు పురుషుని నడవడి నచ్చినట్లైతే కన్యాశుల్కమును నిర్ణయించి వివాహము జరిపిస్తారు. ఒక వేళ అతని ప్రవర్తన నడవడి నచ్చకపోయినట్లైయితే అతడు వారి గృహములో నివసించిన కాలములో అతనికి

అయిన ఖర్చును కట్టించుకొని అతనిని వెళ్ళిపొమ్మని అడుగుతారు. పురుషుడు స్త్రీ గృహములో నివసించు కాలములో ఆమెను కలుసుకొన వచ్చును కాని లైంగిక సంభోగము జరుపకూడదు. ఈ రకమైన వివాహ పద్ధతి అస్సాంలోని "కుకి" ఆదిమ తెగలో ఉన్నది.

6. **ప్రయోగ వివాహము:** ఈ రకమైన వివాహము పరీక్షలు నిర్వహించుట ద్వారా జరుగుతూ ఉంటాయి. యువకులకు వివిధ పరీక్షలు నిర్వహించి వాటిలో విజయము పొందిన వారు తమకు నచ్చిన కన్యను వివాహము చేసుకొనవచ్చును. ఆదిమ తెగ ప్రజలు ప్రమాదకరమైన అడవులలో, కొండ ప్రాంతాలలో నివసిస్తూ ఉంటారు కనుక యువకులు ధైర్య సాహసాలు కలిగి యుండవలెను. వివాహము పేరుతో ధైర్యసాహసాలతో కూడిన పరీక్షలు నిర్వహిస్తారు. ఉదాహరణకు భిల్ తెగలో జరిపెడి ఈ క్రింది పరీక్షను "గోల్‌గటేట్" అని పిలుస్తారు. వివాహమునకు సిద్ధపడిన యువతీ, యువకులను ఒక స్థలము వద్దకు పిలుస్తారు. ఒక పొడమైన కర్రను భూమిలో పాతి దాని చివర భాగమున ఒక పళ్ళెమును పెట్టి దానిలో ఒక కొబ్బరి కాయ, కొన్ని పండ్లను, మిఠాయిలను ఉంచుతారు. ఆ స్థంభము చుట్టూ యువతులు వలయాకారములో దడిగా నిలబడతారు. వారి వెనుక యువకులు వలయాకారములో మరియొక దడిగా నిలబడతారు. వివాహమునకు సిద్ధపడిన యువకుడు పురుష వలయాన్ని చేధించుకొని, స్త్రీ వలయాన్ని కూడా ఛేదించుకొని స్థంభము పైకి ఎగబ్రాకి పళ్ళెములోని కొబ్బరికాయ పగలుగొట్టి దానిలో ఉంచిన పండ్లను, మిఠాయిలను తిని క్రిందికి దిగి వచ్చిన తరువాత తనకు నచ్చిన స్త్రీని వివాహము కొరకు ఎన్నుకొనవచ్చును. యువకుడు స్థంభమును ఎక్కుచున్నప్పుడు అతనిని నివారించుటకు చాలా ప్రయత్నములు చేస్తారు. కాని వాటన్నింటిని అధిగమించి యువకుడు విజయము సాధిస్తే తాను కోరుకున్న యువతితో వివాహము జరుగుతుంది.

7. **కన్యాశుల్క వివాహము:** స్త్రీకి ఆర్థిక విలువ ఉన్న ఆదిమ తెగలలో కన్యాశుల్క వివాహ పద్ధతి ఎక్కువగా అమలులో ఉంది. కన్యాశుల్కమనగా వరుడు, వధువు తల్లిదండ్రులకు కొంత ధనమును శుల్కముగా చెల్లించి వివాహము చేసుకొనుట. స్త్రీ ఆర్థిక గుర్తింపును పొంది ఉన్నప్పుడు ఆమెను వివాహము ద్వారా ఒక పురుషునికి ఇచ్చి వేయుట వలన ఆ కుటుంబమునకు కొంత నష్టము వాటిల్లుతుంది. కనుక, ఆ నష్టమును భర్తీ చేయుటకు స్త్రీ తల్లిదండ్రులు ఆమె కన్యాశుల్కమును నిర్ణయించి అది చెల్లించినప్పుడే ఆమెకు వివాహము జరిపిస్తారు. ఈ రకమైన వివాహము చేసుకొన్న స్త్రీ మరియొక పురుషునితో వెళ్ళిపోయినప్పుడు ఆమె రెండవ భర్త మొదటి భర్తకు కన్యాశుల్కము చెల్లిస్తాడు. ఈ రకమైన వివాహ పద్ధతి నాగా మరియు హొ తెగలలో అమలులో ఉన్నది.

8. **అనాహుత వివాహము:** ఈ రకమైన వివాహ పద్ధతిలో యువతి తాను కోరుకున్న యువకునితో వివాహము జరగనప్పుడు, తాను కోరుకున్న యువకుడు కాని, అతని తల్లిదండ్రులు కాని వివాహమునకు అంగీకరించనప్పుడు యువకుని గృహములోనికి బలవంతముగా ప్రవేశించి వారి పెట్టు హింసలను, నిందనలను, అవహేళనలను భరిస్తూ ఓపికతో అక్కడే ఉంటుంది. యువకుని గృహ సభ్యులు ఆమెను నిర్ణీత కాలము లోపుగా బయటకు పంపలేక పోయినట్లయితే ఆమె కోరుకున్న యువకునితో వివాహము జరిపించవలయును. ఈ నిర్ణీత కాలము తెగ, తెగకు వేరుగా నిర్ణయింపబడి ఉంటుంది. ఈ రకమైన పద్ధతి "ఓరాన్", "హొ", "బిరోహోర్" తెగలలో అమలులో ఉన్నది.

పై చెప్పుకున్న ఎనిమిది పద్ధతులే కాకుండా ఈ క్రింది రెండు వివాహ పద్ధతులు కూడా ఆదిమ వివాహ వ్యవస్థలో అమలులో ఉన్నవి. అవి:

1. **దేవర న్యాయము:** ఈ రకమైన వివాహములో ఒక పురుషుడు తన సహోదరుడు చనిపోయినట్లయితే అతని భార్యను వివాహమాడతాడు. ఈ వివాహ పద్ధతి "సంతాల్", "గోండ్" మరియు "ఖరియా" తెగలలో అమలులో ఉన్నది.

2. **భార్యా భగిని న్యాయము:** ఈ రకమైన వివాహములో పురుషుడు తన భార్య మరణించినచో ఆమె అవివాహిత సోదరిని వివాహమాడును. ఈ వివాహ పద్ధతి "గోండ్" మరియు "ఖరియా" తెగలలో పాటించబడుచున్నది.

## 13.3 ఆదిమ తెగ - బహుభార్యత్వము - బహు భర్తృత్వము:

ఆదిమ తెగ వివాహ వ్యవస్థలో ఉన్న కొన్ని వివాహ రూపములు ఈ క్రింది విధముగా ఉన్నవి. అవి:

1. **బహు భార్యత్వము:** ఈ రకమైన వివాహ రూపములో పురుషుడు ఏక కాలములో ఇద్దరు కంటే ఎక్కువ మంది స్త్రీలను భార్యలుగా కలిగి ఉంటారు. ఈ వివాహ రూపము "నాగ", "వేగ", "తోట" మరికొన్ని ఆదిమ తెగలలో ప్రచారములో ఉన్నవి. ఈ వివాహ రూపమునకు ఈ క్రింది కారణములు దోహదమైనవి. అవి:

   ఎ. **నిర్భంధమైన బ్రహ్మచర్యము:** కొన్ని ఆదిమ తెగలలో భార్య గర్భవతి అని నిర్ధారింపబడిన దినము నుండి ఆమె బిడ్డను ప్రసవించి, ఆ బిడ్డ తల్లి పాలు మరచి పోవునంత కాలము వరకు భర్త ఆమెతో లైంగిక సంభోగము జరుపకూడదు. ఈ రకమైనటువంటి నిర్భంధ బ్రహ్మచర్య ఆచారము వలన పురుషుడు తన కామ వాంఛను క్రమ పద్ధతిలో తీర్చుకొనుటకు మరియొక స్త్రీని వివాహమాడెడి వాడు.

   బి. **సామాజిక ప్రతిష్ఠ:** కొన్ని ఆదిమ తెగలలో పురుషుని యొక్క సామాజిక ప్రతిష్ట అతని భార్యల సంఖ్య పై ఆధారపడి ఉండేది. అందువలన ప్రతి పురుషుడు తనకు అర్హత, సామర్థ్యము, ఆర్థిక స్థోమత లేకున్నప్పటికిని అనేక మంది స్త్రీలను వివాహమాడెడి వాడు. కికూ తెగలలో ఈ రకమైన వివాహము చేసుకొన్న పురుషుడు ధనవంతుడుగా పరిగణింపబడుతాడు.

   సి. **ఆర్థిక అవసరత:** వ్యవసాయము ముఖ్యవృత్తిగా కలిగియున్న ఆదిమ తెగలలో వ్యవసాయ పనులను చేయుటకు సంఖ్యా బలము అవసరము. బయట వారిని కూలీకి పెట్టుకొని వారికి జీతము ఇచ్చుట కంటే అనేక మంది స్త్రీలను వివాహమాడి తద్వారా కుటుంబ సంఖ్యను పెంచుకొని తన పనులు తామే నిర్వహించుకొనుట వలన బయట వారికి జీతము క్రింద ధనము వ్యయము చేయనక్కరలేదు. ఉదాహరణకు పురుషులు పొలము పనులు, స్త్రీలు గృహ పనులు, పిల్లలు పశుగ్రాసము కోయుట, పశువులను మేపుట మొదలగు పనులను చేస్తుంటారు.

   డి. **స్త్రీ జనాభా అధికముగా ఉన్నప్పుడు:** ఏ తెగలో స్త్రీల సంఖ్య, పురుషుల సంఖ్య కన్నా ఎక్కువగా ఉంటుందో ఆ తెగలో ఈ వివాహ రూపము తప్పని సరిగా ఆచరింపబడుతుంది.

   ఇ. **ఆచార సాంప్రదాయము:** కొన్ని ఆదిమ తెగలు ఈ వివాహ రూపమును ఆ తెగ ఆచారముగా భావించి ఈ వివాహమును అమలు చేస్తుంటాయి.

   ఎఫ్. **స్త్రీ అభ్యర్థన ఆధారముగా:** కొన్ని ఆదిమ తెగలలో స్త్రీలు తమ గృహపరమైన పనులను చేసుకొన లేక తమకు సహాయము చేయుటకు మరి యొక స్త్రీని వివాహమాడమని భర్తను కోరుట వలన ఈ వివాహ రూపము అభివృద్ధి చెందును.

   జి. **పుత్ర సంతానము కొరకు:** ఒక వేళ మొదటి భార్య గొడ్రాలు అయితే కేవలము సంతానము కొరకు మరి కొంత మంది స్త్రీలను వివాహమాడుట కూడా ఒక కారణముగా బహు భార్యత్వమునకు చెప్పవచ్చును.

**బహు భార్యత్వము - లాభాలు:** బహు భార్యత్వ వివాహ రూపములో ఈ క్రింది లాభములు ఉన్నవి. అవి:

1. ఈ వివాహమును సామర్థ్యము కలిగిన, ధనవంతులైన పురుషుల విషయములో జరుగుతుంది. కనుక శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన సంతానము కలుగుతుంది.
2. పురుషునికి కావలసిన వెరైటి తన గృహము నందే అతనికి లభిస్తుంది కనుక అవినీతికి పాల్పడు అవసరత ఉండదు.

**బహు భార్యత్వము - నష్టాలు:** పై చెప్పుకున్న ఏవో కొద్దిపాటి లాభాలు ఉన్నప్పటికిని ఈ క్రింది నష్టములు కలవు. అవి:

1. భర్త ప్రేమను, అనురాగాన్ని, సంపదను పొందే విషయములో భార్యలలో కలతలు ఏర్పడును.
2. స్త్రీలు నైతికంగా పతనం కావచ్చును.
3. కుటుంబ సంఖ్య నానాటికి పెరిగి ఆ కుటుంబము పేదరికమున ప్రవేశింపవచ్చును.
4. జనాభా సమస్య ఉత్పన్నమగును.

2. **బహు భర్తృత్వము:** ఏక కాలంలో స్త్రీ ఒకరి కంటె ఎక్కువ మంది పురుషులను భర్తలుగా కలిగి ఉన్న స్థితి. ఈ రకమైన వివాహ ఆచారము డెహరాడూన్ లోని "ఖాస్", కేరళలోని "తాయాన్", "కురుంబ్", "కోట్" తెగలలోను, నీలగిరిలోని "తోడా" తెగలలో ఉన్నది. దక్షిణ భారతదేశములోని నాయర్లలలో కూడ అమలులో ఉన్నది. బహు భర్తృత్వము వివాహము రెండు రకములు అవి:

    1. **సహోదర బహు భర్తృత్వము:** ఈ రకమైన బహు భర్తృత్వములో స్త్రీ యొక్క భర్తలందరు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములై ఉంటారు. వీరిలో అగ్రజుడు ఆ స్త్రీ సంతానమునకు తండ్రి వలె వ్యవహరిస్తాడు. డెహ్రాడూన్‌లోని "ఖాస్" తెగను అధ్యయనము చేసిన ఒక కుటుంబమునకు చెందిన పురుషుడు ఒక స్త్రీని వివాహమాడినప్పుడు అతని సహోదరులందరు ఆ స్త్రీకి భర్తలుగా పరిగణింపబడతారు. వివాహ కాలము నాటికి యుక్త వయసు పొందని సహోదరుడు, వివాహ అనంతరము పుట్టిన సహోదరుడు కూడా ఆమె భర్తలు వలె పరిగణింపబడతారు. ఒక వేళ చిన్న సహోదరుడు ఒక స్త్రీని వివాహమాడితే అతని అన్నలకు ఆమె పై అధికారము ఉండదు. సహజముగా పెద్ద సోదరుడు కొన్ని ప్రత్యేకమైన హక్కులను ఆ స్త్రీ పై కలిగియుంటాడు.

    2. **సహోదరేతర బహు భర్తృత్వము:** ఈ రకమైన బహు భర్తృత్వములో స్త్రీ యొక్క భర్తలు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములై యుండరు. వేరు వేరు కుటుంబాలకు చెందిన వారై ఉంటారు. వీరిలో ఎవరో ఒకరు ఆ స్త్రీ సంతానమునకు తండ్రి వలె వ్యవహరిస్తారు. స్త్రీ ఒక భర్తతో నివసిస్తున్నప్పుడు మిగిలిన భర్తలకు ఆమె పై ఆధికారము ఉండదు. కొన్ని సందర్భములలో స్త్రీ తన తల్లిదండ్రుల గృహము నందే ఉంటుంది. ఆమె భర్తలు ఆమె దగ్గరకు వచ్చిపోతూ ఉంటారు. ఈ రకమైన బహు భర్తృత్వము మలబారు లోని నాయర్లలో "లంగూ" తెగలో ఆచారముగా ఉన్నది. ఈ రకమైన వివాహములో స్త్రీ ఆస్తి పై హక్కును కలిగి ఉంటుంది.

**బహు భర్తృత్వము - కారణాలు:**

1. **పేదరికము:** తనకు తానుగా ఒక స్త్రీని వివాహమాడి ఆమెను పోషించగలిగిన ఆర్థిక స్థోమత లేని పురుషుడు తన లాంటి పేదరికపు స్థితిలో ఉన్న మరి కొంత మంది పురుషులను కలుపుకొని ఒక స్త్రీని వివాహమాడి ఆమె ఖర్చును పంచుకుంటారు. లడక్ ప్రాంతములోని ఆదిమ తెగలలో కూడ పేదరికము వలన బహు భర్తృత్వము పాటింపబడుతుంది.

2. **స్త్రీ సంఖ్య ఎక్కువగా ఉండుట:** వెస్టర్ మార్క్ అభిప్రాయములో స్త్రీల సంఖ్య పురుష సంఖ్యతో పోల్చినపుడు తక్కువగా ఉండుట వలనే నీలగిరి లోని "తోడా" తెగలో బహు భర్తృత్వ ఆచారము అమలులో ఉన్నది.

    పై చెప్పుకున్న కారణములే కాకుండగా స్త్రీలను ఆర్థిక పరముగా నిరుపయోగముగా భావించుట, జనాభాను తగ్గించాలి, అనే కోర్కె, సమిష్టి కుటుంబ వ్యవస్థను కాపాడాలి అనే కోర్కె మొదలగున్నవి కూడా బహు భర్తృత్వము అభివృద్ధి చెందుటకు తోడ్పడినవి.

**బహుభర్తృత్వము - నష్టాలు:**

1. స్త్రీ ఆరోగ్యము తగ్గి సుఖ వ్యాధులు ప్రబలుట
2. స్త్రీ గొడ్రాలుగా మారుట
3. కాలక్రమేణా తక్కువ జనాభా సమస్య ఏర్పడుట
4. విడాకుల సంఖ్య పెరుగుట

**వివాహపరమైన నిషేధాలు:** ఆదిమ తెగలలో వివాహమునకు సంబంధించి కొన్ని నిషేధాలు అమలులో ఉన్నవి. అవి:

1. **బాహ్య వివాహము:** E.A. Hoebel అభిప్రాయంలో కులము వెలుపల, తెగ వెలుపల, గోత్రము వెలుపల మరియు టోటెమ్ వెలుపల జరుగు వివాహము బాహ్య వివాహము. దాదాపుగా భారత దేశములోని అన్ని ఆదిమ తెగలలో బాహ్య వివాహ నిషేధము అమలులో ఉన్నది. "ఖాసి" తెగలో గోత్రపరమైన బాహ్య వివాహము ఆచారముగా ఉండగా, "ముండా" తెగలో గ్రామపరమైన బాహ్య వివాహ ఆచారము ఉన్నది.

   **బాహ్య వివాహము - కారణాలు:** Risley అభిప్రాయంలో నూతనత్వము బాహ్య వివాహమునకు కారణమై ఉండగా, Wester Mark అభిప్రాయములో రక్త సంబంధీకుల మధ్య వివాహములను నిషేధించుట బాహ్య వివాహమునకు ముఖ్య కారణము, మరి కొందరి అభిప్రాయములో టోటెమ్ గోత్రపరమైన వివాహ నిషేధాలు బాహ్య వివాహమునకు ముఖ్య కారణము.

2. **అంతర్వివాహము:** E.A. Hoebel అభిప్రాయములో అంతర్వివాహము అనగా ఏ కులము వారు ఆ కులములోని వారిని, ఏ తెగ వారు ఆ తెగలోని వారిని, ఏ తరగతి వారు ఆ తరగతిలోని వారిని మాత్రమే వివాహమాడుతారు.

   **అంతర్వివాహము - కారణాలు:**

   ఎ. భౌగోళిక ఏర్పాటు
   బి. కొత్త వారి యెడల ఉండెడి భయము
   సి. సంస్కృతి పరమైన వ్యత్యాసములు
   డి. ఆదిమ తెగ వ్యాపార రహస్యాలు బయట వారికి తెలియకుండుటకు

## 13.4 ఆదిమ తెగ వివాహము - విడాకులు:

ఆదిమ తెగ వివాహ వ్యవస్థలో విడాకులకు నిర్దిష్టమైన నిబంధనలు లేవు. ఆదిమ తెగలో ఎక్కువ సార్లు విడాకులు పొందిన స్త్రీ ఎనలేని గౌరవము పొందుతుంది. "కొరవ" ఆదిమ తెగలో ఏడుసార్లు విడాకులు పొందిన స్త్రీని మతపరమైన, సామాజిక పరమైన సందర్భాలలో నాయకురాలుగా గుర్తిస్తారు.

కొరవ తెగలో భర్త భార్యను గృహము నుండి వెళ్ళి పొమ్మని అడిగి ఆమెను పోషించడం మాని వేయుట ద్వారా విడాకులు మంజూరు అగును.

"భిల్" తెగలో విడాకులు ఇవ్వదలచుకున్న పురుషుడు గ్రామ పంచాయితీ వారి సమక్షంలో తన తలపాగ నుండి చిన్న గుడ్డ ముక్కను కత్తిరించి ఆమె చేతిలో పెట్టి ఇక నుండి ఆమెను తన సహోదరిగా భావిస్తున్నాను అని చెపుతాడు. ఆమె ఆ గుడ్డ ముక్కను తన తండ్రి గృహము నందు వ్రేలాడ తీస్తుంది. ఒక నెల కాలము పాటు ఆ గుడ్డ ముక్క అలా వ్రేలాడుతూ ఉన్నట్లు అయితే విడాకులు మంజూరు అయినట్లే.

"మురియా" తెగలో స్త్రీ వేరొక పురుషుని వివాహమాడిన సందర్భములో రెండవ పురుషుడు మొదట పురుషునికి నష్ట పరిహారము చెల్లించినప్పుడే ఆ స్త్రీకి విడాకులు మంజూరు చేయబడుతుంది.

**విడాకులు - కారణములు:** ఆదిమ తెగలలో విడాకులు చెప్పుకోదగిన కారణములు లేవు. అయినప్పటికి ఈ క్రింది పరిస్థితులలో విడాకులు కోరబడతాయి. అవి:

1. భార్య గృహ పనులు చేయనప్పుడు
2. గొడ్రాలై ఉన్నప్పుడు
3. లైంగిక సంభోగము జరుపనప్పుడు
4. ఘర్షణ స్వభావము కలిగి ఉన్నప్పుడు
5. వ్యభిచార నేరారోపణ
6. భర్త సోమరి వాడై ఉన్నప్పుడు

ఆదిమ తెగలో విడాకుల పరముగా స్త్రీ, పురుషులు సమానమైన హక్కును కలిగి ఉన్నారు.

## 13.5 ముగింపు:

పైన చెప్పుకున్న ఆదిమ తెగ వివాహ వ్యవస్థలో చెప్పుకోదగిన పరివర్తన సంభవించింది. సభ్య నాగరిక సమాజముతో సంబంధాలు పెట్టుకోవడం వలన ఈనాడు ఆదిమ తెగ ప్రజలు విద్యా, వైద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో పాల్గొంటూ వారి వివిధ సామాజిక సంస్థలలో పరివర్తనలు తీసుకువస్తున్నారు. వీరిలో ఈనాడు ఏక వివాహ వ్యవస్థ అమలులో ఉన్నది. కాని ఇప్పటికి కొన్ని వందల తెగలు నాగరిక సమాజముతో సంబంధాలు పెట్టుకొనకుండా, తమ సామాజిక వ్యవస్థలో మార్పు రానీయకుండా అడవులలో, కొండలలో జీవించుచూ ఉన్నారు.

## 13.6 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Tribal People** | : | గిరిజనులు |
| **Marriage by Service** | : | సేవా వివాహాలు |
| **Marriage by Capture** | : | పరిగ్రహణ వివాహము |
| **Mutual Consent and Elopement** | : | పరస్పర అవగాహనతో సహ పలాయన వివాహము |
| **Marriage by Exchange** | : | వినిమయ వివాహము |
| **Probationary Marriage** | : | పరిక్షావధి వివాహము |
| **Marriage by Test** | : | ప్రయోగ వివాహము |
| **Bride Price** | : | కన్యాశుల్క వివాహము |
| **Intrusion Marriage** | : | అనావృత వివాహము |
| **Levirate** | : | దేవర న్యాయము |
| **Sorrorate** | : | భార్య భగిని న్యాయము |
| **Vermillion** | : | తిలకము |
| **Mixing of Blood** | : | రక్త మిశ్రమము |
| **Polygyny** | : | బహు భార్యత్వము |
| **Enforced Celibecy** | : | నిర్బంధ బ్రహ్మచర్యము |
| **Social Prestige** | : | సామాజిక ప్రతిష్ట |
| **Barren** | : | గొడ్రాలు |
| **Polyandry** | : | బహు భర్తృత్వము |

| | | |
|---|---|---|
| **Addphic or Fraternal Polyandry** | : | సహోదర బహు భర్తృత్వము |
| **Non Fraternal Polyandry** | : | సహోదరేతర బహు భర్తృత్వము |
| **Divorce** | : | విడాకులు |
| **Taboos** | : | నిషేధాలు |
| **Exogamy** | : | బాహ్యా వివాహము |
| **Endogamy** | : | అంతర్వివాహము |
| **Quarrelsome Nature** | : | ఘర్షణ స్వభావము |

## 13.7 సంగ్రహ ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము - 20 మార్కులు**

1. ఆదిమ తెగ వివాహ పద్ధతిని వివరింపుము.
2. బహు భార్యత్వము, బహు భర్తృత్వమును వివరింపుము.

**ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములు వ్రాయుము. - 10 మార్కులు**

ఎ. ఆదిమ తెగ - విడాకులు బి. బాహ్యా వివాహము సి. అంతర్వివాహము

## 13.8 చదువదగిన గ్రంథములు:


1. **"Races and Cultures of India" - Dr. D.N. Majumdar**
2. **"An Introduction to Social Anthropology" - Dr. D.N. Majumdar & Madan**
3. **"The Muria and Their Gotul" - Verrier Elvin**
4. **"The Gondavana and The Gonds" - J. Singh**
5. **"Marriage and Family" - Kapadia**


**M.D. CHRISTOPHER**

పాఠం - 14

# గిరిజన సామాజిక వ్యవస్థ

## (గిరిజన కుటుంబము)

### విషయసూచిక




14.0 లక్ష్యము

14.1 ఆదిమ తెగ కుటుంబము - వివరణ

14.2 కుటుంబము - రకాలు

14.3 కుటుంబము - లక్షణాలు

14.4 కుటుంబము - ప్రకార్యాలు

14.5 ముగింపు

14.6 పారిభాషిక పదములు

14.7 సంగ్రహ ప్రశ్నలు

14.8 చదువదగిన గ్రంథములు


## 14.0 లక్ష్యము:

ప్రపంచములోని అన్ని సమాజాలలో కుటుంబ వ్యవస్థ ప్రాచీన కాలము నుండి ఉన్నది. సామాజిక వ్యవస్థాపనకు కుటుంబ సంస్థ చాలా ముఖ్యమైనది. తండ్రి, తల్లి వారి సంతానము లేక దత్తత చేసుకున్న సంతానము కలిసి ఒక గృహములో నివసించడాన్ని కుటుంబము అని అర్థము చేసుకొనవచ్చును. కుటుంబ వ్యవస్థ పటిష్టముగా లేకున్నట్లయితే సామాజిక వ్యవస్థాపన సజావుగా సాగలేదు.

## 14.1 ఆదిమ తెగ కుటుంబము - వివరణ:

ఆదిమ తెగ సామాజిక వ్యవస్థాపనలో కుటుంబమునకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఆదిమ తెగ వివాహ వ్యవస్థ ఆదర్శాలలో కుటుంబ నిర్మాణము ఒకటి. స్త్రీ, పురుషులు వివాహ బంధము ద్వారా భార్యా, భర్తలుగా గుర్తింపబడి, లైంగిక సంపర్కము ద్వారా సంతానమును పొంది ఆ విధముగా కుటుంబమును ఏర్పరచుకుంటారు. కుటుంబ సభ్యులకు రక్షణ, వారి అవసరములను తీర్చుట, సమాజములో వారు ఏ విధముగా జీవించవలెనో తెలియచేసి సమాజములో వారు మనుగడ సాగించుటకు వారిని తయారు చేస్తుంది. కుటుంబమును అవగాహన చేసుకొనుటకు ఈ క్రింది నిర్వచనములను పరిశీలింపుము.

1. Maciver అభిప్రాయం ప్రకారము స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాలను నిర్దిష్టపరచి సంతానమును పొందుట, వారిని పెంచి పెద్ద చేయు ఒక సమూహము.

Eliott మరియు Merill అభిప్రాయములో కుటుంబము అనగా భర్త, భార్య మరియు పిల్లలతో నిర్మాణమై ఉన్నటువంటి ఒక జైనిక సమూహము.

Nimkoff అభిప్రాయములో కుటుంబము అనగా భర్త, భార్య మరియు వారి పిల్లలు లేదా భర్త, భార్య లేదా భర్త పిల్లలు లేదా భార్యా పిల్లలు కలిసి ఉండెడి ఒక సమూహము.

## 14.2 కుటుంబము - రకాలు:

కుటుంబము కొన్ని ప్రాతిపదికలు ఆధారముగ ఈ క్రింది రకములుగా చెప్పవచ్చు. అవి:

**1. అధికారమును ఆధారము చేసుకొని:**

**ఎ. పితృస్వామిక కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో కుటుంబ అధికారము యావత్తు పురుషుని చేతిలో ఉంటుంది. కుటుంబ పరిపాలన, ఆస్తి ఇతని ఆధ్వర్యములో ఉండును. కుటుంబములోని సభ్యులందరు ఇతని ఆజ్ఞలకు లొంగి ఉండవలెను. ఈ రకమైన పితృస్వామిక కుటుంబాలు హెబ్రీయాలలో, గ్రీకులలో, రోమన్‌లలో, ఆర్యులలో అమలులో ఉండేవి. పితృస్వామిక కుటుంబము ఈ క్రింది లక్షణములను కలిగి ఉండేది. అవి:

ఎ. వివాహ అనంతరము భార్య, భర్త గృహమునకు వచ్చి నివసించును.
బి. కుటుంబ ఆస్తికి ఏకైక అధిపతి తండ్రి.
సి. సంతానము తండ్రి ద్వారా గుర్తింపబడి, తండ్రి కుటుంబ నామధేయము ద్వారా పిలువబడుతుంది.
డి. తండ్రి ఆస్తి మాత్రమే పిల్లలు సంక్రమించుకో గలుగుతారు.

**బి. మాతృస్వామిక కుటుంబము:** ఈ రకమైన కుటుంబాలలో తల్లి కుటుంబ అధికారమును కలిగి ఉంటుంది. కుటుంబములోని పురుషులకు ఏ ప్రాముఖ్యత ఉండదు. కుటుంబ పరిపాలన, ఆస్తి స్త్రీ ఆధీనములో ఉండును. మాతృస్వామిక కుటుంబము ఈ క్రింది లక్షణములను కలిగి ఉన్నది. అవి:

ఎ. వివాహ అనంతరము భర్త, భార్య గృహమునకు వెళ్ళి నివసించును.
బి. సంతానము తల్లి ద్వారా మాత్రమే గుర్తించబడుతుంది.
సి. కుటుంబ అధికారము భార్య చేతిలో ఉంటుంది.
డి. ఆస్తి తల్లి ద్వారా కుమార్తెలకు మాత్రమే సంక్రమిస్తుంది.

**2. నిర్మాణమును ఆధారము చేసికొని:** కుటుంబము రెండు రకములు. అవి:

**ఎ. వ్యష్టి కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో తండ్రి, తల్లి వారి సంతానము ఉంటుంది. కుమారుల, కుమార్తెల వివాహ అనంతరము తల్లిదండ్రులను విడిచి వెళ్ళవలెను.

**బి. సమిష్టి కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో తల్లి, తండ్రి వారి కుమారులు, కుమారుల సంతానము, అవివాహిక కుమార్తెలు మరియు తండ్రి దగ్గర బంధువులు కలిసి నివసిస్తుంటారు.

**3. నివాసమును ఆధారము చేసుకొని:** కుటుంబము రెండు రకములు. అవి:

**ఎ. మాతృస్వామిక నివాస కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో పురుషుడు వివాహ అనంతరము తన తల్లిదండ్రుల గృహమును విడిచి భార్య నివాసమునకు వెళ్లి అక్కడ ఆమెతో నివసించును.

**బి. పితృస్వామిక నివాస కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో వివాహ అనంతరము భార్య తన తల్లిదండ్రుల నివాసమును విడిచి భర్త నివాసమునకు వెళ్ళి ఆయనతో జీవించును.

**4. వివాహమును ఆధారము చేసికొని:** కుటుంబము మూడు రకములు. అవి:

**ఎ. బహు భార్యత్వ కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో పురుషుడు తాను వివాహమాడిన స్త్రీలతో నివసిస్తుంటాడు.

బి. **బహు భర్తృత్వ కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో భార్య తాను వివాహమాడిన భర్తలతో నివసిస్తూ ఉంటుంది.

సి. **ఏక వివాహ కుటుంబము:** ఈ రకమైన కుటుంబములో ఒక పురుషుడు, ఒక స్త్రీ భార్య భర్తలుగా, వారి సంతానంతో నివసిస్తూ ఉంటారు.

## 14.3 కుటుంబము - లక్షణాలు:

కుటుంబము ఈ క్రింది లక్షణములను కలిగి ఉన్నది. అవి:

1. **లైంగిక సంబంధాలు:** స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాలు ఏర్పడుట వలన కుటుంబము నిర్మాణము అవుతుంది.
2. **వివాహము యొక్క ప్రతిరూపము:** స్త్రీ, పురుషుల మధ్య లైంగిక సంబంధాలు వివాహ సంస్థ ద్వారా ఏర్పడుతాయి. ఆ విధముగా కుటుంబము వివాహ సంస్థ ద్వారా ఏర్పడినటువంటి సంస్థ.
3. **నామధేయము:** ప్రతి కుటుంబమునకు ప్రత్యేకమైన ఒక పేరు ఉంటుంది. ఆ పేరుతోనే ఆ కుటుంబ సభ్యులు వ్యవహరింపబడతారు.
4. **ఆర్థిక సౌకర్యము:** ప్రతి కుటుంబము కుటుంబ సభ్యుల యొక్క అవసరములు తీర్చు నిమిత్తము కుటుంబమునకు ఆర్థిక సదుపాయమును ఏర్పరచవలెను.
5. **ఉమ్మడి నివాసము:** కుటుంబ సభ్యులు నివసించుటకు గృహము అవసరము. అనగా నివాసము అవసరము. ఇది లేని నాడు పిల్లలను కనుట, పెంచుట కుటుంబమునకు సాధ్యము కాదు.
6. **విశ్వజనీయత:** కుటుంబము మానవ చరిత్రలో మొదటి సంస్థ ప్రతి కాలము లోను ప్రతి సమాజము లోను మనము ఈ సంస్థను చూడగలము. కుటుంబ వ్యవస్థాపన లేకుండగా ఏ సమాజ సంస్కృతి అభివృద్ధి చెంది యుండలేదు.
7. **భావోద్రేక భావన:** కుటుంబము లైంగిక సంపర్కము, సంతానము, పిల్లల యెడల తల్లిదండ్రుల ప్రేమ, అనురాగము మొదలగు భావోద్రేక భావనలతో నిర్మితమై ఉంటుంది.
8. **చిన్న పరిమాణము:** కుటుంబ సమూహము విధిగా చిన్న పరిమాణమును కలిగి ఉండవలెను. ఎందుకనగా ఈ సమూహము జైనిక పరమైన నిబంధనల ద్వారా నిర్మాణమౌతుంది కాబట్టి.
9. **కేంద్ర స్థానము:** సమాజములోని అన్ని సమూహములకు కుటుంబము కేంద్ర స్థానము వంటిది. ఇది ప్రాథమిక సంస్థ సంపూర్ణ సామాజిక నిర్మితి కుటుంబమును ఆధారముగా చేసుకొని నిర్మాణమవుతుంది.
10. **సభ్యుల పై నియంత్రణా శక్తిని కలిగి ఉంటుంది:** సమాజములో వ్యక్తుల ప్రవర్తనలను, చర్యలను ఎప్పటికప్పుడు క్రమబద్ధము చేస్తూ ఉండాలి. అలాకాని పక్షములో సామాజిక క్రమతకు భగ్నము వాటిల్లి సమాజములో క్రమరాహిత్యం ఏర్పడుతుంది. ఇటువంటివి జరుగకుండా వ్యక్తుల చర్యలను క్రమబద్ధము చేయుటకు ప్రమాణాలు, విలువలు నిర్మింపబడి ఉంటాయి. వాటి గురించి కుటుంబము, కుటుంబ సభ్యులకు తెలియజేసి తద్వారా వారిని నియంత్రణకు గురి చేస్తుంది.

## 14.4 కుటుంబము - ప్రకార్యాలు:

కుటుంబము సమాజములో అతి ముఖ్యమైన సామాజిక సంస్థగా పైన చెప్పుకున్నాము. ప్రతి కుటుంబ సంస్థ తనకంటూ కొన్ని ప్రత్యేకమైన ప్రకార్యాలను కలిగి ఉండును. అవి:

1. **లైంగిక సంతృప్తిని కల్పించుట:** కుటుంబము యొక్క మొదటి ప్రకార్యము స్త్రీ పురుషులకు లైంగిక సంతృప్తిని కల్పించుట. మను, వాత్స్యాయన అభిప్రాయము ప్రకారము లైంగిక సంతృప్తి కుటుంబము యొక్క మొదటి ప్రకార్యము.

2. **ప్రత్యుత్పత్తి సంతానమును పోషించుట:** కుటుంబము యొక్క రెండవ ప్రకార్యము లైంగిక సంభోగము ద్వారా సంతానమును పొందుట. ఈ విధముగా మానవ జాతి మనుగడకు ముప్పు వాటిల్లకుండగా మానవ సమాజాలు నిరంతరము వ్యక్తులతో సజావుగా ముందుకు సాగుతుంటాయి.

3. **గృహ సదుపాయము:** మానవుడు మానసికపరమైన సంతృప్తిని మొట్ట మొదటిగా కోరుకుంటాడు. ప్రేమ, మమత, వాత్సల్యము మొదలగు వాటిని పొందుటకు తహతహలాడుతుంటాడు. ఈ అంశములను పొందుటకు సభ్యుల మధ్య దగ్గర సంబంధములు ఉండుటకు తప్పని సరిగా వారికి గృహ సదుపాయము అవసరము. ఈ సదుపాయమున కుటుంబము కుటుంబ సభ్యులకు అందించవలెను.

4. **ఆర్థిక ప్రకార్యాలు:** మానవునికి ఆహారము, వసతి, వస్త్రము కనీస అవసరాలు. కుటుంబము కుటుంబ సభ్యులకు వాటిని సమకూర్చి పెట్టవలెను. కుటుంబము ఆదాయమును కలిగి ఉండి కుటుంబ సభ్యులకు సౌకర్యాలను ఏర్పరుస్తూ వారి అవసరాలను తీర్చవలెను.

5. **మానసికపరమైన ప్రకార్యాలు:** కుటుంబ సభ్యుల మధ్య భావోద్రేక భావనలు ఉంటాయి. ప్రేమ, మమత, అనురాగము ప్రతి మానవుడు కోరుకుంటాడు. కుటుంబము కుటుంబ సభ్యుల యొక్క ఈ మానసిక పరమైన కోర్కెలను తీర్చి మానసిక సంతృప్తిని వారికి కల్పించవలెను.

6. **మతపరమైన ప్రకార్యాలు:** కుటుంబము కుటుంబ సభ్యులకు మతపరమైన బోధనలు చేయుట ద్వారా మంచి నడవడిని వారు అలవరచుకొనుటకు దోహదము చేయవలెను. కుటుంబ అధిపతి మతగురువుగా వ్యవహరిస్తూ మతపరమైన కార్యక్రమాలను కుటుంబ సభ్యుల చేత చేయిస్తాడు.

7. **అంతస్తును ఏర్పరుచుట:** కుటుంబము తన కుటుంబ సభ్యులకు సమాజములో వారు గుర్తింపబడుటకు ఒక అంతస్తును వారికి కల్పింపవలెను.

8. **ఆస్తిని కాపాడుట మరియు పెంచుట:** కుటుంబము యొక్క మరియొక ప్రకార్యము కుటుంబ ఆస్తిని కాపాడుట. సాధ్యమైతే శ్రమించుట ద్వారా ఆ ఆస్తిని పెంచుట చేయవలెను.

9. **సామాజిక ప్రకార్యాలు:** కుటుంబము కుటుంబ సభ్యులకు సమాజమును గురించి తెలియజేసి, సమాజములో వారే విధముగా జీవించవలయును? సమాజము ఎడల వారి విధులు ఏమిటి? సమాజమునకు వారికి మధ్య ఉన్న సంబంధము ఏమిటి? సామాజిక నియంత్రణను ఏ విధముగా గౌరవించాలి? మొదలగు విషయములను సభ్యులకు బాల్య దశ నుండే తెలియజేయు సాంఘికీకరణ ప్రక్రియ జరుపవలెను. సమాజ సంస్కృతిని, సమాజములో ఉన్న ప్రమాణాలను, విలువలను, కట్టుబాట్లను, సాంప్రదాయాలను వారికి తెలియజేసి వాటిని గౌరవిస్తూ సమాజములో ఏ విధముగా జీవించాలో సభ్యులకు తెలియజెప్పటము కుటుంబము యొక్క ఒక ముఖ్యమైన ప్రకార్యము.

Lundberg అభిప్రాయములో కుటుంబము ఈ క్రింది ప్రకార్యాలను కలిగి ఉన్నది. అవి:

1. లైంగిక సంబంధములను, సంతానోత్పత్తిని క్రమబద్ధము చేయుట
2. పిల్లల యెడల శ్రద్ధ వహించుట, వారికి శిక్షణ ఇచ్చుట
3. సహకారము - శ్రమ విభజన

4. ప్రాథమిక సమూహపు సంతృప్తిని కల్పించుట

Ogburn మరియు Nimkoff కుటుంబ ప్రకార్యములను ఈ క్రింది విధములుగా చెప్పారు. అవి:

1. భావపూరితమైన ప్రకార్యాలు
2. ఆర్థిక ప్రకార్యాలు
3. మనో వికాస ఆహ్లాద ప్రకార్యాలు
4. భద్రత పరమైన ప్రకార్యాలు
5. మతపరమైన ప్రకార్యాలు
6. విద్యాపరమైన ప్రకార్యాలు

## 14.5 ముగింపు:

పైన చెప్పుకొన్న విధముగా కుటుంబ సంస్థ యొక్క స్వభావము ఉన్నది. కాని ఆధునిక సమాజములో కుటుంబము యొక్క లక్షణములు, ప్రకార్యములు పరివర్తనకు గురి అగుచున్నవి. ముఖ్యముగా ఆదిమ తెగ కుటుంబ వ్యవస్థలో ఈనాడు మార్పులు సంభవిస్తున్నవి. కొన్ని ఆదిమ తెగలు నాగరికత ప్రపంచములో ఐక్యమగుట వలన నాగరిక సమాజములోని కుటుంబమునకు కలుగుచున్న దుష్పరిణామాలు వారి కుటుంబ వ్యవస్థ పై కూడా ప్రభావమును చూపుచున్నవి. ఈనాడు కుటుంబ సంస్థ నిర్వహించవలసిన అనేక ప్రకార్యాలను వివిధ సంస్థలు నిర్వహిస్తు కుటుంబ సంస్థను బలహీన పరచుచున్నవి.

## 14.6 పారిభాషిక పదములు:

| | | |
|---|---|---|
| **Authority** | : | అధికారము |
| **Patrilineal Family** | : | పితృస్వామిక కుటుంబము |
| **Matrilineal Family** | : | మాతృస్వామిక కుటుంబము |
| **Structure** | : | నిర్మాణము |
| **Nuclear Family** | : | వ్యష్టి కుటుంబము |
| **Joint Family** | : | సమిష్టి కుటుంబము |
| **Resident** | : | నివాసము |
| **Matrilocal Family** | : | మాతృస్వామిక నివాస కుటుంబము |
| **Partilocal Family** | : | పితృస్వామిక నివాస కుటుంబము |
| **Polygynous Family** | : | బహు భార్యత్వ కుటుంబము |
| **Monogamous Family** | : | ఏక వివాహ కుటుంబము |
| **Mating Relations** | : | లైంగిక వివాహ కుటుంబము |
| **Nomenclature** | : | నామధేయము |
| **Universal** | : | విశ్వజనీయత |
| **Small in Size** | : | చిన్న పరిమాణము |
| **Nuclear Position** | : | కేంద్రస్థానము |
| **Social Control** | : | సామాజిక నియంత్రణ |
| **Social Order** | : | సామాజిక క్రమత |
| **Disorder** | : | క్రమరాహిత్యము |

| | | |
|---|---|---|
| **Functions** | : | ప్రకార్యాలు |
| **Sexual Satisfaction** | : | లైంగిక సంతృప్తి |
| **Reproduction** | : | ప్రత్యుత్పత్తి |
| **Economic Functions** | : | ఆర్థిక ప్రకార్యాలు |
| **Psychological Function** | : | మానసికపరమైన ప్రకార్యాలు |
| **Social Functions** | : | సామాజిక ప్రకార్యాలు |

## 14.7 సంగ్రహ ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము - 20 మార్కులు**

1. వివిధ కుటుంబ రకములను గురించి తెలుపుము.
2. కుటుంబ లక్షణాలను వివరించి, కుటుంబ ప్రకార్యాలను గురించి వ్రాయుము.

**ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములు వ్రాయుము. - 10 మార్కులు**

1. కుటుంబము - నిర్వచనాలు
2. కుటుంబము - రకాలు
3. కుటుంబము - ప్రకార్యాలు

## 14.8 చదువదగిన గ్రంథములు:


1. **"Races and Cultures of India" - Dr. D.N. Majumdar**
2. **"An Introduction to Social Anthropology" - Dr. D.N. Majumdar & Madan**
3. **"The Muria and Their Gotul" - Verrier Elvin**
4. **"The Gondavana and The Gonds" - J. Singh**
5. **"Marriage and Family" - Kapadia**


**M.D. CHRISTOPHER**

Lesson-15

# గ్రామీణ, నగర సముదాయాల నిర్వచనాలు, లక్షణాలు
# ( Definition, Characteristics of Rural and Urban Communities)

## ఉద్దేశాలు

ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యాలు ఏమిటంటే గ్రామీణ, నగర సముదాయాలను నిర్వచించి, వాటి లక్షణాలను, వైవిధ్యాలను వివరించి, గ్రామీణ - నగర సాతత్యతను తెలియచేయడమే.

## పరిచయము

సముదాయం అనే పదాన్ని సాధారణంగా ఒక నివాస ప్రాంతాన్ని ఉద్దేశించి వాడతాము. అవి ఒక గ్రామము, నగరము, తెగ, లేదా దేశము కావచ్చు. సముదాయం అంటే నిర్దేశిత ప్రదేశంలో కలసి నివసించే జన సమూహం. వారి మధ్య ఒక విధమైన ఐక్యభావన ఉంటుంది. మెకైవర్, పేజ్ ( MacIver and Page) అభిప్రాయం ప్రకారం "ఎక్కడైతే ఒక సమాజంలోని ప్రజలు కలసి నివశిస్తూ, ఉమ్మడి జీవన విధానాన్ని పంచుకొని ఉంటారో ఆ సమాజాన్ని సముదాయం అనవచ్చు". సముదాయపు ప్రమాణం సామాజిక ఐక్యతతో కూడిన, సామాజిక జీవన విధానంగల ప్రాంతము. సముదాయానికి మూలాలు స్థానికత, ఒకే సముదాయానికి చెందినవారమనే భావన.

సముదాయాలను సాధారణంగా రెండు రకాలుగా విభజింపవచ్చును - గ్రామీణ, నగర. వాటిని విభజించే కొలబద్ద జనాభా. జనాభానే కాకుండా జనాభా సాంద్రత (density), సామాజిక వైవిధ్యత (social diversity), వృత్తి కూడ కొలబద్దలుగా ఉపయోగింవచ్చు. ఈ పాఠంలో వీటి స్వరూపాలను విభేదాలను వివరించడం జరిగింది.

## గ్రామీణ సముదాయము

**డ్వైట్ సాండర్సన్** (Dwight Sanderson) అభిప్రాయం ప్రకారం "గ్రామీణ సముదాయం విస్తృత పొలం నివాసాల్లో (on dispersed farmsteads) నివసిస్తూ ఒక నివాసప్రాంతం-(Hamlet) లేదా గ్రామంలో కేంద్రీకృత ఉమ్మడి క్రియాశీలత (Centre of their common activities) ఉండేదే". ఇది ఒక స్థానిక ప్రదేశంలో ప్రజల మధ్య సామాజిక సమితి పరస్పరతతో ఉండే సమితి (Association). వీరి-మధ్య సంబంధాలు ప్రాధమిక (Primary) మైనవి, సన్నిహితమైనవి.

మెకైవర్, పేజ్ ( MacIver and Page) గ్రామీణ సముదాయంలో కుటుంబం పృథక్కరణ (isolation) చెంది ఉండి, ప్రాథమిక, సన్నిహిత సంబంధాల ప్రాముఖ్యత ఉండి, గ్రామీణ వృత్తి, అనేక గ్రామీణ పనులు వాటితో ముడిపడి ఉండి; నిరాడంబరత జీవన విధానంతో ఉంటారని తెలిపినారు. సముదాయానికి చెందినవారమనే భావన (community sentiment) వీరి ప్రత్యేక గుణము. ఈ భావన ప్రత్యేకించి, ఆధారపడే భావన, వారి పాత్రలకు సంబంధించిన భావన, మనం అనే భావన (we feeling) లు వీరి ప్రత్యేకత. మనం అనే భావన కలసి పనిచేయటంలో నిగూఢంగా కనపడుతుంది. దీనిద్వారా వ్యక్తులు ఇతరులతో కలసి గుర్తించుకుంటారు. ఈ భావన ఉమ్మడి అభిరుచులతో ప్రతిబింబిస్తుంది. వ్యక్తి అభిరుచి సమూహపు అభిరుచులతో మిళితమవుతుంది. వ్యక్తి తన పాత్రను వ్యక్తపరచటంలో సముదాయాని కంటే తక్కువ అనే భావన కనబరుస్తాడు. అతని జీవన విధానంలో సముదాయంపై ఆధారపడి ఉండటాన్ని గుర్తిస్తాడు. ఈ ఆధారపడటం భౌతికంగా, మానసికంగా కానవస్తుంది. ఈ భావనలు, ప్రవర్తనలు సముదాయంలో అనేక చోట్ల బహిర్గతమవుతుంది. సముదాయ భావన వారి జానపదరీతులలోను, స్థానిక జీవనంలోను కనబడుతుంది.

గ్రామీణ సముదాయపు సామాన్య స్వభావాలను మూడు సామాజిక చరాల (social variables) ద్వారా విశ్లేషించవచ్చు. అవి - జనాభా, జనాభా సాంద్రత, వైవిధ్యత. ఈ మూడు చరాలు గ్రామీణ సముదాయాల లక్షణాలను, స్వభావాన్ని ప్రభావితం చేస్తాయి.

గ్రామీణ సముదాయాలు జనాభా రీత్యా చిన్నవి. జన సాంద్రత కూడ తక్కువ. గ్రామ జనాభా లేదా గ్రామీణ సముదాయపు జనాభా సాధారణంగా కొన్ని వందల వరకు ఉంటుంది. ఉదాహరణగా చెప్పాలంటే భారత దేశలో అనేక గ్రామాల్లో జనాభా 200 మంది కంటే తక్కువే. ఎక్కువ భూభాగంలో తక్కువ జనాభా నివసిస్తుంటే అక్కడ జనసాంద్రత తక్కువ ఉంటుంది. ఈ అంశాలు అన్ని సముదాయాల్లో సంబంధాలను, సామాజిక పరస్పరతను, శ్రమవిభజనను, నివసించే తీరును, సామాజిక వైవిధ్యతను, సామాజిక నియంత్రణను ప్రభావితం చేస్తాయి. వీటి గురించి దిగువ తెలుసుకొందాము.

తక్కువ జనాభాగల గ్రామీణ సముదాయాల్లో ఎక్కువ ముఖాముఖి సామాజిక పరస్పరత, సన్నిహిత సంబంధాలు, పరస్పర ఆధారత కనిపిస్తుంది. దీనివల్ల ఒకరికొకరు అనే భావన మనం అనే భావన ప్రాథమిక సమూహ సంబధాలకు (Primary group relation) దారితీస్తాయి. ఇవి వ్యవసాయ పర మనుగడ ద్వారా ఇంకా ధృడమవుతాయి. వారు ఉమ్మడి జీవన విధానం, నిరాడంబరజీవనం, ఒకే సాంస్కృతిక నమూనాలను, ఒకే

మానసిక లక్షణాలను కలిగి ఉంటారు. ఇవి అన్ని గ్రామీణ సముదాయానికి సాధర్మ్యమైన స్వభావాన్ని కలుగచేస్తాయి.

తక్కువ జనాభా, వ్యవసాయంపై ఆధారపడటం, సాపేక్ష పృథక్కరణ వల్ల గ్రామీణ సముదాయంలో సభ్యులు కుటుంబంపై ఎక్కుగా ఆధారపడతారు. అంతేకాకుండా బంధుసమూహంపై ఆధారపడటం వారి సామాజిక నిర్మితి, బంధు సమూహాల మీద ఆధారపడటం, సాంప్రదాయపరంగా ఉండటం కాన వస్తుంది. వ్యవసాయం పై ఎక్కువగా ఆధారపడటం, చిన్న జనాభాగల గ్రామీణ సముదాయాల వల్ల, వృత్తి నిర్మితిలో అంతవైవిధ్యత ఉండదు. వృత్తిరీత్యా కొంతవైవిధ్యత ఉన్న, వృత్తులలో, వృత్తి ప్రకార్యాలలో ప్రత్యేకీకరణ కానరాదు. అందువల్ల సముదాయాలలో శ్రమ విభజన సామాన్యంగా ఉంటుంది. కుటుంబ, బందువర్గం పైన ఎక్కువ ఆధారపడటం కానవస్తుంది. అందువల్ల వ్యక్తి అభిరుచి కంటే సమాజ అభిరుచి మిన్న అని భావిస్తారు. వ్యక్తి సామాజిక నియంత్రణకు లోబడి మనుగడ సాగిస్తాడు. కట్టుబాట్లు, జానపద రీతులు అంటే గౌరవము ఎక్కువ. అంటే ఈ సమాజంలో యాంత్రిక సాధృశ్యత (Mechanical solidarity) ఎక్కువ.

సామాజిక విభేధీకరణ (Social differentiation) ఆరోపించిన విలువలు (Ascribed values), ఆరోపించిన ప్రేరకాల (Social factors) ల వల్ల అంటే లింగభేదము, వయస్సు, కులముల వల్ల కలుగుతుంది. పిన్నవయస్కులకు, ఆడవారికి అంత విలువ ఉండదు. సామాజిక స్తరీకరణ (Social stratification), శ్రేణి బద్ధ (hierarchy) తపై ఆధారపడి ఉంటుంది. భారతదేశ గ్రామీణ సముదాయము శ్రేణిబద్ధమైన కులస్తరీకరణ (hierarchical caste stratification) పై నెలకొని ఉంటుంది. ఇది శుభ్రత, అశుభ్రత (Purity and Pollution) అనే భావనతో ముడిపడి ఉంది. స్తరీకరణలో కఠినత్వము ఉంటుంది. సామాజిక నిర్మతి స్తరాల మధ్య ఎక్కువగాను, కఠినంగాను ఉంటుంది. కొన్ని స్తరాలవారు కొన్ని ప్రాంతాలలో వేరు వేరుగా నివసించడం కానవస్తుంది.

గ్రామీణ సముదాయంలోని సభ్యులు బయటి సముదాయాలవారితో పరిమితమైన సామాజిక పరస్పరతను కలిగి ఉంటారు. వారి మధ్య మానవ సంబంధాలు వ్యక్తిగతమైనవి, అవివాదమైనవి, ఘర్షణ పూరితమైనవి ఎక్కువకాలం ఉండేవి అయి ఉంటాయి. వారి మధ్య ఉండేవి భావోద్రేకత కలిగిన మానవ సంబంధాలు. గ్రామీణులు సామాజిక పరివర్తనకు సుముఖులు కారు, వారు ఆధునిక భావప్రసారానికి చేరువలో ఉండరు. ఎందువల్ల నంటే వారు పృథక్కరణ చెంది ఉండటం, తకువ సంబంధాలు కలిగి ఉండటం వల్ల గ్రామీణ సముదాయము సంప్రదాయాలు, విలువల ప్రభావంలో ఉంటాయి. అందువల్ల గ్రామీణ

సముదాయంలో సామాజిక పరివర్తన పరిమితంగా, తక్కువగా జరుగుతుంది. గ్రామీణ సముదాయాలలో సాంస్కృతిక ప్రకటణలు (Cultural expression) సామాన్యంగా ఉంటాయి ఉదాహరణకు జానపద పాటలు, జానపద నృత్యము. పరిమితమైన వృత్తి, అనర్థత (Occupational diversification), ప్రత్యేకీకరణ ఉండటంవల్ల, గ్రామీణ ప్రాంతాలలో వృత్తి వైవర్థత, వృత్తి గతిశీలత (occupational mobility) తగుమాత్రం గానే ఉంటుంది కాని, భౌగోళిక గతిశీలత (geographical mobility) అంటే వలస క్రమంగా గ్రామాలమధ్య, ప్రాంతాల మధ్య, గ్రామీణ - నగర ప్రాంతాల మధ్య ఉంటుంది.

### నగర సముదాయము (Urban community)

జనాభా సంఖ్య, జనసాంద్రత, పరిసరాలు, సాంకేతిక, సామాజిక వ్యవస్థాపన దృష్ట్యా నగర సముదాయాలు గ్రామీణ సముదాయాల కంటే భిన్నము. జేమ్స్ ఎ. క్విన్ (James A. Quinn) ప్రకారం "నగరం ప్రత్యేకీకరణ కేంద్రం, వ్యవసాయేతర వృత్తులుకల జనాభాల సమీకరణ". హోవార్డ్ వూల్‌స్టన్ (Howard Woolston) నగరాన్ని "ఒక నిర్ణీత భౌగోళిక ప్రాంతం, దానిలో ఎక్కువ స్థిర జనాభాతో, వారికి ఉమ్మడి అవశ్యకతలు, సంస్థలు ఉండి, చట్టబద్ధమైన స్థానిక ప్రభుత్వ పరిధిలో ఉంటుంది" అని నిర్వచించినాడు. భారతదేశంలో జనాభా సంబంధ (demographic), ఆర్థిక లక్షణాలు నగరాన్ని గాని, పట్టణాన్నిగాని నిర్వచించడానికి ముఖ్యం. భారత జనాభా సేకరణ (Census) విభాగం నగర ప్రాంతాలను దిగువ విధంగా నిర్వచించినారు :

(ఎ) మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ప్రాంతం, నోటిఫైయిడ్ ప్రాంతం, కంటోన్‌మెంట్ బోర్డ్ లలో ఏదైనా ;

(బి) ఏదైనా ఈ క్రింది ప్రమాణాలకు అనుగుణమైన ప్రాంతం ;

1. కనీసం 5000 జనాభా ;
2. జనసాంద్రత ఒక చదరపు మైలుకు 1000 జనాభా ;
3. కనీసం 75 శాతం మగవారు వ్యవసాయేతర వృత్తులవారై ఉండటం.

భారతదేశంలో నగర ప్రాంతాలు ఒక లక్ష కన్నా తక్కువ ఉంటే వాటిని పట్టణాలని, లక్ష కంటే ఎక్కువ ఉంటే వాటిని నగరాలని వ్యవహరిస్తారు.

జనాభా సంఖ్య, జనాభా సాంద్రత, వైవిధ్యత, నగర సముదాయాన్ని గుర్తించడానికి ఉపకరిస్తాయి. ఇవి గ్రామీణ సముదాయాల కంటే ఎంత తక్కువగా ఉంటే, అంత నగర సముదాయపు లక్షణాలు కలిగి వుంటాయి. నగర సముదాయాలు ఎక్కువ జనాభాతో, ఎక్కువ జనసాంద్రత కలిగి ఉంటాయి. ఆధునిక కాలంలో ఒక కోటి కంటే ఎక్కువ జనాభాగల నగరాలు ఉన్నాయి. హైదరాబాదులో జనసాంద్రత ఒక చదరపు మైలుకు 17,486 (1991 జనాభా లెక్కల ప్రకారం) గా వున్నది.

నగర సముదాయపు లక్షణాలను ఏ విధంగా వివిధ రచయితలు వివరించారో దిగువన తెలుసుకొందాం :

లూయిస్ వర్త్ (Louis Wirth) జనాభా సంఖ్య, నగర జనాభా వైవిధ్యతనుబట్టి నగర సముదాయపు లక్షణాలను గుర్తించవచ్చని తెలిపినాడు. అతని అభిప్రాయం ప్రకారం నగర సముదాయపు లక్షణాలు : గౌణ సమూహ సంబంధాలు (secondary group relations), సెగ్మెంటెడ్ (segmented role relationships) పాత్ర సంబంధాలు. అధునాతన సెగ్మెంటెడ్ (superficiality segmented) సామాజిక జీవనము, హేతుబద్ద, ప్రణాళికా బద్ధ ప్రవర్తన, క్షీణించుచున్న కుటుంబ, బంధుత్వ సంబంధాలు కలిగి ఉండటం. అంతేకాకుండా నగర సముదాయాలు నగరీయత (Urbanism) ను సంతరించుకుంటాయని, అది జనాభా సంఖ్య, సాంద్రత, వైవిధ్యతలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

సొరొకిన్ / జిమ్మర్‌మన్ అభిప్రాయం ప్రకారం నగర సముదాయాలు ఎక్కువస్థాయిలో సంబంధాలు (contacts), తక్కువస్థాయిలో సన్నిహిత సంబంధాలు, ఎక్కువగా అవ్యక్తిగత, పై పై సంబంధాలు కలిగి ఉంటాయి. జార్జ్ సిమ్మెల్ (Georg Simmel) నగర సముదాయాల మానసిక లక్షణాలను పేర్కొన్నాడు. అతని అభిప్రాయం ప్రకారం నగర సముదాయపు సామాజిక నిర్మితి 'అభిరుచి నమూహాలు (Interest groups) సామాజిక వలయాల (social circles) లలో సంబంధాలపై ఆధారపడి వుంటుంది. నగర సముదాయాలలో సంశ్లిష్టత, వైవిధ్యత ఎక్కువ. వ్యక్తుల సామాజిక సంపర్కాలలో లోతు లేకపోవడం, అవి వ్యక్తుల అభిరుచుల మధ్య ఎక్కువ ఉండటం కానవస్తుంది. అంతేకాకుండా నగర వ్యక్తి స్వేచ్ఛగా ప్రవర్తించటం, తక్కువ నియంత్రణతో, వ్యక్తిగత భావనలతో, నియతతో, తక్కువ సానుభూతితో, ఆచార వ్యవహారాలపట్ల తక్కువగా బద్ధుడై ఉంటాడు.

మెకైవర్ / పేజ్ (MacIver and Page) నగర సముదాయాలు వృత్తి ప్రత్యేకీకరణను పోటీ తత్వాన్ని కల్గివుంటాయన్నారు. ఈ పోటీ తత్వం మార్కెట్ పరిధి, అధిక సామాజిక గతి శీలత, అవకాశం, వ్యక్తి గత భావనలపై ఆధారపడతాయని తెలిపారు. వ్యక్తి అతని అభిరుచిని బట్టి సామాజిక సంబంధాలు ఏర్పరచుకొంటాడు. అతనికి సముదాయ భావన తక్కువ. నగర సముదాయాలలో ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతాలుగా అంటే పారిశ్రామిక, మార్కెట్, నివాస ప్రాంతాలను గుర్తించవచ్చు. నగరీకుల సాంస్కృతిక ప్రవృత్తులు ఆధునికంగాను, ప్రత్యేకంగాను ఉంటాయి.

గ్రామీణ, నగర సముదాయాల మధ్య తేడాలు సాపేక్షమైనవి. వీటి మధ్య తులనాత్మకత కష్టం. ఎందువల్ల నంటే వాటి మద్య తేడాలు జనాభా సంఖ్య, సాంద్రత, వైవిధ్యతలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి గ్రామీణ, నగర సమాజాలలో క్రమంగా వస్తున్న మార్పుల దృష్ట్యా కూడా వాటి మధ్య తేడాలను గుర్తించటం కష్టం. అందులోను ఇటీవలి కాలంలో ప్రపంచీకరణం (Globalisation), ప్రసారమాధ్యమాల్లో సాంకేతిక అభివృద్ధి (Technological advancement), మార్కెట్ ఏకీకరణ. వైవిధ్యమైన పరిసరాలు. గ్రామీణ, నగర తేడాలను గుర్తించటం మరింతగా క్లిష్టంచేస్తున్నాయి.

ఈ కష్టాలను ధృష్టిలో ఉంచుకొని, గ్రామీణ నగర సముదాయాల మధ్య కొన్ని లక్షణాల ఆధారంగా తులనాత్మకతను వివరించవచ్చు.

**గ్రామీణ-నగర సముదాయాల మధ్య తేడాలు**
**(Differences between rural - urban communities)**

సొరొకిన్, జిమ్మర్‌మన్, మెకైవర్ మరియు పేజ్, లూయిస్ వర్త్, జార్జ్ సిమ్మెల్ ల రచనలను ఆధారం చేసుకొని, గ్రామీణ - నగర సముదాయాల మధ్య తేడాలను పట్టికలో పొందు పరచడమైనది.

**గ్రామీణ - నగర సముదాయాల తులనాత్మకత**

| చరము/లక్షణము | గ్రామీణ సముదాయము 2 | నగర సముదాయము 3 |
|---|---|---|
| 1. సముదాయ సంఖ్య | గ్రామీణ సముదాయాలు చిన్న సముదాయాలు. భారతదేశంలోని అనేక గ్రామాలలో జనాభా 1,000 కంటే తక్కువ. | నగర సముదాయాల సంఖ్య పెద్దవి. నగరాలకు, వాటి సంఖ్యకు ధనాత్మక సహసంబంధం (Positive correlated) ఉంటుంది. ఎక్కువ పట్టణాలలో జనాభా 5,000 కంటే ఎక్కువ. |

| | | |
|---|---|---|
| 2. జనాభా సాంద్రత | గ్రామీణ సముదాయాలలో జనసాంద్రత నగర సముదాయాల కంటే తక్కువ (భౌగోళిక వ్యాప్తిని బట్టి) | ఇది గ్రామీణ సముదాయాల కంటే ఎక్కువ. జనసాంద్రతకు, నగరీకులకు ధనాత్మక సహ సంబంధిత ఉంటుంది. జనసాంద్రత 1 చదరపు కిలో మీటరుకు 400గా నగర ప్రాంతాన్ని . భారతదేశంలో గుర్తించినారు. హైదరాబాదు నగరంలో జనసాంద్రత (1991) ప్రకారం ఒక చ.కి.మీ. కు 17,486. |
| 3. జనాభా వైవిధ్యత | గ్రామీణ సముదాయాల సంస్కృతి, నివాసరీతి, మానసికతల పరంగా సాధర్మత ఎక్కువ. | జాతి, నరవర్గం, ప్రాంతీయత, భాష, వృత్తి ప్రత్యేకీకరణ ద్వారా వైధర్మత ఎక్కువ. నగరీకులకు, వైధర్మతకు ధనాత్మక సహ సంబంధం ఉంటుంది. |
| 4. పరిసరము | మానవ సామాజిక (Anthropo- s ocial) పరిసరాలు కంటే ప్రకృతి ఆధిక్యం ఎక్కువ. ప్రకృతితో నేరుగా సంబంధం. | ప్రకృతితో పృథక్కరణ. మానవ కల్పిత పరిసరాల ప్రభావము ఎక్కువ. |
| 5. వృత్తి | వ్యవసాయదారులు వారి కుటుంబాల వరకు వ్యవసాయపర క్రియాశీలతలు వృత్తి వైవిధ్యతలు తక్కువ. వృత్తులు ప్రకృతితో ముడిపడి ఉంటాయి. వృత్తి ప్రత్యేకీకరణ తక్కువ. పోటి తక్కువ. | ఎక్కువ వృత్తి ప్రత్యేకీకరణ. పోటీ ప్రాధాన్యం, వ్యవసాయేతర వృత్తుల ప్రాధాన్యత. సంక్లిష్ట, వైవిధ్య వృత్తులు (ముఖ్యంగా ఉత్పాదకత, వ్యాపారము, వాణిజ్యం, భావప్రసారాలు, సేవలు, మేనేజీరియల్, యాంత్రిక రంగాలలో) |

| | | |
|---|---|---|
| 6. శ్రమ విభజన, ప్రత్యేకీకరణ ఐక్యత | సామాన్య మైన శ్రమ విభజన. తక్కువ ప్రత్యేకీకరణ. యాంత్రిక సంఘీభావం (Mechanical solidarity) తక్కువగా పరస్పర ఆధారం | సంక్లిష్ట శ్రమ విభజన, ఎక్కువ ప్రత్యేకీకరణ. జైవిక సంఘీభావం (Orgnic solidarity) ఎక్కువ పరస్పర ఆధారం. |
| 7. సామాజిక నిర్మితి వ్యవస్థాపన | ప్రాథమిక అవసరాలను తీర్చుకోవటంలో ప్రధాన సంస్థల పాత్ర ఎక్కువ, సామాజిక నిర్మితి బంధుత్వ సమూహాలపై ఆధారపడి ఉంటుంది. కుటుంబ వ్యవస్థ ఆధిక్యత, స్వయంప్రతిపత్తి కల్గివుంటుంది. | సామాజిక అవసరాలను తీర్చుకోవడానికి ఎక్కువ ప్రత్యేక సంస్థలు, సమితులు, ఏజన్సీలు వుంటాయి. సామాజిక నిర్మితి, అభిరుచిసమూహాలతో ఏర్పడతాయి. ప్రధాన సంస్థల ప్రాముఖ్యత తగ్గుదల. |
| 8. సామాజిక సంబంధాలు, సముదాయ భావన | ప్రాథమిక సమూహాలతో ముఖాముఖి సన్నిహిత సంబంధాలు కలిగి ఉటుంది. బలంగా మనం అనే భావన, పాత్రసంబంధాలు, పరస్పర సామాజిక సంబంధాలు. | తక్కువ సన్నిహిత, ముఖాముఖి సంబంధాలు, మనం అనే భావన లోపిస్తుంది. విడివిడిగా పాత్ర సంబంధాలు కృత్రిమమైన సంబంధాలు. |
| 9. సామాజిక విభేదీకరణ స్తరీకరణ | సామాజిక విభేదీకరణ ఆరోపించిన విలువలపై, సామాజిక స్తరీకరణ శ్రేణోబద్ధత పై ఆధారపడి వుంటాయి. భారతదేశంలో కులవ్యవస్థ పై ఆధారపడి వుంటుంది. సామాజిక ధూరం వుంటుంది. స్తరాలవారిగా వివిధ పర్యావరణ ప్రాంతాలలో నివాసముంటారు. | సామాజిక విభేదీకరణ స్థానం సాధించడం ద్వారా ఎర్పడుతుంది సామాజిక స్తరీకణ కులము, వర్గములద్వారా ఏర్పడుతుంది. ప్రాంతాల మధ్య తేడాలు, మార్కెట్ ప్రాంతం, నివాస ప్రాంతం, పారిశ్రామిక ప్రాంతాలపై ఆధారపడతాయి. |
| 10. వ్యవస్థ పరస్పరత | తక్కువ సంపర్కాలు. తక్కువ ప్రాంతాలలో పరస్పర సంబంధాలు స్థిరమైన ప్రాథమిక సంపర్కాలకు ప్రాధాన్యత. నిరాడంబరత, అనియత సంబంధాలు. | ఎక్కువ సంపర్కాలు, ఎక్కువ ప్రాంతాలలో పరస్పరత. గౌణ సంపర్కాల ప్రాధాన్యత, నియత సంబంధాలు, సంబంధాలలో సంక్లిష్టత, వ్యక్తి ప్రయోజనాలకు ప్రాధాన్యత, హేతు బద్ధప్రవర్తన. కృత్రిమ ప్రవర్తన |

| | | |
|---|---|---|
| 11. సామాజిక గతిశీలత | ప్రాంతీయ, వృత్తిపర గతిశీలత తక్కువ. గతిశీలతలో ఆరోపించిన విలువలకు ప్రాధాన్యత. | ఎక్కువ నగరీయత, గతిశీలత. వీటి రెండింటికి ధనాత్మక సంబంధం. సామాజిక గతిశీలత సాధించిన విలువలపై ఆధారపడి ఉండటం, సామాజిక గతిశీలతకు ఎక్కువ అవకాశాలు. |
| 12. సామాజిక నియంత్రణ | అనియత సామాజిక నియంత్రణ తక్కువ ఆర్భాటంతో ఎక్కువ ఫలితాలు. సమాజ నియంత్రణ సామూహిక బాధ్యత. సమూహము సముదాయపు విలువలకు, కట్టుబాట్లకు ప్రాధాన్యత ఇవ్వడం. తక్కువగా విచలిత(deviaton) ప్రవర్తన. | సామాజిక నియంత్రణ నియత ఏజన్సీల ద్వారా అంటే న్యాయ-స్థానాలు, పోలీసు, కట్టుబాట్ల విషయంలో ఎక్కువ విచలన. సమూహం, కుటుంబ సామాజిక నియంత్రణలో తక్కువ పాత్ర. సామాజిక నియంత్రణలో అనియత |
| 13. సామాజిక విలువలు | సముదాయ కార్య కలాపాలలో కుటుంబం, వివాహం, మతపరమైన ఆచారాలలోను సాంప్రదాయక విలువలకు గౌరవం. | బహిరంగ జీవనంలో ఎక్కువగా ఆధునిక లౌకిక విలువలు ఓర్పు, కుటుంబ స్థాయిలో సాంప్రదాయక విలువలకు ప్రాధాన్యత. |
| 14. నాయకత్వం | ముతాతగాదాలు, ఆధిపత్య కులాల నాయకత్వం. | ప్రజాస్వామ్య, లౌకిక నాయకత్వం. |
| 15. సాంస్కృతిక వ్యక్తీకరణ | జానపద రీతులకు అనుగుణంగా సామాన్య, సాంస్కృతిక వ్యక్తీకరణ. | సంక్లిష్ట, అధునాతన, నవ్య సాంస్కృతిక వ్యక్తీకరణ. |
| 16. సామాజిక పరివర్తన | సామాజిక పరివర్తనకు ఆసక్తి తక్కువ. సాంప్రదాయ విలువల పై ఓర్పు, గౌరవము. | సామాజిక పరివర్తనకు సుముఖత. క్రొత్త పోకడలకు సుముఖత. |

**గ్రామీణ - నగర సాతత్యత (Rural - urban continuum)**

రాబర్ట్ రెడ్‌ఫీల్డ్ గ్రంథం 'ది ఫోక్ కల్చర్ ఆఫ్ యుకటాన్' (The Folk Culture of Yucatan)లో సైద్ధాంతిక పరంగా 'జానపద - గ్రామీణ - నగర సాతత్యత' (Folk-rural - urban continuum) ను ప్రతిపాదించారు. జానపద - గ్రామీణ - నగర సాతత్యతను పరిణామ మార్పుల దృష్ట్యా చిన్న సముదాయాలు (little community) విస్తృతమైన నగర లౌకిక సమాజంగా (Larger urban secular society) మార్పుచెందుతాయో తెలిపాడు. అతడు మూడు ప్రధాన శ్రేణులు (three major categories) మార్పు ప్రక్రియను విశదీకరించడానికి తోడ్పడతాయని తెలిపాడు.

ఎ. సామాజిక అవ్యవస్థాపన (Social disorganization) ఎక్కువ అవటం.

బి. లౌకీకరణం (Secularization) ఎక్కువ అవడం.

సి. వ్యక్తీకరణ (Individualization) ఎక్కువ అవటం.

రెడ్‌ఫీల్డ్ ప్రతిపాదన - "జానపద - గ్రామీణ - నగర సాతత్వత" ముఖ్యమైనది ఎందుకంటే అది గ్రామం, నగరం సమానంతర వ్యవస్థలు (Parallel systems) అనే భావనకు విభిన్నమైంది. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతున్న నగరీకరణ ప్రక్రియ, చిన్న ప్రాంతాలలో ఆధునికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందిన పరిశ్రమలను నెలకొల్పడం వల్ల, నగర లక్షణాల వ్యాప్తి వల్ల, గ్రామాలకు - నగరాలకు మధ్య వ్యత్యాసాలు తగ్గుతున్నాయి. సాంస్కృతిక, చారిత్రక లక్షణాలను ప్రక్కకు పెడితే, జనాభా సంఖ్య, జనసాంద్రత ప్రాధాన్యంగా ఈ ప్రతిపాదన ఎక్కువ ఉపయోగకారిగా ఉంటుంది.

**సారాంశం**

ఒక పొందిక (Coherence)తో సామాజిక జీవనం చేస్తున్నవే సముదాయాలు. సముదాయానికి మూలం - స్థానికత, సముదాయ భావన, సముదాయాలను గ్రామీణ - నగర సముదాయాలుగా వర్గీకరించవచ్చు. ఈ సముదాయ లక్షణాలు జనాభా సంఖ్య, జనసాంద్రత, సామాజిక వైవిధ్యత, పరిసరాల వల్ల ప్రభావితమవుతాయి. గ్రామం, నగరం సమాంతర వ్యవస్థలున్న భావనకు వ్యతిరేకంగా రాబర్ట్‌రెడ్ ఫీల్డ్ జానపద - గ్రామీణ - నగర సాతత్యత అనే భావన ప్రతిపాదించినారు. పరిణామ మార్పుల వల్ల చిన్న సముదాయాలు ఏవిధంగా విస్తృత, లౌకిక నగర సమాజాలుగా మార్పు చెందుతాయో ఈ ప్రతిపాదన వల్ల తెలుసుకోవచ్చు.

**ముఖ్యపదాలు**

1. సముదాయము (Community)
   ఒక నిర్ణీత ప్రాంతంలో కలసి నివసించే జన సమూహము.
2. సాధర్మత (Homogeneity)
   సమాజంలోని జీవన విధానంలో సారుప్యత ఉండటం.
3. వైధర్మత (Heterogeneity)
   సమాజంలోని జీవన విధానంలో వైవిధ్యత ఉండటం.
4. గ్రామీణ (Rural)
   చిన్న నివాస ప్రాంతాలైన గ్రామాలకు సంబంధించినది.
5. నగర (Urban)
   పెద్దనివాస ప్రాంతాలైన పట్టణాలకు, నగరాలకు సంబంధించినది.
6. సముదాయభావన (Community sentiment)
   ఒక నిర్ణీత స్థానిక ప్రాంతంలో (సముదాయం) నివశిస్తూ, వారి మధ్య మనము అనే భావన ఉండటం.
7. శ్రమ విభజన (Division of labour)
   లింగభేదము, వయస్సు, కొన్ని ఇతర ప్రమాణాల ధృష్ట్యా సమాజ గుర్తింపుతో ఏర్పడ్డ పని విభజన.
8. వ్యక్తిత్వం (Individualism)
   వ్యక్తి తనకు లభించేటట్లు వ్యవహరించడం.
9. ప్రత్యేకీకరణం (Specialization)
   వృత్తి నైపుణ్యత ద్వారా అలవరచుకొన్నది.
10. సామాజిక గతిశీలత (Social mobility)
    సమాజంలో ఉన్నత, నిమ్న స్థాయికి ఎదగడంగాని, తగ్గడంగాని జరిగే ప్రక్రియ.

**స్వంత అధ్యయనానికి అభ్యాసాలు**

1. గ్రామీణ - నగర సముదాయాల మధ్య తేడాలను వివరించునది.
2. నగర ప్రాంతాలను నిర్వచించి, నగర సముదాయపు లక్షణాలను వివరించుము.
3. గ్రామీణ - నగర పాతత్యత పై క్లుప్తమైన వివరణ ఇమ్ము.

పాఠం -16

# పేదరికము మరియు నిరుద్యోగము

## 16.0. లక్ష్యం

ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము పేదరికము మరియు నిరుద్యోగం గురించి తెలుసుకోవడం.

షయసూచిక

16.1. పరిచయం

16.2. పేదరికము - ఒక భావన

16.2.1. ఆహార ఉపగమము

16.2.2. రిక్తపరచు ఉపగమము

16.3. భారతదేశములో పేదరికము

16.4. గ్రా ంణ, పట్టణ ప్రాంతాలలో పేదరికము

16.5. గ్రా ంణ, పట్టణ ప్రాంత పేదరికానికి కారకాలు

16.6. ప్రాంతాల వారీగా పేదరికము

16.7. పేదరికము : గ్రా ంణ, పట్టణ ప్రాంతాల అనుబంధం

16.8. పేదరిక సుస్థిరత

16.9. ఆర్థిక మరియు రాజకీయ కారణాలు

16.10. పేదరిక నిర్మూలన

## 16.1. పరిచయము

పేదరికము అతిముఖ్యమైన సామాజిక సమస్య. ప్రపంచ జనాభా ఆరు బిలియన్ల లో 2.8 బిలియన్ల మంది రోజుకు రెండు డాలర్లు (రూ. 90/-), 1.2 బిలియన్ల మంది ఒక డాలరు (రూ. 45/-) కంటే తక్కువ సంపాదనతో బ్రతుకుతున్నారు.

పేదరికమంటే ఆకలితో, సరైన నివాస స్థలం (ఇల్లు), కట్టుబట్టలు లేక, అక్షరాస్యతకు పాఠశాలకు దూరంగా వుండడం. పేదల జీ తం అతి దుర్భరంగా వుంటూ, ప్రాథ ుక స్వాతంత్ర్యము లేక, పేదరికం నుండి బయటపడలేక నిరంతరం ఆకలితో యుద్దం చేస్తూ సతమతమవుతుంటారు. నిరుద్యోగమే పేదరికానికి కారణం. పేదరికమే

నిరుద్యోగం యొక్క పర్యవసానము. యాభై ఏళ్ళ పై చిలుకు స్వతంత్ర్య భారతంలో నిరుద్యోగము, పేదరికము అనే అతి ముఖ్యమైన సామాజిక సమస్యల పరిస్థితిని, ప్రళయ రూపాన్ని, పర్యవసానాలను ఈ పాఠములలో చర్చించడానికి ప్రయత్నిద్దాం.

## 16.2. పేదరికము ఒక భావన

భిన్నమైన అంశాలతో పేదరికము ఒక శాల భావన. మనిషి మూర్తిమత్వ శారీరక, సామాజిక అభివృద్ధి కుంటుపడడాన్నే పేదరికమంటారు. పేదరికము మానవ సంస్కృతి, నాగరికతల్లో ఎన్నో యుగాల నుండి అంతర్భాగంగా వుంది. సమాజంలో సామాజిక వ్యవస్థలో లోపాలు, సాంకేతిక అభివృద్ధి లేకుండడంతో ఆ సమాజంలోని ప్రజలందరూ పేదరికాన్ని చ చూడవలసినదే. కానీ సమాజము సాంకేతిక ప్రగతిని సాధిస్తూ పురోగ ౦స్తే ఈ సమస్య మరింత జటిలమవుతుంది. ఎందుకంటే సమాజం రెండు వర్గాలుగా - పేద, ధనిక వర్గాలుగా డిపోవడం జరుగుతుంది. ధనికవర్గం వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నతంగా వుంటారు. సామాన్యులైన పేద వర్గంవారు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి వుంటారు. సామాజిక వ్యవస్థ పేదరికాన్ని ఉత్పత్తి చేసి పోషిస్తూ వుంటుంది. అనగా పేదరికమనే స్థితిని సమాజమే సృష్టిస్తుంది. పేదరికము ఆర్థిక, రాజకీయ, సామాజిక మరియు సంస్కృతీపరమైన బహు అంశాలతో ముడిపడి వున్నది. ఇందులో ఆర్థికపరమైన పేదరికము ౦గిలిన అంశాలలో ప్రతిబింబిస్తుంది.

అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి సాధించిన దేశాల్లో సాధించిన ఆర్థిక అభివృద్ధిని బట్టి పేదరికాన్ని వేర్వేరుగా నిర్వచించారు. ఈ సామాజిక సమస్యను అవగాహన చేసుకోవడానికి రెండు ఉపగమాలను (శ్రాౖప్రౌ-ఠ ) ఉపయోగిస్తారు.

### 16.2.1. ఆహార ఉపగమము (Nutritional approach)

ఈ ఉపగమాన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో ఉపయోగిస్తారు. మనిషి రోజువారి తీసుకొనే ఆహారంలోని కాలరీలను బట్టి పేదరికాన్ని నిర్ణయిస్తారు. ప్రతి మనిషి 2250 కాలరీల ను రోజువారి ఆహారంలో తీసుకోవాలి. దీనిబట్టి తక్కువ కాలరీలను తీసుకుంటే వారిని పేదరికంలో అనగా దారిద్ర్యరేఖకు దిగువన వున్నట్లు అంచనావేస్తారు.

దారిద్ర్యరేఖ పేదలను, పేదలను కాని వారిని భజించడానికి వుపయోగపడుతుంది. కనీస ఆహార సదుపాయము వున్నవారిని దారిద్ర్యరేఖకు ఎగువన వున్నవారుగాను, కనీస ఆహార సౌకర్యంలేని వారిని దారిద్ర్యరేఖ దిగువన వున్నట్లు నిర్ధారిస్తారు.

ఈ ఉపగమాన్ని నియోగించడంలో కొన్ని లోపాలు వున్నాయి. ఆహారం అనే ఒక అంశాన్ని బట్టే దారిద్ర్యాన్ని నిర్వచించలేము. ఆహారంతో బాటు ౦గిలిన కనీస అవసరాలైన బట్టలు, ఇల్లు, ద్య, ఆరోగ్య వసతులు కూడా ప్రముఖ స్థానాన్ని ఆక్ర ౦స్తాయి. కేవలం ఆహారంపై జీ ంచే జంతువులతో బాటు మానవ జీ తాన్నీ పోల్చలేము కదా! ఆహారంతో బాటు మనిషికి ౦గిలిన కనీస అవసరాలు అత్యవసరం.

ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదికలో పేదరికాన్ని నిర్వచిస్తూ, 'పేదరికమంటే కేవలం ఆహారం, గృహవసతి లాంటి వస్తు సముదాయం లేకపోవడమే కాదు, ద్య, ఆరోగ్యం లాంటి అంశాల్లో పూర్తిగా వెనుకబడి వుండడం, మరియు అధికారము లేకపోవడం, తమ వాదనను నిపించలేని దుర్భర స్థితి'. అని పేర్కొంది.

## 16.2.2. రిక్తపరచు ఉపగమము (Deprivation Approach)

ఈ ఉపగమము ప్రకారం ఆహారం అనేది ప్రధాన సమస్యకాదు. పేదరికమంటే సమాజంలోని ఒక వర్గం సంపద, ఆదాయం, ద్య, ఆరోగ్యం, రాజకీయ అధికారం లేకుండా ]గిలిన వర్గాలకు దూరంగా వుంటూ ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అసమానతలకు గురికావడం. ఈ ఉపగమము సమాజంలోని అసమానతలపై దృష్టి కేంద్రీకరిస్తుంది.

## 16.3. భారతదేశంలో పేదరికము

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో గ్రా ణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికం లయ తాండవం చేస్తున్నది. పేదలు ఈ రెండు ప్రాంతాల్లోను నివసిస్తున్నారు. గ్రా ణ ప్రాంతాల్లో, అతి తక్కువ భూవసతిగల రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వారు భూవసతి పూర్తిగా లేని నిరుపేదలు నివసిస్తున్నారు. రు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలలో మరియు వెనుక బడిన కులాల్లో ఎక్కువ శాతం వున్నారు.

పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఎక్కువగా ప్రభుత్వేతర సంస్థలో, ప్రభుత్వ సంస్థల్లో దిగువ స్థాయి ఉద్యోగులుగా మరియు ఇతర అసంఘటిత సంస్థల్లో అతి తక్కువ జీతానికి పనిచేస్తున్నారు. రు నైపుణ్యం లేని పనివారుగా, దినసరి కూలీలుగా, పరిశ్రమలలోను, వాణిజ్య సంస్థల్లోను, రవాణా సంస్థల్లోను పనిచేస్తున్నారు. రిలో చాలామంది రిక్షా కార్మికులుగా, మెకానిక్కులుగా, టీ దుకాణాల్లో బీడీ కొట్లలో, ధ వస్తువుల క్రేతలుగా స్వయం ఉపాధి సృష్టించుకొని బ్రతుకుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఈ నిరుపేదలు మురికి వాడల్లో ధి పేవ్‌మెంట్లపై దుర్భర జీ తాన్ని గడపడం మనమందరము పట్టణాలలో, నగరాల్లో నిత్యం చూస్తూనే వున్నాము.

## 16.4. గ్రా ణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికము

భారతదేశంలో పేదరికస్థాయిని ఆహార సదుపాయాన్ని బట్టి నిర్ణయిస్తారు. ప్రతి వ్యక్తి కష్టించి పనిచేయడానికి కనీస ఆహారం అవసరం. దారిద్ర్యరేఖను నిర్ధారించాలంటే ఆర్థికాదాయాన్ని పరిగణనలోనికి తీసుకుంటారు. మనిషి పనిచేయడానికి కావలసిన 2250 కాలరీల శక్తి సమకూరే ఆహారాన్ని సమకూర్చుకోలేకపోతే అతడు ఏ పనీ చేయలేడు. పని చేయకపోతే ఆహారం సంపాదించుకోలేడు. 1960-61 వ సం॥లో 131 ]లియన్ల మంది పేదవారుండుగా, ఆ సంఖ్య క్రమంగా పెరిగి 1984 - 85 సం॥ నికి 273 ]లియన్లను దాటింది. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి శాతం (40%) కూడా జనాభాతో పాటే పెరిగింది. పట్టణంలోని నిరుపేదల కంటే గ్రా ణ నిరుపేదలు నాలుగురెట్లున్నారు. గ్రా ణ పేదరికం పట్టణ పేదరికం పై తన ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే పట్టణ పేదల్లో చాలామంది గ్రా ణ ప్రాంతాల్లో నుండి పట్టణాలకు వలస వచ్చినవారే. రందరూ తమ గ్రా ణ ప్రాంతాలను పేదరికం కారణంగా వదిలివేశారు.

**16.5.** గ్రా ంణ, పట్టణ ప్రాంత పేదరికానికి కారకాలు

1. సంపద పంపిణీలో అసమానతలు
2. తలసరి ఆహార నిమయం
3. ఆస్తులను కలిగివుండడంలో సరళి
4. నిరక్షరాస్యత మరియు ఆనారోగ్యము
5. ప్రాంతీయ భేదాలు

**16.6.** ప్రాంతాల వారీగా పేదరికం

భారతదేశంలో పేదరికం ప్రాంతాల వారీగా ఎక్కువ, తక్కువ స్థాయిలో వున్నది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ంగతా రాష్ట్రాల కంటే ఎక్కువగా పట్టణాల్లో పేదరికం తాండ స్తుంది. సుమారు 40 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువనున్న వారే. కానీ హర్యానా రాష్ట్రంలో మాత్రం 17 శాతం పట్టణ ప్రాంతాల్లో పేదవారున్నారు. దేశం మొత్తం ంద పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో 1/5వ వంతు మురికివాడల్లో నివసిస్తున్నారు. కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాల్లో 1970 సం॥లో 20ం నుండి 30ం వరకు పేదలు మురికి వాడల్లో నివసించేవారు. 1981 వ సం॥ నివేదిక ప్రకారం కలకత్తాలో 3.03 ంలియన్లు, బొంబాయిలో 2.08 ంలియన్లు మురికివాడల్లో నివసించేవారు.

**16.7.** పేదరికము : గ్రా ంణ, పట్టణ ప్రాంతాల అనుబంధం

దండేకర్, రత్ (1971) లు అభిప్రాయపడినట్లుగా పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో అత్యధిక శాతం గ్రా ంణ ప్రాంతాల్లో నుండి వచ్చినవారే. గ్రా ంణ ప్రాంతంలో ఏ వర్గంలో అయితే నిరుపేదలున్నారో, అదే వర్గాల్లో పట్టణాల్లోను నిరుపేదలున్నారు.

గ్రా ంణ ప్రాంతాల్లో ఉపాధి దొరకకపోవడం, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కొరవడంతో చాలామంది పట్టణాలకు వలస ప్రారంభించారు. రంతా చిన్న చిన్న స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవడం, ఆసంఘటిత సంస్థల్లో నైపుణ్యం లేని పనివారుగా అతి తక్కువ వేతనాలకు పనిచేయడం ప్రారంభించారు. కాబట్టి ఎక్కువ మంది మురికివాడల్లో పట్టణ శివారు ప్రాంతాల్లో, మురికి కాలువల ప్రక్కన, రైల్వే లైన్లు, రోడ్లు ప్రక్కన తాత్కాలికంగా నివాసాలను ఏర్పాటు చేసుకొని, అనారోగ్య వాతావరణంలో అతిదుర్భర జీ తాన్ని సాగిస్తున్నారు. ఈ ప్రజలందరూ తమ గ్రా ంణ ప్రాంతాలతో ఇప్పటికీ అనుబంధాన్ని వదులుకోవడంలేదు. పంటల కోత సమయానికి, పండుగలకు, వాహాలకు, తమ బంధువుల మరణాలకు ధిగా వెళ్ళివస్తూ వుంటారు.

**16.8.** పేదరిక సుస్థిరత

భారతదేశంలో పేదరికము ప్రకృతి వైపరీత్యము కాదు. అది సమాజ సృష్టి. సమాజపరంగా సృష్టింపబడి, పోషించబడి, పంపిణీచేయబడింది. పరీతమైన సామాజిక, ఆర్థిక వ్యత్యాసాల వలన పేదరికం ప్రబలుతున్నది.

సమాజంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ, మత పరిధిల్లోని ధ సామాజిక వర్గాలు, కులాలు, సమూహాల భజన పర్యవసానమే పేదరికము. పేదరికం అనే చెట్టు వ్రేళ్ళు సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థలో అత్యంత లోతుగా చొచ్చుకొనిపోయాయి. జనాభా స్ఫోటనం కారణంగా పేదరికం ప్రబలిపోయింది. పేదరికం ఓ సంస్కృతిలా ఒక తరం నుండి మరోతరానికి కొనసాగడం జరుగుతున్నది.

ఆస్కార్ లూయిస్ అభిప్రాయపడినట్లుగా పేదరిక సంస్కృతి ప్రపంచమంతా అన్ని దేశ ప్రజల్లోను వుంది. ఈ సంస్కృతి ప్రకారం కర్మవాదాన్ని నమ్ముతూ, అశక్తులుగా, ఆత్మన్యూనతాభావంతో మగ్గిపోతుంటారు. వర్తమానాన్ని నమ్ముతూ, భ ష్యత్తు కోసం ఎటువంటి ప్రణాళికను రూపొందించుకోలేరు. తమ దుస్థితికి కారణం సమాజమని నమ్మరు. సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలేరు. తరతరాలుగా పేదరికంలో మగ్గడం వలన తమ పరిధిని దాటిరాలేక, మానసికంగా ధృఢంగా లేక తమ భ ష్యత్తును గురించి ఆలోచించక జీ తాన్ని గడిపేస్తున్నారు.

## 16.9. ఆర్థిక మరియు రాజకీయ కారణాలు

ఆర్థిక వనరుల పంపిణీలోని అసమానతల కారణంగా మనదేశంలో పేదరికము జృంభిస్తున్నది. భారతదేశం వ్యవసాయంపై ఆధారపడినప్పటికీ సన్నకారు రైతులకు తగినంత భూములు లేకపోవడంతో ఆధునికి పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక దిగుబడిని పొందలేక పోతున్నారు. స్వల్ప వేతనాల వలన వ్యవసాయ కూలీలు కూడా దుర్భర దారిద్ర్యాన్ని అనుభ స్తూ నిరాసక్తతతో జీ స్తున్నారు. హరిత ప్లవం గ్రా ుణ పేదల జీ తాల్లో ఆశించిన మార్పు తీసుకురాలేదు. హరిత ప్లవం తాలూకు లాభాలను గ్రా ుణ సంపన్న రైతులు అనుభ స్తున్నారు. అదే ధంగా పట్టణ ప్రాంతాల్లో పారిశ్రా ుక ప్లవం తాలూకూ లాభాలను సంపన్న వర్గాలు అనుభ స్తున్నారు. పేదవర్గాల ప్రజలు మాత్రం అతి తక్కువ వేతనాలకు అసంఘటిత రంగంలో మరియు స్వయం ఉపాధి రంగంలో పనిచేస్తూ దుర్భర జీ తాలను అనుభ స్తున్నారు.

అనాదిగా రాజకీయ కారణాల వలన పేదరికము మన దేశాన్ని పీడిస్తున్న అతిముఖ్యమైన సామాజిక సమస్యగా మారింది. గ్రా ుణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక, రాజకీయ అధికారం కొన్ని వర్గాల హస్తగతమై, ుగిలిన వర్గాలను అణగద్రొక్కడంతో పేదరిక సమస్య మరింత జటిలమైనది. రాజకీయ, ఆర్థిక అధికారం వున్న వర్గాలు ప్రభుత్వ యంత్రాంగం పై పూర్తి పట్టు కలిగి వుండడంతో, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ వర్గాల ప్రయోజనానికే పెద్దపీట వేస్తూ, అసంఖ్యాకమైన నిరుపేద వర్గాలకు ఎలాంటి ప్రయోజనాన్ని, సదుపాయాలను కల్పించడంలేదు.

మానవతావాదాన్ని అణగద్రొక్కి భౌతికవాదం జృంభిస్తున్న నేటి సమాజంలో పేదరికం నానాటికి పెరిగిపోతున్నది. పేదల ప్రయోజనాలకు గండిగొడుతూ వారికి న్యాయంగా అందవలసిన సేవలను, ప్రయోజనాలను రాజకీయ అధికారముతో సంపన్న వర్గాలు చేజిక్కించుకుంటున్నాయి. సంపన్న వర్గాలు వారి సంపదను ప్రతిబింబించే ధంగా లాసవంతమైన కార్లు, భవనాలు, ఆభరణాలు మొ॥ కొనడం, ప్రదర్శించడం కోసం ఆరాట పడుతున్నారు.

పేద ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం రోజురోజుకు పెరిగి, పేద ప్రజలు నిస్సహాయ స్థితిలో ఆత్మన్యూనతా భావంతో, నిరాసక్తతో, నిరాధారంగా జీ స్తున్నారు. ఈ లక్షణాలు ఒక తరం నుండి మరో తరానికి వ్యాపిస్తున్నాయి.

అందుకే పేద ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఆ వర్గంలోని ఇతరులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వారిని మానసికంగా, సామాజికంగా తయారు చేయడం లేదు. కాబట్టి పేదరికం మరింత జృంభిస్తున్నది.

**16.10.** పేదరిక నిర్మూలన

ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదిక 2000/2001 సం॥ లో పేదరికం నిర్మూలనపై త్రిముఖ వ్యూహాన్ని ఖరారు చేసింది.

1. పేదలకు అవకాశాల కల్పన
2. అధికార కల్పన
3. రక్షణ కల్పన

పేదరిక నిర్మూలనలో ప్రభుత్వము మరియు సామాజిక సంస్థల పాత్ర ప్రముఖమైనది. సామాజిక, రాజకీయ, ఆర్థిక సంస్థల మధ్య సమన్వయం వుంటేనే దారిద్ర్యాన్ని నిర్మూలించ వచ్చును. పేదలకు రక్షణ, అధికారాన్ని కల్పించడంలో ఈ క్రింది ప్రక్రియలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.

1. సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయ, న్యాయ వ్యవస్థల్లో సమూలమైన మార్పులు.
2. పరిపాలనలో సమానత్వం నెలకొల్పి, అభివృద్ధి పథకాలను కల్పించడం.
3. అధికార కేంద్రీకరణ, సముదాయ అభివృద్ధి పథకాలను పెంపొందించడం.
4. లింగ వక్షను నిర్మూలించి సమానత్వాన్ని పెంపొందించడం.
5. సమాజ పరంగా వున్న అడ్డంకులను తొలగించడం.
6. పేద వర్గాలకు సామాజిక వనరుల నియోగంలో భాగస్వామ్యం ఇవ్వడం.

పేదలకు సామాజిక రక్షణ కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అ

1. జాతీయ స్థాయిలో ధ సామాజిక భయోత్పాతాలకు ఎదురొడ్డి నిలిచేలా పేద ప్రజలను సమాయత్త పరచడం.
2. సమాజంలో ప్రమాదాలను నివారించడం కోసం, ఎదుర్కోవడం కోసం, ఆదర్శ శాసనాలను తయారుచేయడం.
3. సామాజిక ప్రమాద నివారణోపాయానికి జాతీయ వ్యవస్థ రూపకల్పన.
4. హెచ్.ఐ. . (ఎయిడ్స్) వంటి అంటు రోగాలను తగు రీతిగా నివారించడం.

పంచవర్ష ప్రణాళికల్లో పేదరిక నిర్మూలనకు ప్రాముఖ్యాన్ని కల్పించారు. శరవేగంతో జరుగుతున్న ఆర్థిక అభివృద్ధిలో అన్ని వర్గాలవారికి తగు ప్రాతినిధ్యం కల్పిస్తే, పేదరికాన్ని నిర్మూలించవచ్చునని, వారి జీవన ధానంలో మార్పులతో పట్టణ, గ్రా ంణ పేదల మధ్య తారతమ్యాలుండవని భా ంచారు. కానీ ఈ భావన సత్ఫలితాలను

ఇవ్వలేదు. తర్వాత 'సామాజిక న్యాయంతో బాటు అభివృద్ధి' అనే భావనను 1970 సం॥ నుండి అమలు పరుస్తున్నారు. ఐదవ పంచవర్ష ప్రణాళిక నుండి పేదరిక నిర్మూలనకు ముఖ్య ఉద్దేశ్యంగా ధ వ్యూహాలను రూపొందించారు. పెక్కు పథకాలను ప్రవేశపెట్టారు. అందులో సమగ్ర గ్రా ంణ అభివృద్ధి పథకము (ఐఉ ), జవహార్ రోజ్‌గార్ యోజన (టహ) ముఖ్యమైన . అంతకు పూర్వం అమలు చేస్తున్న ధ పథకాలను ఈ రెండు పథకాలతో అనుసంధానం చేశారు. జె.ఆర్.వై పథకము ఉపాధికల్పనా పథకము, ఐ.ఆర్.డి.పి. సన్నకారు, చిన్నకారు రైతుల, క్షేత్ర మరియు ప్రాంతీయ అభివృద్ధి పథకము మొదలగు వాటిని అనుసంధానం చేశారు.

# నిరుద్యోగము

షయసూచిక

16.11 పరిచయం

16.12 నిర్వచనం

16.13 నిరుద్యోగము యొక్క స్వభావము

16.14 నిరుద్యోగము యొక్క  శ్వరూపం

16.15 నిరుద్యోగము - రకాలు

16.16 పట్టణాలలో నిరుద్యోగము

16.17 నిరుద్యోగ సమస్యకు కారణాలు

16.18 నిరుద్యోగ సమస్య నిర్మూలనా కార్యక్రమాలు

16.11 పరిచయము

భారతదేశం ఎదుర్కొంటున్న ముఖ్యసామాజిక సమస్యల్లో నిరుద్యోగ సమస్య ముఖ్యమైనది. దేశంలో వున్న మొత్తం ఉద్యోగాల సంఖ్య కన్నా ఉద్యోగాల కోసం వేచివుండే వారి సంఖ్య ఎక్కువగా వుండేస్థితిని నిరుద్యోగమంటారు. నిరుద్యోగులు పనిచేసే స్థితిలో వుండి, పనిచేయడానికి సుముఖత చూపుతున్నా ఎటువంటి ఉపయోగకరమైన సంపాదనాపరమైన పరిస్థితి లేనటువంటి స్థితినే నిరుద్యోగమంటారు. కాబట్టి నిరుద్యోగం వల్ల మానవశ్రమ వనరులు పూర్తిగా నశిస్తున్నాయి.

16.12.నిర్వచనము

నిరుద్యోగి అనగా 'పని చేయడానికి శక్తి, సామర్థ్యం వుండి సుముఖత వుండి ఎటువంటి ప్రతిఫలం లభించే పని దొరకని వ్యక్తి'. సామాజికంగా పరిశీలిస్తే నిరుద్యోగ మనగా 'సాధారణ పరిస్థితుల్లో పనిచేయగలిగే సామర్థ్యం వుండి, ప్రతిఫలం లేక నిర్బంధంగా కానీ పని లభించకగానీ ఒక వ్యక్తి వుండే స్థితి'.

డిమెల్లో నిర్వచనం ప్రకారం, నిరుద్యోగం అనగా 'ఒకవ్యక్తి పనిచేయడానికి ఇష్టంగా సంసిద్ధంగా వున్నప్పటికి ఎటువంటి పని దొరకక ప్రతిఫలం లభంచని స్థితి'.

**16.13**.నిరుద్యోగం యొక్క స్వభావము

అభివృద్ధిచెందని దేశాలు మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు, అభివృద్ధి సాధించిన దేశాలకు మధ్య నిరుద్యోగ స్వభావము  షయంలో స్పష్టమైన వ్యత్యాసం కన్పిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిరుద్యోగము స్వచ్ఛందమైనది కాదు. భారతదేశము అభివృద్ధి చెందుతున్న దేశము. ఇక్కడ సమాజ నిర్మితి లోపం వలన నిరుద్యోగం ప్రబలుతోంది. జనాభా  స్ఫోటనము, ఆర్థిక ప్రగతి మందగించడంవలన నిరుద్యోగం ప్రధాన సమస్యగా మారింది. గ్రా ంణ ప్రాంతాల్లో ఫ్రైవత్రాాంవవలన భారతదేశంలో నిరుద్యోగం ముఖ్య సమస్యగా మారింది. నిరుద్యోగానికి మూడు ప్రధాన అంశాలు :

1. వ్యక్తి పనిచేయడానికి సమర్థుడై వుండాలి.
2. వ్యక్తి పనిచేయడానికి అంగీకారంలో వుండాలి.
3. వ్యక్తి పనిచేయడానికి ఏదో ఒక పనిని వెతుక్కునే మనస్తత్వం గలిగి వుండాలి.

ఏ సమాజమైనా తన ప్రజలకు పూర్తిగా ఉద్యోగము లేక పని కల్పిస్తుంది అనుకుంటే ఆ సమాజానికి నాలుగు లక్షణాలుంటాయి.

ఎ. వ్యక్తి తన ప్రతిభా  పాఠవాలకు సరిపడే ఉద్యోగాన్నీ కానీ, పనిని కానీ అతి తక్కువ వ్యవధిలో పొందేటట్లు వుండాలి.

బి. ఖచ్చితంగా ప్రతిఫలం లభించే పని దొరకుతుందనే స్థితి.

సి. ఉద్యోగాలను ఆశించే వారికంటే ఉద్యోగాల సంఖ్య ఎక్కువగా వుండాలి.

డి. ఉద్యోగము లేక పనికి న్యాయమైన ప్రతిఫలం లభించాలి.

**16.14** నిరుద్యోగం యొక్క  శ్వరూపము

భారతదేశంలో 1961వ సం॥ నమోదు చేసుకొన్న నిరుద్యోగుల సంఖ్య 198.33 లక్షలు కాగా 1994వ సం॥ నికి 370.00 లక్షలయ్యింది. అదే ధంగా  ద్యావంతులైన ఉద్యోగుల వారి సంఖ్య 1961వ సం॥ 5.90 లక్షలుకాగా 1994వ సం॥ మార్చి నెలనాటికి 230.00 లక్షలుగా పెరిగింది. 1996వ సం॥ జనవరి నెలనాటికి 368.90 లక్షలు 1996 వ సం॥ ఏప్రిల్ నెల 1వ తేదీ నాటికి భారతదేశంలో వున్న  ద్యావంతులై ఉద్యోగం కోరే నిరుద్యోగుల సంఖ్య 7.5  ంలియన్లు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఒఞ్జ నివేదిక ప్రకటించిన 'ప్రపంచ నిరుద్యోగము 1995' ప్రకారం భారతదేశంలో 22 శాతం మంది మగవారు నిరుద్యోగులుగా వున్నారు. ఈ సంఖ్య ప్రతి సం॥ పెరుగుతోంది. గ్రా ంణ  ప్రాంతాల్లో అల్ప నిరుద్యోగిత రోజురోజుకు పెరిగిపోతూ వుంది.

ఆధునిక పరిశ్రమల వలన ఉద్యోగ అవకాశాలకు సంబంధించి కేవలం 1.6 శాతం వృద్ధి మాత్రం కన్పిస్తుంది. 1992వ సం॥ లెక్కల ప్రకారం దేశంలో 23  ంలియన్ల నిరుద్యోగులున్నట్లు అంచనా వేయబడింది. 1981 - 91

మధ్య కాలంలో 2.1 శాతం జనాభాలో వృద్ధి కన్పించగా, కార్మికులు సంవత్సరానికి 2.5 శాతం పెరిగినట్లు అంచనా వేశారు. 1991 సం॥కి జనాభా మొత్తం 837 ంలియన్లు కాగా అందులో కార్మికుల సంఖ్య 315 ంలియన్లు. ఆ ధంగా జనాభా వృద్ధికంటే కూడా కార్మికుల సంఖ్య పెరిగింది. కానీ ఉద్యోగాలు మాత్రం సంవత్సరానికి 2.2 శాతం గానే ంగిలిపోయాయి. 2002 వ సం॥కి 94 ంలియన్ల నిరుద్యోగులున్నారు. ఎని ందవ పంచవర్ష ప్రణాళిక (1992-97) ప్రకారం 17 ంలియన్ల మంది నిరుద్యోగులుండగా అందులో 7 ంలియన్ల మంది ద్యావంతులు నిరుద్యోగులుగా ంగిలిపోయారు. అల్ప నిరుద్యోగిత క్రిందికి 6 ంలియన్లమంది వస్తారు.

## 16.15.నిరద్యోగము రకాలు

1. గ్రా ´ంణ ప్రాంతాల్లో నిరుద్యోగము - భారతదేశంలో నిరుద్యోగం గ్రా ´ంణ ప్రాంతంలో అధికంగా కన్పిస్తుంది. గ్రా ´ంణ ప్రాంతంలో నిరుద్యోగాన్ని రెండు రకాలుగా భజించారు.

ఎ. సీజనల్ నిరుద్యోగము (Seasonal unemployment)

బి. కనిపించని నిరుద్యోగము (Disguised or Personal unempoyment)

ఎ. సీజనల్ నిరుద్యోగము

గ్రా ´ంణ ప్రాంతాల్లో వ్యవసాయం ప్రధానవృత్తి. కానీ వ్యవసాయం ఎక్కువగా వర్షం ´ంద ఆధారపడడంతో, సంవత్సరం పూర్తిగా వ్యవసాయం ´ంద ఆధారపడిన వారికి పని దొరకడం లేదు. మన పంటల ధానం శాస్త్రీయంగా లేకపోవడం, సాధారణంగా సాంప్రదాయ పంటలే వేయడంతో సం॥ లో 5 నుండి 7 నెలలవరకు పనుల్లేక ఖాళీగా వుంటారు. అదే ధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన తేయాకు, జనపనార, చక్కెర, నూనె మొ॥ పరిశ్రమల్లో కూడా ఈ సీజనల్ నిరుద్యోగం స్పష్టంగా కన్పిస్తుంది.

బి. కనిపించని నిరుద్యోగము

జనాభా స్ఫోటనం వలన మనదేశంలో వ్యవసాయరంగంపై కన్పించని నిరుద్యోగ ప్రభావం వుంది. గ్రా ´ంణ ప్రాంతాల్లో అందరూ వ్యవసాయరంగంలో పని చేస్తున్నట్లు కనిపించినా అందరికీ సంవత్సరం పొడుగునా చాలినంత పని లభించడంలేదు. మన దేశంలో సుమారు 72 శాతం మంది వ్యవసాయం, దానిపై ఆధారపడిన ఇతర వృత్తుల్లో పనిచేస్తున్నారు. అదేవారి జీవనాధారం. 1951 వ సం॥ లో 100 ంలియన్ల మంది వ్యవసాయం మరియు వ్యవసాయంపై అధారపడిన వృత్తుల్లో నిమగ్నమై వుండగా వారి సంఖ్య1991వ సం॥ కి 169 ంలియన్లకు చేరుకొన్నది. అనగా 60 ంలియన్ల మందికి ఉపాధి కరువై నిరుద్యోగులుగా ంగిలిపోయారు. గ్రా ´ంణ ప్రాంతాల్లో సం॥ కి 270 పని దినాలకుగాను 180 పని దినాలు మాత్రమే లభిస్తుండడంతో, 100 ంలియన్ల మందికే ఉపాధి దొరకగా, ఈ రంగంపై ఆధారపడిన 160 ంలియన్లలో 60 ంలియన్ల మందికి ఎటువంటి పనిదొరకడంలేదు.

సెంటర్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ డెవలెప్‌మెంట్ రిసెర్చ్ (CADR) నివేదిక ప్రకారం పంజాబ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం తన కార్మికులకు సం॥ కి 270 పనిదినాలు కల్పిస్తుండగా, ఆంధ్ర, త ుళనాడు, బీహార్ రాష్ట్రాల్లో సగం పనిదినాలే దొరుకుతున్నాయి: కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం పై ఆధారపడిన కార్మికులకు చాలా తక్కువ పని రోజులు లభ్యమవుతున్నాయి. ఈఆఉ నివేదిక ప్రకారం 20 శతాబ్దానికి 180 ులియన్ల మందికి గాను 120 ులియన్ల మందికే ఉపాధి దొరుకుతుంది. ుగిలిన 60 ులియన్ల మంది నిరుద్యోగులుగా వుంటారు. ఈ నివేదిక ప్రకారం నిరుద్యోగులు ఉత్తరప్రదేశ్‌లో 104 లక్షలు, బీహార్‌లో 100 లక్షలు, ఆంధ్రప్రదేశ్ 80 లక్షలు, త ుళనాడులో 66 లక్షలు రాష్ట్రాల్లో ఎక్కువగా వున్నారు.

### 16.16.పట్టణాల్లో నిరుద్యోగము

**1).** పారిశ్రా ుక రంగంలో నిరుద్యోగులు

పరిశ్రమల స్తరణలో జాప్యం, పరిశ్రమలు ఖాయిలాపడడం, పట్టణాల్లో జనాభా అంచనాలకు ుంచి పెరగడం, యంత్రాల నియోగం పెరగడం, గ్రా ుణ ప్రాంతంనుండి వలస మున్నగు కారణాలవలన పట్టణాల్లో నిరుద్యోగం పెరుగుతున్నది. పరిశ్రమల్లో ఉపాధికోరే వారి సంఖ్య పెరిగింది, అదే నిష్పత్తిలో పరిశ్రమలలో ఉద్యోగాలు పెరగలేదు. చాలా పరిశ్రమలు మూతపడడంతో కార్మికులు నిరుద్యోగులుగా ుగిలిపోయారు.

**2).** మధ్యతరగతి, ద్యావంతుల్లో నిరుద్యోగులు

పట్టణాల్లో ద్యావంతులకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా జీ స్తున్నారు. ఈ సమస్య పట్టణ మధ్య తరగతి కుటుంబాల్లో పరీతంగా కన్పిస్తుంది. ద్యారంగంలో ఇటీవలి కాలంలో వచ్చిన మార్పుల వలన ద్యావకాశాలు మెరుగవడంతో ద్యను పూర్తిచేస్తున్న యువతీ, యువకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. అందుకు ఆణుగుణంగా ఉపాధి అవకాశాలు పెరగడంలేదు. 1962 సం॥లో 5.9 లక్షల మంది ద్యావంతులు నిరుద్యోగులుగా వుండగా 1994 సం॥కి 230.50 లక్షల మంది ద్యావంతులు నిరుద్యోగులుగా ుగిలారు.

### 16.17నిరుద్యోగ సమస్యకు కారణాలు

**1)** జనాభా స్ఫోటనము

మనదేశంలో నిరుద్యోగ సమస్యకు ప్రధానకారణం జనాభా పెరుగుదల. 2.5 శాతం జనాభా వృద్ధి వలన ప్రతి సం॥ 4 ులియన్ల మంది కార్మిక రంగానికి అదనంగా వచ్చిచేరుతున్నారు. ి రందిరికీ ఉపాధి కల్పించడం పెద్ద సవాలుగా మారింది.

**2)** మందగించిన అభివృద్ధి

అభివృద్ధి పథం అనుకొన్న లక్ష్యాలను చేరుకోకపోవడంతో ఆర్థిక అభివృద్ధి నశించి, ఉపాధి అవకాశాలు మృగ్యమై పోతున్నాయి.

**3)** వ్యవసాయరంగం వెనుకబడటం

సాంప్రదాయ పద్ధతుల్లోనే వ్యవసాయం చేయడం, ఆధునిక పద్దతులను అవలంబించక పోవడంతో గ్రా ిణ ప్రాంతాల్లో వ్యవసాయంలో ఉత్పత్తి, ఉపాధి రంగంల్లో అభివృద్ధి కన్పించడంలేదు.

**4)** పారిశ్రా ిక అభివృద్ధి కుంటు పడడం

ప్రపంచ మార్కెట్లో పోటీకి తగ్గట్టు ఉత్పత్తి మరియు నాణ్యత లేకపోవడం, మూలధనం లేకపోవడం, సాంకేతిక జ్ఞానం లేకపోవడం, ముడిసరకుల లే ి, సరిపడి నంత ద్యుత్తు లేకపోవడం మొదలగు కారణాల వలన పరిశ్రమల్లో అభివృద్ధి కుంటుపడింది.

**5)** వలస

గ్రా ిణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు పరీతంగా వలస రావడంతో నైపుణ్యంలేని వారికి ఉపాధి దొరకడం దుర్లభమైనది.

**6)** నేటి ద్యా ధానము

ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, ద్యావంతులు ఎక్కువకావడం, ఉపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వలేని ద్యా ధానం, సాంకేతిక పరిజ్ఞానం అసంపూర్తిగా వుండడం మొదలగు కారణాల వలన ద్యావంతులు నిరుద్యోగులుగా ిగిలారు. స్వయం ఉపాధి రంగం పట్ల అనాసక్తితో యువకుల్లో నిరుత్సాహం, నిర్లిప్తత పెరిగిపోతున్నది.

## 16.18.నిరద్యోగ సమస్య నిర్మూలనా కార్యక్రమాలు

ఈ సమస్య నిర్మూలనకు ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టింది. పంచవర్ష ప్రణాళికల్లో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు

a) గ్రా ిణ పనుల పథకం (Rural Works Programme).

b) సన్నకారురైతులు, వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజెన్సీలు (Marginal and Agricultural Labourers (MFAL) Development Agencies).

c) చిన్నకారురైతుల అభివృద్ధి ఏజెన్సీలు (Small Farmers' Development Agencies).

d) అర ిలియన్ ఉద్యోగాల పథకం (Half-a-Million Job Programme).

e) కరువుప్రాంత పథకం (Drought Area Programme).

(f) గ్రామీణ ఉద్యోగాలకై ఋణ సదుపాయం (Cash Programme for Rural Employment).

g) పనికి ఆహార పథకము (Food-for-Work-Scheme).

h) సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకము (Integrated Rural Development Programme - IRDP).

i) భూమిలేని గ్రామీణ నిరుపేదల ఉపాధి గ్యారంటి పథకము. (Rural Landless Employment Guarantee Programme - RLEGP).

j) Jawahar Rozgar Yojana (JRY).

k) గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణ (Training of Rural Youth for Self Employment - TRYSEM).

పాఠం 17

# ఆరోగ్యము మరియు గృహవసతి

## 17.0. లక్ష్యం

ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము ఆరోగ్య సమస్యను, నివాస గృహ సమస్యను గురించి చర్చించడం మరియు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఎన్నుకొన్న పథకాల గురించి వరించడం.

షయసూచిక

17.1. పరిచయం

17.2. ఆరోగ్యము - సమాజము

17.3. ఆరోగ్య ప్రణాళికలు

17.4. సాధించిన

17.5. పరి ంతులు

17.6. ప్రాథ ంక ఆరోగ్య కేంద్రాలు - లక్ష్యాలు

17.7. రోగ నిరోధక కార్యక్రమాలు (Immunisation Programmes)

17.8. మాతా - శిశు ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు

17.9. పౌష్టికాహారం

17.10. రోగ నిరోధక కార్యక్రమాలు

17.11. త్రాగునీటి సరఫరా మరియు పరిశుభ్రత

## 17.1. పరిచయము

మనదేశంలో అనారోగ్యము, ఆరోగ్య రక్షణలో లోపాలు నివాస గృహవసతి లే ం మొదలుగున్న ముఖ్యమైన సమస్యలు. ఈ సమస్యల ప్రభావము మానవ వనరుల అభివృద్ధిపైనే కాక జాతీయ అభివృద్ధిపైన, ఆర్థికాభివృద్ధి పైన మరియు సామాజిక ఐక్యత పై కూడా ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రభుత్వము ఈ సమస్యలను నిర్మూలించడానికి ధ జాతీయ స్థాయి పథకాలను ప్రవేశపెట్టింది.

## 17.2. ఆరోగ్యము సమాజము

సమాజము యొక్క ఆరోగ్యస్థితి ఆ సమాజపు ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక మత వ్యవస్థలతో సన్నిహిత సంబంధాలను కలిగి వుంటుంది. ఈ వ్యవస్థలలో సమూలమైన మార్పులు తీసుకురాగలిగితే ప్రజారోగ్యము నిలకడగా వుంటుంది. మనకు స్వాతంత్ర్యము సిద్ధించిన సమయంలో దేశంలో ఆరోగ్య స్థితి అధ్వాన్నంగా వుండేది. అరకొర సౌకర్యాలు కూడా పట్టణ ప్రాంతాలకే పరి ుతమయ్యాయి.

భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం పౌష్టికాహార స్థితిని మెరుగుపరచడం, ప్రజల జీవన స్థాయిని పెంచడం, ప్రజారోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం ప్రభుత్వం యొక్క ప్రాథ ుక ధులను పేర్కొంటున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ (ాఐష్ట్ల ఆరోగ్యాన్ని ఇలా నిర్వచించింది ; 'ఆరోగ్యమంటే సంపూర్ణ శారీరక, మానసిక, సామాజికంగా ఉన్నతమైన జీ తం గడపటమే. కేవలం రుగ్మతలు లేనందువలన ఆరోగ్యవంతుడనలేము. ి లైనంత వరకు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడం ప్రతి పౌరుని ప్రాథ ుక హక్కు. ఆరోగ్య క్షేత్రంలోనే కాదు సామాజిక, ఆర్థిక క్షేత్రాల్లో తగు చర్యలు తీసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ప్రతి పౌరుడు తయారుకావాలి. ఇది ముఖ్యమైన సామాజిక లక్ష్యం కావాలి' ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఆల్మా ఆటా సమావేశం డిక్లరేషన్ ప్రకారం 'అందంకీ 2000 సం॥ నాటికి' ఆరోగ్యం అనే దానిపై భారతదేశం సంతకం చేసింది.

## 17.3. ఆరోగ్య ప్రణాళికలు

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల్లో ఆరోగ్య సేవల కల్పనకు కావలసిన మౌళిక సదుపాయాలను కలిగించడానికి సమాయత్తమయ్యారు. ప్రాథ ుక ఆరోగ్య కేంద్రాలు జిల్లా మరియు తాలూకా ఆసుపత్రులను ఏర్పాటుచేయమని భోరె (Bhore) క ుటీ సిపార్సులను అమలు చేశారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై దృష్టినిలిపారు. నాలుగు, ఐదు పంచవర్ష ప్రణాళికల్లో ఆరోగ్యము, కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యత, అంటురోగాల నిరోధాన్ని లక్ష్యంగా వాడుకొన్నారు. 1983వ సం॥ జాతీయ ఆరోగ్య ప్రణాళికను (ఖు ) తయారుచేసి ఆల్మా ఆటా డిక్లరేషన్ (అందరికీ 2000 సం॥ నాటికి) జయవంతం చేయడానికి పలు వ్యూహాలు రూపొందించారు. ఏడు, ఎని ుదవ పంచవర్ష ప్రణాళికల్లో - తల్లులకు, శిశువుకు, అంగవైకల్యం వున్నవారికి ప్రత్యేక వైద్య సదుపాయాలు పొందుపరిచారు. 1990 సం॥ నుండి ఆరోగ్య సేవల స్తరణ, మౌళిక సదుపాయాల కల్పన, నిపుణుల నియామకం మొ॥ వాటికి ప్రాధాన్యతను ఇచ్చారు.

## 17.4. సాధించిన

ప్రణాళికా బద్ధంగా, వ్యూహాత్మకంగా ఆరోగ్య సేవలకు స్తరించడం వలన మంచి ఫలితాలు వచ్చాయి. 1941-51వ సం॥ మధ్య వున్న క్రూడ్ మరణాల రేట్లు వెయ్యిమందికి 27 మంది వుండగా, 1988 సం॥ నాటికి వెయ్యిమందికి కేవలం 11 మందిగా నమోదయ్యింది. అదే ధంగా శిశుమరణాలు 1941-51వ సం॥ వెయ్యి

శిశువులలో 169 మంది మరణించగా, 1971 సం॥కి 129 శిశువులు, 1988 సం॥కి 94 శిశుమరణాలు నమోదయ్యాయి. అలాగే ఒకప్పటి ప్రాణాంతకమైన మశూచి వ్యాధిని 1970 సం॥ మధ్య కాలానికి పూర్తిగా నిర్మూలించగలిగారు.

తర్వాత చాలా అంటురోగాల వ్యాప్తిని అరికట్టగలిగారు. అదే ధంగా స్వాతంత్ర్యం నాటికి సంవత్సరానికి 7.5 లక్షల మరణాలను, 1986వ సం॥నికి 15,000 మరణాలకు తగ్గించగలిగారు. 40 సం॥లో ఆరోగ్య మౌళిక సదుపాయాల్లో కూడా ప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకొన్నాయి.

1987వ సం॥ మార్చి 31 నాటికి ఈ క్రింది సౌకర్యములు కలవు.

| | |
|---|---|
| ప్రాథ ుక ఆరోగ్య కేంద్రాలు | 16,449 |
| సబ్‌సెంటర్లు | 1,09,644 |
| సముదాయ ఆరోగ్య కేంద్రాలు | 1,293 |
| శిక్షణపొందిన మంత్రసానులు | 5,59,000 |
| గ్రా ుణ ఆరోగ్య సహాయకులు | 3,92,000 |
| బహుళార్థ ఆరోగ్య సేవకులు (స్త్రీలు) | 1,08,000 |
| (పురుషులు) | 85,000 |
| వైద్యవృత్తిని అవలంబించేవారు | 6,00,000 |
| ిరిలో అల్లోపతి వైద్యాన్ని అవలంబించేవారు | 3,00,000 |
| నర్సులు | 1,50,000 |
| ుడ్‌వైఫ్స్ | 1,50,000 |

1941-51 సం॥ నాటికి జీవన ప్రమాణం 32 సం॥ కాగా, 1985-86 సం॥ నాటికి జీవన ప్రమాణం 55 సం॥ రాలకు పెరిగింది. 1990-2000 సం॥ నాటికి జీవన ప్రమాణం 60 సం॥లు అయినది.

## 17.5. పరి ుతులు

పంచవర్ష ప్రణాళికలు ఆరోగ్యవ్యవస్థ ఏర్పాటులో నిర్దేశించిన లక్ష్యాలను అధిగ ుంచలేదు. మౌళిక సదుపాయాల కల్పనలో, గ్రా ుణ, పట్టణాల మధ్య ఆరోగ్య సేవల కల్పనలో, ప్రాంతాల వారీ కేటాయింపుల్లో పరీతమైన అసమానతలు చోటుచేసుకొన్నాయి. ఆరోగ్యవసతుల కల్పనలో తీవ్రజాప్యం జనాభా స్ఫోటనాన్ని అదుపు చేయలేకపోవడం ఈ నాటికీ ప్రముఖమైన సమస్యలుగా దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. పాశ్చాత్య దేశాల ధానాలను, ప్రణాళికలను మనం అనుకరించడం వలన తీవ్రనష్టాలకు గురి అయ్యాము.

ఆసుపత్రులలో లభించే ఆరోగ్య సేవలు పేదవారికి లభించినప్పటికి, సాంకేతికంగా ఉన్నతమైన సేవలు, ఖరీదైన మందులు సమాజంలోని ఉన్నత వర్గాల వారికే ఎక్కువగా లభిస్తున్నాయి. గ్రా ంణ నిరుపేదలకు ఆరోగ్య సేవలు చాలీ చాలకుండా లభ్యమవుతున్నాయి. గ్రా ంణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో ఫలమవడంతో ఆరోగ్యము, ద్య అను రెండు ప్రధాన అంశాలకు వారు దూరమయ్యారు. పట్టణాల్లో ద్య, ఆరోగ్య వ్యవస్థలు మెరుగుపడ్డాయనడంలో అతిశయోక్తి లేదు.

అంటురోగాల వ్యాప్తిని అరికట్టడంలో జననాల సంఖ్యను తగ్గించడంలో గత నాలుగు దశాబ్దాలుగా పురోభివృద్ధి కనిపించినా, సాధారణ ఆరోగ్య అంశాలు మెరుగుపడలేదు. చాలామంది గ్రా ంణులకు ప్రాథ ంక ఆరోగ్య కేంద్రాల గురించి వరాలు తెలియవనడంలో అతిశయోక్తి లేదు. వాటిని సరిగ్గా నియోగించుకోవడంలో అప్రమత్తంగా లేరు. రోగాలు, పౌష్ఠికాహార లే ం, స్త్రీలు, శిశువుల మరణాల రేట్లు పెరగడం సాధారణ షయంగా మారిపోయింది. ఐదు సంవత్సరాల వయస్సు పిల్లల్లో పలురకాల వ్యాధుల వలన ఎంతో మంది ప్రాణాలు వదులుతున్నారు. ఇఒఃతో (బీహరు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్) రాష్ట్రాల్లో శిశుమరణాలు 100 మందికి 80 వుండడం సభ్య సమాజాన్ని తలదించుకొనేలా చేస్తున్నది. ఈ షయంలో కేరళ, పంజాబు, ఉత్తర - తూర్పు రాష్ట్రాల్లో 100 మంది శిశువులకు 15-20 మంది మాత్రమే మరణిస్తున్నారు. రోగ నిరోధక శక్తి కలిగించే ఆరు రకాల సూదిమందులపై ఇంతవరకు గ్రా ంణ, పట్టణ నిరుపేదల్లో అవగాహన కల్పించడంలో ఫలమయ్యాము. రక్షిత మంచినీటి సౌకర్యంలేక, ఎంతో మంది అతిసార వ్యాధి బారినపడి కన్నుమూస్తున్నారు. ఆరోగ్య సేవలకోసం జాతీయ బడ్జెట్‌లో కేటాయించిన 4 నుండి 10 శాతం జనాభాపరంగా ప్రపంచంలో రెండో పెద్ద దేశమైన మన దేశంలో చాలా తక్కువ. చాలా రాష్ట్రాలు 10 శాతం కంటే తక్కువ నిధులను ఆరోగ్య పరిరక్షణకు నియోగిస్తున్నాయి. కేరళ, త ంళనాడు, కొన్ని ఉత్తర - తూర్పు ప్రాంత రాష్ట్రాలు మాత్రం 10 శాతం కంటే ఎక్కువ నియోగిస్తున్నాయి. నిధుల మంజూరు రాష్ట్ర జనాభా ప్రాతిపదికను బట్టి, సమస్య ప్రాధాన్యతను బట్టి, పేదరిక శాతాన్ని బట్టి కేటాయించబడడం లేదు. గ్రా ంణ, పట్టణ ప్రాంతాల మధ్య ఆరోగ్య సేవల కల్పనలో పరీతమైన తేడాలు చూడవచ్చును. శిక్షణ మరియు వనరుల నియోగం, సముదాయంలో పాల్గొనే చొరవ కరువయ్యాయి.

## 17.6. ప్రాథ ంక ఆరోగ్య కేంద్రాల లక్ష్యాలు

1. ఆరోగ్య పరిరక్షణ ప్రజలందరికీ అందుబాటులో వుండాలి. ప్రజలకు అవసరమైన, ఆమోదయోగ్యమైన, భరించే ధంగా తయారు చేయడం.
2. ప్రాథ ంక కేంద్రాలను సామాజిక వ్యవస్థలుగా ధృకోప్ధానికి, శాస్త్రీయ నిర్వహణకు, వృత్తి ర్వహణ శిక్షణకు ప్రాధాన్యతను ఇవ్వడం.
3. స్థానిక వనరులు, స్థానిక నైపుణ్యాన్ని గుర్తించి మెరుగుపరచి ఆరోగ్య పరిరక్షణలో, సేవలు అందించడంలో అభివృద్ధిపరచడం.
4. సాంకేతిక అభివృద్ధికి, సామాజిక వ్యవస్థలకు మధ్య సమన్వయం.

5. ఆరోగ్య సేవలందించడంలో అన్ని అంశాల సమగ్ర సమన్వయం.

6. స్థానిక సమస్యలకు ప్రాధాన్యత.

7. ప్రాథ ుక ఆరోగ్య-రక్షణ యంత్రాంగానికి ముఖ్య అంగాలైన ప్రణాళిక మరియు నిర్వహణలో కేంద్రికరణ.

మౌళిక సదుపాయాల కల్పన

కనిష్ఠ అవసరాల కార్యక్రమంలో భాగంగా, జనాభాను బట్టి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేశారు

సముదాయ ఆరోగ్య కేంద్రాలు (Community Health Centres-CHCs)

ఇ 30 పడకల ఆసుపత్రులు. ప్రతి లక్షమంది జనాభా వుండే ప్రాంతంలో / పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది. నలుగురు ప్రత్యేక నైపుణ్యం గల వైద్యులుంటారు. అందులో ఒక చిన్న పిల్లల డాక్టరు, స్త్రీల వ్యాధులకు మరొక డాక్టరు వుంటారు.

ప్రాథ ుక ఆరోగ్య కేంద్రాలు (Primary Health Centres-PHCs)

ప్రతి 30,000 జనాభాగల ప్రాంతానికి ఒక ప్రాథ ుక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. కనీసం ముగ్గురు డాక్టర్లు వారిలో ఒకరు స్త్రీల వ్యాధుల నిపుణులు ఉంటారు.

సబ్ సెంటర్లు : ప్రతి 5000 మంది జనాభాకు ఒక సబ్‌సెంటరు ఏర్పాటు చేశారు.

ఐదు కిలో ీటర్ల పరిధిలోని ప్రజలు అత్యవసర వైద్య సదుపాయాలను నియోగించుకునే ధంగా ప్రాథ ుక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేశారు. వాస్తవానికి నియోగంలో ఎన్నో ఇబ్బందులున్నాయి. వైద్య సిబ్బంది కొరత వున్నది. వైద్యులు గ్రా ీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో, కొండప్రాంతాల్లో, మారు మూల ప్రాంతాలలో పనిచేయడానికి ఇష్టపడకపోవడంతో ఎన్నో ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. అత్యవసరమైన మందుల కొరత అన్ని ప్రాథ ుక, సముదాయ ఆరోగ్య కేంద్రాల్లో వున్నది. సబ్‌సెంటర్లలో ఒక్క ఆఠ మాత్రమే వుంటారు. కాబట్టి ఆమె ఒక్కటే చాలాగ్రామాలు తిరగవలసి వుంటుంది. అక్కడ బహుళార్థక ఆరోగ్య కార్యకర్తలను (ఒకస్త్రీ, ఒక పురుషుడు) నియ ుస్తే మంచి ఫలితాలు వుంటాయి. కానీ వారికిచ్చే శిక్షణ ఎంత వరకు సముదాయానికి వుపయోగపడుతుందనేది ప్రశ్నార్థకమే.

## 17.7. రోగ నిరోధక కార్యక్రమాలు

యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం (UIP) చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. ఆరు ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించడంలో సఫలీకృతమవుతున్నది (Tetanup).

ఎ. ధనుర్వాతము: ీ కార్యక్రమాల స్తరణ వలన 1990 సం॥ నికి 85 శాతం మంది మహిళలకు సూదిమందు ఇవ్వడంలో కృతకృత్యులయ్యారు. కాబట్టి ప్రతి వెయ్యిమంది శిశు జననాలలో ఒక్క శిశువు మాత్రమే ధనుర్వాతము వలన మరణించడం సంభ ంచింది. అదే గతంలో గ్రా ుణ ప్రాంతాల్లో 13.3 మంది, పట్టణ ప్రాంతాల్లో 3.2 మంది శిశువులు మరణించేవారు.

బి. పోలియో-మైలిటిస్ (్రెవా।ెష): పోలియో వ్యాధిపై స్తారంగా ప్రచారం జరుగుతున్నది. వెయ్యిమంది శిశువుల్లో 1.5 నుండి 1.7 మంది శిశువులు పట్టణ ప్రాంతాల్లో, 1.6 నుండి 1.8 మంది శిశువులు గ్రా ుణ ప్రాంతాల్లో ఈ వ్యాధి బారిన పడినట్లు 1990 సం॥ నివేదికలు తెలియజేస్తున్నాయి.

సి. ఇఊఏ : ఈ సూదిమందు వలన 1988 మార్చి నాటికి సంవత్సరపు లోపు పిల్లల్లో 72 శాతం మంది పిల్లలకు రక్షణ కలిగింది.

డి. డి.పి.టి.

B. Measles

## 17.8. మాతా శిశు ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు

ఆరోగ్య పరిరక్షణలో స్త్రీ మరణాలు, శిశుమరణాలను తగ్గించడం మరియు శిశు ఆరోగ్యం ప్రధాన అంశాలుగా పరిగణింప బడ్డాయి. మాతా-శిశు సంరక్షత సేవలకు ఆరోగ్య వ్యవస్థలో ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగింది. కాన్పు సమయంలో తల్లులకు లభించే ఆరోగ్య సేవలను బట్టి తల్లుల మరియు పిల్లల మరణాల సంఖ్య ఆధారపడి వుంటుంది.

ప్రసవ సమయంలో శిక్షణ పొందిన సిబ్బంది హాజరు కావడంలో శిశుమరణాల సంఖ్య 138 నుండి 102 కు తగ్గింది. గ్రా ుణ ప్రాంతాల్లో శిక్షణ పొందిన సిబ్బంది హాజరు కావడం 26.3 శాతం నుండి 30.5 శాతంకు పెరిగింది. అలాగే పట్టణ ప్రాంతాల్లో 65.8 శాతం నుండి 72.3 శాతం హాజరు కావడం పెరిగింది. కావున శిశు మరణాల సంఖ్య తగ్గముఖం పట్టింది.

## 17.9. పౌష్ఠికాహారం

వ్యక్తుల జీవనస్థాయిని నిర్ణయించడంలో పౌష్ఠికాహార పాత్ర ప్రముఖ పాత్ర వహిస్తుంది. ముఖ్యంగా పిల్లల్లో పౌష్ఠికాహార పాత్రను స్మరించలేము. పౌష్ఠికాహార లే ు మరణ శాతంపై, ఆరోగ్యంపై, జీవన ప్రమాణం పై తన ప్రభావాన్ని చూపుతుంది.

మన దేశంలో 39.9 శాతం గ్రా ుణ ప్రజలు, 2.7 శాతం పట్టణ ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర జీ తాన్ని గడుపుతున్నారు. పౌష్ఠికాహార లే ు అనే ప్రధాన సామాజిక సమస్య దారిద్ర్యం, నిరుద్యోగం వలన ఉత్పన్నమైన జటిలమైన సమస్య. ఈ పౌష్ఠికాహార లే ు ముఖ్యంగా శిశువుల్లో, చిన్న పిల్లల్లో, బాలింతలు, గర్భిణీస్త్రీలలో

ఎక్కువగా వుంటుంది. ారంతా నిరుపేదలే. ఈ పౌష్ఠికాహారం లేకపోవడం మూలాన రక్తహీనత, రే చీకటి, గొంతువాపుడు మొదలగు రుగ్మతలు కలుగును.

శిశువుల్లో, చిన్నపిల్లల్లో, గర్భిణీస్త్రీలల్లో, బాలింతల్లో పౌష్ఠికాహార లే ని సరిదిద్దడానికి అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టారు.

ఎ. సమగ్ర శిశు అభివృద్ధి పథకాలు

బి. ప్రత్యేక పౌష్ఠికాహార పథకాలు

సి. బాలవాడి పౌష్ఠికాహార పథకాలు

డి. మధ్యాహ్న భోజన పథకము

ఇ. గోధుమతో తయారుచేసిన అనుబంధ ఆహారము

ఈ పథకాల వలన సుమారు 25 ిలియన్ల శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు లాభపడుతున్నారు.

## 17.10. రోగ నిరోధక కార్యక్రమాలు

ముఖ్యమైన అంటువ్యాధులను, ఇతర వ్యాధులను నిర్మూలించడానికి, పూర్తిగా నిరోధించడానికి పలు పథకాలతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎక్కువ శాతం నిధులను మంజూరు చేస్తున్నది. జాతీయ స్థాయిలో నివారించడానికి, పూర్తిగా నిర్మూలించడానికి ఈ క్రింది వ్యాధులను ఎంచుకొన్నారు.

ఎ. మలేరియా

బి. కాలా - అజార్

సి. జపనీస్ ఎన్‌సెఫలిటిస్ మెదడువాపు

డి. కుష్ఠు

ఇ. క్షయ

ఎఫ్. అంధత్వము

జి. ఎయిడ్స్

హెచ్. అతిసార

ఐ. కేన్సర్

జె. గొంతువాపు

కె. గినియపురుగు నిర్మూలన

ఎల్. మధుమేహ వ్యాధి

ఎమ్. వృత్తిపరమైన ప్రమాణాలు

ఎన్. ఊపిరితిత్తుల వ్యాధులు

## 17.11. త్రాగునీటి సరఫరా మరియు పరిశుభ్రత :

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో జాతీయ త్రాగునీటి సరఫరా పథకాన్ని 1954వ సం॥లో ప్రారంభించారు. తర్వాత నిధులు మంజూరు చేయడంతో రక్షిత మంచినీరు సరఫరా, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్య ఇచ్చినా తృప్తికరంగా కార్యక్రమాలు చేపట్టలేదు. 1980 మార్చి నాటికి రెండు లక్షల గ్రామాలలో నివసించే 160 మిలియన్ల మందికి కనీసం త్రాగు నీటి సౌకర్యం కల్పించబడలేదు.

వందలకొలది చిన్న చిన్న పట్టణాల్లో త్రాగునీటి సౌకర్యాల కల్పన, పరిశుభ్రత, మురుగు కాల్వల నిర్వహణ లోపభూయిష్టంగా తయారు చేయడంతో రోగాల సంఖ్య పెరిగి, నీటి కాలుష్యం వలన వచ్చేజబ్బులు నానాటికీ పెరిగిపోతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి కొరతను నివారించడానికి భారత ప్రభుత్వం 1986 సం॥ ఆగష్టు నెలలో ఒక Technology Mission ను ఏర్పాటుచేసింది. 1990 వ సం॥ నాటికి త్రాగునీటి కొరత సమస్యను అధిగమించాలని, నిరాటంకంగా త్రాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యాలను ఎంచుకొన్నారు. ఈ లక్ష్యాలను సమర్థవంతంగా అధిగమించుటకు మరో ఐదు సబ్ మిషన్స్ ప్రవేశపెట్టారు. అ

1. గినియాపురుగు నిర్మూలన.
2. ఫ్లోరొసిస్ నియంత్రణ.
3. త్రాగునీటి నుండి ఇనుమును వేరు చేయడం.
4. నీటి లవణసాంద్రతను తగ్గించడం.
5. భూగర్భ జలాలను పరిరక్షించడం.

ఆరోగ్య సంరక్షణ అందుబాటు: ప్రధాన అంశాలు (Access to Health Care : Critical Issues)

సమాజ స్థరీకరణకు, ఆరోగ్యస్థాయికి మధ్య సంబంధం వుందని పెక్కు సామాజిక విశ్లేషణల వలన తెలుస్తున్నది. స్థరీకరణలోని దిగువ వర్గాలకు ఉన్నతమైన, విశేషమైన, ఆరోగ్య సేవలు అందడంలేదు. ఎందుకంటే ఆరోగ్య పరిరక్షణ పంపిణీలో అసమానతలు చోటుచేసుకొన్నాయి. అలాగే ఉన్నతమైన ఆరోగ్యానికి దోహదంచేసే పరిస్థితులలోను అసమానతలు చోటుచేసుకున్నాయి.

ఆరోగ్యానికి దోహదం చేసే పౌష్ఠికాహారము, ఆదాయము, పరిసరాల పరిశుభ్రత, జీవనస్థాయి మొదలగు అంశాలలో దిగువ వర్గాల ప్రజలు వెనుకబడడంతో వారి ఆరోగ్య స్థాయి ఆశించినంతగా పెరగలేదు.

సమాజంలో ఆదాయము మరియు ఆరోగ్యము అనే ప్రముఖ అంశాల్లో అసమానతలతో కూడిన పంపిణీ వుండడంతో ప్రాణాంతకమైన, దీర్ఘకాలిక వ్యాధులు తక్కువ స్థాయి ఉద్యోగులలో, నిరుద్యోగులలో కన్పిస్తుంది. అదే ధంగా ఒక సంవత్సరానికి ఒక వ్యక్తి పనిచేసే దినాల సంఖ్య ఆ వ్యక్తి ఆరోగ్యంతో ముడిపడి వున్నది.

కైరో సమావేశంలో నివేదిక ప్రకారం 50 శాతం దేశీ సహాయం మరియు 50 శాతం అంతర్గత ప్రభుత్వ ఖర్చు కలిపి పేదలకు ఉద్యోగాల రూపకల్పనకు, నిరుపేదలకు ఆదాయ కల్పనకోసం వెచ్చించాలని సూచిస్తుంది. అదే ధంగా 20 శాతం సహాయం మరియు 20 శాతం ప్రభుత్వ ఖర్చు (Popularly known as 20:20 formula) రెండింటినీ కలిపి మౌళిక సామాజిక సేవల కల్పనకు వెచ్చించాలని సూచిస్తున్నది.

ప్రస్తుతం దేశీ సహాయ నిధులలో 2 శాతం ప్రాథ ుక ద్యకు, 4 శాతం ప్రాథ ుక ఆరోగ్యానికి, 2 శాతం కంటే తక్కువ కుటుంబ నియంత్రణకు వెచ్చిస్తున్నాము. ఆశించిన ఫలితాలను పేదలు అనుభ ంచ లేకపోతున్నారు. మరో శేషమే ుటంటే గ్రా ుణ ప్రాంతాల్లో వున్న ఆరోగ్య వసతులను సరిగ్గా నియోగించు కోలేకపోతున్నారు. చాలామంది గ్రా ుణులు ఇంకా మూఢనమ్మకాలతో మానవాతీత శక్తులను నమ్ముతున్నారు. మరికొందరు నకిలి వైద్యులను నమ్మడం సాధారణ షయం. ఏ రాష్ట్రమైనా ఆరోగ్య సదుపాయాల కల్పనలో ముందుంటే ఆ రాష్ట్రము ఆర్థికంగా కూడా ముందంజ వేస్తుందనడానికి కేరళ రాష్ట్రాన్ని ఉదహరించవచ్చును.

**పాఠం 18**

# పర్యావరణ క్షీణత

## లక్ష్యం

పర్యావరణ క్షీణతను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడమే ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఈ పాఠం క్రింది అంశాలను వరిస్తుంది.

- పర్యావరణాన్ని నిర్వచించడం.
- పర్యావరణ క్షీణతను గురించి అర్థంచేసుకోవడం.
- పర్యావరణ క్షీణత స్వభావాన్ని, దిశను అంచనా వేయడం.
- పర్యావరణ క్షీణత కారణాలను వరించడం.
- పర్యావరణ క్షీణతను నియంత్రించడానికి గల కారణాలను అన్వేషించడం.

## షయసూచిక


18.0 లక్ష్యం

18.1. పరిచయం

18.2. నిర్వచనము

18.3. పర్యావరణ క్షీణత

18.4. నేటి పర్యావరణ క్షీణత - స్వభావము, పరిధి

18.5. కాలుష్యము

18.6. కాలుష్యము - రకాలు

18.7. అడవులను చక్షకారహితంగా నిర్మూలించడం

18.8. నియంత్రణ పద్ధతులు

18.9. కాలుష్యాన్ని నియంత్రించడం

18.10. పర్యావరణ చట్టాలు

18.11. సారాంశము

18.12. నమూనా ప్రశ్నలు

## 18.1. పరిచయము

పర్యావరణాన్ని గురించి ప్రపంచ వ్యాప్తంగా అందరూ చర్చిస్తున్నారు. పర్యావరణ శాస్త్రజ్ఞులే కాదు, ఇతర శాస్త్రాలకు సంబంధించిన ద్యావేత్తలు, ప్రణాళికా రచనా శాస్త్రజ్ఞులు, ద్యావేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, సమాజ శాస్త్రజ్ఞులు, చివరికి సామాన్యుడు కూడా పర్యావరణాన్ని గురించి చర్చించడం, ఆలోచించడం, ఆందోళన చెందడం మనం నిత్యం గమనిస్తూ వుంటాము. ప్రతి ప్రాణి ఎదుగుదలకు, ఆరోగ్యానికి, సంతానోత్పత్తికి పరిసరాల ప్రభావం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్నది. పరిసరాలంటే కేవలం గాలి, నీరు, భూ ం, వాతావరణం, వృక్షాలు, జంతుజాలమే కాదు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల మధ్య మనం బ్రతకడాన్ని కూడా పర్యావరణమంటారు.

పర్యావరణ సమస్యలు ఒక్క దేశానికో, ఒక్క ఖండానికో పరి ంతం కాలేదు భూగోళమంతా ఈ సమస్యలతో తల్లడిల్లుతున్నది. అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి పథంలో పయనిస్తున్న దేశాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న నిరుపేద దేశాల్లో కూడా ఈ సమస్యలు కొలువై వున్నాయి. ముఖ్యమైన పర్యావరణ సమస్యలు ఏ ంటంటే పర్యావరణ సమతుల్యంలో భారీమార్పులు, ఎడారులుగా మారుతున్న వ్యవసాయ భూములు, నశించిపోతున్న వృక్ష సంపద మరియు జంతు సంపద, కాలుష్యం మొదలగున .

మానవుడు అనాదిగా తన పరిసరాలను అభివృద్ధి చేస్తూ, తాను పరిసరాలలో ఒక భాగంగా మనగలిగాడు. కానీ నేటి మానవుడు స్వార్థంతో పరిసరాలను సర్వనాశనం చేసి పర్యావరణ క్షీణతకు తానే కారణమయినాడు. భారతదేశములో జనాభా స్ఫోటనం కారణంగా ప్రకృతి వనరుల నియోగంపై అధిక భారంపడింది. అందరికీ సరిపడే వనరులు క్రమంగా క్షీణించడం మొదలయ్యింది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వనరుల వేటలో ఎన్నో అపశృతులు చోటుచేసుకొంటున్నాయి.

## 18.1. నిర్వచనము

మానవుడు జీ స్తూ, పనిచేస్తూ, మనుగడ సాగించే చుట్టూవున్న పరిసరాలనే పర్యావరణం అంటారు. అంటే కేవలం మన చుట్టూవుంటే పరిసరాలేకాదు, మానవుని నిత్యకృత్యాలైన తమ ఉపాధి, ఉద్యోగం, ఉత్పత్తి జీ తం, వాటిని ప్రభా తం చేసే గాలి, నీరు, భూ ం అడవులు, జంతు సముదాయం, వృక్ష సముదాయం, ఆరోగ్యం, సంస్కృతి, నాగరికత మొదలగున అన్నీ కలసిన సమాజ వాతావరణాన్ని పర్యావరణమంటారు.

## 18.3. పర్యావరణ క్షీణత

'క్షీణత' అంటే అతి తక్కువ స్థాయికి దిగజారడమని అర్థము. ఈ పర్యావరణ క్షీణతకు ప్రతి మనిషి బాధ్యత వహించాల్సి వుంది. మొదటగా మానవుడు వాతావరణాన్ని పొగతో, దుమ్ము, ధూళితో, తన పరిసరాలను కాలుష్యపరచాడు. ఆదిమానవుడు గృహల్లో, చెట్టుతొర్రల్లో నివసించాడు. తర్వాత జంతువులను మచ్చిక చేసుకొని, క్రమంగా వ్యవసాయాన్ని పెంచి, ధాన్యాన్ని నిల్వచేసుకోవడం నేర్చుకొన్నాక, స్థిరనివాసం ఏర్పరచుకొని, పల్లెలను

ఏర్పరచాడు. తర్వాత పట్టణాలను, నగరాలను ఏర్పరచాడు. ఈ క్రమంలో పర్యావరణానికి మనిషి వలన ముప్పు అధికమయ్యింది. ఈ పర్యావరణ క్షీణత ఒక సముదాయం నుండి మరొక సముదాయానికి మారుతూ వున్నది. నగరాల్లో ముఖ్యంగా భారీ పరిశ్రమలు, రసాయన పరిశ్రమలుండే చోట పర్యావరణం భారీగా క్షీణించి, క్రొత్త క్రొత్త రుగ్మతలకు అవకాశం కలిగింది. అలాగే మురుగు నీటి కాల్వల నిర్వహణ, వ్యర్థ పదార్థాలను నాశనం చేయడం నేటి నగరాలకు తలకు ౦౦చిన భారమై పోతూవుంది.

## 18.4. నేటి పర్యావరణ క్షీణత స్వభావము, పరిధి

గ్రా ౦ణ జీవనానికి, నగర జీవనానికి ఎంతో వ్యత్యాసముంది. గ్రా ౦ణ జీ తం ప్రకృతికి అతి చేరువుగా వుంటూ, ప్రకృతిలో ఒక భాగంగా వుంటుంది. నగర వాతావరణం ఇందుకు భిన్నంగా వుంటుంది. గ్రా ౦ణ పర్యావరణంలో కూడా నీటినిల్వలు హరించుకుపోవడం, అట ప్రాంతాన్ని చక్షణారహితంగా నాశనం చేయడం, పరీతంగా క్రి ౦సంహారక మందులు, సేంద్రియ ఎరువుల వాడకంతో భారీ మార్పులు చోటుచేసుకొన్నాయి. ఈ పర్యావరణ క్షీణతలోని ముఖ్య అంశాలు :

## 18.5. కాలుష్యము

కాలుష్యము అంటే గాలి, నీరు, భూ ౦ యందలి భౌతిక, రసాయన, జీవసంబంధమైన లక్షణాల్లో వూహించని మార్పులు సంభ స్తే మానవ జీ తానికి ఆపద వాటిల్లడం జరుగుతుంది. కేవలం మానవ జీ తానికే కాదు, జంతు జలానికి, వృక్ష సంపదకు కూడా తీవ్రమైన హాని కలుగుతుంది. ఈ కాలుష్యము వలన ప్రాణి మనుగడకు తీవ్రమైన హాని కలిగింది.

## 18.6. కాలుష్యము రకాలు

(1). వాయు కాలుష్యము :

ప్రకృతిపరంగా చూస్తే ప్రాణి జీ ంచడానికి అవసరమైన ఇంధనమే గాలి. ప్రాణికి అత్యవసరమైన ప్రాణ వాయువు ఈ గాలిలో లభిస్తుంది. గాలిలో 21 శాతం ప్రాణవాయువు, 78 శాతం నైట్రోజన్, కార్బన్ డయాక్సైడ్ 1 శాతం వుంటుంది. వాయు కాలుష్యానికి ముఖ్యకారణాలు - భారీ పరిశ్రమల నుండి వెలువడే ప్రాణాంతకమైన గ్యాస్‌లు, ధర్మల్‌పవర్ స్టేషన్లు, మనం ఇళ్ళల్లో వాడే రెఫ్రిజరేటర్లు, ఎయిర్‌కండిషనర్లు మొదలగున . ఈ వాయు కాలుష్యం అన్ని సముదాయాల్లోను ఒకే రీతిగా వుండదు. ఉదాహరణకు గ్రా ౦ణ సముదాయాల్లో 90 శాతం మంది పిడకలు, వరిపొట్టు మొదలగున వంటచెరుకుగా నియోగించడం వలన ఉదరకోశ సంబంధమైన వ్యాధులు ప్రబలుతున్నాయి.

(2). జల కాలుష్యము

గాలి తర్వాత మనిషి మనుగడకు ముఖ్యమైనది జలము. నీరు లేకపోతే ఏ ప్రాణి కూడా భూ ౦ ౦ద జీ ంచడానికి అవకాశం లేదు. చివరికి వృక్షాలు కూడా నీరులేకపోతే జీ ంచడానికి ఆస్కారం లేదు. జలంలోని

భౌతిక, రసాయన, జైవ సంబంధమైన అంశాల్లో మార్పులు జరిగి అపరిశుభ్రమై ప్రాణాంతకమైన వ్యాధులు రావడానికి ఆస్కారం కలిగే పరిస్థితినే 'జల కాలుష్యం' అంటారు. ఈ జలకాలుష్యానికి ముఖ్యకారణాలు మురికి నిల్వల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, మురుగు నీరు నిల్వలు, పరిశ్రమలు, వ్యవసాయ వ్యర్థాలు.

పరీతంగా క్రి ుసంహారక మందులు, ఎరువులు వాడకం వలన జలకాలుష్యం పెరిగిపోయింది. ఈ జలకాలుష్యం వలన ప్రాణికోటికి అపార నష్టం కలుగుతుంది. అనేక రుగ్మతలు సంభ స్తున్నాయి.

(3). భూ కాలుష్యము

మానవుడు వ్యవసాయం కోసం, పరిశ్రమల కోసం భూ ుని చక్షణా రహితంగా నియోగించి, భూ ుని కూడా కాలుష్యానికి గురిచేస్తున్నాడు. భూ ుని చక్షణా రహితంగా నియోగించడం వలన భూసారమంతా సర్వనాశనమై పోతుంది. నేటి వ్యవసాయ పద్ధతులు భూకాలుష్యాన్ని పెంచుతున్నాయి. పెరిగిన రసాయనిక ఎరువుల వాడకం, క్రి ుసంహారక మందులు, వ్యవసాయ రంగంలో వాడకం వలన ఈ భూకాలుష్యం పెరిగిపోతున్నది. అలాగే వృక్ష, జంతు వ్యర్థాలు పెరిగిపోవడం వలన భూకాలుష్యం పెరిగిపోయింది. అలాగే భూ ుపై నివసించే జంతుజాలాన్ని, వృక్ష సంపదాన్ని నాశనం చేయడంతో మన భూకాలుష్యం పెరిగిపోతున్నది.

అలాగే శబ్ద కాలుష్యం మానవ జీ తాన్ని అతలాకుతలానికి గురిచేస్తున్నది. భారత దేశంలో సుమారు 70శాతం మంది వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీ స్తున్నారు. భూకాలుష్యం వలన భూ ు నిరుపయోగమై వ్యవసాయానికి అనువుగా లేకపోవడం, ఆశించిన రీతిలో పంట దిగుబడి రాకపోవడం జరుగుతుంది. కాబట్టి పట్టణ ప్రాంతానికి వలస వూపందుకొన్నది. సంస్కృతి పరమైన మార్పులు కూడా చోటు చేసుకొంటున్నాయి. పట్టణాలపై రోజురోజుకు తీవ్రమైన ఒత్తిడి పెరిగిపోతున్నది.

## 18.7. అడవులను చక్షణారహితంగా నిర్మూలించడం

నేటి మానవుడు తన స్వార్థం కోసం చక్షణారహితంగా అట ి సంపదను నాశనం చేస్తున్నాడు. అడవులు మానవునికి ప్రకృతి ప్రసాదించిన వరాలు. ఎన్నో వృక్షాలు, జంతువులు అడ లో పెరుగుతాయి. వాటినన్నిటిని మనం నాశనం చేసి పర్యావరణ సమతుల్యాన్ని పాడుచేస్తున్నాము. సకాల వర్షాలు పడకపోవడానికి ఈ అట ి సంపదను నాశనం చేయడం ఒక ముఖ్య కారణం.

పర్యావరణ క్షీణతకు కారణాలు

1. గ్రా ుణ ప్రజల అవగాహనా రాహిత్యము
2. పేదరికము
3. ప్రణాళిక రచనలో వైఫల్యం
4. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

5. ప్రకృతి సంపదను సరిగ్గా నియోగించక పోవడం.

6. పాలకుల, ధనవంతుల స్వార్థచింతన

## 18.8. నియంత్రణ పద్ధతులు

పర్యావరణ క్షీణతను సమగ్ర గ్రా ంణాభివృద్ధి ([illegible]) పథకం, [illegible] ([illegible]), పథకం ద్వారా కొంతవరకు నియంత్రించ వచ్చును. ఈ [illegible] ద్వారా హరిత, క్షీర, నీలి ప్లవాలకు అంకురార్పణ జరిగింది. పంచవర్ష ప్రణాళిక వ్యూహచరనల్లో కొన్ని అపశ్రుతులు చోటు చేసుకోవడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను ఇవ్వకపోవడం వలన పర్యావరణ క్షీణత వేగం పెరిగింది.

భూక్షీణతను నియంత్రించడం

వ్యవసాయం కోసం భూ ంని శేషంగా నియోగించడం వలన భూసార క్షీణత, నీటినిల్వల క్షీణత, క్షారత, ఖనిజ సంపద నాశనం, కీటకాలు, చీడ పురుగులు పెరిగిపోతున్నాయి. కాబట్టి వాటి ప్రభావం మానవునిపై, పరిసరాలపై పడుతున్నది. అట సంపదను కాపాడుకోవడం, భూ ంకోతను నివారించడం, నీటి నిల్వలు పెంచడం ద్వారా భూక్షీణతను నియంత్రించ వచ్చును. ప్రభుత్వపరంగా, ఇంకా ప్రభుత్వేతర సంస్థల ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ భూక్షీణతను నియంత్రించడానికి ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుచున్నాయి.

1. The National Waste Lands Development Board ఢిల్లీలో ఏర్పాటయినది. వాటి శాఖలు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటై వున్నాయి. ఈ శాఖల ద్వారా రాష్ట్ర అట శాఖకు తగిన సూచనలు ఇచ్చి ఈ బంజరు భూ ంని అభివృద్ధి చేయడం, అట సంపదను అభివృద్ధి చేయడానికి కార్యోన్ముఖులను చేస్తున్నది.

2. త్తనాలను అభివృద్ధి చేయడం, వాటిని నాటడం, వంట చెరుకు నియోగానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, పశువుల దాణాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, మొదలగు పథకాలను ఏర్పాటు చేయడానికి ఈ బంజరు భూ ం అభివృద్ధి పథకం దోహదపడుతుంది.

3. ధ రాష్ట్రాల్లో పర్యావరణ పరిరక్షణ పథకాలు అమలుచేయడం.

4. రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గ్రా ంణ సముదాయాలకు, స్వచ్ఛంద సంస్థలకు చేయూతనిచ్చి నాశనమైన అడవులను తిరిగి పెంచడానికి సహాయపడడం.

5. జాతీయ అట ధానం ద్వారా అడవులను అభివృద్ధి చేసే చర్యలు తీసుకోవడం.

## 18.9. కాలుష్యాన్ని నియంత్రించడం

పర్యావరణంలోని జలము, వాయువు, భూ ం, కాలుష్యము బారిన పడడం వలన మానవ సమాజానికి ఎంతో కీడు జరుగుచున్నది. ఈ కాలుష్యము వలన ప్రజారోగ్య వ్యవస్థ అతలాకుతలమైపోతూవుంది. పారిశ్రా ంకీకరణము, నగరీకరణము, అడవులను ధ్వంసంచేయడం వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నది.

కాలుష్య నియంత్రణ సమాజానికి పెద్ద సవాలుగా పరిణ ౦ంచినది. వృక్ష సంపదను పరీతంగా పెంచితే వాయు కాలుష్యాన్ని చాలావరకు తగ్గించవచ్చును. అలాగే పొగరాని వంటపొయ్యిని వాడడం వలన, గోబర్‌గ్యాస్ వాడకం వలన, సౌరశక్తితో పనిచేసే కుక్కర్లు వాడడం వలన వాయు కాలుష్యాన్ని నియత్రించ వచ్చును.

జల కాలుష్యం కూడా సమాజానికి హాని చేస్తున్నది. క్రి ౦ సంహారక మందులు, రసాయన ఎరువులు పరీతంగా వాడడం వలన జలసంపద కాలుష్యానికి గురి అవుతున్నది. పరిశ్రమల వ్యర్థ పదార్థాలు నదీజలాల్లో కలవడం ప్రజారోగ్య సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ప్రజారోగ్యానికి హాని కలిగించే రసాయన ఎరువులు, క్రి ౦సంహారక మందుల వాడకం తగ్గించాలి. పరిశ్రమల వ్యర్థాలు, మురుగునీరు, మంచినీటి కాలువల్లో, నదుల్లో కలవకుండా జాగ్రత్త వహించాలి. పంట మార్పిడి వలన ఆశించిన ఫలితాలు పొందవచ్చును. భూ ౦ కాలుష్యాన్ని కంపోస్టు ఎరువులు తయారుచేసుకోవడం, పేడను వృధాగా పారవేయకుండా గోబర్ గ్యాస్‌గా మార్పుచేసుకోవడం, మొక్కలు నాటడం వలన కొంతవరకు నియంత్రించవచ్చును. వర్షాకాలాల్లో, వరద తాకిడికి కోతకు గురై నాశనమవుతున్న భూసారాన్ని చెక్‌డ్యాంలు, వ్యవసాయానికి ఉపయోగపడే జలాశయాల్లోకి వరద నీటిని తరలించడంతో చాలావరకు నివారించవచ్చును.

## 18.10. పర్యావరణ చట్టాలు

ఆరోగ్యకరమైన పర్యావరణం మానవునికి దీర్ఘ ఆయుషును, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు ఎర్పరచి పర్యావరణ క్షీణతను అధిక ౦ంచడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఎ. వాటర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్ 1974, 1978, 1988.

బి. ఎయర్ ప్రివెక్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్ 1981.

సి. పర్యావరణ చట్టము 1986.

డి. మోటారు వెహికల్ చట్టము 1938.

ఇ. అట ౕ చట్టము 1927, 1980.

ఎఫ్. పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ చట్టము 1991.

జి. తీరప్రాంత రెగ్యులేషన్ చట్టము 1992.

## 18.11 సారాంశము

భారతదేశంలో సుమారు 80శాతం భూ ౦ గ్రా ౕ౦ణ ప్రాంతాల్లో వున్నది. సుమారు 76శాతం మంది గ్రా ౕ౦ణులే. భారత సమాజం వ్యవసాయంపై ఆధారపడి జీ స్తున్నది. గ్రా ౕ౦ణులు ప్రకృతిలో ఒక భాగంగా నివసిస్తున్నారు. కానీ ఇటీవలి కాలంలో సంభ స్తున్న మార్పుల వలన పర్యావరణం క్షీణిస్తున్నది. ఆర్థిక వ్యవస్థపై కూడా పర్యావరణ ప్రభావం వున్నది. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణకు చట్టాలకు అతీతంగా కార్యోన్ముఖుడు కావాలి. కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను ఏర్పరిచి, పర్యావరణ క్షీణతను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, సమాజంలోని ప్రతి వ్యక్తి తన వంతు సహాయ, సహకారాలను అందించాల్సిన తరుణం ఆసన్నమైనది. పర్యావరణ రక్షణ ప్రతి వ్యక్తి కర్తవ్యము.

## 18.12. నమూనా ప్రశ్నలు

1. పర్యావరణ క్షీణతను నిర్వహించి, దాని స్వభావాన్ని వరించుము.
2. పర్యావరణ క్షీణతకు కారణాలను తెలుపుము.
3. కాలుష్యమనగా నే ం ? కాలుష్య రకాలను, కారణాలను వరించుము.
4. పర్యావరణ క్షీణతను నియంత్రించడానికి తగు సూచనలు ఇవ్వండి.

**B.A DEGREE EXAMINATION, NOVEMBER 2021**

Fist Year- Second Semester

Part-II - Sociology

Paper II- SOCIOLOGY OF INDIAN SOCIETY

Tiem: Three hours Maximum : 75 marks

SECTON A - (5 X 5 = 25)

Answer any FIVE questions

1. Buddhism.
   బౌద్ధమతం.
2. Linguistic diversity.
   భాషాపరమైన భిన్నత్వం.
3. Forms of marriage.
   వివాహ రూపాలు.
4. Family and kinship among Hindus.
   హిందూవులలో కుటుంబ మరియు బంధుత్వం.
5. Varna and jati.
   వర్ణ మరియు జాతి.
6. Caste and class.
   కులం మరియు తరగతి.
7. Tribal community.
   గిరిజన సంఘం.
8. Village settlement patterns.
   గ్రామ స్థావరాల నమూనాలు.
9. Exploitation of tribes.
   తెగల దోపిడి.
10. HIV/AIDS.
    హెచ్.ఐ.వి / ఎయిడ్స్.

SECTION B - (5 X 10 = 50 marks)

Answer any FIVE of the following questions.

11. Describe the culture and regional diversities of Indian Society.
    భారతీయ సమాజంలోని సాంస్కృతిక మరియు ప్రాంతీయ విభజనలను వివరించండి.
12. Explain Purusharthas and varnasjarama dharma.
    పురుషార్థాలు మరియు వర్ణాశ్రమ ధర్మాల గురించి వివరించండి.
13. Descuss the causes and consequences in decline of joint family.
    ఉమ్మడి కుటుంబ క్షీణతకు కారణాలు మరియు పరిణామాలను చర్చించండి.
14. Explain the family and kinship among christians and their changing trends.
    క్రైస్తవులలో కుటుంబం మరియు బంధుత్వం మరియు అవి మారుతున్న పోకడలను వివరించండి.
15. Explain the features and functions of caste system.
    కుల వ్యవస్థ యొక్క లక్షణాలు మరియు విధులను వివరించండి.

16. Describe the changing trends in caste system.
    కుల వ్యవస్థలో మారుతున్న పోకడలను వివరించండి.
17. Difference between rural and urban communities.
    గ్రామీణ మరియు పట్టణ వర్గాల మధ్యవ్యత్యాసం.
18. Explain the types of urban communities.
    పట్టణ సంఘాల రకాలను వివరించండి.
19. Describe the poverty and unemployment.
    పేదరికం మరియు నిరుద్యోగాన్ని వర్ణించండి.
20. Explain pollution and corruption.
    కాలుష్యం మరియు అవినీతిని వివరించండి.